ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపములు

# ANDHRA PRADESH
# LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

## OFFICIAL REPORT


గురువారము, జూలై 25, 2002

11శా. స. VIII స. వాల్యూం -- VII నంబరు -- 3

శకసంవత్సరము - 1924, శ్రావణం - 3

**THURSDAY, THE 25th JULY, 2002**

**11 L.A. VIII S. VOL-- VII No. - 3**

***3- SRAVAN , 1924 - S.E.***


#


శాసనసభ సచివాలయము

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు - 500 004.

**LEGISLATURE SECRETARIAT**
**PUBLIC GARDENS**
**HYDERABAD**
**500 004.**

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ
## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీమతి కె. ప్రతిభా భారతి |
| ఉప సభాపతి | : | శ్రీ కె. హరీశ్వరరెడ్డి |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ ఎం .వి. కృష్ణారావు |
| | | శ్రీమతి బి. శోభానాగిరెడ్డి |
| | | శ్రీ కె. జయరాం |
| | | శ్రీ సి. ముత్యంరెడ్డి |
| | | శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్ |
| | | శ్రీ కె. హరిబాబు |
| కార్యదర్శి | : | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| సంయుక్త కార్యదర్శులు | : | శ్రీ ఎస్. వి. రామిరెడ్డి |
| ఉప కార్యదర్శులు | : | శ్రీమతి వి. జయకుమారి |
| | | శ్రీ పి.కాశిరాజు |
| | | శ్రీ కె. హరినారాయణ రావు |
| | | శ్రీ పి. వెంకటరామారావు |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ ఎం .ఎ.సిద్దిఖీ |
| | | శ్రీ ఎస్.ఆర్.సి. నర్సరాజు |
| | | శ్రీ బి. పద్మారెడ్డి |
| | | శ్రీ మహమ్మద్ దావూద్ అలీ |
| | | శ్రీ జి. ఎస్. గోపాలకృష్ణ |
| | | శ్రీ జి . నారాయణరెడ్డి |
| | | కుమారి బి.కె.ఆర్.లక్ష్మి |
| | | శ్రీ ఐ. రాధాకృష్ణమూర్తి |
| | | శ్రీ షాబాష్‌ఖాన్ |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీ ఎస్. రాజ సదారామ్ |

-------

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు
## అధికార నివేదిక

**( ఎనిమిదవ సమావేశము : తొమ్మిదవరోజు )**

**గురువారము, జూలై 25, 2002**

**సభ ఉ. గం. 8 .30 ని. లకు సమావేశమైంది**

**( గౌ. సభాపతి అధ్యక్షస్థానములో వున్నారు )**

------

### విషయ సూచిక


1. సభా కార్యక్రమము
2. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

3. స్వల్ప వ్యవధి ప్రశ్నలు
4. జీరో అవర్
5. అర్జీల సమర్పణ
6. రెవెన్యూ మంత్రి స్టేట్‌మెంట్
    భారత ఆహార సంస్థ గిడ్డంగుల నుండి నమూనాల సేకరణ గురించి
7. సభాసమక్షంలో ఉంచిన పత్రములు
8. 304వ నియమము క్రింద ప్రస్తావించబడిన అంశము
    వైట్ కాలర్ నేరస్థుల నుండి అమాయక ప్రజలను రక్షించుట గురించి

--------

## సభా కార్యక్రమము

(కాంగ్రెస్ సభ్యులు ''పనికి ఆహారపథకం స్వార్థపరులకు వరం'', ''పగటిపూట పార్టీ పనికి ఆహార పథకం (బియ్యం), రాత్రిపూట పార్టీ చలికి ఆహారపథకం (సారా, చీప్ లిక్కర్)'' అని వ్రాసి ఉన్న ప్లేకార్డ్స్ ప్రదర్శించారు)

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి(మడకసిర): మొన్ననే ముఖ్యమంత్రిగారు పనికిఆహార పథకంలో ఎక్కడైనా అవకతవకలు జరిగితే తమకు చెబితే వెంటనే యాక్షన్ తీసుకుంటామని శాసనసభలో చెప్పారు. చర్లపల్లి ఎఫ్.సి.ఐ. గోడౌన్స్‌లో డబ్బులు కాజేస్తున్నారు.

అన్ని వాస్తవాలు బయటకు వస్తున్నాయి. తెలుగుదేశంపార్టీ సైకిల్ గుర్తును అనుకరిస్తూ అక్కడ రీసైక్లింగ్ జరుగుతోంది. ఇదే ప్రాసెస్ రాష్ట్రం మొత్తం మీద జరుగుతోంది.

డా. జి. చిన్నారెడ్డి(వనపర్తి): ఒకటి కాదు, రెండు కాదు, 4,000 మెట్రిక్ టన్నుల బియ్యం. ఏ చిన్న తప్పు జరిగినా చర్య తీసుకుంటామని ముఖ్యమంత్రిగారు చెప్పారు. ఎఫ్.సి.ఐ. గోడౌన్లలో బియ్యం రీసైక్లింగ్ జరుగుతోంది. పనికి ఆహారపథకం తెలుగుదేశం పార్టీ కార్యకర్తల ఆహారపథకంలాగా మారింది. ఇవన్నీ రంగారెడ్డి జిల్లా బియ్యం.

(అంతరాయం)

శ్రీ నోముల నరసింహయ్య(నక్రెకల్): దళితుల మీద జరుగుతున్న అత్యాచారాలు ఆగటంలేదు. మహబూబ్‌నగర్ జిల్లాలోని జయమ్మపై అత్యాచారం చేసి హత్య చేశారు. ఆ ఘాతుకానికి పాల్పడినవారిపైన కనీసం కేసు కూడా రిజిష్టర్ చేయలేదు.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి: రీసైక్లింగ్ జరుగుతోందని మిల్లర్స్, అధికారులు ఒప్పుకుంటున్నారు.

డా. జి. చిన్నారెడ్డి: నిన్న మేము వెళ్లి ఇన్‌స్పెక్ట్ చేస్తే రీసైక్లింగ్ జరుగుతోందని ఉద్యోగస్తులు, మిల్లర్స్, రైతులు చెబుతున్నారు.

శ్రీ ఆనం వివేకానందరెడ్డి(నెల్లూరు)): మేడమ్, పచ్చి బియ్యం తినేస్తున్నారు.

MADAM SPEAKER: Adjournment given notice by Dr. Y.S. Rajasekhara Reddy and others regarding re-cycling of huge quantity of rice released under food for work programme back to the Food Corporation godowns at Charlapalli, R.R. District and other parts and irregularities in the implementation of food for work programme in the State - has been disallowed.

Second Adjournment Motion given notice of by Sri Nomula Narsimhaiah and others regarding atrocities on S.Cs particularly on women in Srikakulam and Mahaboobnagar districts and other parts in the State - has been disallowed and the third one given notice of by

Sri Asadudiddin Owaisi and others regarding committing of suicide by one Mohd. Ali Resident of Riyasath Nagar because of unlawful confinement in Santosh Nagar Police Station and also because of police torture for three days in Police Station - has been disallowed.

You please come in another form, so that I will allow you to discuss.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి: మేడమ్, ఇవి హోంమినిష్టర్‌గారి జిల్లా బియ్యం. రాష్ట్రానికి ముఖ్యమంత్రిగారికి బాధ్యత వహిస్తే రంగారెడ్డి జిల్లాకు హోంమినిష్టర్‌గారు బాధ్యులు.

(అంతరాయం)

SRI ASADUDDIN OWAISI (Charminar): Let him give a statement. In Zero Hour he can reply. It is a matter of two minutes.

శ్రీ నోముల నరసింహయ్య: కనీసం కేసు కూడా రిజిష్టర్ కాలేదు. దళితులపైన అత్యాచారాలు అరికడతామని ప్రభుత్వం చెబుతుంది. దళిత మహిళపై అత్యాచారం చేసి హత్య చేస్తే 5 సంవత్సరాల పిల్లవాడు వచ్చి వివరాలు చెప్పాడు, ముఖ్యమంత్రివద్ద

వివరాలు చెప్పాడు. అయినప్పటికీ కేసు ఇప్పటివరకు రిజిష్టర్ కాలేదు. కేసు రిజిష్టర్ చేయటానికి ప్రభుత్వం సిద్ధంగా లేదు. ఇంత దయనీయమైన పరిస్థితి ఉంటే ఎట్లా? మేడమ్, దీని విషయంలో మీరేమైనా చేయండి, మా రెస్క్యూకు రావలసిన అవసరం ఉంది. పోలీసులు కేసు రిజిష్టర్ చేయకపోవటానికిగల కారణం ఏమిటి? చిన్నపిల్లవాడు, 5 సంవత్సరాల పిల్లవాడు అబద్ధం చెప్పడు కదా? అయినప్పటికీ మీరెందుకు కేసు రిజిష్టర్ చేయలేదు? అనేకసార్లు నేను మీవద్దకు (హోంమంత్రి), ముఖ్యమంత్రిగారివద్దకు వచ్చాను. పోలీసులు కావాలని అశ్రద్ధ చేస్తున్నారు.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి: రికార్డ్స్ గల్లంతవుతాయి. ఎఫ్.సి.ఐ. గోడౌన్స్‌ను వెంటనే సీజ్ చేయాలి. దొంగలంతా అక్కడకు చేరుకున్నారు. మేము వారిని రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నాము.

డా. జి. చిన్నారెడ్డి: మేడమ్, ముఖ్యమంత్రిగారే స్వయంగా చెప్పారు, ఎక్కడైనా అవకతవకలు జరిగితే తన దృష్టికి తీసుకురమ్మని చెప్పారు. అయినప్పటికీ మీరు మా రెస్క్యూకు రాకపోతే ఎట్లా మేడమ్? 4,000 మెట్రిక్ టన్నులకు సంబంధించిన విషయం ఇది.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి: తెలుగుదేశం దోపిడి దొంగలను మేము రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నాము. Please allow it for discussion.

(అంతరాయం)

శ్రీ నోముల నరసింహయ్య: ఒక దళిత మహిళపై అత్యాచారం చేసి హత్య చేశారని నేను సాక్ష్యాలతో సహా ముఖ్యమంత్రిగారికి చూపించాను. హోంమంత్రిగారికి వివరాలు చెప్పాను. అయినప్పటికీ కేసు రిజిష్టర్ కాలేదు. 5 సంవత్సరాల పిల్లవాడు అబద్ధం చెబుతాడా? ఈ ప్రభుత్వం దళితులను ఎక్కడ ఆదుకుంటుంది? దళితులమీద దాడులు అరికడతామని చెబుతున్నారు. దళితులమీద దాడులు అరికట్టే విధానం ఇదా?

డా. జి. చిన్నారెడ్డి: రాష్ట్రవ్యాప్తంగా రైస్ మిల్లర్స్ కోట్లాది రూపాయలు ఆర్జిస్తున్నారు.

MADAM SPEAKER: Please cooperate with the Chair.

శ్రీ పి. లక్ష్మయ్య(జనగాం): రైస్ మిల్లర్స్ అసోసియేషన్‌కు మంత్రులతో కూడా సంబంధాలు ఉన్నాయి.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి: దయచేసి దీనిపై డిస్కషన్‌కు ఎలౌ చేయండి. మాట మీద నిలబడమని ప్రభుత్వానికి చెప్పండి. చిన్న పొరపాటు జరిగినా ఊరుకోమని చెప్పారు.

శ్రీ టి. దేవేందర్‌గౌడ్: పనికి ఆహారపథకంపై మొన్న సుదీర్ఘమైన చర్చ జరిగింది. గౌరవసభ్యులు ఇప్పుడు ఒక స్పెసిఫిక్ ఇస్యూ ప్రస్తావించారు. దానిపై స్టేట్‌మెంట్ ఇవ్వటానికి మాకెటువంటి అభ్యంతరం లేదు. You should also confine to that particular issue.

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి(పులివెందుల): మేము ఎడ్‌జర్న్‌మెంట్ మోషన్ క్రింద చర్లపల్లి, నాచారం గోడౌన్స్‌లో జరిగిన విజిలెన్స్ రైడ్స్‌గురించి ప్రస్తావించాము. ఈరోజు వీటిపై చర్చిస్తారా?

శ్రీ పి. అశోకగజపతిరాజు: స్టేట్‌మెంట్ ఇవ్వటం విషయంలో ఎటువంటి అభ్యంతరం లేదు.Madam Speaker, I want to make a request through you to this august House. ఇందులో రాష్ట్ర ప్రయోజనాలు ఉన్నాయి. అందుకోసం let us confine to this incident only.

శ్రీ పి. లక్ష్మయ్య: మేము కూడా రాష్ట్ర ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకునే చెప్పాము.

ఉ.8.40

శ్రీ నోముల నరసింహయ్య: ఆత్మకూరు మండలంలో ........

మేడమ్ స్పీకర్: సబ్జక్ట్‌లోకి వెళ్లకుండా చెప్పండి.

శ్రీ నోముల నరసింహయ్య: ఇప్పటివరకు కేసు రిజిష్టర్ కాలేదు. ఏప్రెల్ 14 నాడు ఇది జరిగింది. నేను ముఖ్యమంత్రివద్దకు 5 సంవత్సరాల బాలుడిని తీసుకెళ్లి చెప్పించాను. అయినప్పటికీ కేసు రిజిష్టర్ చేయలేదు.

శ్రీ టి. దేవందర్‌గౌడ్: నేను ఇమ్మీడియెట్‌గా ఇప్పుడే కనుక్కుని చెబుతాను. డెఫినెట్‌గా దానిపై యాక్షన్ తీసుకుంటాము.

శ్రీ నోముల నరసింహయ్య: కేసు రిజిష్టర్ కాలేదు. కేసు రిజిష్టర్ చేస్తామని మంత్రిగారిని ఎస్యూరెన్స్ ఇవ్వమని చెప్పండి.

మేడమ్ స్పీకర్: వెరిఫై చేసి చెబుతామంటున్నారు కదా.

శ్రీ నోముల నరసింహయ్య: ఏప్రెల్ 14నుండి వెరిఫై చేస్తూనే ఉన్నారు. ముఖ్యమంత్రిగారివద్ద రిప్రజెంటేషన్ ఇస్తే దానిని వారు ఎండార్స్ చేసి పంపించారు, ఇంకా వెరిఫై చేసేదేముంటుంది? 5 సంవత్సరాల పిల్లవాడు వచ్చి సాక్ష్యం చెప్పాడు. ఒక దళిత మహిళపై అత్యాచారం చేసి హత్య చేస్తే కేసు రిజిష్టర్ చేయరా? కేసు ఏ స్టేజ్‌లో ఉందో నాకు కాకపోతే తమరికి (మేడమ్ స్పీకర్) చెప్పమని చెప్పండి. ఎప్పటిలోగా చెబుతారో మాకు చెప్పమని చెప్పండి.

శ్రీ టి. దేవేందర్‌గౌడ్: ఇప్పుడే కనుక్కుని చెబుతాను. ఆఫీసర్స్ ఇక్కడే ఉన్నారు, ఒక గంట సేపట్లో చెబుతాను. తమరికి కూడా ఇన్‌ఫామ్ చేస్తాను.

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు
## జంటనగరాలలో రౌడీషీటర్ల జాబితాలను అప్‌డేట్ చేయుట

ప్రశ్న నెం.71 (4547-పి)

శ్రీ అసదుద్దీన్ ఓవైసి – గౌరవనీయులైన హోంశాఖామంత్రిగారూ, దయచేసి ఈక్రింది సమాచారం తెలియచేస్తారా?

అ) హైదరాబాదు, సికింద్రాబాదులలో తయారుచేసిన రౌడీషీటర్ల సంఖ్య ఎంత?

ఆ) 5 సంవత్సరాల కాలంపాటు ఏ నేరానికి పాల్పడని ఆయా వ్యక్తుల పేర్లను జాబితానుండి పోలీసులు తొలగించే విషయం కూడా వాస్తవమేనా?

ఇ) జాబితానుండి పేర్లను తొలగించడానికి పాటించే ఖచ్చితమైన ప్రమాణాలు ఏమిటి?

**హోంశాఖామంత్రి (శ్రీ టి. దేవేందర్‌గౌడ్):**

అ) 1237 మంది.

ఆ) సమీక్షా కాలంలో ఇది ఒక అనుకూలమైన అంశంగా ఉండగలదు.

ఇ) అక్రమ కార్యక్రమాలను కొనసాగించడానికి, వ్యక్తుల సామర్థ్యంపై ఆధారపడి ఎ.సి.పి. ఉత్తరువు ప్రకారం రౌడీషీట్లను మూసివేయటం జరుగుతోంది. పోలీసు డెప్యూటి కమిషనర్ ఏ సమయంలోనైనా కేసులను సమీక్షించవచ్చును.

SRI ASADUDDIN OWAISI: I would like to know from the Hon'ble Home Minister according to the standing orders 735, sub-section 2, whether necessary extension orders have been taken against the 1237 rowdy sheeters in Hyderabad twin cities, in the current year. Secondly, in the light of the recent judgment in the case of Sri S. Satyanarayana vs. Government of Andhra Pradesh, whether the Police Department is following conditions laid down in it and in what circumstances, a rowdy sheet can be opened and closed against the rowdy sheeters. The Government of Andhra Pradesh has gone on an appeal against the said particular judgment vide W.A. No. 627/2001 and the same was rejected. Without giving any reasons therefor, you have given extension to the 1237 rowdy sheeters. The judgment clearly says that the sub-ordinate police officer should consider the cases with due application of mind. Based upon the recommendation of the S.I. and the ACP , CDS can be continued. In the judgment given on 17th June, 2002, clear cut conditions were also laid down apart from direction to give Rs. 1,000/- towards cost to Sri S. Satyanarayana. Therefore, I would like to know from the Hon'ble Minister that under the present law, what steps this government is going to initiate to ensure people to lead their normal life because for the last fifteen years articles 15, 19 and 21 of the Constitution are being violated in the guise of surveillance. I know that the Hon'ble Minister for Home has had a brief with his officers for more than three hours yesterday. I expect a specific reply from the Government in the matter.

SRI T. DEVENDER GOUD: Madam Speaker, as the Hon'ble Member pointed out, in this specific case there is a clear judgment by High Court and we are honoring the same. The Member also very well knew that there is also police manual in which certain formalities were laid down for opening and closing the rowdy sheet against a person.

Dr. M.V. MYSOORA REDDY (Kamalapuram): What are those formalities?

SRI T. DEVENDER GOUD: There is a clear cut judgement from the High Court and we are following the same.

డా. ఎమ్.వి. మైసూరారెడ్డి: స్పీకర్ మేడమ్, ఈ ప్రశ్న ట్విన్ సిటీస్‌కు సంబంధించినదైనప్పటికీ మంత్రిగారు మాట్లాడుతూ రాష్ట్రం మొత్తంలో ఇదే పద్ధతి పాటిస్తున్నామని చెప్పారు. ఆ ఫార్మాలిటీస్, గైడ్‌లైన్ ఏవని మంత్రిగారిని సూటిగా అడుగుతున్నాము. అవి స్ట్రిక్ట్‌గా ఫాలో అవుతున్నారా? నాకు తెలిసి రాష్ట్రంలో ఎక్కడా ఫాలో కావటంలేదు. ఎప్పుడో రౌడీషీట్లు ఓపెన్ చేసి రాజకీయంగా కక్ష్య తీర్చుకుంటున్నారు. ప్రతిచోట కార్యకర్తల మీద రౌడీషీట్లు ఓపెన్ చేయటం, ఇక్కట్లు పెట్టటం జరుగుతోంది. ఇటీవలికాలంలో జిల్లాలో ఉన్న ఎస్.పి.లు కొన్ని వింత పద్ధతులు కూడా ఆచరిస్తున్నారు. కౌన్సిలింగ్ పేరిట పోలీస్ స్టేషన్‌కు పిలిపించి వారందరికీ కోటింగ్ ఇవ్వటం జరుగుతోంది. కౌన్సిలింగ్ అంటే కోటింగ్ అయినది. ప్రజాస్వామ్యంలో జరగని విషయం జరుగుతున్నది. ప్రభుత్వానికి ఒక పాలసి ఉందా, లేదా? ఏ ఫార్మాలిటీస్ లేకుండా రాజకీయ నాయకుల పై రౌడీషీట్స్ ఓపెన్ చేస్తున్నారు. తరువాత కౌన్సిలింగ్ పేరిట కోటింగ్ ఇవ్వటం జరుగుతోంది. ఏ రూల్‌లో ఇది చేశారు? రూల్స్

లేకపోయినప్పటికీ మేము చెప్పిందే వేదం అంటున్నారు. కడప, వరంగల్ జిల్లాల్లో కౌన్సిలింగ్ పేరిట కోటింగ్ ఇచ్చిన ఇచ్చిన విషయం పేపర్లలో వచ్చింది. మీరు చెబుతున్న ఆ ఫార్మాలిటీస్ ఏవో వివరించండి. అవి ఫాలో అవుతారా, లేదా?

శ్రీ టి. దేవేందర్‌గౌడ్: పోలీస్ మాన్యువల్‌లో క్లియర్‌గా ఉన్నది. రీసెంట్ జడ్జిమెంట్‌ను కూడా దృష్టిలో పెట్టుకుని రౌడీషీట్స్ ఓపెన్ చేస్తున్నాము. రౌడీషీట్స్ ఓపెన్ చేసినా, క్లోజ్ చేసినా we are following the same thing. గౌరవసభ్యులు రౌడీషీట్స్ ఏవిధంగా ఓపెన్ చేస్తున్నామని అడిగారు. అందుకొరకు there are certain rules and we have directed the police officers to follow them in letter and in spirit. There is also a clear cut definition about opening and closing a rowdy sheet in the police manual. According to that manual, not only in Hyderabad twin cities, but also in the entire state, the senior most officers of the police department are regularly reviewing the cases without waiting for the year ending. During the current year, a senior officer at the rank of DCP or SP at the district level are reviewing this particular case and if they are satisfied, they may even close the rowdy sheets against the persons concerned. This is the actual position which I would like to inform to the Members.

ఉ 8.50

ఒక వ్యక్తి ఏవిధంగా క్రైమ్ చేస్తున్నాడు, అతని మీద రౌడీషీట్ ఏవిధంగా ఓపెన్ చేయాలి తదితర విషయాలకు సంబంధించిన సమాచారమంతా నా దగ్గర వుంది, కావాలంటే మైసూరారెడ్డికి పంపిస్తాను.

డా. ఎం . వి. మైసూరారెడ్డిః అధ్యక్షా, నాకు తెలుసు గాని ప్రజలకు తెలియాలని అడుగుతున్నాను. మాన్యువల్‌లో పొందుపరచబడిన ఫార్మాలిటీస్‌ను ఎక్కడా కూడా పోలీసు స్టేషన్లలో ఫాలో కావడం లేదు. పోలీసు స్టేషన్లలో ఎస్.ఐ లు, కానిస్టేబుళ్లు ఈ ఫార్మాలిటీస్ ను ఖచ్చితంగా ఫాలో అవుతున్నారా? లేదా అనే విషయం ప్రజలకు తెలియాలని అడిగాను.

శ్రీ టి. దేవేందర్ గౌడ్ః అధ్యక్షా, ఈ క్వశ్చన్‌కు మీర సఫీషియంట్ టైమ్ ఇస్తే సమాధానం చెబుతాను.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి (మలక్‌పేట)ః అధ్యక్షా, ఈ రౌడీషీట్స్ ఓపెన్ చేయడానికి సంబంధించి, అక్కడ వున్నటువంటి ఇన్‌స్పెక్టర్‌కు ఆ వ్యక్తి అంటే ఇష్టం లేకపోయినా, ఆ ఇన్‌స్పెక్టర్‌కు కావలసిన దానికి మధ్యవర్తిత్వం చేయకపోయినా, ఆ ఇన్‌స్పెక్టర్‌కు డబ్బులు ఇప్పించకపోయినా కేసులను రిజిస్టర్ చేస్తున్నారు. చిన్నచిన్న సంఘటనలకు సంబంధించి, ఎక్కడో రాజకీయ ధర్నాలు చేస్తూ బస్సుల గాలి తీసిన సందర్భాలలో రౌడీషీట్స్‌ను ఓపెన్ చేసి పది సంవత్సరాల పాటు పోలీసుల స్టేషన్ల చుట్టూ త్రిప్పుతున్నారు. ఇటువంటి కేసులకు సంబంధించి రౌడీషీట్స్ తీసేస్తాం, తీసేస్తాం అంటారు గాని తీసేయడం లేదు. పండుగలు, పబ్బాలు వచ్చిన పుడు కూడా వారు పోలీసు స్టేషన్లలోనే వుంటున్నారు, ఇండ్లల్లో వుండడం లేదు. ఏ మర్డర్ కేసో లేకపోతే అటెంప్ట్ టు మర్డర్ కేసో అయితే దాన్ని కంటిన్యూ చేయవచ్చు గాని ఇటువంటి చిన్న కేసులను కంటిన్యూ చేయవలసిన అవసరం లేదు. ఎన్నిసార్లు చెప్పినా ఈ కేసులను ఎత్తేయడం లేదు. మిగతా వాటికి కమిటీలు వేస్తామన్నారు కదా వీటి విషయానికి సంబంధించి కూడా కమిటీ వేస్తారా? దయచేసి మంత్రిగారు తెలియజేయాలని కోరుతున్నాను.

శ్రీ నోముల నరసింహయ్యః అధ్యక్షా, నేను మంత్రిగారిని రెండు విషయాలు స్పెసిఫిక్‌గా అడుగుతున్నాను. అయ్యా, జిల్లాలో రౌడీ షీట్స్ ఓపెన్ చేసిన కేసులు ఒకటో, రెండో వున్నాయి. ఏదో సడెన్ అండ్ గ్రేవ్ ప్రవోకేషన్స్ కేసులకు సంబంధించి మీ వాళ్లకు ఇష్టం వుంటే వదలేస్తున్నారు, లేకపోతే పోలీసు స్టేషన్ల చుట్టూ గంటల తరబడి, రోజులు, వారాల పాటు త్రిప్పుకుంటున్నారు. ఇది న్యాయమా? ఒక వర్గం వారి పైనే ఈవిధంగా కేసులున్నాయి. కొంతమందిని ఎలిమినేట్ చేశారు.

ఇతర ప్రతిపక్షాల కార్యకర్తల విషయంలోనైతే వారిపై రౌడీషీట్స్‌ను ఓపెన్ చేసి అణచివేస్తున్నారు పోలీసులు . నిజమా? కాదా? సమాచారం కావలంటే ఇస్తాను.

SRI ASADUDDIN OWAISI: Madam Speaker, I would like to know from the Hon'ble Minister as to the definition of C.D.C. Is there any difference between a history sheet and a rowdy sheet? When can a rowdy sheet be opened and what are the Standing Orders for its closure? In the Judgment in W.P.No.31962 of 1998, the Hon'ble Justice Sri B.Sudershan Reddy has clearly stated that there is no provision for keeping watch or surveillance against rowdy sheeters though such provision is there in the case of persons against whom history sheets have been opened. I would like to know the reasons as to why the police department is keeping surveillance on rowdy sheeters. There are norms in this regard. There is difference between history sheet and rowdy sheet. Conditions are also laid down in this regard. History sheet can be opened without conviction also. Despite that, surveillance is being done on rowdy sheeters. Obtrusive methods are being adopted. There is a blatant violation of Articles 14, 19 and 21 of the Constitution of India. I would also like to know as to the number of rowdy sheets in the South Zone of Hyderabad. Also, am I wrong to say that a case pertaining to one Maqbool was registered in the year 1991 in Banjara Police Station under Section 324 I.P.C. He has also been acquitted in the year 1993. I am just giving you one example. This is only a tip of the iceberg. Seven years have been passed. Will the Hon'ble Home Minister be kind enough to say that out of 1200 odd cases, how many rowdy sheeters are dead and how many are alive? Madam Speaker, what is happening is that basing on the letter of a Sub-Inspector, the ACP and DCP are immediately endorsing because of blind faith. In my own Constituency, CDC was opened. I went and asked the concerned Inspector as to what is meant by CDC. But the inspector could not even define CDC? But they are hell-bent on opening of rowdy sheets.

శ్రీ టి. దేవేందర్ గౌండ్ః మేడమ్ స్పీకర్, గౌరవ సభ్యులు ఇంద్రసేనారెడ్డిగారు మాట్లాడుతూ, చిన్నచిన్న కేసులకు, పొలిటికల్ మోటివేషన్‌తో జరిగిన వాటికి సంబంధించి రౌడీషీట్స్ ఓపెన్ చేస్తున్నారని చెప్పారు. అందుకనే రౌడీషీట్ ఓపెన్ అయిన వెంటనే దాన్ని రెవ్యూ చేయమని ఒక సీనియర్ ఆఫీసర్‌కు చెబుతున్నాం . Regular reviews are going on. గతంలో ఓపెన్ చేసిన కొన్ని పాత రౌడీషీట్స్‌ను క్లోజ్ చేశాం . మొన్న జరిగిన మీటింగులో నేను చాలా స్పెసిఫిక్‌గా ఆఫీసర్స్‌కు చెప్పాను. సమాజంలో ఒక వ్యక్తి పొరపాటు చేస్తే, అతను కంటిన్యూగా చేయడు. తర్వాత అతనిలో మార్పు రావచ్చు. అతను కొన్ని నేరాలు తెలిసో, తెలియకో చేయవచ్చు. అంత మాత్రాన అతని మీద రౌడీషీట్ ఓపెన్ చేసి, ఆ ఇన్సిడెంట్‌ను దృష్టిలో పెట్టుకుని ప్రతిసారీ పోలీసు స్టేషన్‌కు పిలిపించి, ఇబ్బంది పెట్టి ఇంకా నేరస్తుడిగా తయారుచేయడం తప్పు. అతనిలో మార్పులు తీసుకరావడానికి ప్రయత్నం చేయాలని నేను చాలా స్పెసిఫిక్‌గా చెప్పాను. చాలా కేసులను అప్‌డేట్ చేశారు. ప్రతి సంవత్సరం కూడా అప్‌డేట్ చేయడం జరుగుతోంది. మధ్యలో సీనియర్ ఆఫీసర్స్ ఓపెన్ అయిన రౌడీ షీట్స్‌ను తెప్పించుకుని, రెవ్యూ చేసి సదరు వ్యక్తి ఎలిజిబుల్ అనుకుంటే దాన్ని కంటిన్యూ చేస్తారు, లేదంటే మూసివేయడం జరుగుతుంది. Reasons for opening the rowdy sheets ను రైటింగులో కరెక్ట్‌గా రికార్డు చేయమని చెప్పడం జరిగింది. ఓవైసీగారు మాట్లాడుతూ, రౌడీషీట్స్ ఓపెన్ చేయబడిన వారిలో ఎంతమంది చనిపోయారు, ఎంతమంది బ్రతికి వున్నారని అడిగారు. లేటెస్ట్ అప్‌డేషన్ జరుగుతోంది. హైదరాబాదు సిటీలో మొత్తం 1239 రౌడీషీట్స్ వున్నాయి. In the city itself, 62 rowdy sheets were recently closed. They opened 34 new rowdy sheets in the city and in total, there are 1211 rowdy sheets as on today. Regular reviews are going on. It is not true that the names of the dead people are also figuring. In the recent days, whenever the senior officers are visiting the police stations, they are verifying the records and if they are satisfied, they are closing the rowdy sheets then and there itself. They are not waiting for the year ending. If there are any specific issues, they can pass on the information to me. I will get it verified.

SRI ASADUDDIN OWAISI: I would like to know as to whether the nine conditions that have been laid down by the High Court in the case of ***S.Satyanarayna Vs. Government of Andhra Pradesh*** will become part and parcel of the new Manual. The Hon'ble Home Minister has in fact generalised the conditions wherein a rowdy sheet can be opened. I would like to know as to whether

they are going to incorporate the new conditions in the new Police Manual. We want an assurance from the Hon'ble Home Minister in this regard.

Secondly, I would request the Hon'ble Minister for Home to supply the 1211 files pertaining to rowdy sheeters. We would like to see as to whether reasons were given or not because in many cases, reasons are not being given. People are not able to lead their lives in a peaceful manner.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డిః అధ్యక్షా, మంత్రిగారు మాట్లాడుతూ స్పెసిఫిక్ కేసులు ఏమైనా వుంటే చెప్పమన్నారు. మా దగ్గర ప్రసాద్ అనే వ్యక్తి ఓల్డ్ మలక్‌పేట, చాదర్‌ఘాట్‌లో బస్సు గాలి తీశాడని అతని మీద రౌడీషీట్ ఓపెన్ చేశారు. ఎన్నిసార్లు చెప్పినా తీసేస్తాం, తీస్తేస్తామంటారే గాని ఆ రౌడీషీట్‌ను తీసేయడం లేదు. ఒక ఆఫీసర్ వస్తాడు, ఫైల్ ఓపెన్ చేస్తాడు. డిసెంబర్ వచ్చిందని ఆ ఫైలు మళ్లీ వెనక్కుపోతుంది.

SRI T.DEVENDER GOUD: I would first like to answer to the queries raised by Sri Asaduddin Owaisi. We would definitely incorporate the guidelines prescribed by the Hon'ble High Court in S.Satyanarayana's case in the new Manual. We will update the Manual. We will take appropriate action in this particular issue. Secondly, with regard to the production of 1211 files pertaining to rowdy sheeters, we have no objection. The Members can see the files in the Chambers of the Hon'ble Speaker. Sri N.Indrasena Reddy has mentioned a specific case and I will definitely verify it.
ఉ. 9.00

## ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లోని అద్యాపకుల పదవుల భర్తీ

ప్రశ్న నెం . 72 (4439 – డబ్ల్యు)

డా.ఎమ్.వి.మైసూరా రెడ్డి, శ్రీ జె.సి.దివాకర్ రెడ్డి(తాడిపత్రి), శ్రీ కన్నా లక్ష్మీనారాయణ(పెదకూరపాడు), శ్రీ ఎస్.చంద్ర శేఖర్(పాలేర్) – గౌరవనీయులైన ముఖ్య మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియ చేస్తారా?

అ) రాష్ట్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలలో కాంట్రాక్టు ప్రాతిపదికపై ప్రభుత్వం లెక్చరర్‌లను నియమించిందా?
ఆ) ప్రభుత్వ జూనియర్ కళాశాలలలో ప్రస్తుతనమున్న ఖాళీలను భర్తీ చేసే ప్రతిపాదనలు ఏమైనా ఉన్నాయా?

**ముఖ్యమంత్రి తరపున సాంకేతిక విద్యాశాఖా మంత్రి (శ్రీ ఎమ్.దామోదర్ రెడ్డి):–**

అ)అవునండీ. జూనియర్ కళాశాలలలో కాంట్రాక్ట్ ఫ్యాకల్టీని నియమించుకునేందుకు కళాశాల అభివృద్ధి సంఘాలను ప్రభుత్వం అనుమతించింది.
ఆ) అవునండీ. ప్రస్తుత విద్యా సంవత్సరానికి కాంట్రాక్టు ఫ్యాకల్టీని నియమించుకునే ప్రతిపాదనలు పరిశీలనలో ఉన్నాయి.

డా.ఎమ్.వి.మైసూరా రెడ్డిః మేడమ్ స్పీకర్, నిన్ననే సుధీర్ఘంగా సభలో చదువుల పండుగ జరుపుకున్నాము. కాని చదువుకునే వారికి చదువు చెప్పడానికి లెక్చరర్ పోస్టులు చాలా ఖాళీలున్నాయి. జూనియర్ లెక్చరర్ పోస్టు అంటే జీతం లేక ఉద్యోగం అన్నట్టుగా ఉంది. కాంట్రాక్ట్ బేసిస్ క్రింద పని చేసే లెక్చరర్లకు జీతాలు ఇవ్వడం లేదని గత శాసనసభలో అడిగితే వెంటనే చెల్లిస్తామని చెప్పారు. కాని ఇప్పటివరకు రెండు నెలల జీతాలు మాత్రమే ఇచ్చారు, మిగతాది ఇవ్వలేదని అన్నారు. వారి చెల్లింపుల గురించి చెప్పాలని కోరుతున్నాను. రెండవ ప్రశ్న ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఉన్న ఖాళీలను భర్తీ చేసే ప్రతిపాదనలున్నాయా? అంటే యస్ అన్నారు. Proposals are under examination for engaging contract faculty for the current

academic year. నాకు అర్థం కాలేదు. ఉద్యోగాలలో నియమించుతారా? కాంట్రాక్ట్ పద్ధతిని కొనసాగించుతారా? అనే వాటి గురించి కాటగారికల్‌గా చెప్పాలి. వారిని ప్రతి సంవత్సరం కొనసాగిస్తారా? లేదా? అనేది ఈ సభకు వివరించాలి.

శ్రీ ఎమ్.దామోదర్ రెడ్డిః జూనియర్ కాలేజీలలో పోస్టులు ఖాళీగా ఉన్న మాట వాస్తవము. 2000 అక్టోబర్‌లో కాంట్రాక్ట్ బేసిస్‌లో ఫాకల్టీలను ఫిలప్ చేయాని కాలేజి డెవలప్‌మెంట్ కమిటీ జిఒ ఇష్యూ చేయడం జరిగింది. 2000-01లో దాదాపు 1400 మంది లెక్చరర్స్‌ను, 2001-02లో 1930 మంది లెక్చరర్స్‌ను అపాయింట్ చేయడం జరిగింది. దీనికి సంబంధించి 2001లో రు.2.97కోట్లు విడుదల చేయడం జరిగింది. 2001-02లో రు.10కోట్లు విడుదల చేయడం జరిగింది. వారికి మొత్తం రు.12.97కోట్లు విడుదల చేయడం జరిగింది. ఎలాంటి డ్యూస్ లేవు. రెగ్యులర్‌గా పేమెంట్ చేస్తున్నాము. రాష్ట్ర వ్యాప్తంగా సుమారు నాలుగు వేల పోస్టులు ఖాళీగా ఉన్నాయి. గత సంవత్సరం 124 కొత్త జూనియర్ కాలేజీలను శాంక్షన్ చేశారు. కాబట్టి 600 పైగా జూనియర్ లెక్చరర్ పోస్టులు అపాయింట్ చేయడం జరిగింది. ఎస్‌సి, ఎస్‌టి బ్యాక్‌లాగ్ పోస్టులను అపాయింట్ చేయడం జరిగింది. ఖాళీలు ఉన్న చోట కాంట్రాక్ట్ బేసిస్‌లో ఫాకల్టీని నింపడానికి ప్రభుత్వం వెంటనే అనుమతి ఇవ్వబోతుంది.

శ్రీ జె.సి.దివాకర్ రెడ్డిః అధ్యక్షా, గవర్నమెంట్ జూనియర్ కాలేజీలలో కాలేజీ డెవలప్‌మెంట్ కమిటీ ద్వారా ఫిలప్ చేయాలని మంత్రిగారు చెబుతున్నారు. కమిటీలలో రు.10 వేలు కట్టిన వారే సభ్యులు కావాలని గవర్నమెంట్ జీఓ ఇచ్చింది. ఇది అప్రజాస్వామికం . ప్రజాస్వామికంగా ఉండేలా దీనిని సవరించాలని కోరుతున్నాను.

శ్రీ సున్నం రాజయ్య(భద్రాచలం)ః అధ్యక్షా, గత శాసనసభలోనే లెక్చరర్స్ విషయాలను పరిశీలించి వారికి సకాలంలో వేతనాలు ఇస్తామని ఆనాడు మంత్రిగారు హామీ ఇచ్చారు. అది ఇంతవరకు అమలు జరగలేదు. వారికి కాంట్రాక్టు బేసిస్‌లో పని చేసే వారికి ఆరు నెలల నుండి జీతాలు లేవు. వారిలో అభద్రతా భావం కలుగుతోంది. 25 మంది జూనియర్ కాలేజీలలో కాంట్రాక్ట్ బేసిస్‌లో పని చేస్తున్నారు. వారికి జీతాలు ఇచ్చే పరిస్థితి లేదు.

శ్రీ పల్లె రఘునాథ రెడ్డి(నల్లమడ)ః అధ్యక్షా, ఇప్పుడే మంత్రిగారు రాష్ట్ర వ్యాప్తంగా నాలుగు వేల జూనియర్ లెక్చరర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయన్నారు. వాటిలో కొన్నిటిని అయినా అర్హత గల స్కూల్ అసిస్టెంట్‌లకు ప్రమోషన్ ఇచ్చి ఫిలప్ చేసే ఆలోచన ప్రభుత్వానికి ఉందా? కాంట్రాక్ట్ బే సిస్‌లో ఫిజిక్స్, మాథ్స్, కెమిస్ట్రీ వంటి టెక్నికల్ సబ్జక్టులలో లెక్చరర్స్ దొరకడం లేదు. ప్రక్కన ఉన్న ప్రభుత్వ కళాశాలలో పార్ట్ టైమ్ లెక్చరర్స్‌ను తీసుకునే అవకాశం ఉంది. కాంట్రాక్ట్ బేసిస్‌లో పని చేసే వారికి ఇన్విజిలేషన్, స్పాట్ వాల్యుయేషన్ చేయడానికి అవకాశం ఇస్తుందా? కాంట్రాక్ట్ బేసిస్‌లో రిజర్వేషన్ పాటిస్తున్నారా?

శ్రీ పి.వేణుగోపాల రెడ్డి(రాయదుర్గ్)ః అధ్యక్షా, 1982-83 నుండి ఈ విధానం డిగ్రీ కాలేజీలలో, జూనియర్ కాలేజీలలో ప్రవేశ పెట్టడం జరిగింది. 1996లో సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు ఒరిస్సా ప్రభుత్వానికి ఇచ్చిన ఆదేశాల మేరకు మన ప్రభుత్వం 1996లో 130 మందిని డిగ్రీ కాలేజీల్లోను, 250 మందిని జూనియర్ కాలేజీలోను భర్తీ చేయడం జరిగింది. వారిని పర్మినెంట్ చేయడం జరిగింది. మిగిలిన వారికి సంబంధించి పెండింగులో ఉంది. ట్రిబ్యునల్ 1998 వరకు ఉన్న వారిని 600 రోజులు వరుసగా పని చేసిన వారిని రెగ్యులరైజ్ చేయమని తీర్పు ఇచ్చింది. ఇప్పటి వరకు అది అమలు జరగలేదు. అనంతరావు , అడ్వకేట్ జనరల్ ప్రభుత్వ విషయాలలో సలహాదారుగా ఉన్న ఆయన హైకోర్టు నుండి డబ్ల్యు.ఎ. నెం .366/2001 తీర్పుకు అనుగుణంగా సర్వీస్ రెగ్యులరైజ్ చేయమన్న సలహాను ఇంత వరకు పాటించలేదు. దీనిని అమలు చేయడానికి చర్య తీసుకోవాలి.

శ్రీ ఎమ్.దామోదర్ రెడ్డిః అధ్యక్షా, దివాకర్ రెడ్డిగారు అడిగిన ప్రశ్నకు సమాధానంగా కాంట్రాక్ట్ బేసిస్‌లో పని చేసే లెక్చరర్స్‌కు సిటీ ఏరియాలో వారికి నెలకు రు.4 వేలు, రూరల్ ఏరియాలో వారికి నెలకు రు.5 వేలు ఇస్తున్నారు. పల్లె రఘునాథ రెడ్డి, రామకృష్ణా రెడ్డి, మిగతా గౌరవ సభ్యులు కూడా అడిగారు. స్కూల్ అసిస్టెంట్సుకు ప్రమోషన్సు ఇచ్చి నియామకం చేస్తారా? అని అడిగారు. దాని గురించి ట్రిబ్యునల్‌లో, హైకోర్టులో ప్రమోషన్సు గురించి కేసులు పెండింగులో ఉన్న మాట వాస్తవము. హైకోర్టు ఆదేశాల ప్రకారం ఈ జూనియర్ లెక్చరర్స్ ప్రమోషన్సు విషయం ట్రిబ్యునల్ కూడా డైరెక్షన్ ఇవ్వడం జరిగింది. పర్మినెంట్ సర్వీసెస్ వారికి రూల్ ప్రకారం శాలరీస్ వస్తున్నాయి. స్కూల్ అసిస్టెంట్సుకు కాని, ట్రైబల్ వెల్ఫేర్ స్కూల్సులో పని చేసే వారికి జూనియర్ లెక్చరర్ ప్రమోషన్సు కావాలని కోర్టుకు వెళ్లడం జరిగింది. దాని గురించి ప్రత్యేకంగా కోర్టు డైరెక్షన్ ఇచ్చింది. దాని ప్రకారం నియామకాలు ఆపడం జరిగింది. జూనియర్ లెక్చరర్స్ ప్రమోషన్సు కొరకు ట్రిబ్యునల్ డైరెక్షన్ ఇచ్చింది. దానిని పరిశీలనలోకి తీసుకొని తద్వారా జూనియర్ లెక్చరర్స్ కావాలని కోరుతున్నారో వారందరికీ ప్రమోషన్సు ఇచ్చే ప్రక్రియను ప్రారంభం చేస్తున్నామని మీద్వారా గౌరవ సభ్యులకు తెలియ చేస్తున్నాను.

ఉ. 9.10

## రాష్ట్రంలో మినీ ఫిషింగ్ హార్బర్లు జెట్టీల ఏర్పాటు

ప్రశ్న నెం.73(4537-ఒ)

శ్రీ రెడ్డి సత్యనారాయణ(మడుగుల) : గౌరవనీయులైన మత్స్య పరిశ్రమల శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ) రాష్ట్రంలోని ఒమత్స్య పరిశ్రమాభివృద్ధి కోసం 3 మినీ ఫిషింగ్ హార్బర్లు, 14 జెట్టీలను నిర్మిస్తున్న విషయం వాస్తవమేనా?
ఆ) అయితే, అట్టి మూడు మినీ ఫిషింగ్ హార్బర్లు, 14 జెట్టీలను ఎక్కడెక్కడ నిర్మిస్తున్నారు? వాటికి అయ్యే అంచనా వ్యయం ఎంత?

**వెనుకబడిన తరగతుల సంక్షేమం, మత్స్య పరిశ్రమల శాఖ మంత్రి (శ్రీ ఎన్. నరసింహారావు):**

అ) లేదండీ. ఒక సమగ్ర ఫిషింగ్ హార్బర్, 3 చేపలు దించే జెట్టీలు, చేపలను దించే 15 కేంద్రాలలో తీర ప్రాంత సదుపాయాలు కల్పించడం వంటి చర్యలు చేపట్టాలని ప్రతిపాదించడమైనది.
ఆ) రాష్ట్రంలో ఒక ఫిషింగ్ హార్బర్ బియ్యపు తిప్ప, అంతర్వేదిపాలెం, ఈస్ట్ గోదావరిలో 6 కోట్ల రూపాయలతో , అదేవిధంగా మూడు జెట్టీలు – లక్కీపురం పల్లెపాలెం, కృష్ణా జిల్లాలో, రూ. 1 కోటి 90 లక్షలతో, ఓడలరేవు, తూర్పు గోదావరిలో ఒక కోటి రూపాయలతో, గుండయ్యపాలెం, ప్రకాశంలో రూ. 86 లక్షలతో మూడు జెట్టీలు ప్రతిపాదించడమైనది. ఇక వేలంపాట గది, వలలను మరమ్మతు చేసే షెడ్లు, గేర్ షెడ్లు, చేపలను ఎండబెట్టే ఆరణ చోటు యార్డు మున్నగువంటి వాటితో సహా చేపలను దించే కేంద్రాలు మొదలైనవి కృష్ణా జిల్లాలోని మైనవాని లంకలో రూ. 14 లతో, కృష్ణా జిల్లాలోని ఏటిమొగలో రూ. 50 లక్షలతో, ప్రకాశం జిల్లాలోని ఓడరేవులో రూ. 77 లక్షలతో, ప్రకాశం జిల్లాలోని కొత్తపట్నంలో రూ.77 లక్షలతో, శ్రీకాకుళం జిల్లాలోనిబారువ-కొత్తూరులో రూ. 84 లక్షలతో, మంచినీళ్లపేట/నువ్వులరేవు రూ. 84 లక్షలతో, బండారువారిపేట/కళింగపట్నం లో రూ.84 లక్షలతో, విజయనగరం జిల్లాలోని చింతపల్లిలో రూ.84 లక్షలతో, ముక్కంలో రూ.83 లక్షలతో, విశాఖపట్నం జిల్లాలోని పుడిమడకలో రూ.84 లక్షలతో, పశ్చిమ గోదావరి జిల్లాలోని పేరుపాలెం (దిబ్బలపాలెం) రూ.89 లక్షలు, గుంటూరు జిల్లాలోని గొండి

సముద్రంలో రూ. 89 లక్షలు, నెల్లూరు జిల్లాలోని మైపాడులో రూ. 86 లక్షలు, ఇసుకపల్లి పట్టపుపాలెంలో రూ.86 లక్షలు, తాటిచెట్లపాలెంలో రూ.85 లక్షలు – మొత్తం రూ. 21 కోట్ల 32 లక్షలతో ఈ ప్రతిపాదనలు పంపడం జరిగింది.

శ్రీ రెడ్డి సత్యనారాయణ : అధ్యక్షా, ఇది చాలా ముఖ్యమైన ప్రశ్న. భారతదేశంలో ఎక్కడా లేనివిధంగా మన అదృష్టవశాత్తూ రాష్ట్రంలో ఇచ్ఛాపురం నుంచి 974 కిలోమీటర్ల తీర ప్రాంతం ఉంది. కాని మత్స్య సంపద చూస్తే చాలా తక్కువ ప్రొడక్షన్ ఉంది. ఫిషింగ్ కోసం కేవలం కంట్రీ బోట్స్ మాత్రమే ఉపయోగిస్తున్నాము. దీనివల్ల ఎక్కువ లోతుకు వెళ్లి చేపలు పట్టలేని పరిస్థితిలో ఉన్నామన్న సంగతి మంత్రిగారికి తెలుసు. అందువల్ల ఈ జెట్టీలుగాని, ఇంటిగ్రేటెడ్ ఫిషింగ్ హార్బర్స్ కొరకుగాని సుమారు రూ. 20 కోట్లతో సెంట్రల్ గవర్నమెంట్‌కు ప్రపోజల్స్ పంపించామన్నారు. వెంటనే వాటిని పూర్తి చేసినట్లయితే మత్స్య ఫిషింగ్‌ను ఎక్కువ చేసి మత్స్య సంపదతో పాటు రాష్ట్ర ఆర్థిక సంపదను కూడా పెంచుకొనే అవకాశం ఉంది. ఫిషర్‌మెన్‌కు నూటికి నూరు పాళ్లు ఇళ్లు కట్టాలని, వారి పిల్లల చదువుకు స్కూల్స్ పెట్టాలని, అందుకు ఎన్.సి.డి.సి. కార్యక్రమాన్ని అమలు చేయాలని గతంలో నేను మంత్రిగా ఉన్నప్పుడు కొన్ని ప్రాంతాలలో అమలుచేయడం జరిగింది. మిగతా ప్రాంతాలలో అవ్వని పరిస్థితి ఉంది,కాబట్టి వాటిని పూర్తి చేయాలని కోరుతున్నాను. అన్నింటికంటే ముఖ్యంగా అతి పురాతనమైనటువంటి మొట్టమొదటి మునిసిపాలిటీ భీమునిపట్నం . అక్కడ ఒక జెట్టీ కట్టాలని అనేక పర్యాయాలు విజ్ఞప్తి చేయడం జరిగింది. అందుకు ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకోవాలని కోరుతున్నాను. ప్రభుత్వం తగు చర్యలు తీసుకొని రాష్ట్రంలో మత్స్య సంపదను అభివృద్ధి చేసి తద్వారా రాష్ట్రాభివృద్ధికి కృషి చేయాలి, మంత్రిగారిని సమాధానం చెప్పవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ ఎన్. నరసింహారావు : అధ్యక్షా, రెడ్డి సత్యనారాయణగారు చెప్పినట్టు మన ఆంధ్ర రాష్ట్రానికి సుమారు వెయ్యి కిలోమీటర్ల తీర ప్రాంతం ఉంది. వెయ్యి కిలోమీటర్లలో మూడు ఫిషింగ్ హార్బర్లు ఉన్నాయి, ప్రభుత్వం కొత్తగా రెండు ఫిషింగ్ హార్బర్లను ఏర్పాటుచేయడం జరుగుతోంది. మచిలీపట్నంలో ఒకటి నిర్మాణంలో ఉంది. అదేవిధంగా కృష్ణపట్నంలో నిర్మాణం జరగబోతున్నది. అదేవిధంగా జెట్టీలను ఏర్పాటుచేయాలంటే కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం 50:50 ఖర్చుతో చేయాలి. కాబట్టి కేంద్ర ప్రభుత్వానికి ఈ ప్రతిపాదనలు పంపించాము. అక్కడినుంచి అందవలసిన డబ్బు రిలీజ్ కాగానే ఇవన్నీ ఒకేసారి చేపట్టడం జరుగుతుంది. అదేవిధంగా ఫిషర్‌మెన్‌కు ఇళ్ల నిర్మాణం నిమిత్తం గతంలో రూ. 25 వేల చొప్పున ఇచ్చేవారు. ఈరోజు కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే మొత్తాన్ని రూ. 40 వేలకు పెంచడం జరిగింది. 3 వేల ఇళ్లు కూడా సాంక్షన్ చేయడం జరిగింది. 25 వేల ఇళ్లు కావాలని కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదన పంపడం జరిగింది. ఇక వారు భీమునిపట్నంలో ఫిషింగ్ హార్బర్‌గురించి చెప్పారు. వైజాగ్‌లో ఉన్న ఫిషింగ్ హార్బర్‌ను కమర్షియల్ హార్బర్‌గా డెవలప్‌చేసే నిమిత్తం భీమునిపట్నానికి షిఫ్ట్ చేయాలని విశాఖపట్నం పోర్ట్ ట్రస్ట్‌వారు ఒక ప్రతిపాదన పెట్టడం జరిగింది. అయితే ఫిషింగ్ బోట్ల యజమానులు భీమునిపట్నం వెళ్లడానికి ఒప్పుకోకపోవడం వల్ల కొంత ఆలస్యం జరిగింది. కాని ఇప్పటి హార్బర్లో సరైన సౌకర్యాలు లేకపోవడంవల్ల వారు కూడా భీమునిపట్నం వెళ్లడానికి ఒప్పుకొన్నారు. దానిమీద అక్కడి జిల్లా కలక్టరు సమక్షంలో ఒక సమావేశాన్ని ఏర్పాటుచేసి ఆ తీర్మానాన్ని ఇండియన్ పోర్ట్స్ ఎసోసియేషన్, న్యూఢిల్లీ వారికి పంపడం జరిగింది. వారు పర్మిషన్ ఇవ్వగానే భీమునిపట్నంలో మెయిన్ ఫిషింగ్ హార్బర్‌ను ఏర్పాటుచేసే ప్రయత్నాలు జరుగుతున్నాయి.

శ్రీ జి. అప్పల సూర్యనారాయణ (శ్రీకాకుళం) : అధ్యక్షా, నా నియోజకవర్గంలోని బకవానిపేటలో ఏ నిర్మాణాలు చేయాలన్నా ఫిషరీస్ డిపార్ట్‌మెంట్ వారికి కట్టడానికి సరైన ఇంజనీరింగ్ స్టాఫ్ లేక గతంలో అనుకొన్న స్థాయిలో కట్టలేదు. అదేవిధంగా మెయింటెనెన్స్‌కు కూడా ఎక్స్‌పీరియన్స్‌గల లేకపోవడంవల్ల నిర్మాణాలు కూలిపోతున్నాయి. అలాంటి పరిస్థితులలో రూ.80 లక్షలు రిపేర్స్‌కోసం పెట్టామన్నారు. అందువల్ల డిపార్ట్‌మెంట్‌లో కన్‌స్ట్రక్షన్ కోసం, మెయింటెనెన్స్‌కోసం ఒక ఏజెన్సీని ఏర్పాటుచేయడమో లేక వేరే డిపార్ట్‌మెంట్‌కు అప్పజెప్పి అయినా సరే కన్‌స్ట్రక్షన్, మెయింటెనెన్స్ బాగా ఉండేట్టు ప్రత్యేకమైన చర్యలు తీసుకోవాలని మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ ఆర్.ఎస్. డి.పి. అప్పల నరసింహరాజు(భీమునిపట్నం) : భీమునిపట్నంలో లైట్ హౌజ్ మరియు పోర్ట్ ఆఫీసు ఉన్నాయి. విశాఖపట్నం పోర్ట్‌వారు అక్కడ ఫిషింగ్ హార్బర్‌ను ఏర్పాటుచేస్తామని, జెట్టీ ఏర్పాటుచేస్తామని 124 ఎకరాల స్థలాన్ని కూడా సేకరించడం జరిగింది. విశాఖపట్నంలోని ఫిషింగ్ హార్బర్‌ను ఉపయోగించుకొనే మత్స్యకారులలో 80 శాతం మంది భీమునిపట్నం వారే. అయితే ఫిషింగ్ హార్బరును షిఫ్ట్ చేయడానికి మరబోట్ల యజమానులు అంగీకారం తెలుపకపోవడంవల్ల జాప్యం జరిగిందని మంత్రిగారి సమాధానంలో చెప్పారు. అయితే విశాఖపట్నం, భీమునిపట్నంలోని బోట్ల యజమానులు మొన్న అందుకు అంగీకరించారు, కేంద్రంనుంచి దీని అనుమతికోసం పంపించామంటున్నారు. భీమునిపట్నంలో మినీఫిషింగ్ హార్బర్ ఏర్పాటుకు, జెట్టీల ఏర్పాటుకు తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. ఎప్పటిలోగా చేసే విషయం మంత్రిగారు తెలియజేయాలని కోరుతున్నాను.

శ్రీ ఎం. వెంకట రమణారావు(కూచినపూడి) : అధ్యక్షా, కొత్తగా హార్బర్‌కు, జెట్టీలకు ప్రపోజల్స్ పంపించామని మంత్రిగారు అంటున్నారు. 1975లో నా నియోజకవర్గంలోని నిజాంపట్నంలో 60 బోట్స్‌ను నిలుపుకొనడానికి అవకాశం ఉండేవిధంగా ఆ రోజున హార్బర్‌ను సాంక్షన్ చేయడం, మినీ ఫిషింగ్ హార్బర్ నిర్మాణం చేయడం జరిగింది. కాని ఇప్పుడు నిజాంపట్నం హార్బర్‌లో 400 మెకనైజ్డ్ బోట్స్‌నుగాని, నాన్-మెకనైజ్డ్ బోట్స్‌నుగాన నిలుపుకొనే పరిస్థితి వచ్చింది, ఈరకంగా అక్కడ విపరీతంగా రద్దీ పెరిగిపోయింది. దీనివల్ల అక్కడ వీటిని నడుపుకొనడానికి లోకల్, నాన్-లోకల్ అనే సమస్యలు ఉత్పన్నం అవుతున్నాయి. అందువల్ల నిజాంపట్నం హార్బర్‌ను డెవలప్ చేసే విషయంలో మంత్రిగారు చొరవ తీసుకోవాలి. అట్లాగే రాష్ట్రంలో మత్స్యకారులకు సంబంధించి 3 వేల ఇళ్లు మంజూరు అయ్యాయని మంత్రిగారు చెప్పారు. ఆ 3 వేల ఇళ్లలో ఏ ఏ జిల్లాకు ఎన్నెన్ని ఇచ్చారో చెప్పవలసిందిగా మంత్రిగారిని కోరుతున్నాను.

ఉ.9.20

శ్రీ కాగిత వెంకట్రావు: మూడు మిని షిప్పింగు హార్బర్స్ కోసం ఏక్షన్ లేదు . 15 చోట్ల నిర్మాణం చేయాలని తీసుకున్న నిర్ణయానికి ముఖ్యమంత్రిగారిని, మంత్రిగారిని, ఈ ప్రభుత్వానికికూడా నేను అభినందిస్తున్నాను . ఇప్పుడు శ్రీ రెడ్డి సత్యనారాయణగారు చెప్పారు . తడ నుంచి ఇచ్చాపురం వరకు వున్న మత్స్యకార్మికులు, వేటనే ప్రధాన వృత్తిగా పెట్టుకుని జీవించేటటువంటి వారికి , వెటాడిన చేపలను ఆరబెట్టుకోవడానికి,స్టోరేజి చేసుకోవడానికి అవకాశం లేని సమయంలో మంచి అవకాశం ఏర్పాటు చేయడం జరిగింది . నా నియోదకవర్గంలో లక్ష్మీపురం, పల్లిపాలెంలో, ఇచ్చిన జెట్టిని ఎప్పటిలోగా పూర్తి చేస్తారు? కేటాయించిన ఎమౌంటు ఎంత? వీటన్నిటిని కూడా నిర్మాణం చేయాలని ప్రణాళికను పెట్టుకున్నారు కాబట్టి ఎప్పటిలోగా పూర్తి చెయాలని అనుకుంటునానరు తెలియచేయాల్సిందిగా మంత్రిగారితో కోరుతున్నాను .

శ్రీ కె. అచ్చన్నాయుడు (హరిశ్చంద్రాపురం)- అధ్యక్షా, శ్రీకాకుం జిల్లాలోని ఫిషింగు హారబరు పూర్తిస్థాయిలో అభివృద్ధి చెయడానికి ఈ మధ్య కాలంలో రాష్ట్రప్రభుత్వం కెనడా దేశానికి చెందిన బ్రయిల్డు అనే ప్రైవేటు కంపెనికి అప్పచెప్పిన మాట వాస్తవమా? ఒకవేళ ఆ కంపెనికి అప్పచెప్పితే ఇంతవరకు ఆ కంపెని వారు తీసుకున్న చర్య ఏమిటి తెలియాలని కోరుతున్నాను .

శ్రీ గద్దె బాబూరావు (చీపురుపల్లి)- అధ్యక్షా, తమిళనాడు సరిహద్దు నుంచి ఒరిస్సా సరిహద్దు వకు 900 కి .మి . తీర ప్రాంతం వుంది . దాంట్లో శ్రీకాకుళం జిల్లాకు 212 కి . మి . తీర ప్రాంతం వుంది . ఎచ్చర్ల నియోదకవర్గంలో 47 కి . మి . తీర ప్రాంతం వుంది . ఒకటి, రెండు జెట్టిలు శ్రీకాకుళం జిల్లాలో ప్రవేశపెట్టాము అంటున్నారు . ఇది న్యాయబద్దం కాదు . 121 కి . మి . వున్న శ్రీకాకుళం, ఎచ్చర్ల తీర ప్రాంతంలో అనువైన స్థలాలు జెట్టిలు పెట్టడానికి వున్నాయి . ఫిషింగు హార్బరు

కట్టడానికి అనువైన స్థలాలు వున్నాయి . ఉదా– కొచ్చెరాల కోట, పాలెంపల్లి లో అనువైన స్థలాలు వున్నాయి . వీటికి జెట్టీలు, ఫిషింగు హార్బరు పెడతారా? ఎప్పటిలోగా పెడతారని మంత్రిగారిని అడుగుతున్నాను .

శ్రీ ఎన్. నర్సింహారావు –– శ్రీ నర్సింహరాజుగారు మాట్లాడుతూ, ఇంజనీరింగు స్టాఫ్ డిపార్టుమెంటుకు ఇవ్వలేదని అన్నారు . ఈ పనులన్ని ఇంజనీరింగు స్టాఫ్‌కు ఇచ్చి పనులన్ని చేపట్టడం జరుగుతుంది . భీమునిపట్నం శాసనసభ్యులు, భీమునిపట్నం ఫిషింగ్ హార్బరు గురించి చెప్పడం జరిగింది . గతంలో ఆలస్యం అయినప్పటికీ విశాఖపట్నం పోర్టు ట్రస్టు వారు భీముని పట్నంలో పెద్ద ఫిషింగు హార్బరును ఏర్పాటు చెయడానికి ముందుకు వచ్చారు . అన్నిటికి పోర్ట్సు ఎసోసియేషన్ వారి దగ్గెర నుంచి పర్మిషన్ రాగానే అతి తొందరలో చేపట్టడానికి ప్రయత్నం చేస్తాము . చాలా కారణాలు వున్నాయి . అక్కడ ట్రాన్సు ఎక్సుపోర్టు చేసేటప్పుడు అక్కడ వున్న ఐరన్ ఒర్‌గాని, ఆయిల్ వల్లగాని, డామేజి అవుతున్న సందర్భంలో మార్చాలని ప్రయత్నం చెస్తున్నాము . రమణగారు నిజాంపట్నం గురించి అడిగారు . నిజాంపట్నం హార్బరులో 120 పడవల కొరకు ఏర్పాటు చేశాము . పెంచాల్సిన అవసరాన్ని దృష్టిలో పెట్టుకుని బెంగుళూరు వారు ఎస్టిమేషన్ చేస్తే 900 కోట్ల 25 లక్షలకు రిపోర్టు ఇచ్చారు . కేంద్రప్రభుత్వం కూడా 50 పర్సెంటు ఇవ్వాలి . కాబట్టి, వారికి పంపించడం జరిగింది . నిధులు ఇవ్వగానే స్టార్టు చేయడం జరుగుతుంది . ఇళ్ల ఎలాట్‌మెంటు గురించి అడిగారు . గతంలో 3 వెలు ఇళ్లలో పెండింగులో కొన్ని , కొని సగంలో కొనిన, పూర్తిగా ప్రారంభించనటువంటివి కొన్ని ఉన్నాయి . వరంగల్, అనంతపూర్, శ్రీకాకుళం జిల్లాలలో వున్న పాతవాటికి ఇవ్వడం దరిగింది . మళ్లీ వచ్చిన ఈ 25 వేల ఇళ్లను జిల్లాలలకు ఎలాట్‌మెంటు చేయడం జరుగుతుందనితెలియచేస్తున్నాను . శ్రీ కాగిత వెంకటరావుగారు మాట్లాడుతూ, లక్ష్మీపురం, పల్లిపాలెం గురించి అడిగారు . కేంద్రప్రభుత్వం నిధులు విడుదల చేయగానే ఒక కోటి రూపాయలతో మిని జెట్టిని ఏర్పాటు చేయడానికి ప్రయత్నం జరుగుతున్నది . శ్రీ అచ్చయ్యనాయుడుగారు మాట్లాడుతూ, భవాని ప్రాజెక్టు గురించి అడిగారు . ఆ ప్రాజెక్టు గతంలో ఏర్పాటు చేసినప్పటికి అక్కడ వున్న వాతావరణం, సముద్రంలో వున్న పరిస్థితి వల్ల ఇంకొక కంపెని – కెనడా వారితో మార్చి నెలలో సర్వే చేయించాము . ప్రిలిమినరి రిపోర్టు ఇచ్చారు . ఫైనల్ రిపోర్టు 2గస్టు నెలలో ఇస్తామని చెప్పారు . దానికి కుడా ప్రాథమిక అంచనాల ప్రకారం 24 కోట్లు ఖర్చు పెట్టాల్సిన అవసరం వుంటుందని చెప్పారు . శ్రీ గద్దె బాబూరావుగారు మాట్లాడుతూ, తమిళనాడునుండి ఒరిస్సా వరకు తీర ప్రాంతం వుందని, అక్కడ ఎక్కువ కట్టాలని చెప్పారు . శ్రీకాకుళంలో ఎక్కువ కట్టాలని చెప్పారు . ప్రస్తుతం మూడు జెట్టీల కోసం ప్రయత్నం చెస్తున్నాము . ఫస్టు ఫేస్ అయిన తరువాత మిగిలినవి కట్టడానికి ప్రభుత్వం చొరవచూపుతుందని గారవసభ్యులకు తెలియచెస్తున్నాను .

## రాష్ట్రంలో తలసరి పాల వినియోగం

ప్రశ్న . నెం.74 ( 4545– ఒ .)

సర్వశ్రీ జె . బాబాజీరావు(గోపాలపురం), కె . విజయరామిరెడ్డి(ఉదయగిరి), జి.నగేష్(బోథ్), ఆర్.వి . భాంజ్‌దేవ్(సాలూర్), గద్దె బాబూరావు, డి.వి. బాలవర్దనరావు(గన్నవరం) –గౌరవనీయులైన పశుసంవర్దక, పాడి పరిశ్రమ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా?

అ) పాల తళసరి వినియోగాన్ని సంక్షేమ స్థిరాస్థిగా పరిగణించిన మాట వాస్తవమెనా?

ఆ) ప్రజలలో పాల వినియాగాన్ని పెంచడానికై ప్రభుత్వం తీసుకున్న చర్యలేమిటి?

**పశు సంవర్దక, పాడి పరిశ్రమాభివృద్ది శాఖ మంత్రి ( శ్రీ నిమ్మల కిష్టప్ప )**

అ)	అవునండి .

ఆ)	తక్కువ దిగుడినిచ్చే స్థానిక ఆవులు, గేదెల ఉత్పాదకతను క్రాస్ బ్రీడింగు పైస్థాయికి శ్రేణీకరించడం ద్వారా మెరుగు పరచడానికై ప్రభుత్వం చర్యలను తీసుకొంటున్నది . పాడి పరిశ్రమాభివృద్ధి సహకార సంఘాలు, పశు సంవర్ధక సంస్థల ద్వారా మెరుగైన తాణా యాదమాన్య పద్ధతులకు కూడా ప్రభుత్వం వీలు కల్పిస్తుంది . 2020 విజన్ ప్రాణికిక ప్రకారం, 2010 నాటికి పాల తలసరి లభ్యత సిఫారసు చెసిన స్థాయిల కంటె మించగలవని ఆశించడమయింది. అంతేకాకుండా, పట్టణ గ్రామీణ వినియోగదారులకు పాలు, పాల ఉత్పత్తులను బాగా లభ్యంగా ఉండేటట్లు చేయడానికై మార్కెటింగు కార్యకలాపాలను పటిష్టపర్చడం జరుగుతున్నది .

శ్రీ జె.బాబాజీరావు – రైతులకు గవర్న మెంటు తరఫున పాలసరఫరా చెయడానికి గిట్టుబాటు ధర లభించెందుకు అన్ని గ్రామాలలో పాల కేంద్రాలను ఏర్పాటు చేస్తారా? ప్రైవేటు వ్యక్తులు రైతుల వద్ద పాలు కొనుక్కునె ధర ఆవుపాలు రు . 8,గే దెపాలు అయితే 10 రూపాయలు ఇస్తున్నారు . పేద రైతాంగాన్ని ఈ విధంగా ప్రైవేటువ్యక్తులు మోసగిస్తున్నారు . ఈనాడు వాటర్‌కు రు . 12–14 అయితే పాలు లీటరుకు రు . 10 లభిస్తున్నది . రైతులకు గిట్టుబాటుధర లభించెటట్లు ప్రభుత్వం ఏమి చర్య తీసుకుంటుందని మంత్రిగారిని మీ ద్వారా అడుగుతున్నారు .

శ్రీ జి . నగేష్ – అధ్యక్షా, పాలను ప్రతి వ్యక్తి వినియోగిస్తున్నాడు . పాల పరిశోధనా సంస్థ సిఫార్సు చెసింది . ఆంధ్రప్రదేశ్‌లో పాల ఉత్పత్తి ఎంత వుంది? ప్రతి వ్యక్తి రోజుకు ఎన్ని గ్రాములు పాలు వినియోగిస్తున్నాడో మంత్రిగారు చెప్పాలి .

శ్రీ గద్దె బాబురావు – అధ్యక్షా, ప్రైవేటు డేరిలో ఇందాక గారవసభ్యులుచెప్పినట్లు, ఆవుపాలు రు .8, గేదెపాలు రు . 10 వుంది . ప్రైవేటు డేరిలో దీనిని అభివృద్ధి చెయడానికి ఒక రూపాయి లీటరుకు పెంచడం దరిగింది . ప్రభుత్వ డేరిల నుంచి కూడా అదే రేటు ఇచ్చి తీసుకుంటాము . రెండవది – ఈ పాల వినియోగం పిల్లల దగ్గర నుంచి పెద్దలవరకూ పెరిగింది . తలసరి ఆదాయం పెరిగిన తరువాత మనం ఏరకంగా రాయితిలు, ఇచ్చి పాల ఉత్పత్తిని ఎక్కువగా చేయడానికి ఏమి చర్యలు తీసుకుంటున్నాము . గౌరవసభ్యులు చెప్పినట్లు మంచినీరు లీటరుకు రు . 12 వుండగా పాలకు లీటరుకు రు . 10 మాత్రమే వుంది .

ఉ. 9.30

ఇంతకు ముందు పాలలో నీళ్లు కలిపే వారు. ఇప్పుడు నీటిలో పాలు కలిపే పరిస్థితి ఉంది. రైతులకు ఉపయోగించే విధంగా లేదు. కనుక రైతులకు ఉపయోగించేట్లుగా ప్రైవేటు యాజమాన్యంతో పాటుగా పెంచడానికి అవకాశం ఉందా?

శ్రీ పి. లక్ష్మయ్యః అధ్యక్షా, ఎ.పి.డి.డి.సిలో గత కొన్ని సంవత్సరాల నుంచీ ఈ పాల ఉత్పత్తులు పేరుకుపోయి ఉన్న మాట వాస్తవం అవునా, కాదా? తలసరి వినియోగాన్ని ఇంక్రీజ్ చెయ్యడానికి కాకుండా, ఇతర రాష్ట్రాలలో అమ్ముతున్న మాట వాస్తవమా? తలసరి వినియోగం పెంచడానికి తీసుకునే స్పెసిఫిక్ కార్యక్రమాలేమిటి?

శ్రీ కె. రామచంద్ర రాజు(కలిదిండి)ః పల్లె ప్రాంతాలలో చిన్న రైతులు, వ్యవసాయ కూలీలు ప్రభుత్వం నుంచి డి.ఆర్.డి.ఎ మరియు ఇతర సంస్థల ద్వారా పాడి పశువులను కొనుక్కుని, దాని ద్వారా వారి ఆర్థిక పరిస్థితిని మెరుగుపరుచుకోడానికి చేస్తున్న ప్రయత్నంలో, పల్లెలలో ఆవుపాలు లీటరు రు. 8కి, గేదె పాలు రు. 10కి మధ్యదళారులు తీసుకుంటున్నారు. దాని వల్ల పేదలు

తగినంత ఆదాయం రాక చాలా ఇబ్బంది పడుతున్నారు. ప్రభుత్వం ద్వారా ఏ రేటు అయితే నిర్ణయించారో, ఆ పర్సంటేజ్ ప్రకారం పాలు తీసుకోడానికి ప్రతి గ్రామంలోను పాల సేకరణ కేంద్రాలను ఏర్పాటు చేస్తారా? గతంలో మా పశ్చిమ గోదావరి జిల్లాలో ఇటువంటి పాల కేంద్రాలు ఉండేవి. వాటిని మూసివేశారు. తిరిగి తెరిపించే ప్రయత్నం చేస్తారా?

శ్రీ డి.వి. బాలవర్ధన రావు: అధ్యక్షా, గ్రామీణ ప్రాంతాలలో పాల ఉత్పత్తి 70 శాతంగా ఉంది. గ్రామీణ ప్రాంతాలలో జనాభా కూడా 70 శాతంగా ఉంది. 230 గ్రాముల పాలు ప్రతి వ్యక్తీ తీసుకోవాల్సి ఉంటుంది. 160 గ్రాములు రాష్ట్రంలో తీసుకుంటున్నారు. రూరల్‌లో 120 నుండీ 130 గ్రాముల వరకే తీసుకుంటున్నారు. గ్రామీణ ప్రాంతాలలో పాల ఉత్పత్తిని ఎక్కువ చెయ్యడానికి స్కూలు పిల్లలకు, గర్భిణీ స్త్రీలకు సబ్సిడీ రేటు మీద పాలు ఇచ్చే ఆలోచన ఉందా?

శ్రీ నోముల నర్సింహయ్య: మిల్క్‌ను బాగా డ్రై చేసిన తరువాత దానిని ఫుడ్ గ్రెయిన్స్‌లో వాడడం వల్ల, కన్‌సంప్షన్ పెరిగే అవకాశం ఉంటుంది. అందు వల్ల రైతులకు కొంత లాభం కలుగుతుంది. ఈ ప్రయత్నం చేస్తారా? సీజన్‌లో పాలు కొనే పరిస్థితి లేదు. కల్లు అమ్ముడుపోకపోతే కుడితిలో పోస్తారు. పాలు అమ్ముడు పోకపోతే పెరుగు చేసి అమ్ముతున్నారు. అవసరాలకు రావడం లేదు. ఇది అనుబంధ పరిశ్రమ. శ్రద్ధ వహించాలి. పైకి మాటలు చెబుతున్నారు. అన్ని ఫుడ్ ఐటెమ్స్‌లోను పెట్టడానికి ఆలోచిస్తారా?

శ్రీ డి. నరేంద్ర కుమార్(పొన్నూరు): మంత్రిగారిని ఒక క్లారిఫికేషన్ అడుగుతున్నాను. తలసరి పాల వినియోగం ఎంత ఉంది? నిర్దేశించిన ప్రమాణాల కంటే ఎక్కువ ఉందా? తక్కువ ఉందా? తక్కువ ఉంటే ప్రజల పాల వినియోగాన్ని పెంచే విధంగా ప్రభుత్వపరంగా చర్యలు తీసుకుంటారా?

శ్రీ నిమ్మల కిష్టప్ప: గౌరవ సభ్యులు బాబాజీరావు గారు అడిగారు. ఆవు పాలు లీటరు రు. 8 అనీ, గేదె పాలు రు. 10 అనీ చెప్పారు. ప్రైవేట్ వారు ఎక్కువ ధరకు కొనుగోలు చేస్తున్నారన్నారు. ఎందుకంటే ప్రైవేట్ డెయిరీ వారు ఫ్లష్ సీజన్‌లో కొనడం లేదు. లీన్ సీజన్‌లో డిమాండ్ ఉండేటప్పుడు కొంటున్నారు. విజయ డెయిరీ (ఎ.పి.డి.డి.సి.ఎఫ్) రెండు సీజన్‌లలోను ఒకే ధరకు కొనుగోలు చేసి, రైతులకు సక్రమంగా మార్కెటింగ్ ఫెసిలిటీస్ ఇవ్వడం జరుగుతోంది. నగేష్‌గారు అడిగారు. భారత వైద్య పరిశోధనా మండలి ఎన్ని గ్రాముల పాలు వినియోగించుకోవాలనేది సిఫార్స్ చేసిందా అన్నారు. ఆరోగ్య పరిస్థితి దృష్ట్యా 230 గ్రాములు వినియోగిస్తే, బాగుంటుందని సిఫార్స్ చేశారు. ఆంధ్రప్రదేశ్‌లో 199 గ్రాముల చొప్పున అవైలబిలిటీ ఉంది. కన్‌సంప్షన్ మాత్రం 161 గ్రాములుంది. లక్ష్మయ్యగారు అడిగారు. ఉత్పత్తులు పేరుకుపోయిన మాట వాస్తవమా అన్నారు. బిజినెస్‌లో ఫ్లక్చ్యుయేషన్ ఉంటుంది. డిమాండ్ పెరుగుతూ, తగ్గుతూ ఉంటుంది. డిమాండ్ ఉండే టైములో అమ్ముకుంటారు. ప్రస్తుతం పౌడర్ ఉంది. వచ్చే రెండు నెలల కాలంలోపేరుకున్న నిలువలను పూర్తి చేస్తాము. రామచంద్రరాజుగారు చెప్పారు. మిల్క్ రూట్స్ డెవలప్ చెయ్యాలని అడిగారు. గత సంవత్సరం దాదాపు 30 బల్క్ కూలింగ్ సెంటర్స్‌ను ఏర్పాటు చేశాము. ఈ సంవత్సరం 64 సెంటర్స్‌ను ఏర్పాటు చేసి, మార్కెటింగ్ ఫెసిలిటీస్‌ను పెంచాలనే ఆలోచనతో ముందుకు పోతున్నాము. బాలవర్ధన రావుగారు అడిగారు. స్కూల్ పిల్లలకు పాలు ఇచ్చి, మిల్క్ కన్‌సంప్షన్ పెంచే విధంగా చేస్తే బాగుంటుందన్నారు. ఇది వెల్‌ఫేర్ డిపార్ట్‌మెంట్‌కు సంబంధించినది. ఆ రకంగా పిల్లలకు ఉపయోగించే అవకాశం ఉంటే ఆలోచించాలని రికమెండ్ చెయ్యడం జరుగుతుంది. నరేంద్ర కుమార్‌గారు అడిగారు. కన్‌సంప్షన్ పెంచడానికి చర్యల గురించి అడిగారు. 199 గ్రాముల చొప్పున అవైలబిలిటీ ఉంది. 230 గ్రాములు వినియోగించాలని ఉంది. దానిని పెంచాలనే ఉద్దేశంతో మనం కృత్రిమ గర్భధారణ కార్యక్రమం తీసుకుని, 2010 నాటికి పాల ఉత్పత్తి అధికం చెయ్యడానికి చర్యలు తీసుకుంటున్నాము. పాల ఉత్పత్తి పెంచితే, అవైలబిలిటీ ఉంటే తప్పకుండా కన్‌సంప్షన్ పెరుగుతుంది.

శ్రీ ఎన్. రఘువీరా రెడ్డి: అధ్యక్షా, గౌరవ సభ్యులు అడిగిన ప్రశ్నలకు సమాధానం చెబుతూ ప్రభుత్వ డెయిరీ విజయ కంటే ప్రైవేటు వారు లీటరుకు రు. 1 ఎక్కువ పెట్టి కొంటున్నారు అంటే ఫ్లడ్ సీజన్‌లో కొనరు, లీన్‌లో ఎక్కువ పెట్టి కొంటున్నారు అని

అంగీకరించారు. ప్రైవేట్ డెయిరీల మీద మనకు నియంత్రణ ఉందా, లేదా? ఫ్లస్ సీజన్ కానీ లీన్ సీజన్ కానీ వారి ఏరియాలో ఇన్ని పాలు కొనాలని క్వాంటిటీ ఫిక్స్ చేశారా, లేదా? చేస్తే, ఎంత మంది వయొలేట్ చేశారు? అటువంటి ప్రైవేటు డెయిరీ వారి మీద కేసులేమయినా పెట్టరా? భవిష్యత్తులో అయినా రైతులకు ఈ నష్టం జరగకుండా చూడాలి. ఏ సీజన్ అయినా కానీ రైతుల ప్రయోజనాలు కాపాడడానికి ఏం చర్యలు తీసుకుంటున్నారు? మొన్న ఈ మధ్యనే చైనా వెళ్లి వచ్చారు. పాల ఉత్పత్తులు పెంచడం కానీ, పాలు ఎక్కువ ఉత్పత్తి చేసే ఆవుల, గేదెల జాతులను కానీ తెచ్చారా? లాభాలు వచ్చాయా?

(ఇంటరప్షన్)

ఉ 9.40

నేను చాలా స్పెసిఫిక్‌గా అడుగుతున్నాను. మా జిల్లా మంత్రి గారిని నేను వేరే ఏమీ ఇబ్బంది పెట్టను. ఇంకొకటి – మేమే ఆ మాట అని ఉంటే గద్దె బాబూ రావు గారు మొత్తం రూఫ్‌కి ఎగిరిపడే వారు. ఆయన మంత్రితో సమానం. నీళ్లలో పాలు కలిపే పరిస్థితిలో ఈ ప్రభుత్వం ఉంది అన్నారు.

(కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుంచి షేమ్ షేమ్ అన్న మాటలు)

(అంతరాయం)

శ్రీ గద్దె బాబూ రావు:– అధ్యక్షా, వారు సభను తప్పు దోవ పట్టిస్తున్నారు.

శ్రీ ఎన్. రఘువీరా రెడ్డి:– నేను మంత్రి గారిని అడుగుతున్నాను. నీవు ఎందుకు ఉలికిపడతావు? నేను ఆ మాట అని ఉంటే మీకు ఇబ్బంది. మీరు మంత్రితో సమానం. కారు, ఫోను, ఫ్యాను అందరూ ఉన్నారు.

(అంతరాయం)

MADAM SPEAKER: I will not allow. ఎట్లా అండీ మీరు? What is this ? నేను మీరు క్వశ్చన్ అడగడానికి అవకాశం ఇస్తే ఇంకో రకంగా మీరు యుటిలైజ్ చేసుకుంటే ఎట్లా? It is not proper. మైకు వచ్చినప్పుడు ప్రాపర్‌గా యుటిలైజ్ చేసుకోవాలి.

(అంతరాయం)

No. I will not allow anybody. మైకు ఇస్తే ప్రాపర్‌గా యూజ్ చేసుకోవాలి.

శ్రీ గద్దె బాబూ రావు:– వారు గౌరవ సభ్యులు అయి ఉండి ఏమి మాట్లాడుతున్నారు?

డా. ఎమ్.వి. మైసూరా రెడ్డి:– మేడమ్. మీరు ఒకసారి రికార్డులు చూడండి. నీళ్లలో పాలు కలుపుతున్నారు అన్నారు.

మేడమ్ స్పీకర్:– నేను ఎవరినీ ఎలౌ చేయడం లేదు.

శ్రీ నిమ్మల కిష్టప్ప:– అధ్యక్షా, ప్రైవేట్ కొనుగోలు విషయంలో మీకు ఏమైనా నియంత్రణ ఉందా అని అడిగారు. ఎటువంటి నియంత్రణ లేదు. ప్రైవేట్ డైరీస్ ఈరోజు ఫ్లస్ సీజన్‌లో ఎక్కువ అయినప్పుడు కొంతమేరకే కొనుగోలు చేస్తున్నారు.

ఎక్కువ కొనుగోలు చేయడం లేదు. అదే లీన్ సీజన్‌లో డిమాండ్ ఉన్నప్పుడు ఎంత తీసుకు వెళ్లినా వారు తీసుకుంటున్నారు. ఆ విధంగా ప్రైవేట్ డైరీస్ నడుస్తున్నాయి. రఘువీరా రెడ్డి గారు చెప్పినట్లు ప్రైవేట్ డైరీస్ వారిని పిలిపించి లీన్, ఫ్లష్ సీజన్స్ లో ఒకే విధంగా మెయిన్‌టెయిన్ చేయడానికి కావలసిన చర్యలు తీసుకుంటాము. వారు మంత్రి గారు ఆస్ట్రేలియా పోయి వచ్చారు. ఏమైనా ఉపయోగం ఉందా అని అన్నారు. వాస్తవంగా అధిక పాల దిగుబడిని ఇచ్చే జాతిని అభివృద్ధి చేయాలనే ఉద్దేశంతో అక్కడ ఉన్నటువంటి మంచి బుల్స్‌ను రాష్ట్రానికి తీసుకు వచ్చి ఆ విధంగా పాల దిగుబడిని పెంచాలనే ఉద్దేశంతో 200 బుల్స్‌ను తీసుకు రావడం జరిగింది. మద్రాసులో కొంత క్వారంటైన్ ప్రాబ్లమ్స్ వల్ల అక్కడే నిలిచిపోయాయి. తొందరలోనే అంటే 10 రోజులలో రిలీజ్ అయ్యి ఈ రాష్ట్రానికి వస్తాయి. అప్పుడు జాతి అభివృద్ధి చేయడానికి కావలసిన చర్యలు తీసుకుంటాము అని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ గద్దె బాబూ రావు:- మేడమ్, రఘువీరా రెడ్డి గారు సభను తప్పు దోవ పట్టిస్తున్నారు. మీరు రికార్డులను వెరిఫై చేయండి. వారు ఏమి మాట్లాడుతున్నారు?

శ్రీ ఎన్. రఘువీరా రెడ్డి:- మీరు అన్న మాటలే నేను చెప్పాను. మేడమ్ మంత్రి గారి నుంచి నా ప్రశ్నకు సమాధానం రాలేదు. వారు చాలా లైటర్‌వేవో తీసుకుంటున్నారు.

మేడమ్ స్పీకర్:- నో . ఇక నుంచి సింగిల్ సప్లిమెంటరీస్. I will not allow anybody.

## కరీంనగర్ జిల్లాలో నిర్మల్ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగు పనితీరు

ప్రశ్న నెం. 75 (4542-ఎస్)

సర్వశ్రీ డి. శ్రీధర్‌బాబు(మంథెని), పి. గోవర్ధన్ రెడ్డి (మునుగోడు), బొమ్మా వెంకటేశ్వర్(ఇందుర్తి), జె. రత్నాకర రావు(బుగ్గారం) - గౌరవనీయులైన సాంకేతిక విద్యాశాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ) కరీంనగర్ జిల్లా, మంథనిలో 1999 సంవత్సరంలో 'నిర్మల్ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్' పేరు మీద ఒక ప్రైవేట్ ఇంజనీరింగు కళాశాలను మంజూరు చేసిన విషయం వాస్తవమేనా?

ఆ) 3 సంవత్సరాలు గడిచినప్పటికీ, కళాశాల మంథనికి బదులుగా మంచిర్యాల వద్ద పని చేస్తున్న విషయం కూడా వాస్తవమేనా?

ఇ) అయితే, అందుకు గల కారణాలు ఏమిటి?

**శ్రీ ఎమ్. దామోదర్ రెడ్డి**

అ) అవునండీ.

ఆ) అవునండీ.

ఇ) నిర్మల్ ఇంజనీరింగ్ కళాశాలను మంథని మండలం, ఈగ్‌లాస్‌పూర్ గ్రామం వద్ద శాశ్వతంగా ఏర్పాటు చేయడానికి న్యూ ఢిల్లీలోని ఏ.ఐ.సి.టి.ఇ అనుమతి ఇచ్చింది. అయితే తాత్కాలికంగా ఆదిలాబాదు జిల్లాలోని మంచిర్యాల వద్ద నిర్వహించడానికి

కూడా అనుమతి నిచ్చింది. ఏఐసిటిఇ విధించిన నిర్దిష్టమైన షరతుల ననుసరించి, ఈ కళాశాలను కౌన్సిలు ఆమోదించిన విధంగా, ఆమోదించిన తేదీ నుండి రెండు సంవత్సరాల లోపు శాశ్వత వసతికి మార్చాలి. అయితే అడ్మిషన్లు 2000-2001 సంవత్సరం నుంచి ప్రారంభమయ్యాయి. ఏమైనప్పటికీ న్యూ ఢిల్లీలోని ఏఐసిటిఇ 2002-2003 సంవత్సరానికి ఆమోదాన్ని పొడిగించింది. 6-11-2001 తేదీ గల నెం.20494/ఇసి2/2001 లేఖలో తదుపరి విద్యా సంవత్సరం ప్రారంభమవడానికి ముందు శాశ్వత ప్రాంతాలకు తరలించిన అట్టి కళాశాలలన్నిటి పై తగు చర్య తీసుకోవలసిందిగా ప్రభుత్వం ఏఐసిటిఇ ని కోరింది.

డా. డి. శ్రీధర్‌బాబు:- అధ్యక్షా, మా మంథని రెవిన్యూ డివిజన్‌లో ఇంజనీరింగ్ కాలేజ్ ఏర్పాటు చేస్తామని దాని ప్రకారం నిర్మల్ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అని ప్రభుత్వం వారు ఇంజనీరింగ్ కాలేజ్‌ను శాంక్షన్ చేయించడం జరిగింది. ఈ విషయాన్ని గౌరవ మంత్రివర్యులకు, అదే విధంగా ప్రభుత్వానికి కూడా తెలియజేశాము. ఈ కాలేజీ మంచిర్యాల పట్టణంలో ఫంక్షన్ కాబడుతున్నది కనుక తగు చర్యలు తీసుకోవాలని మేము కోరినప్పుడు గత అసెంబ్లీ సెషన్‌లో కూడా గౌరవ మంత్రి గారు ఇమీడియట్‌గా స్టెప్స్ తీసుకుంటామని సభా ముఖంగా చెప్పడం జరిగింది. మేడమ్ మీ ద్వారా మంత్రి గారిని అడుగుతున్నాము. నెక్స్ట్ ఎకడమిక్ ఇయర్ నుంచి నిర్మల్ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్‌ను తప్పకుండా మంథని ఈగ్‌లాస్‌పూర్ గ్రామంలో పూర్తి స్థాయిలో ఫంక్షన్ అయ్యే విధంగా ఏర్పాటు చేయడానికి ప్రయత్నం చేస్తాము అన్నారు. What is the role of AICTE and what is the role of the State Government in the functioning of this private Engineering College? ఎందుకు అంటున్నానంటే రిమోట్ ఏరియా డెవలప్‌మెంట్ టెక్నికల్ ఎడ్యుకేషన్ రిమోట్ పరంగా కూడా ఇక్కడ ఉన్న ప్రాంత వాసులకు అదే విధంగా మారు మూల ప్రాంతాభివృద్ధికి లిబరల్ పాలసీ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ లెఫ్ట్ రైట్ సెంటర్ ఇంజనీరింగ్ కాలేజీను ఏర్పాటు చేయడం జరిగింది. వారు అనుకున్నట్లు ఏ విధంగా ఈ ఇంజనీరింగ్ కాలేజీ ఫంక్షన్ అవుతుందో చూడవలసిన బాధ్యత ప్రభుత్వం పైన ఉంది.

మేడమ్ స్పీకర్:- ప్రశ్న అడగండి.

డా. డి. శ్రీధర్ బాబు:- ఆ రోజు గౌరవ మంత్రి గారు సభలో అన్నారు. తప్పకుండా ఈ ఎకడమిక్ ఇయర్ నుంచి మంథని నుంచి కాలేజ్ ఫంక్షన్ చేయడానికి ఏర్పాటు చేస్తాము అన్నారు. But admissions are going on from the academic year 2000-2001 అని రిప్లయ్ చెప్పారు. అదే విధరగా ఏఐసిటిఇ... This is a very serious question because many Colleges are mushrooming in and around Hyderabad. Some reason or the other is given on the ground of backwardness. కరీంనగర్ జిల్లాలో ఇప్పటికే మంత్రి గారి దృష్టికి తీసుకు రావడం జరిగింది. మారు మూల రెవిన్యూ డివిజన్‌కు ఇచ్చి ఆ రెవిన్యూ డివిజన్ పేరిట ఇంజనీరింగ్ కాలేజీని శాంక్షన్ చేయించుకుని హైదరాబాదు పట్టణానికి షిఫ్ట్ చేయడానికి ప్రయత్నం చేస్తున్నారు. మంత్రి గారు ఆ విధంగా కాకుండా పూర్తి శ్రద్ధ వహిస్తామన్నారు. ఈ ఎకడమిక్ ఇయర్ నుంచి తప్పకుండా మంచిర్యాలలో నడుస్తున్న దానిని మంథని నుంచి నిర్మల్ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ ను పూర్తి స్థాయిలో నడిపించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ ఎమ్. దామోదర రెడ్డి:- మంథనిలో శాంక్షన్ అయిన నిర్మల్ ఇంజనీరింగ్ కాలేజ్ గతంలో 1999 లో ఏఐసిటిఇ నుంచి పర్మిషన్ తీసుకురావడం జరిగింది. 2001 లో ఈ కాలేజీ మంచిర్యాలలో ప్రారంభం చేశారు. ఆ తరువాత సెప్టెంబర్ 2001 వరకు ఈ కాలేజీ తప్పకుండా వారు తీసుకున్న పర్మిషన్ ప్రకారం షిఫ్ట్ కావాలి. అయితే వారు ఒక సంవత్సరం లేటుగా స్టార్ట్ చేశారు. ఒక సంవత్సరం అయిపోయింది. ఇప్పటికే దాదాపు 10 మాసాలు అవుతోంది. తప్పకుండా షిఫ్ట్ కావలసిన అవసరం ఉంది. రాష్ట్ర వ్యాప్తంగా 6 ఇంజనీరింగ్ కాలేజీలు పర్మనెంట్ లొకేషన్ ఒక దగ్గర తీసుకున్నారు. తరువాత టెంపరరీ లొకేషన్‌లో నడుపుతున్నారు. దానిని దృష్టిలో పెట్టుకుని దీనిని అరికట్టాలని వారు పర్మనెంట్ లొకేషన్‌లోకి రావాలని చెప్పాము. అందులో భాగంగా నిర్మల్ ఇంజినీరింగ్ కాలేజ్‌ను మంథనికి షిఫ్ట్ కావాలని చెప్పి రాష్ట్ర ప్రభుత్వం షోకాజ్ నోటీస్ జారీ చేయడం జరిగింది. ఈ

ఇయర్‌లో 2002-2003 లో నో అడ్మిషన్ లిస్ట్‌లో ఈ కాలేజ్ ఇన్‌క్లూడ్ చేస్తామని, ఈ కాలేజ్ అప్రూవల్ రద్దు చేయడానికి ఏఐసిటిఇకి రికమెండ్ చేస్తామని షోకాజ్ నోటీస్ ఇవ్వడం జరిగింది. షోకాజ్ నోటీస్ ఇవ్వడమే కాకుండా కమిషనర్, టెక్నికల్ ఎడ్యుకేషన్ ముందు పర్సనల్‌గా హియరింగ్ జరిగింది. ఆ తరువాత ఏఐసిటిఇ కి రాయడం జరిగింది. టెంపరరీ లొకేషన్ పిరియడ్ అయిపోయింది. కనుక పర్మనెంట్ లొకేషన్‌లోకి రావాలి. కానీ దానికి భిన్నంగా మళ్లీ ఏఐసిటిఇకి వారు అపీల్ చేసుకున్నారు. ఒక సంవత్సరం వరకు పర్మిషన్ అడిగారు. నిర్మల్ ఇంజనీరింగ్ కాలేజ్‌కు మూడు బ్రాంచెస్ ఉన్నాయి. దీనిలో 180 సీట్లు ఉన్నాయి. వారికి ఫస్ట్ పనిష్‌మెంట్ లాగ దాదాపు 25 శాతం సీట్లు తగ్గించడం జరిగింది. 180 సీట్లకు 145 మాత్రమే అడ్మిషన్స్ ఇస్తున్నాము. నో అడ్మిషన్ లిస్ట్‌లో పెట్టడానికి కూడా షోకాజ్ నోటీస్ సర్వ్ చేయడం జరిగింది. వచ్చే సంవత్సరం వరకు ఏఐసిటిఇ నుంచి పర్మిషన్ తెచ్చుకున్నారు కనుక ఏమీ చేయలేకపోయాము. నెక్ట్స్ ఇయర్‌కు రికమెండ్ చేస్తూ మళ్లీ రాస్తున్నాము. ఎవరైతే టెంపరరీ లొకేషన్‌లో కాలేజెస్ రన్ చేస్తున్నారో వారు తప్పకుండా పర్మనెంట్ లొకేషన్‌లోకి షిఫ్ట్ కావాలి. ఆ విధంగా నిర్మల్ ఇంజనీరింగ్ కాలేజ్ కూడా నెక్ట్స్ ఇయర్‌కు తప్పకుండా రావాలి అని తెలియజేస్తున్నాను.
ఉ. 9-50

శ్రీ డి. శ్రీధర్‌బాబు:- మేడమ్ స్పీకర్, మారుమూల రెవిన్యూ డివిజన్స్‌లో చాలా కాలేజీలలో అడ్మిషన్స్ లేవు కాబట్టి అక్కడ స్టూడెంట్స్ ఇన్‌టేక్ కూడా చాలా తక్కువగా వున్నందున అక్కడున్న ఇంజనీరింగ్ కాలేజీ మేనేజ్‌మెంట్ వారు పూర్తి స్థాయిలో హైదరాబాద్‌కు షిఫ్ట్ కావడానికి ప్రయత్నం చేస్తున్నారు. దాని పరంగా అక్కడ లెక్చరర్స్ కూడా వుండడం లేదు. అక్కడ క్వాలిటీ ఆఫ్ ఎడ్యుకేషన్ చాలా తక్కువ అని విద్యార్థుల తల్లిదండ్రులు మరియు ఎం.సెట్‌లో క్వాలిఫై అవుతున్న విద్యార్థులు ఈ ప్రయత్నాలు చేస్తున్నారు. కమీషనర్‌గారైనా, లేక సెక్రటరీగారైనా, లేక ఎం.సెట్. కన్వీనర్‌గారైనా ప్రతి కాలేజీకి తప్పకుండా 180 సీట్లు వుండి 180 మందిని ఆ కాలేజీకి పంపించే విధంగా ఏర్పాటు చేస్తే తప్ప మారుమూల రెవిన్యూ డివిజన్స్‌లోని కాలేజీలలో అడ్మిషన్స్ వుండవు.

శ్రీ ఎం. దామోదరరెడ్డి:- తప్పకుండా ప్రయత్నం చేస్తాము.

## కొత్త డిగ్రీ కళాశాలలో ప్రత్యేకింపు నియమం అమలు

**ప్రశ్న నెం. 76 (4545-పి.)**

సర్వశ్రీ పి. బాబూమోహన్(అందోల్), జి. నగేష్, గద్దె బాబూరావు, ఆర్.పి. భంజ్‌దేవ్ – గౌరవనీయులైన ముఖ్య మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) రాష్ట్రంలో గత 4 సంవత్సరాలల్లో 315 ప్రయివేటు, 12 ప్రభుత్వ డిగ్రీ కళాశాలలు పని చేయడం ప్రారంభించిన మాట వాస్తవమేనా?
ఆ) రాష్ట్రంలో జిల్లావారీగా ఈ సంస్థలు ఉన్న ప్రదేశాలు ఏమిటి?
ఇ) ఈ సంస్థలలో లభ్యంగా వున్న సీట్ల సంఖ్య ఎంత?
ఈ) ఈ సంస్థలలో రిజర్వేషను నియమాన్ని అమలుపరుస్తున్నారా?

**ముఖ్యమంత్రిగారి తరపున. సాంకేతిక విద్యా శాఖా మంత్రి (శ్రీ ఎం. దామోదరరెడ్డి)**

అ) లేదండీ. గత నాలుగు సంవత్సరాలలో 220 ప్రయివేటు అన్-ఎయిడెడ్ కళాశాలలు, 11 ప్రభుత్వ డిగ్రీ కళాశాలలను మాత్రమే మంజూరు చేయడమయింది.

ఆ) రాష్ట్రంలోని జిల్లాలలోని వివిధ ప్రదేశాలలో ప్రయివేటు అన్-ఎయిడెడ్ కళాశాలలను మంజూరు చేయడమయింది. కృష్ణా జిల్లా బంటుమిల్లి, మెదక్ జిల్లా గజ్వేల్, నిజామాబా జిల్లా బాన్స్‌వాడ, కరింనగరు జిల్లా జగిత్యాల, వరంగల్లు జిల్లా ములుగులలో ప్రభుత్వ కళాశాలలను మంజూరు చేయడమయింది.
ఇ) ప్రయివేటు అన్-ఎయిడెడ్ కళాశాలలలో సుమారు 22,290 సీట్లు, ప్రభుత్వ డిగ్రీ కళాశాలలలో 5480 సీట్లు లభ్యంగా వున్నాయి.
ఈ) అవునండీ.

శ్రీ జి. నగేష్:- అధ్యక్షా, గత రెండు సంవత్సరాల క్రితం గిరిజన ప్రాంతాలలోని అన్ని మండల కేంద్రాలలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలు మంజూరు చేసి అవి ప్రారంభమై ఈ రోజు నడుస్తున్నాయి. కానీ ఉన్నత చదువుల కోసం మాత్రం అక్కడ డిగ్రీ కళాశాలలు లేవు. అందుకుని మంత్రిగారిని కోరేదేమంటే గిరిజన నియోజకవర్గాలలో ప్రభుత్వపరంగా ఒక డిగ్రీ కళాశాలను మంజూరు చేసే ప్రతిపాదన ఏమైనా వున్నదా? అదే మాదిరిగా గత రెండు సంవత్సరాల క్రితం మా అదిలాబాదు జిల్లాలోని ఉట్నూరులోని డిగ్రీ కళాశాలను షిప్ట్ చేయడం జరిగింది. కారణాలు తెలియవు. దానిని తిరిగి ఉట్నూరులోనే ప్రారంభం చేస్తారా?

శ్రీ ఎం . దామోదర్ రెడ్డి: గౌరవ సభ్యులు నగేష్‌గారు అడిగినట్లు కొత్త కాలేజీ శాంక్షన్ కొరకు మా వద్ద ఎలాంటి ప్రతిపాదనలు పెండిగులో లేవు. ఒకవేళ అలాంటి ప్రతిపాదనలు వస్తే వాటి గురించి ఆలోచన చేస్తాం

## గ్రామీణ గృహ నిర్మాణ పథకం క్రింద గృహాలను పూర్తి చేయుట

ప్రశ్న నెం.77**(4548-ఎం)**

**సర్వశ్రీ టి. వెంకటరమణారెడ్డి(మెట్‌పల్లి), బి. రామకృష్ణా రెడ్డి, ఎం .ఎస్. పార్థసారథి(కదిరి), ఆర్ . రవీంద్రనాథ్‌రెడ్డి(అలంపూర్) -** గౌరవ నీయులైన గృహ నిర్మాణ శాఖా మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ) గ్రామీణ గృహ నిర్మాణ పథకం క్రింద ఇప్పటివరకు సంవత్సరం వారీగా నిర్మాణాలను పూర్తి చేసిన గృహాల సంఖ్య, పూర్తి చేయాల్సిన గృహాల సంఖ్య ఎంత?
ఆ) ప్రస్తుతం ఒక గృహాన్ని నిర్మించడానికి కేటాయిస్తున్న రూ. 17500 ల మొత్తం సరిపోవడం లేదని, దీని మూలంగా అనేక సమస్యలు ఏర్పడుతున్న విషయం వాస్తవమేనా?
ఇ) అయితే అట్టి మొత్తాన్ని పెంచడానికి ఏదేని ప్రతిపాదన వుందా?

**గృహ నిర్మాణ శాఖా మంత్రి( శ్రీ పి . రామసుబ్బారెడ్డి)**

అ) గ్రామీణ గృహ నిర్మాణ పథకం ప్రారంభం నుండి 2002 జూన్ చివరి నాటి వరకు 37,66,256 గృహాల నిర్మాణాన్ని పూర్తి చేయడం అయింది. సంవత్సరం వారీ వివరాలను సభా సమక్షంలో ఉంచడమైంది.(అనుబంధము-1)
రాష్ట్రంలోని గ్రామీణ ప్రాంతాలలో నిర్మించాల్సిన గృహాల సంఖ్య 20లక్షలుగా వుంది.
ఆ) ఇంటిని నిర్మించడానికి రూ. 17500 మొత్తాన్ని గృహ నిర్మాణ శాఖ సమకూరుస్తున్నది. లబ్ధిదారుడు గృహాన్ని అన్ని విధాలా పూర్తి చేయడానికి, నగదు, శ్రమ దానం రూపంలో అదనంగా అందజేస్తారు.
ఇ) లేదండీ.

శ్రీ టి. వెంకటరమణారెడ్డిః అధ్యక్షా, గ్రామీణ గృహ నిర్మాణం పథకం క్రింద ఇప్పటి వరకు సంవత్సరం వారీగా ఎన్ని గృహాల నిర్మాణం పూర్తి చేశారు? ఎన్ని పూర్తి చేయవలసి వుందని ప్రశ్న వేస్తే, మంత్రిగారు ఇచ్చిన సమాధానం సుమారు 37లక్షల గృహాల నిర్మాణాన్ని పూర్తి చేశామన్నారు. ఇది వారి రికార్డు ప్రకారం తప్పు. 37 లక్షలు కాదు, 30 లక్షల గృహాల నిర్మాణాన్ని పూర్తి చేసినట్లు వారి రికార్డులో వున్నది. ఏడు లక్షల గృహాల నిర్మాణం ఇప్పుడు నత్తనడక నడుస్తున్నది. ఏడు లక్షలలో పూర్తి అయినవి సుమారు పన్నెండు శాతం మాత్రమే. ఇప్పటి వరకు యాభై శాతం ఇళ్లు మొదలు పెట్టలేదు. బేస్‌మెంటు స్థాయిలో 20 శాతం, లింటల్ లెవెల్‌లో ఆరు శాతం, రూఫ్ స్థాయిలో మూడు శాతం ఇళ్లు వున్నాయి. ఇందులో ఆరులక్షల రూపాయల లోపల ఇళ్లే కేంద్ర ప్రభుత్వం ఇచ్చినవి, ఐఏవై క్రింద ఇచ్చినవి సుమారు రెండున్నర లక్షల ఇళ్లున్నాయి. ఇరభై లక్షల ఇళ్లు ఇంకా పూర్తి చేయవలసినవి వున్నాయని మంత్రిగారు సమాధానంలో చెప్పారు. మరి ముఖ్యమంత్రిగారు ఎన్నికల సందర్భంగా వాగ్దానం చేసిన ప్రకారం సంవత్సరానికి ఏడు లక్షల ఇళ్లు తీసుకుంటామన్నారు. ఆ లెక్కన 21లక్షల ఇళ్లు తీసుకునే అవసరం వున్నది. ఎటు చూసిన ఇప్పటి వరకు 15 లక్షల ఇళ్లు పూర్తి చేయవలసిన అవసరం వుండెను, అవి పూర్తి చేయలేదు. అదీ గాకుండా రూ. 17500 ఒక ఇంటికి ఇస్తున్నారు. ప్రజలు కరువుతో ఇబ్బందులకు గురవుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా ప్రతిసారీ నిధుల కొరత వుందని చెబుతోంది. నిధుల కొరత వుండి కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన అయిదు క్వింటాళ్ల బియ్యాన్ని దీనికి జత చేశారు. అలా జత చేస్తే రూ. 20వేలు అయిందా? లేకుంటే అయిదు క్వింటాళ్ల బియ్యం అని అంటే, సుమారు రూ. 2500లు వాడుకున్నారా దీనికోసం? అని అడుగుతున్నాను. రూ. 17500 లతో ఒక ఇంటి నిర్మాణం చేపట్టడం క ష్టం . కేంద్ర ప్రభుత్వం ఇచ్చే ఐఏవై ఇళ్లు కావాలని ప్రతి ఒక్కరు అడుగుతున్నారు. దీన్ని ఇంకా కొంచెం పెంచమని నేను అడుగుతున్నాను. దీనికి మంత్రిగారు స్పందిస్తే బాగుంటుంది. అదీ గాకుండా బలహీన వర్గాల ఇళ్ల గురించి ఎంతో ప్రాధాన్యత ఇస్తున్నట్లు ప్రభుత్వం చెబుతోంది. ఇది వాస్తవం కాదు. 30లక్షల ఇళ్లు పూర్తి అయ్యాయనే దాంట్లో పది లక్షల ఇళ్లు కూడా ఇప్పటి వరకూ పూర్తి కాలేదు. అసంపూర్తిగా బేస్‌మెంట్ లెవెల్‌లో కొన్ని, మధ్యలో వదలిపెట్టినవి కూడా రికార్డుల్లో చూపిస్తున్నారు. దీనితో రికవరీ కోసం పెడితే వాళ్లు కట్టలేని పరిస్థితుల్లో వున్నారు. ఇళ్లు కట్టడానికి రూ. 400కోట్లు చూపించినది కూడా దుర్వినియోగం అయినట్లు మా దృష్టికి వచ్చినది. ముఖ్యంగా నేను అడిగేదేమంటే, ముఖ్యమంత్రిగారు ఏడు లక్షల ఇళ్లు సంవత్సరానికి ఇస్తూ వుంటే, నా మెట్‌పల్లిలో మూడు కాలనీలకు వాగ్దానం చేసినట్లు ఇళ్లు ఇవ్వలేదు. ఈవిధంగా బలహీన వర్గాల ప్రజల ఇళ్ల విషయంలో సరైన న్యాయం జరగడం లేదు. దానికి మంత్రిగారు సమాధానం చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ పి. రామసుబ్బారెడ్డిః అధ్యక్షా, హౌసింగ్ ప్రోగ్రాము క్రింద 37,66,256 ఇళ్లు పూర్తి చేయడం జరిగింది. ఇందులో కొన్ని పూర్తి కాలేదని, అసంపూర్తిగా వున్నాయని గౌరవ సభ్యులు తెలియజేస్తున్న విషయం వాస్తవం కాదు. 37,66,256 గృహాల నిర్మాణాన్ని పూర్తి చేయడం అయింది. సంవత్సరం వారీ వివరాలను సభా సమక్షంలో ఉంచడమైంది. దీనిలో ఏమాత్రం అనుమానం లేదు. మేము తెలియజేసిన వాటిలో అసంపూర్తిగా ఏమీ లేవు. ఐఏవై స్కీము కింద కేంద్ర ప్రభుత్వం నుంచి 35 లక్షల ఇళ్లల్లో ఇప్పటి వరకు 4,16000 ఇళ్లు టేకప్ చేయడం జరిగింది.

గౌరవ సభ్యులు చెప్పినట్లు ఈ సంవత్సరం కూడా మొదలు కానివి బేస్‌మెంటు లెవెల్‌లోనూ, లింటల్ లెవెల్‌లోనూ కొన్ని ఇళ్లు వుండడం వాస్తవం . అవన్నీ పూర్తి చేయడానికి ప్రభుత్వం అన్ని విధాలా చర్యలు తీసుకోవడం జరుగుతోంది. అదే విధంగా ఈ సంవత్సరం బడ్జెటులో మాగ్జిమమ్ కేటాయించడం జరిగింది. 2002-2003 సంవత్సరంలో రూ. 207.40 కోట్లనిధులు ఇప్పటికే ఇవ్వడం జరిగింది. మాగ్జిమమ్ ఇళ్లు మన రాష్ట్రంలో చేపట్టడం జరుగుతూ వున్నది. పక్కా గృహాల నిర్మాణం బాగా చేస్తున్నామని హడ్కో వారు కూడా బెస్ట్ పెర్‌ఫార్మెన్స్ స్టేట్ అవార్డు కూడా ఇవ్వడం జరిగింది. ఐఏవై క్రింద గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ఎలాట్‌మెంటు మనకు వస్తోంది. ఆ ఎలాట్‌మెంట్ ఇంకా పెరగాలి, ఉన్న ఇళ్లు ఇవ్వడం జరుగుతుంది.

ఉ.10.00

శ్రీ జక్కంపూడి రామమోహనరావు(కడియం): మేడమ్ స్పీకర్, ఆన్సర్ సరిగా రాలేదు. ఎవరి ద్వారా యిచ్చారు ఇళ్లు? ఎక్కడ కేటాయించారు? 36 లక్షల ఇళ్లు ఎక్కడ కేటాయించారు?

మేడమ్ స్పీకర్: నేను ఎవరినీ ఎలౌ చేయడం లేదు. ఇప్పటి నుండి సింగిల్ సప్లిమెంటరీస్ మాత్రమే ఎలౌ చేస్తున్నాను.

( కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుండి యింటరప్షన్స్)

శ్రీ టి. వెంకటరమణారెడ్డి: మేడమ్ స్పీకర్, ఇది సరి అయిన సమాధానం అంటారా చెప్పండి. మంత్రిగారు సుమారు 37 లక్షల ఇళ్లు కంప్లీట్ చేశాము అని చెప్పిన మాట వాస్తవం కాదు. మేము తెప్పించిన రికార్డ్స్ వున్నాయి. ముఖ్యమంత్రిగారేమో 7 లక్షల ఇళ్లు అన్నారు. శాసనసభలో 5 లక్షల ఇళ్లు అని చెప్పారు. 5 లక్షల ఇళ్లు కూడా పూర్తి చేయలేదని రికార్డ్స్ ప్రకారం వుంది. 5 క్వింటాల్స్ బియ్యం జత చేశాము అంటున్నారు. రు. 17,500 మరియు రు. 2,500 విలువగల 5 క్వింటాల్స్ బియ్యం ఎందుకు జత చేయలేదు? రు. 400 కోట్లు హౌసింగ్ బోర్డ్‌లో దుర్వినియోగం అయినాయని అంటున్నాము. దానికి జవాబు ఏమిటి? ఈ విషయం వార్తాపత్రికల్లో కూడా వచ్చింది. జవాబు చెప్పవలసిన బాధ్యత ప్రభుత్వం మీద లేదా? మంత్రివర్యులు సరియగు రీతిలో జవాబు యివ్వడం లేదు. నాట్ స్టార్టెడ్ యిళ్లు 50 శాతం వున్నాయి. ఐఎవై ఇళ్లు కూడా కలిపి పూర్తి చేశాము అని చెబుతున్నారు. మొన్న మొన్ననే జీవో పంపించారు. ఆల్టర్‌నేట్ ఇళ్ల విషయంలో యిబ్బందిపడుతున్నారు.

శ్రీ పి. రామసుబ్బారెడ్డి: అధ్యక్షా, నేను నా సమాచారం ద్వారా సభను తప్పుదోవ పట్టిస్తున్నట్లుగా గౌరవసభ్యులు చెప్పారు. నేను తెలియజేసిన గృహాలు పక్కా గృహాలు. వాటిని పూర్తిగా నిర్మించడం జరిగింది. గౌరవసభ్యులు చెప్పినట్లుగా నాట్ స్టార్టెడ్, స్టార్టెడ్, బేస్‌మెంట్ లెవెల్, లింటెల్ లెవెల్, రూఫ్ లెవెల్ , ఈ రకంగా డిఫరెంట్ స్టేజెస్‌లో పక్కా గృహాలు వున్న మాట వాస్తవం . వర్క్సులో ప్రోగ్రెస్ వుంది. ఈ సంవత్సరం రు. 207 కోట్లు రిలీజ్ చేయడం జరిగింది.

(కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుండి యింటరప్షన్స్)

దయచేసి నేను చెప్పేది వినండి. విన్న తరువాత, ఏదైనా సందేహం వుంటే అడగండి. ఈ క్వార్టర్‌లో 72 వేల ఇళ్లు -మూడు మాసాల్లో- పూర్తి చేయడం జరిగింది. రు. 207 కోట్లు రిలీజ్ చేయడం జరిగింది. గౌరవసభ్యులు జరగలేదని అంటున్నారు. బిల్స్ పేమెంట్ పెండింగ్ వుంటే రిలీజ్ చేయడానికి ఫండ్స్ సమస్య లేదు. ఏ జిల్లాలో అయినా బిల్స్ పెండింగ్ వుంటే, గౌరవసభ్యులు తెలియజేస్తే రిలీజ్ చేయడం జరుగుతుంది. గౌరవసభ్యులు తెలియజేసినట్లుగా గతంలో ఫండ్స్ ప్రాబ్లం వల్ల కొన్ని సమస్యలు వచ్చాయి. హడ్కో ఎక్స్‌పోజర్ నార్మ్స్ ప్రకారం రు.1000 కోట్లు లోన్ తీసుకున్నాము. ఈ క్వార్టర్‌లో , 2002-03 సంవత్సరానికి

ఫండ్స్ రిలీజ్ చేశాము. పెండింగ్ బిల్స్ ఎక్కడా లేవు. పెండింగ్ బిల్స్ వుంటే, తెలియజేస్తే ఫండ్స్ రిలీజ్ చేస్తాము. హడ్కో ఎక్స్‌పోజర్ నార్మ్స్ ప్రకారం రు.1000 కోట్లు లోన్ తీసుకోవడం జరిగింది. రిలాక్సేషన్ చేసి ఫండ్స్ యివ్వవలసిందిగా కోరాము. రిలాక్సేషన్ కొరకు రిక్వెస్ట్ చేస్తున్నాము. అంతే కాకుండా ఆల్టర్‌నేటివ్ ఏజన్సీస్ ద్వారా లోన్ తీసుకోవడానికి ప్రయత్నం చేస్తున్నాము. హడ్కో ద్వారా మాత్రమే కాకుండా కమర్షియల్ బ్యాంక్స్ ద్వారా లోన్స్ తీసుకోవడం కోసం రిక్వెస్ట్ చేస్తే వారు లోన్స్ యివ్వడానికి ముందుకు వస్తున్నారు. హడ్కో యింటరెస్ట్ రేట్స్ ప్రకారమే యివ్వడానికి వారు కూడా ముందుకు వస్తున్నారు. యూనియన్ బ్యాంక్ ద్వారా తీసుకున్నాము. మిగతా బ్యాంక్స్ కూడా లోన్ యివ్వడానికి ముందుకు వస్తున్నాయి. హడ్కో ఎక్స్‌పోజర్ నార్మ్స్ ప్రకారం లోన్ రిలీజ్ చేయడంలో కొన్ని సమస్యలు వున్నాయి. మిగతా బ్యాంక్స్ ద్వారా తీసుకుంటున్నాము. రు. 207 కోట్లు రిలీజ్ చేశాము. ఏజిల్లాలో కూడా బిల్స్ పెండింగ్ లేవు. ఈ సంవత్సరం మూడు నెలల్లో 72 వేల ఇళ్లు నిర్మించడం జరిగింది. ఎక్కడైనా బిల్స్ పెండింగ్ వుంటే, తెలియజేస్తే చెల్లించడం జరుగుతుందని సభాముఖంగా మనవిచేస్తున్నాను. చేసిన వర్క్స్‌కు సంబంధించి హడ్కోకు బెస్ట్ పెర్‌ఫార్మెన్స్ అవార్డ్ గత ఆరు సంవత్సరాలుగా యిచ్చారు. రైస్ టై అప్ చేసుకొని రెండు క్వింటాల్స్ రైస్ ఈఛ్ హౌస్‌కు యివ్వడం జరిగింది. అది కూడా యుటిలైజ్ చేసుకోవడం జరిగింది. హౌసింగ్ ప్రోగ్రామ్, ఐఎవై క్రింద 7 లక్షల 16 వేల యిళ్లు కట్టడం జరిగింది. ఏవీ పెండింగ్‌లో లేవు.

శ్రీ టి. వెంకటరమణా రెడ్డి: అధ్యక్షా, మూడు సంవత్సరాలకు గాను ఒకేసారి ఎంఎల్‌ఏలకు ప్రపోజల్స్ పంపడం జరిగింది. 1000 ఇళ్లు నాకు రావలసిన కోటా రాలేదు. అధ్యక్షా, హౌసింగ్ బోర్డ్ ఇళ్ల సంగతి తమకు కూడా తెలుసు. 5 క్వింటాల్స్ బియ్యం జతచేశామని అన్నారు. ఇచ్చిన ఎమవుంట్‌కు అదనంగా జత చేశారా? లేక ఎమవుంట్ డిడక్ట్ చేసి జత చేశారా? గృహాలకు సంబంధించి నెల్లూరు జిల్లాలో 65 శాతం ఇళ్లు ఇప్పటికీ పూర్తి కాలేదు. నాట్ స్టార్టెడ్ క్రింద ఇవన్నీ వున్నాయి. శ్రీకాకుళం, ఈస్ట్ గోదావరి, అనంతపురం జిల్లాల్లో 6 వేలు మొదలుపెట్టని ఇళ్లు వున్నాయి. నాట్ స్టార్టెడ్ క్రింద 50 శాతం యిళ్లు వుండడం సిగ్గుచేటు అధ్యక్షా. బేస్‌మెంట్ లెవెల్‌లో 25 శాతం యిళ్లు, లింటల్ లెవెల్‌లో 6 శాతం యిళ్లు, రూఫ్ లెవెల్‌లో 3 శాతం యిళ్లు, ఆ రకంగా వున్నాయి. గృహ నిర్మాణం విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించవలసిన అవసరం వుంది. అధ్యక్షా, అంతే కాకుండా నిధులు దుర్వినియోగం అయినాయి. దీనికి సంబంధించి హౌస్ కమిటీ వేయండి. హౌస్ కమిటీ ద్వారా ఎన్ని నిధులు దుర్వినియోగం అయినాయో వెలికి తీసి తెలియజేయవలసిన బాధ్యత ప్రభుత్వం మీద వుంది. 5 క్వింటాల్స్ బియ్యం అదనంగా యివ్వవలసిందిగా కోరుతున్నాము.

శ్రీ పి. రామసుబ్బారెడ్డి: అధ్యక్షా, గౌరవసభ్యులకువ ఆల్‌రెడీ తెలియజేయడం జరిగింది. గతంలో లోన్స్ రిలీజ్‌లో కొంత ప్రాబ్లమ్ రావడం వల్ల , కొంత స్లో కావడం , బెనిఫిషరీస్ శాంక్షన్స్ వచ్చినప్పటికీ ఇళ్లు లేట్‌గా కట్టడం మొదలుపెట్టడం మొదలైనవి జరిగాయి. కొంతమంది కట్టకపోవడం వల్ల ఆల్టర్‌నేట్ ప్రపోజల్స్‌కు మార్చండి అని కూడా చెప్పడం జరిగింది. బెనిఫిషరీస్‌గా సెలెక్ట్ అయినవారు కట్టక పోతే, వేరే వారు కట్టుకోవడం కోసం ఆల్టర్‌నేట్ ప్రపోజల్స్ పంపవలసిందిగా గత సంవత్సరం అనుమతి యివ్వడం జరిగింది. గౌరవసభ్యులు ఆల్టర్‌నేట్ ప్రపోజల్స్ తీసుకోవచ్చు. కొన్ని చోట్ల కాలనీస్ డవలప్ చేయాలనే వుద్దేశంతో రైస్ కూడా జత చేయడం జరిగింది. రైస్ జత చేసినప్పుడు ఎమవుంట్ డిడక్ట్ చేయడం జరిగింది. రైస్ రు. 7,500 వరకు ఎలాట్ చేసి, డబ్బు డిడక్ట్ చేశాము. ఇందులో కొన్ని అవకతవకలు జరిగినట్లుగా గౌరవసభ్యులు చెప్పారు. ఈ హౌసింగ్ ప్రోగ్రామ్ చాలా భారీ ప్రోగ్రామ్. అక్కడక్కడ అవకతవకలు జరిగినట్లు మా నోటీస్‌కు వచ్చిన సంఘటనలకు సంబంధించి చర్యలు తీసుకోవడం జరిగింది. బాధ్యులను సస్పెండ్ చేయడం, క్రిమినల్ కేసులు పెట్టడం జరిగింది. మనీ మిస్‌యూజ్‌కి సంబంధించి రికవరీ కోసం చర్యలు తీసుకోవడం జరిగింది. నాట్ స్టార్టెడ్ గృహాలకు సంబంధించి విండో ఫ్రేమ్స్, డోర్ ఫ్రేమ్స్, వెంటిలేటర్స్ అన్నీ తక్కువ ధరకు తయారు చేయించి యిచ్చేందుకు అన్ని చర్యలు తీసుకున్నాము. ఈ కార్యక్రమానికి సంబంధించి భారత రాష్ట్రపతితో కూడా మన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మాట్లాడడం జరిగింది.

(కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుండి యింటరప్షన్స్)

అధ్యక్షా, మనందరికీ తెలుసు. దేశంలో ఎక్కడా చేపట్టని విధంగా హౌసింగ్ ప్రోగ్రామ్‌ను మనం సక్సెస్‌ఫుల్‌గా ముందుకు తీసుకుపోతున్నాము. అందులో ఏమాత్రం సందేహం లేదు. ఈ రాష్ట్రంలో వున్న పేదలందరికీ కనీస సౌకర్యాలను కల్పించేందుకోసం పక్కా గృహనిర్మాణ కార్యక్రమాన్ని పకడ్బందీగా చేయడం కోసం అన్ని చర్యలు తీసుకోవడం జరుగుతుందని సభాముఖంగా తెలియజేస్తున్నాను.

ఉ.10.10

(అంతరాయం)

మేడమ్ స్పీకర్: ఇంకా ఎజండా చాలా వుంది. దయచేసి మీరు కోపరేట్ చేయాలి, ఇంకా మనం ఫస్టు అవర్లో ఉన్నాము.

( సర్వశ్రీ డా.జి.చిన్నారెడ్డి, వేణుగోపాల్‌రెడి, ఆర్.వెంకటరెడ్డి, డి.గోపాల్, ఆర్. శ్రీనివాస్, జి. వెంకటరెడ్డి పోడియం వద్దకు వచ్చారు)

(అంతరాయం)

మీకు ఏమి వద్దా, సింగల్ సప్లమెంటరీ అండీ, ఏమి చేయమంటారు. ఇదే డిస్‌కస్ చేయాలంటే ఎట్లా? ఇంకొక స్టేట్‌మెంటు ఉన్నది, 304 ఉన్నాయి, ఇదే డిస్‌కస్ చేసుకుంటూ కూర్చొందమా? ఎట్లా డిస్‌కషన్ ఎలా చేస్తారండి, రేపు సీజనల్ కండిషన్సు మీద డిసకషన్ ఉన్నది, శనివారం ముఖ్యమంత్రిగారి హామీల మీద డిస్‌కషన్ ఉన్నది. బిఎసిలో డిసైడ్ చేశాము, షార్టు డిస్‌కషన్ కావలనుకొంటే ముందే అడగవలసి వుంది కదా, ఇప్పుడు అడిగితే ఎట్లా అవుతుందండీ?

(అంతరాయం)

షార్టు డిస్‌కషన్ ఎట్లా చేస్తాము? మిగిలినవి అన్నీ ప్రక్కన పెట్టే ద్దామా? 304 ప్రక్కన పెడదామా? మీరు అడిగిన స్టేట్‌మెంటు ప్రక్కన పెడదామా? You want to have a discussion. How is it possible for the Speaker?

(అంతరాయం)

షార్టు డిస్‌కషన్ కావాలని అన్నారు, ఐ విల్ కాల్ ఫ్లోర్ లీడర్సు టుమై రూమ్ . ఏదో రకంగా చేయమంటారు ఎట్లా అవుతుంది? 304లు మూడు ఉన్నాయి, చర్లపల్లి పైన స్టేట్‌మెంటు అడిగారు అది ఉన్నది.

(కాంగ్రెస్ సభ్యులు తమ తమ స్థానాలకు వెళ్లారు)

(శ్రీ వేణుగోపాలరెడ్డిగారు స్పీకర్ పోడియం ప్రక్కన మెట్ల పైన కూర్చొన్నారు)

వేణుగోపాలరెడ్డిగారు ఏమిటి మీరు? అవి అన్నీ తరువాత తీసుకుందాము, మిగిలనవి రాకపోయినా ఫర్వాలేదు మీరు అనుకుంటే నాకు ఏమి అభ్యంతరం లేదు.

కొన్ని రూల్సు పెట్టుకున్నాము, కొన్ని ప్రెసిడెంట్సు పెట్టుకున్నాము . It is not correct.

(అంతరాయం)

మీ ప్రశ్న వచ్చినప్పుడు మీరు మాట్లాడతారు, మీరు ఈ విధంగా చేస్తే ఎట్లాగండీ? జిరో అవర్లో రైజ్ చేసుకోవాలి.

(అంతరాయం)

మీకు వేరేఅక్కరలేదా? అంతా మీ ఇష్టం వచ్చినట్లు ఎట్లా అండీ, మీ ఇష్ట ప్రకారం హౌస్ నడవాలంటే ఎట్లాగండీ? దయచేసి కూర్చోండి.

(కాంగ్రేస్ శాసన సభ్యులు తిరిగి వెల్‌లోకి వచ్చారు)

మేడమ్ స్పీకర్: మీరు హౌస్ కమిటీకి ఒప్పుకుంటారా?

శ్రీ పి.రామసుబ్బారెడ్డి: అధ్యక్షా, ఏమాత్రం హౌస్ కమిటి అవసరం లేదు .

మేడమ్ స్పీకర్: మీరు అడిగారు ఆయన చెప్పారు. I had given you ample time.

(అంతరాయం)

శ్రీ టి. వెంకటరమణారెడ్డి: అధ్యక్షా, 1983 నుంచి 2002 జూన్ వరకు సంవత్సరాల వారిగా ఎన్ని ఇళ్లు శాంక్షన్ చేశారో చెప్పమనండీ.

మేడమ్ స్పీకర్: కూర్చోండి.

(అంతరాయం)

(కాంగ్రేస్ సభ్యులు తమ, తమ స్థానాలకు వెళ్లారు.)

వేణుగోపాలరెడ్డిగారు మీరు అక్కడికి వెళ్లి కూర్చోండి. సింగిల్ సప్లమెంటరీ, వాళ్ల పార్టీకి అవకాశం వచ్చింది. వాళ్లను ఎలౌ చేయకపోతే ఎట్లా? వాళ్ల క్వొశ్చన్.

(అంతరాయం)

ఉ.10.20

డూ యాజ్ యు లైక్.

(అంతరాయం)

నేను రమణారెడ్డి గారికి అవకాశం ఇవ్వాలి. ఈ క్వశ్చన్ వాళ్లది. ఎవరికి వారు మాట్లాడితే ఎట్లా?

(అంతరాయం)

శ్రీ టి. వెంకటరమణారెడ్డి :- అధ్యక్షా, నేను మంత్రి గారిని స్పెసిఫిక్‌గా అడుగుతున్నాను. సంవత్సరాల వారీగా ఎన్ని మంజూరు ఇచ్చారు? ఈ 3 సంవత్సరాలలోనూ సంవత్సరం వారీగా ఎన్ని ఇళ్లు మంజూరు ఇచ్చారో చెబితే బాగుంటుంది.

శ్రీ పి. రామసుబ్బారెడ్డి :- అధ్యక్షా, 1999-2000, 2000-2001, 2001-2002లో ఈ 3 సంవత్సరాలలో కంప్లీట్ చేసిన ఇళ్ల గురించి చెబుతాను.

( ' కంప్లీట్ చేసిన ఇళ్లు కాదు, మంజూరు ఇచ్చిన ఇళ్లు చెప్పండి ' అంటూ కాంగ్రెసు పక్షానికి చెందిన సభ్యులు గట్టిగా అడిగారు.)

అధ్యక్షా, దయచేసి గౌరవ సభ్యులను నిశ్శబ్దంగా ఉండమనండి. నేను అన్ని వివరాలూ సభకు తెలియజేస్తాను. ఇందులో దాచే విషయాలేం లేవు.

గత 3 సంవత్సరాలకు గాను 1998-99లో 2,79,674 ఇళ్లు శాంక్షను ఇవ్వడం జరిగింది. 1999-2000లో 2,83,853 ఇళ్లు శాంక్షను ఇవ్వడం జరిగింది. అదే విధంగా 2000-2001లో 4,33,068 పక్కా గృహాలు మంజూరు చేయడం జరిగింది. గౌరవ సభ్యులకు మనవి చేసేది, ఫైనాన్షియల్ లోన్సు రిలీజు చేయడంలో ప్రాబ్లెం వల్ల డిలే అయింది. అందువల్ల బ్యాక్‌లాగ్ హౌసెస్, లింటల్ లెవెల్, రూఫ్ లెవెల్ వరకూ అక్కడక్కడ ఉండటం జరిగింది. ఇప్పుడు రూ.207 కోట్లు రిలీజు చేసి, 72 వేల పక్కా గృహాలను ఈ సంవత్సరం పూర్తి చేయడం జరిగింది. ఏ రాష్ట్రంలోనూ చేయని విధంగా ఇక్కడ చేయడం జరుగుతోంది.

(కాంగ్రెసు పక్షం నుంచి అంతరాయం)

ఏ రాష్ట్రంలోనూ ఇంత భారీ ఎత్తున గృహ నిర్మాణాలు చేపట్టడం లేదు. కేవలం ఆంధ్రరాష్ట్రం లోనే 40 లక్షల గృహాలు మంజూరు చేయడం జరిగింది. ఉన్న పక్కా గృహాలు పూర్తి చేయడానికి లోన్సు ఏర్పాటు చేయడం జరిగింది. గవర్నమెంటు దీనికి బడ్జెటు కేటాయించడం జరిగింది. ఈ ఇళ్లు పూర్తి చేయడం జరుగుతుంది. సభ్యులందరికీ తెలుసు. వారిని డీడీఆర్‌సి లో కూడా డిస్కస్ చేసుకోమనండి. ఎక్కడైనా రాష్ట్రంలో అవినీతి జరిగినట్లు ఉంటే తెలియజేస్తే తప్పకుండా చర్యలు తీసుకుంటాము. పేదవాళ్లకు కేటాయించిన పక్కా గృహాలకు ఏ మాత్రం ఇబ్బంది కలగకుండా సక్రమంగా అమలు జరగడానికి అన్ని చర్యలూ తీసుకోవడం జరుగుతుంది. ఈ రాష్ట్రంలో ముఖ్యమంత్రి గారి ఆధ్వర్యంలో పేదవాళ్లందరికీ పక్కా గృహాలు నిర్మించేంత వరకూ ఈ కార్యక్రమం కొనసాగుతుందని తెలియజేస్తున్నాను.

డా.వై.ఎస్. రాజశేఖరరెడ్డి :- అధ్యక్షా, శాసనసభ్యులను కలవర పరుస్తున్న సమస్య ఇది. అదే కాకుండా పేదవారికి చాలామటుకు రాష్ట్రంలో శాసనసభ్యుల ద్వారా జరిగే మేలును చూపించగలిగిన విషయం ఇది. తెలుగుదేశం పార్టీ వారు 1999 సంవత్సరంలో జరిగిన ఎన్నికల మానిఫెస్టోలో 1999-2000 సంవత్సరంలో 7 లక్షల ఇళ్లను బడ్జెటులో కేటాయించారు. తర్వాత సంవత్సరం 4 లక్షలు చూపించారు. తర్వాతి సంవత్సరం మరొక 4 లక్షలు చూపించారు. ముఖ్యంగా ఎన్నికలయ్యి 2 సంవత్సరాల

9 నెలలయ్యింది. ఈ 2 సంవత్సరాల 9 నెలలలో ప్రతి సంవత్సరం మీరు చెప్పిన మేరకు 7 లక్షల ఇళ్లు ఇచ్చి వుంటే ఒక్కొక్క శాసనసభ్యునికి తన నియోజకవర్గంలో కనీసం 2 వేలకు పైచిలుకు ఇళ్లు వచ్చివుండేవి. కాని జరిగింది ఏమిటంటే, 1999 సెప్టెంబరులో ఎన్నికలు జరిగాయి. అంటే, 1999-2000 సంవత్సరానికి సంబంధించి మీరు చెప్పే లెక్క 2,83,853 ఇళ్లు శాంక్షను చేశారంటున్నారు. అది కూడా ఈ శాసనసభ్యులకు అందుబాటులో లేదు. 2000-2001 సంవత్సరానికి సంబంధించి 4,33,068 ఇళ్లు శాంక్షను చేశారంటున్నారు. అదే టిడిపి శాసనసభ్యులకు 1000 ఇళ్లు, కాంగ్రెసు పార్టీ వారికి 500 ఇళ్లు, కాంగ్రెసు పార్టీ ప్రాతినిధ్యం వహిస్తున్న చోట్ల టిడిపి ఇన్‌ఛార్జిలకు మరొక 500 ఇళ్లు, ఇది గాక జన్మభూమి కింద 500 ఇళ్లు మొత్తం శాసనసభ సెగ్మెంటులో 1500 ఇళ్లు 2000-2001 సంవత్సరానికి శాంక్షను ఇవ్వడం జరిగింది. 2001-02 సంవత్సరానికి అసలు శాంక్షను ఇవ్వలేదు. 2002-03 సంవత్సరానికి శాంక్షను ఇంతవరకూ రాలేదు. మేము శాసనసభ్యులం అయ్యాక కాంగ్రెసు పార్టీ శాసనసభ్యులకు ఇంతవరకూ ఇచ్చిన మొత్తం శాంక్షను కేవలం 500 ఇళ్లు. అంటే ఒక్కొక్క శాసనసభ్యుని పరిధిలో కనీసం 100 గ్రామాలుంటే వాటికి సంబంధించి గడచిన 3 సంవత్సరాలలో 500 ఇళ్లు మటుకే ఇచ్చారు. అంటే ఒక్కొక్క గ్రామానికి కేవలం 5 ఇళ్లు మాత్రమే ఇచ్చిన పరిస్థితి నెలకొంది. ఇంతకంటే అన్యాయమైన విషయం మరొకటి లేదు. ఐఎవైకి సంబంధించిన ఇళ్ల శాంక్షనింగులో మా ప్రమేయం ఏమీ లేకుండా ఉంది. జిల్లాకు సంబంధించిన మంత్రి, టిడిపికి సంబంధించిన నాయకులు, ఇన్‌ఛార్జిలకు, శాసనసభ్యులకు ఇవ్వడం జరుగుతోంది. ఐఎవై ఇళ్లకు సంబంధించి మా రికమెండేషన్సు ఏమాత్రం పట్టించుకోవడం లేదు.

ఉ 10 . 30

ఇంతకంటే అన్యాయం లేదు . ప్రతి విషయంలోనూ ఈ విధంగా అన్యాయం జరుగుతుంటే, చాలాచోట్ల మేము రిజెక్ట్ చేశాము . ఇండ్లు ఉన్నవాళ్లకు ఇండ్లు ఇస్తున్నారు . ఒక్కొక్క కుటుంబానికి 4 ఇండ్లు ఇస్తున్నారు . నాలుగిండ్లు కలిపి కట్టుకుని ఒకే కుటుంబం ఉంటున్నది . కొన్ని కొన్ని చోట్ల ఇంకా అన్యాయంగా ఇటువంటి ఇండ్లలో అంగళ్లు, సారా అంగళ్లు నడుపుకుంటున్నారు . ఒక్క కాళహస్తి నియోజకవర్గానికి సంబంధించి ఈ అసెంబ్లీలో పోయిన సెషన్లో చర్చ జరిగింది . ఒక్క కాళహస్తి నియోజకవర్గానికి సంబంధించే దాదాపు ఒక కోటి రూపాయలు దుర్వినియోగం అయింది అనే విషయం ఈ అసెంబ్లీలో ప్రస్తావించబడింది . ఇన్ని రకాల ఇబ్బందులు వున్నాయి కనుక చెప్పినమేరకు శాంక్షన్ కావడంలేదు . ఎన్నికల మ్యానిఫెస్టో మేరకు శాంక్షన కావడంలేదు, బడ్జెట్ శాంక్షన్ మేరకు శాంక్షన్ కావడంలేదు . ఏమేరకు శాంక్షన జరిగింది, ఎక్కడ అన్యాయం జరిగింది అనేది తెలుసుకోవాలి . ఈ విధమయిన పరిస్థితిలో ఏ మేరకు శాంక్షన్ జరుపవలసి ఉందో దీనికి హౌస్‌కమిటీ వేయవలసి ఉంది . దయచేసి హౌస్‌కమిటీ ఒప్పుకోవడంతో పాటు, గడచిన రెండు సంవత్సరాలుగా ఈ సంవత్సరంతో కలిపి బడ్జెట్‌లో శాంక్షన్ అయినమేరకు ఎన్నికల ప్రణాళిక ప్రకారం అయితే 21 లక్షల ఇండ్లకు బడ్జెట్ శాంక్షన్ అయింది . 7 లక్షలు, తరువాత సంవత్సరం 4 లక్షలు, ఆ తరువాత సంవత్సరం 4 లక్షలు అంటే 17 లక్షలు ఇండ్లకు బడ్జెట్‌లో కేటాయింపులు ఇచ్చారు . బడ్జెట్ కేటాయింపుల మేరకు ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి ఏ మేరకు ఇచ్చారు . ఈ మొత్తానికి సంబంధించి ఇరెగ్యులారిటీస్ చూడడానికి ఒక హౌస్‌కమిటీని అపాయింట్ చేయాల్సిన అవసరం ఉంది కాబట్టి హౌస్‌కమిటీ వేయాలని గట్టిగా కోరుతున్నాను .

శ్రీ ఎన్ ఇంద్రసేనా రెడ్డి : అధ్యక్షా, ఈ ఇండ్లు గ్రామాలలో పేదప్రజలందరికీ కూడా .....

డా వై ఎస్ రాజశేఖర రెడ్డిః అధ్యక్షా, ఒక చిన్న విషయం నేను చెప్పలేకపోయాను . దీని పెర్‌ఫార్మెన్స్ ఎలా ఉందంటే చిన్న విషయం మనవిచేయాలి . ఇదే ప్రభుత్వం 1996 నుండి 99 వరకు 3 సంవత్సరాలలో ఈ ప్రభుత్వం పెర్‌ఫార్మెన్స్ సంవత్సారానికి సగటున మూడు సంవత్సరాలలో 3 లక్షల 36 వేల 556 వారు కట్టిన ఇండ్లు . 2000-2001 లో 1 లక్ష 34 వేలు , 2001-2002 గడచిన రెండు సంవత్సరాలలో ఏక సంవత్సరానికి 1 లక్ష 34 వేలు రెండవ సంవత్సరంలో 2 లక్షల 8

వేలు, మొత్తం రెండు సంవత్సరాలకు కలిపి 3 లక్షల 42 వేలు పూర్తిచేశారు . 1 లక్ష 70 వేలు గడచిన రెండు సంవత్సరాలలో యావరేజ్‌గా పూర్తిచేస్తే ఇంతకుముందు 96 నుండి 99 వరకు మీ ప్రభుత్వం చేసింది 3 లక్షల 3 వేలు . ఇప్పుడు 3 లక్షల 36 వేలు చేశారు . ఇంతకంటే పెంచవలసినది పోయి 1 లక్ష 75 వేలు ఇచ్చారు . అంతకంటేముందు చేసిన పెర్‌ఫార్మెన్స్ సగానికి పడిపోయిన ఘనకీర్తి మీదే . దయచేసి పెంచండి .

శ్రీ వై. రామకృష్ణుడు : అధ్యక్షా, భారతదేశంలో ఎక్కడాకూడా పక్కా హౌసింగ్ స్కీము అనేది పెట్టలేదు . మొట్టమొదట తెలుగుదేశం ప్రభుత్వం పక్కా హౌసింగ్ స్కీము అనేది బలహీనవర్గాలకు ప్రవేశపెట్టిన ఘనత శ్రీ ఎన్ టి రామారావు గారికే దక్కుతుందనే విషయం గుర్తుంచుకోవాలి .

అదేవిధంగా రాజశేఖర రెడ్డిగారు చాలా కన్వీనియెంట్‌గా ఆయనకు ఉండే ఫిగర్స్ మళ్లించి వాదించడంలో ఆయనకుండే సామర్థ్యం తెలియజేయడం జరిగింది . హౌసింగ్ స్కీము 1983 నుండి ఇప్పటివరకు ఇది ఒక కంటిన్యుయస్ ప్రాసెస్‌గా వస్తున్నది . ఈ సంవత్సరం ఇచ్చినా, ఏ సంవత్సరం శాంక్షన్ ఇచ్చినా మరుసటి సంవత్సరం పూర్తిచేసిన సందర్భాలు మొదటినుండీ వున్నాయి . ఇది ఒక కంటిన్యుయస్ ప్రాసెస్ . వీకర్ సెక్షన్స్ హౌసింగ్ కు సంబంధించి వారు కట్టుకోవడం ప్రారంభించిన దగ్గర నుండి ఆ సంవత్సరం పూర్తిచేసి వాళ్లు ఉంటారు . తరువాత సంవత్సరానికి పూర్తిచేసిన వారు ఉంటారు . యావరేజ్ మీద క్యాలిక్యులేట్ చేస్తూ ఉంటారు . ప్రతి సంవత్సరం దీనికి బడ్జెట్ పెట్టడం జరుగుతుంది . రాజశేఖర రెడ్డిగారు చెప్పిన సంవత్సరం బడ్జెట పెట్టాము . గత సంవత్సరం చూస్తే రు 522 బడ్జెట్ పెట్టాము . ఈ సంవత్సరం రు 522 కోట్లు పెట్టాము . ప్రతి సంవత్సరం కంటిన్యుయస్ స్కీము కాబట్టి శాంక్షన్ ఇవ్వడం, మానీటర్ చేయడం, ఒక వైపు పూర్తి అవుతూనే మరొకవైపు కొత్త శాంక్షన్ చేయడం, ఇది జరుగుతున్న విషయం అని గమనించవలసిన అవసరం ఉందని గౌరవసభ్యులకు ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను . ఇది తెలుగుదేశం ప్రభుత్వ ప్రవేశపెట్టిన స్కీము . రాజశేఖర రెడ్డిగారి ప్రభుత్వంలో 1990-91 లో 77 వేల ఇండ్లు మాత్రమే పూర్తి చేసుకున్నారు . కాంగ్రెస్ పార్టీ తెలుగుదేశం ప్రభుత్వం చేసిన స్కీములను రాజకీయం చేయాలనీ, నిర్వీర్యం చేయాలనీ మొదటి నుండీ ప్రయత్నం చేస్తున్న మాట వాస్తవం అనేది అందరికీ తెలుసు . 92 -93 లో చూడండి 1 లక్ష 63 వేల ఇండ్లు మాత్రమే కంప్లీట్ చేశారు . దాని క్రింద సంవత్సరం చూస్తే యావరేజ్ పోను 2 లక్షల పైన కంప్లీట్ చేసిన ఘనత తెలుగుదేశం ప్రభుత్వానికే దక్కుతుందనే విషయం తెలుసుకోవలసిన అవసరం ఉంది . 2002-2003 సంవత్సరానికి వస్తే ఇప్పటికి ఈ సంవత్సరం చూస్తే 71 వేల వరకు పూర్తి చేశాము . రేపు ఆగస్టు నెలలో కొత్త శాంక్షన్ ఇవ్వాల్సిన అవసరం ఉంది . మనం హిస్టరీ ఒకసారి గమనించినపుడు ప్రతి సంవత్సరం జూలై, ఆగస్టు మాసాల్లో శాంక్షన్ ఇస్తాము . అసెంబ్లీ సమావేశాలు కాగానే ఆగస్టు నెలలో ఎన్ని ఇండ్లు పూర్తయినాయి, బడ్జెట్ ఎంతవుంది, ఎనిన ఇండ్లు కట్టగలుగుతాము అనేదానిపై ఆగస్టు నెలలో శాంక్షన్ చేయడం జరుగుతుందనే విషయం గౌరవసభ్యులు గమనించవలసిన అవసరం ఉంది . ఈనాడు తెలుగుదేశం ప్రభుత్వం 37 లక్షల పై చిలుకు ఇండ్లు రాష్ట్రంలో బలహీనవర్గాలకు కట్టడం జరిగిందని గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను . ఇప్పటికి కూడా ఏ రాష్ట్రంలో గానీ కాంగ్రెస్‌పాలిత రాష్ట్రాలలో బలహీనవర్గాలకు ఒక్క ఇల్లు కూడా కట్టలేదనే విషయం కూడా గౌరవ సభ్యులు గమనించాలి . ఆ విధంగా 37 లక్షల లకు ఇంటికి 5 మంది చొప్పున వేసుకున్నా 1 లక్ష 70 వేల మందికి నీడ కల్పించిన విషయం గమనించాలి . దీనిని దయచేసి రాజకీయం చేయకుండా ఒక సంవత్సరం ఉంటే, 2000-2001 లో 1 లక్ష 34 వేల ఇండ్లు కట్టామని చెప్పారు . దీంట్లో లోన్ కాంపొనెంట్ ఉంది . లోన్ కాంపొనెంట్ అప్పుడు సరిగా రికవరీ కాలేదు . కాకపోతే హడ్కో కు పే చేయవలసి ఉననందున లబ్ధిదారుల తరపున ప్రభుత్వం రీపేమెంట్ చేసింది . దానిని పే చేయకపోతే ప్రభుత్వం హౌసింగ్ స్కీమును కొనసాగించడానికి వీలుపడదు . ఒక సంవత్సరం లోన్ కొంత పేమెంట్ చేయాలనే ఉద్దేశ్యంతో చేశాము . ఆ సంవత్సరం కొంత తగ్గివుంటే 2001 -2002 లో మళ్లీ 2 లక్షలు కంప్లీటం చేశాము . ఈ సంవత్సరం దాదాపు 2 లక్షల పై చిలుకు

యావరేజ్ మీద కంప్లీట్ చేయడానికి రాష్ట్రప్రభుత్వం సిద్ధంగా ఉందని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను . ప్రతి సంవత్సరం దీనికి బడ్జెట్ పెట్టుకుని ఈ స్కీమును సాగించుతూ, పేదప్రజలకు నీడను అందించాలనే ఉద్దేశ్యంతో గైడ్‌లైన్స్ మార్చాము . రాజశేఖర రెడ్డిగారు చెప్పారు . అవకతవకలు కాలహస్తిలో జరిగాయని చెప్పారు . ల్యాస్ట్‌టైం అసెంబ్లీలో దీనిని గురించి కుణ్ణంగా డిస్కస్ చేశాము . ఈ విషయం మంత్రిగారే బయటపెట్టడం జరిగింది . ఆ విధంగా డిస్కస్ చేసి చర్యలు తీసుకోవడం జరిగింది .

ఉ.10.40

అందుచేత ఇర్రెగ్యులారిటీస్ ఎక్కడ వున్నప్పటికీ కూడా, ఫలానా హౌజ్ బాగోలేదనో, ఫలానా కాలనీలో ఈ విధంగా జరిగిందనో చెప్పండి, అది ఎంక్వైరీ చేయిస్తాము. కాని దీని మీద హౌజ్ కమిటీ వేయండి, జన్మభూమి మీద హౌజ్ కమిటీ వేయండి, ఫుడ్ ఫర్ వర్క్ మీద హౌజ్ కమిటీ వేయండి, రేపు ప్రారంభించబోయే చదువుకుందాం కార్యక్రమం మీద హౌజ్ కమిటీ వేయండి అని అడుగుతున్నారంటే, తెలుగుదేశం ప్రభుత్వం ఏవైతే స్కీమ్స్‌ను పెట్టిందో, వాటిని నిర్వీర్యం చేయాలనే ఉద్దేశ్యంతోను, తప్పుడు విధానాలను సృష్టించడానికి హౌజ్ కమిటీలను అడగడమే తప్ప, వారికి ఈ కార్యక్రమాలలో ఎటువంటి చిత్తశుద్ధి లేదు.

ఇంకొక విషయం ఏమిటంటే, ఎం.ఎల్.ఎ.లకు హౌజెస్ శాంక్షన్స్ గురించి చెబుతున్నారు. అది డిస్ట్రిక్ట్ ఇన్‌ఛార్జ్ మినిస్టర్‌కు పవర్స్ ఇవ్వడం జరిగింది. అక్కడ వుండే పరిస్థితులను అవగాహన చేసుకుని, అక్కడ వుండే పరిస్థితులకు అనుగుణంగా, రియల్ బెనిఫిషియరీలకు శాంక్షన్స్ ఇవ్వాలనే ఉద్దేశ్యంతో అక్కడ వుండే జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రులకు పవర్స్ ఇవ్వడం జరిగింది, ఆ విధంగా అక్కడ వుండే ఇన్‌ఛార్జ్ మంత్రికే శాంక్షన్స్ ఇచ్చే అథారిటీ వుంది తప్ప మరొకటి కాదు. ఎం.ఎల్.ఎ.లకు ఇచ్చినవే ఇవ్వమని ఎక్కడా చెప్పలేదు. అదే విధంగా బెనిఫిషియరీలకు కూడా మల్టీ పర్పస్ ఐడెంటిటీ కార్డ్‌లను ఇచ్చేందుకు గాను ఎం.ఆర్.ఒ.లకు రియల్ బెనిఫిషియరీలను ఐడెంటిఫై చేయమని చెప్పాము.

రియల్ బెనిఫిషియరీలకు ఈ స్కీమ్ వెళ్లాలనే ఉద్దేశ్యంతో గవర్నమెంట్ తరపున వుండే జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రికి పవర్స్ ఇవ్వడం జరిగింది, వారు ఆ విధంగా శాంక్షన్స్ ఇస్తారు. జన్మభూమిలో రియల్ బెనిఫిషియరీలకు శాంక్షన్ చేయడమనేది కూడా ఇందులో వుంది. అందుచేత ఇందులో ఏ విధమైన అవకతవకలూ లేవు. It is a continuous programme. Government will not stop this programme. Government will go according to the rules issued. There is no doubt about the scheme. అందుచేత ప్రతి సంవత్సరమూ 2 లక్షలకు తక్కువ కాకుండా ఇళ్లు కడుతున్నాము. అదే విధంగా రియల్ బెనిఫిషియరీల తరపున రికవరీలు సరిగా రావడం లేదనే ఉద్దేశ్యంతో 'హడ్కో' నుంచి తెచ్చిన కొన్ని వందల కోట్ల రూపాయల రుణాలను గవర్నమెంట్ తీరుస్తోంది. ఆ విధంగా ప్రభుత్వం అప్పులను తీరుస్తూ హౌజింగ్ స్కీమ్‌ను కంటిన్యూ చేస్తున్నాము. ఈ రోజుకూ మీ కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలలో ఒక్క ఇల్లూ కట్టలేని పరిస్థితి వుంటే, మీరు ఇక్కడకు వచ్చి రాజకీయం చేయడం ఎందుకు? It is meant for the weaker sections. We are continuing the scheme. We will continue the scheme. We will construct lakhs of houses for weaker sections.

డా. వై.ఎస్.రాజశేఖర రెడ్డి : అధ్యక్షా, ఇప్పుడు చరిత్రను ఎన్ని రకాలుగా వక్రీకరించే అవకాశం వుంటే అన్ని రకాలుగానూ వక్రీకరించడంలో తెలుగుదేశం పార్టీ, మరీ ముఖ్యంగా యనమల రామకృష్ణుడూ, ఏ మాత్రం తక్కువ తిన్నవారు కాదు. మీరు ఫైనాన్స్ మినిస్టర్ కదండీ ?

**( ట్రెజరీ బెంచెస్‌చే అంతరాయం )**

మీరు కొంచం రాష్ట్రానికి సంబంధించిన ఫైనాన్స్ చరిత్రను తిరగవేయండి. మొట్టమొదట ఈ రాష్ట్రంలో 'హౌజింగ్' అనే కార్యక్రమాన్ని మొదలు పెట్టింది కీ.శే. బ్రహ్మానంద రెడ్డి గారు. ఆయన ముఖ్యమంత్రిగా వుండగా ఎల్.ఐ.సి. నుంచి రు.12.00

కోట్ల రుణాన్ని తీసుకొచ్చి కార్యక్రమాన్ని మొదలు పెట్టారు. ఆ రోజున రు.12 కోట్లంటే చాలా ఎక్కువ. ఆ రోజు రాష్ట్రానికి వున్న పరిస్థితులనుబట్టి మొట్టమొదట రు.12 కోట్లతో కార్యక్రమాన్ని మొదలు పెట్టడం జరిగింది.

తరువాత 1978 వ సంవత్సరంలో స్వర్గీయ చెన్నారెడ్డిగారు ముఖ్యమంత్రిగా వుండగా, నేను ఆ రోజు ఎం.ఎల్.ఏ.గా వున్నాను, చాలా మంది ఈ రోజు ఈ హౌజ్‌లో వున్న వారు అప్పుడు ఎం.ఎల్.ఏ.లుగా వున్నారు. మీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు కూడా అప్పుడు కాంగ్రెస్ పార్టీ తరపున ఎం.ఎల్.ఏ.గా వున్నారు. 1978 లో చెన్నారెడ్డి గారు ముఖ్యమంత్రిగా వున్నపుడు ఎస్.సి., ఎస్.టి., హౌజింగ్ సొసైటీస్ ఫెడరేషన్ అనే కార్యక్రమాన్ని మొదలుపెట్టి పక్కా ఇళ్ల నిర్మాణ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. అయితే అప్పుడు పెర్ యూనిట్ కాస్ట్ తక్కువగానే వుంది, ఐ అగ్రీ. రు.1700/- నుంచి మొదలు పెట్టి రు.4000 వరకు, రు.6,000 వరకు ఇచ్చారు as inflation was going up.

( ట్రెజరీ బెంచెస్ నుంచి అంతరాయం )

రు.1700/- ఎప్పుడు వుంది? సిమెంట్ బ్యాగ్ రు.6/- వున్నపుడు వుంది. ఆ లెక్కన వేసుకుంటే, ఇప్పుడున్న రు.15000 కంటే తక్కువేమీ కాదు. ఏది ఏమైనప్పటికీ కూడా బలహీన వర్గాలకు సంబంధించి ప్రత్యేకమైన కార్యక్రమాలు తీసుకోవడంలో ఈ రాష్ట్రానికే కాదు, ఈ దేశానికే మార్గదర్శిగా కాంగ్రెస్ పార్టీ వున్నది, మరీ ముఖ్యంగా ఇందిరా గాంధీగారు అనేది మీరు ఒప్పుకున్నా, ఒప్పుకోకపోయినా చరిత్ర చెప్పిన సత్యం. ఆమెను చూసి, కాంగ్రెస్ పార్టీని చూసి చాలా మంది కాపీ కొట్టారు. మీరు మంచి కాపీ మాస్టర్లు కావచ్చు, కాని ఒరిజినాలిటీ మాత్రం కాంగ్రెస్ పార్టీదని మరచిపోకండి.

మేమల్లా అడిగేది, మీరిచ్చిన వాగ్దానాలను నిలబెట్టుకోండి. సంవత్సరానకి 7 లక్షల ఇళ్లు కట్టిస్తామని మీరు ఎన్నికలలో వాగ్దానం చేసారా లేదా ? 7 లక్షల ఇళ్లు కట్టిస్తామని ఒక్కొక్క సంవత్సరం 1.34 లక్షలు, 2.08 లక్షలు కట్టే పరిస్థితి వుంది, అట్లా కాకుండా మీరు చెప్పినట్లుగానే 7 లక్షల ఇళ్లు కట్టించమని ఖచ్చితంగా అడుగుతున్నాము. ఆర్థిక మంత్రి యనమల రామకృష్ణుడు గారు సంవత్సరానికి రు.522 కోట్లు కేటాయిస్తున్నాము అన్నారు. అంతకు ముందు సంవత్సరం రు.900 కోట్లు కూడా కేటాయించారు కదా, మరి కేటాయించిన డబ్బును ఖర్చు పెట్టించే బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిది కాదా, ఆర్థికమంత్రి గారికి ఏమి సంబంధం లేదా అని అడుగుతున్నాను. జీరో బడ్జెట్ అంటారు, మరో బడ్జెట్ అంటారు. మీరు ఎన్నో రకాలుగా, ఎన్ని రకాలైన మాటలు చెప్పినా, మేము అడిగేది మీరు ప్రజలకు చేసిన వాగ్దానాలను నిలబెట్టుకోండి.

ఈ రోజు పేద ప్రజానీకానికి సంవత్సరానికి 7 లక్షల ఇళ్లు కట్టిస్తామని ఎన్నికలలో వాగ్దానం చేసి మీరు అధికారంలోకి వచ్చారు. ఆ వాగ్దానాన్ని నిలబెట్టుకోండి. ఖచ్చితంగా సంవత్సరానికి 7 లక్షల ఇళ్ల చొప్పున గడచిన 3 సంవత్సరాల బ్యాక్‌లాగ్ కూడా తీసుకుని మొత్తం 21 లక్షల ఇళ్లను మీరు కట్టవలసి వుండగా, అందులో మీరు ఆచరణలో కట్టినవి 4 లక్షలు పోగా, మిగిలిన 17 లక్షల ఇళ్ల నిర్మాణానికి సంబంధించి జవాబు చెప్పవలసిన అవసరం ఖచ్చితంగా మీమీద వుంది. ఆ కార్యక్రమాన్ని చేయండి. అట్లా అయితే మాకు హౌజ్ కమిటీ అవసరం లేదు. మీరు ఆ కార్యక్రమాలు చేయరు. ఇన్ని రకాలుగా ఇర్రెగ్యులారిటీస్ వున్నాయి, మీరు పారదర్శకత అంటారు కాబట్టి, దీనిని పూర్తిగా ఎక్స్‌పోజ్ చేయడానికి అవకాశం ఇచ్చే కార్యక్రమమైనా చేయండి, కనీసం హౌజ్ కమిటీనైనా వేయండని కోరుతున్నాను.

శ్రీ ఎన్.ఇంద్రసేనా రెడ్డి : అధ్యక్షా, ప్రజలు టి.వి.లలో చూస్తున్నారు కాబట్టి వారికి విషయాలన్నీ తెలుస్తున్నాయి. అందువల్ల గ్రామాలకు వెళ్లినపుడు, ఇళ్లను ఆశించే పేద వర్గాలకు చెందిన ప్రజలు మమ్మల్ని అడుగుతున్నారు. ఇన్ని ఇళ్లు శాంక్షన్ అయ్యాయి కదా మాకు ఎందుకు ఇవ్వడం లేదని అడుగుతున్నారు. ఈ సంవత్సరం ఇవ్వలేదు, లాస్ట్ ఇయర్ ఇవ్వలేదని ప్రజలు

మమ్మల్ని అడుగుతున్నారు. అందుకనే ఈ ప్రశ్న వేయడం జరిగింది. మీరు ఇంతకు ముందు వివరాలను ఇచ్చినపుడు గత 3 సంవత్సరాలలో పూర్తి చేసినవి ఇచ్చారు కాని, శాంక్షన్ అయినవి ఎన్ని అనేది ఇవ్వలేదు.

శాంక్షన్ ఇచ్చిన వాటిలో అమౌంట్ చాలా ఇచ్చారు. దానిని బట్టి కాలిక్యులేట్ చేసుకుని మాకు ఇంత రావాలి కదా, ఎం.ఎల్.ఎ.కు ఇంత ఇస్తారు , మాకు మీరు ఎందుకు ఇవ్వడం లేదని గ్రామాలకు వెళ్లినపుడు ప్రజలు మమ్మల్ని అడుగుతున్నారు. 1999-2000, 2000-01 సంవత్సరాలకు సంబంధించి శాంక్షన్స్ ఇచ్చారు. అదే రకంగా 2001-02 సంవత్సరంలో ఎంత శాంక్షన్ ఇచ్చారు, 2002-03కు ఎన్ని ఇళ్లు శాంక్షన్ ఇచ్చారు అనేది చెప్పండి. మీరు ఇవ్వలేదని చెబితే మేము కూడా వారికి ఇవ్వలేదని చెబుతాము. మీరు ఇచ్చినట్లుగా బడ్జెట్‌లో చూపించారు కాని ఇవ్వడం లేదు, వారు మమ్మల్ని కార్నర్ చేస్తున్నారు. కాబట్టి ఆ వివరాలను ఇవ్వండి.

ఈ నియోజక వర్గానికి ఇన్ని శాంక్షన్ చేసాము కాబట్టి ఇంతకంటె ఎక్కువ అడగవద్దని చెప్పండి. ప్రజలు మమ్మల్ని అడగకుండా మీరు చెబితే సరిపోతుంది. కాబట్టి ఆ కార్యక్రమం చేయండి. తరువాత ఐ.ఎ.వై. ఇళ్లు వున్నాయి. వాటికి కేంద్ర ప్రభుత్వం ఎక్కువ ఇస్తుంది, మీరు తక్కువ ఇస్తున్నారు. దానివల్ల ఆ ఇళ్లు బాగుంటున్నాయి కాబట్టి ఆ ఇళ్లు కావాలని అందరూ అడుగుతున్నారు. వీకర్ సెక్షన్స్‌కు కేంద్ర ప్రభుత్వం ఎంతైతే ఖర్చు పెడుతోందో అదే ధర వీటికి కూడా ఇవ్వాలనేది మా డిమాండ్.

రెండో విషయం ఏమిటంటే, మీరు పూర్తి చేసిన ఇళ్ల సంఖ్యలో ఐ.ఎ.వై. ఇళ్లు కూడా కలుస్తున్నాయనేది మాకున్న ఇన్‌ఫర్మేషన్. కాబట్టి ఐ.ఎ.వై. ఇళ్లను తీసివేసి మీరు ఎంత ఇచ్చారు అనేది వివరించాలనేది కోరుతున్నాను. అదే రకంగా ఎవ్విరి ఇయర్ వివరాలను చూపెట్టేటపుడు, అంతకు ముందు సంవత్సరం పూర్తి కానివి ఓవర్‌లాప్ కావడంవల్ల, దీనిపేరు మీద మిస్-యూజ్ జరిగే అవకాశం వుంది. కాబట్టి ఎక్కడ, ఎప్పుడు ఎన్ని పూర్తి చేసారు అనే వివరాలు నియోజక వర్గాల వారీగా, మండలాల వారీగా ఇచ్చినట్లయితే క్లారిటీ వస్తుంది.

అదే రకంగా కాలనీలలో ఎన్నో గ్యాప్స్ వస్తున్నాయి. రోడ్లు, డ్రైనేజ్ వంటి మినిమమ్ ఫెసిలిటీస్ లేని చోట్ల బియ్యం కేటాయిస్తామని అంటున్నారు. కాబట్టి ఈ బియ్యం విషయంలో కూడా క్లారిటీ లేదు. బియ్యం ఎంత కేటాయిస్తున్నారు, దేని కోసం ఖర్చు పెట్టాలి అనే వివరాలను కూడా ఇవ్వాలని కోరుతున్నాను. అదే విధంగా బీడీ కార్మికులు, నేత కార్మికులు, మత్స్య కార్మికుల కోసం సెపరేట్‌గా బడ్జెట్ వుంది. వారి కోసం కేటాయించి కట్టిన ఇళ్లను కూడా దీంట్లోనే కలిపి, ఎం.ఎల్.ఎ. లకు వచ్చిన ఇళ్లలో కోత విధిస్తున్నారనే అభిప్రాయం కూడా వుంది కాబట్టి ఆ వివరాలను మంత్రిగారు చెప్పాలని కోరుతున్నాను.
ఉ.10.50

శ్రీ నోముల నర్సింహయ్య :- అధ్యక్షా, మంత్రి గారు చెప్పిన లెఖ్ఖలు చాలా అస్థవ్యవస్తంగా ఉన్నాయి. ఉదాహరణగా నల్గొండ జిల్లాని తీసుకొంటే, అక్కడ 24,236 ఇళ్లు, మంజూరైనాయి. అందులో 3,604 ఇళ్లు పూర్తి అయ్యాయి. రాష్ట్రం మొత్తానికి సంబంధించి 6,39,732 ఇళ్లు మంజూరైనాయని అందు పూర్తి చేసినవి 72వేలని అన్నారు. ఇంత అస్తవ్యస్థంగా ఉండడానికి కల కారణమేమిటి? సుమారు మూడు సంవత్సరాల నుండి ఆరున్నర లక్షల ఇళ్లు ఇస్తే అందు ఒక లక్ష ఇళ్లు కూడా పూర్తి కాలేదు. ల్యాప్సెస్ చాలా ఉన్నాయి. ఈ ల్యాప్సెస్ మంజూరులకు సంబంధించినవా, లేక అధికారులకు సంబంధించినవా తేల్చాల్సిన అవసరం ఉంది. మూడు లక్షలకు పైగా ఇళ్లు నాట్ స్టార్‌టెడ్ అని అన్నారు. మూడు సంవరత్సరాలైనా మొదలు పెట్టలేదు. మనం బ్రతికి ఉన్న వారికి ఇచ్చామా, లేక చనిపోయిన వారికి ఇచ్చామా, ఈ విషయం తేలాలి. బియ్యం ఇచ్చామని మీరు అంటున్నారు. దానికి కాస్ట్ లెఖ్ఖ ఉంది. అ బియ్యం విత్ ఇన్ ది కాస్ట్ వచ్చిందా, అవుటాఫ్‌ది కాస్ట్ వచ్చాయా? లేక అదనంగా ఇచ్చారా? చెప్పండి. స్వర్గీయ శ్రీ ఎన్.టి. రామారావు గారు ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారని చాలా ఘనంగా రామకృ

ష్ణుడు గారు చెప్పుకొంటున్నారు. కాదని మేము అనడం లేదు. '' చెట్టు పేరు చెప్పుకొని కాయలు ఎన్ని రోజులు అమ్ముకొంటారు''. ఈ విషయం ఆలోచించాలని కోరుతున్నాను.

శ్రీ కె. చంద్రశేఖరరావు(సిద్ధిపేట) :- అధ్యక్షా, చర్చలో ఆర్థిక మంత్రి గానీ, హౌసింగ్ మంత్రి గానీ వాదన వినిపించారు. వారి వాదనే నెగ్గించుకోవాలని అనుకొంటున్నారు. వాస్తవంగా 1999 ఎన్నికల తరువాత హౌసింగ్ యాక్టివిటీలో కొంత స్లంప్ వచ్చింది. అది ప్రభుత్వం ఇచ్చిన ఫిగర్స్‌ని బట్టి కూడా తెలుస్తోంది. పేద ప్రజలకు సంబంధించిన కార్యక్రమం కాబట్టి, ఇప్పటికైనా లొసుగులు తొలగించి ఈ కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని కోరుతున్నాను. ఈ విషయాలన్ని పాలకపక్ష సభ్యులకు కూడా బాగా తెలుసు. ఇళ్ల నిర్మాణంలో కొంత స్లంప్ ఉంది. ఇబ్బందులు ఉన్నాయి. వాటిని అధిగమించి ఈ కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని మరో మారు కోరుతున్నాను.

శ్రీ వై.రామకృష్ణుడు :- అధ్యక్షా, చంద్రశేఖరరావు గారు మాట్లాడుతూ, 1999వ సంవత్సరం తరువాత హౌసింగ్‌లో కొద్దిగా స్లంప్ ఉందని అన్నారు. 1999-2000 సంవత్సరంలో 2.32 లక్షల వరకు కంప్లీట్ చేశాము. 2000-01వ సంవత్సరంలో 1.34 లక్షలు, 2001-02వ సంవత్సరంలో చూస్తే ఆవరేజీగా రెండు లక్షల పైన ఇళ్లు కట్టడం జరిగింది. నోముల నర్శింహయ్య గారు మాటాడుతూ, ఈ సంవత్సరం జూన్ 30వ తేదీ వరకు 72 వేల ఇళ్లు కట్టాము. ఆగస్టులో మళ్లీ సాంక్షన్స్ వస్తాయి.

( అంతరాయం )

I am answering. I will respect the Leader of the Opposition in a different manner. తప్పకుండా సమాధానము చెపుతాను. అపోజిషన్ లీడర్ గారికి సపరేట్‌గా ఆన్సర్ చెప్పాలి. మిగతా ఫ్లోర్ లీడర్లుకి సపరేట్‌గా ఆన్సర్ చెప్పాలి. There is nothing much in this. అధ్యక్షా, ఆ విధంగా వారు స్పీడప్ చేయమని నాకు సలహా ఇచ్చారు. కొన్ని ప్రాబ్లమ్స్ వచ్చాయి. వాటిని రెక్టిఫై చేస్తాము. ఫీల్డ్ లెవల్లో, డ్రౌట్ వల్ల కలెక్షన్స్‌లో, ఫైనాన్షియల్‌గా కొన్ని సమస్యలు వచ్చాయి. వీటిని రెక్టిఫై చేశారు. రూల్స్ రివైజ్ చేస్తున్నాము. హౌసింగ్ కార్యక్రమం సక్రమంగా జరగాలని నిర్ణయం తీసుకొన్నాము. ఆల్‌రెడీ స్టార్ట్ చేశాము. నోముల నర్శింహయ్య గారు బియ్యం విషయం చెప్పారు. ఆ బియ్యం 20 కేజీలు ఇచ్చే బియ్యం. It is a voluntary proposal. వారికి కావాలంటే తీసుకోవచ్చు. లేకపోతే మానేసి డబ్బు తీసుకోవచ్చు.

శ్రీ జె.సి. దివాకరరెడ్డి :- బలవంతముగా బియ్యం తీసుకోమని అంటున్నారు.

SRI Y. RAMAKRISHNUDU: I request the Hon'ble Members to see the G.O. వారే వాలెంటరీగా బియ్యం కావాలని ముందుకు వస్తే బియ్యం ఇస్తున్నాము, లేదు క్యాష్ కావాలంటే క్యాష్ ఇస్తున్నాము. ఈ విధంగా ప్రభుత్వం స్పెసిఫిక్ ఆర్డర్‌ని జారీ చేసింది. ఏదైతే టోటల్ యూనిట్ కాస్ట్ ఉందో దీంట్లో ఈ బియ్యం కాస్ట్ వస్తాయి. That is the answer, but the Members are unable to understand the things. ఇంద్రసేనారెడ్డి గారు మాట్లాడుతూ, ఐ.ఏ.వై. రేటు ఏదైతే రూ.20 వేలు ఉందో అది ఇవ్వాలని కోరారు. ఒరిజినల్‌గా హౌసింగ్ స్కీమ్ రూ.6వేలతో ప్రారంభించాము. ప్రతి సారి పరిస్థితులను బట్టి , కాస్ట్ ఆఫ్ కన్‌స్ట్రక్షన్‌ని పెంచుతూ వచ్చాము. ఈ రోజు రూ.17,500లు. హౌస్‌కి యూనిట్ కాస్ట్‌గా ఇస్తున్నాము. హౌసింగ్ స్కీమ్‌లో కూడా రూ.20వేలు ఇస్తే బాగుంటుందని అన్నారు. అది కూడా ప్రభుత్వ పరిశీలనలో ఉందని తెలియజేస్తున్నాను. రాజశేఖరరెడ్డి గారు మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో పక్కా ఇళ్లు కట్టామని అన్నారు. నేను 1983వ సంవత్సరంలో నేను తెలుగుదేశం పార్టీ ఎమ్.ఎల్.ఏ.గా ఎంపిక కాబడి, తెలుగుదేశం ప్రభుత్వంలో తొలి హౌసింగ్ మంత్రిగా ఉండి నా

నియోజకవర్గంలోని రెండు మూడు ప్రాంతాలను సందర్శించాను. ఆనాడు ఒక్కో ఇల్లు రు. 450కో, వెయ్యికో , రూ.1500ల తోనో కట్టేవారు. నేను కట్టలేదని అనడం లేదు.

(అంతరాయం )

నేను పక్కా ఇళ్ల నిర్మాణం గురించి చెపుతున్నాను. కావలాంటే రాజశేఖరరెడ్డి గార్ని రికార్డ్స్ చూసుకొమనండి. పక్కా హౌసింగ్ స్కీమ్ భారతదేశంలో మొట్ట మొదటి సారిగా ప్రవేశ పెట్టింది తెలుగుదేశ ప్రభుత్వమే అని ఆ ఘనత తెలుగుదేశం పార్టీకే దక్కుతుందని చెపుతున్నాను. నా నియోజకవర్గంలో ఆనాడు నేను ఇన్స్‌పెక్షన్ చేసినప్పుడు గుడిసెలు ఉన్నాయి. నేను కాంగ్రెస్ వారు కట్టలేదని అనడంలేదు. గుడిసెలు కట్టారు. గుడిసెలు కట్టే సాంప్రదాయం మీది. పక్కా ఇళ్లు కట్టే సాంప్రదాయం, సంస్కృతి మాది. ఆ రోజు నేను ఎస్.సి. కాలనీకి వెళ్లి చూస్తే, పక్కా హౌసింగ్ స్కీమ్‌ని చేపట్టారు కాబట్టి మాకూ పక్కా ఇళ్లు కట్టించి ఇవ్వండని, గుడిసెలు తీసివేయండని వారు అన్నారు. నేను అక్కడ ఉన్న గుడిసెలను చూస్తే అవి చెదపట్టి ఉన్నాయి. అసలు నివాసయోగ్యం కాని గుడిసెలను కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చింది. మీరు గుడిసెలు ఇచ్చారు. నేను కాదనడం లేదు. అదీ రూ.500లు మంజూరు చేస్తే రూ.250లు తినేసి, మిగిలిన సొమ్ముతో కట్టే వారు. రూ.250లతో కడితే ఏ విధంగా ఉంటాయో మీకందరకూ తెలుసు. పక్కా గృహాలను మా ప్రభుత్వ హయాంలో కట్టాము. వారు వాగ్దానాల గురించి చెపుతున్నారు. తెలుగుదేశం ప్రభుత్వం, చంద్రబాబునాయుడు గారి ఆధ్వర్యములో ఎన్ని వాగ్దానాలు ఇచ్చిందో అవన్నీ నెరవేరుస్తుంది. మరో 20 సంవత్సరాల వరకు ఈ పార్టీనే ఈ రాష్ట్రములో అధికారంలో ఉంటుంది. ఆ ఇచ్చిన వాగ్దానాలన్నీ ప్రతి సంవత్సరం తీరుస్తాము. ఇంకా వాగ్దానాలు ఇచ్చినా అవి కూడా తీరుస్తాము. 15 లక్షల ఇళ్లు, ఏవైతే వాగ్దానం చేశామో అవే కాదు ఇంకా ఎక్కువగా కడతాము. ఈ తెలుగుదేశం ప్రభుత్వం ఈ రోజే కాదు, రాబోయే రోజుల్లో కూడా అధికారంలో ఉంటుంది, ఈ విషయంలో ఎటువంటి సందేహం లేదు. దురదృష్టమేమంటే, వారి ప్రభుత్వంలో ముఖ్యమంత్రుల ఇచ్చిన వాగ్దానాలను కూడా ఈ ప్రభుత్వమే తీరుస్తోంది. వారి ముఖ్యమంత్రులు హామీ ఇచ్చి వారే తీర్చాల్సి ఉండగా ఈనాడు ఈ ప్రభుత్వం నెరవేర్చే పరిస్థికి వచ్చింది. ఈ ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాలను కూడా నెరవేరుస్తుంది. దీంట్లో ఎటువంటి అనుమానం లేదు. It is our proud policy and we are going to implement it. We will never stop this programme. 900 కోట్లు, 500 కోట్లు అని ఇచ్చారు. ఔను మేము పెడుతున్నాము. గత రెండు సంవత్సరాలలో లోన్ కాంపోనెంట్ ఎక్కువైంది. లోన్స్ రీపేమెంట్ చేయకపోతే మళ్లీ తిరిగి లోన్స్ రావు. హౌసింగ్ జరిగిదని, కొంత అమౌంట్‌ని లోన్స్ రేపేమెంట్‌కి వాడుకోవడం జరిగింది.
ఉ.11.00

అదే విధంగా ఎక్కువ అమౌంటుతో కొంతవరకు ఇళ్లు కట్టాము. కొంత వరకు లోన్స్ రీ పే చేయడం జరిగింది. లోన్ కాంపొనెంట్ ఇందులో ఉంది. రెండు మూడు సంవత్సరాల నుంచి డ్రౌట్ ఆల్టర్నేట్ ఇయర్స్‌లో రావడం మూలంగా లోన్స్ రికవరీ కావడం లేదు. ఈ పరిస్థితుల వల్ల వీకర్ సెక్షన్స్ వారు రీ పేమెంట్ చేయలేక పోతున్నారు. అలా కాకపోవడం వల్ల , వారి తరఫున రాష్ట్ర ప్రభుత్వం పేదలను ఆదుకుని హడ్కోకు లోన్స్ కట్టడం జరిగింది. దాని వల్ల కొంతవరకు ఇబ్బంది పడవలసి వచ్చిందని గౌరవ సభ్యులకు ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

డా. వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి :- అధ్యక్షా, రామకృష్ణుడు గారు పక్కా హౌసింగ్ కార్యక్రమం రామారావు గారు ముఖ్యమంత్రి అయిన తర్వాత టిడిపి పార్టీ మొదటిసారిగా మొదలు పెట్టిందని అన్నారు. నిజంగా ఈ రోజు వాళ్లు రామారావు గారి పేరును కూడా మాటిమాటికి స్మరించుకునే పరిస్థితి లేదు. ఆ విధంగా స్మరించుకునే పరిస్థితి మీకు ఉండ కూడదు కుడా. ఎందుకంటే రామారావు గారిని వెన్నుపోటు పొడిచిన ఘన కీర్తి మీది. ★★ ఆయన గురించి ఎందుకు మాట్లాడుతారు?

నేను ఒక విషయం మనవి చేస్తాను. 1977 వ సంవత్సరంలో వెంగళరావు గారు ముఖ్యమంత్రిగా ఉన్నపుడు , మడకశిర ఆ నియోజక వర్గంలోని నీలకంఠాపురంలో పక్కా కాలనీ నిర్మాణం చేయడం జరిగింది. ఆ కాలనీ ఉంది. అందులోని ఇళ్లు 100 సంవత్సరాల వరకూ అలాగే ఉంటాయి. నా ప్రక్కనే మడకశిర శాసన సభ్యులు ఉన్నారు. అలాగే గౌరవ సభ్యులు జె.సి. దివాకర రెడ్డి గారు 1980 వ సంవత్సరంలో సమితి అధ్యక్షునిగా ఉన్నపుడు రూ. 4 వేల ఖర్చుతో పక్కా ఇళ్లు నిర్మించడం జరిగింది. అలాంటి కార్యక్రమం ఆనాడే చేయడం జరిగింది.

1978 వ సంవత్సరంలో నేను శాసనసభ్యునిగా రావడం జరిగింది. నా నియోజక వర్గంలో పక్కా ఇళ్లు నిర్మాణం చేసిన పరిస్థితి ఉంది. అక్కడ కనీసం 18 కాలనీలు ఉన్నాయి. మీరు వచ్చినట్లయితే నేను మీకు చూపించగలుగుతాను. ఈ రోజుకూ హాబిటేషన్ ఉంది.

మీ మంత్రి గారికి ఏ కొంచెం అనుమానం ఉన్నా, 28 వ తేదీన మాతో రండి , మనం వెళదాము. ఆ మూడు చోట్లకు నేను మిమ్మల్ని తీసుకుపోతాను. మీ అనుమానం తీర్చుకుందురుగాని.

అలాగే చిత్తూరు జిల్లాలో వేయి ఇళ్లు ఉన్న నాయీ బ్రాహ్మణుల కాలనీ ఉంది. వెంగళ రావు గారి పీరియడ్‌లో ఈ కాలనీ నిర్మించడం జరిగింది. కావాలంటే రండి చూపుతాము. చరిత్రను ఊరికే మార్చే ప్రయత్నం వద్దు. చరిత్ర చరిత్రగానే ఉంటుంది. ఇంతకు ముందు చెప్పినట్లు వీకర్ సెక్షన్స్ ప్రోగ్రాంలో బలహీన వర్గాల కార్యక్రమాలు ఈ దేశంలో మొట్టమొదటగా ఎవరు తీసుకున్నారు అంటే అది కాంగ్రెస్ పార్టీయే తీసుకుంది. ముఖ్యంగా శ్రీమతి ఇందిరా గాంధీ గారి పేరు వీకర్ సెక్షన్స్ బలహీన వర్గాల వారి హృదయాలలో ' జబ్ తక్ సూరజ్ చాంద్ రహేగా ' అంతవరకు రహేగా .

అధ్యక్షా, మేము సభను గౌరవించాలనే కోరుతున్నాము. ఎన్నికల ప్రణాళికలో వారు సంవత్సరానికి 7 లక్షల ఇళ్లు ఇస్తాము అంటున్నారు. దానిని మీరు గౌరవించాలి. 7 లక్షలు అయినట్లయితే ఈ మూడు సంవత్సరాలకూ 21 లక్షల ఇళ్లు కేటాయించవలసి ఉంది. కానీ అది ఎక్కడా జరగలేదు. వారు 4 లక్షలు మాత్రమే బడ్జెట్ ఎలకేట్ చేశారు. మూడు సంవత్సరాలకూ 7 లక్షలు , 4 లక్షలు , 4 లక్షలు బడ్జెట్‌ను ఆమోదించిన విషయాన్ని గుర్తించే పరిస్థితి ఈ రాష్ట్ర ప్రభుత్వానికి లేదు. కాబట్టి ఇప్పటికైనా కూడా హౌస్ కమిటీని వేయడానికి తిరస్కరించింది. ఇందులో జరుగుతున్న ఎన్నో రకాల అన్యాయాలను ఎండగట్టే విషయంలో ఈ ప్రభుత్వానికి ఏ మాత్రం చిత్త శుద్ధి లేదు. కాబట్టి ఈ రాష్ట్ర ప్రభుత్వ పరిస్థితి, వీరి ఆలోచనా విధానానికి నిరసనగా కాంగ్రెస్ శాసన సభ నుంచి వాకౌట్ చేస్తున్నది.

( కాంగ్రెసు పక్ష శాసన సభ్యులందరూ వాకౌట్ చేశారు. )

శ్రీ తుమ్మల నాగేశ్వర రావు :- అధ్యక్షా, గౌరవ ప్రతిపక్ష నాయకులకు మేము ముప్పై ఏడున్నర లక్షల ఇళ్లు కట్టామని చెప్పాము. వాళ్ల టైములో 30 వేల ఇళ్లు కట్టారని చెప్పాము. అందులో 27 వేల గుడిసెలు కట్టారు అని చెప్పాము. ఐనా సరే ఆయన టిడిపి పార్టీ నాయకుడు, వ్యవస్థాపకుడు అయిన రామారావు పేరును ఉచ్ఛరించడానికి కూడా మీరు అర్హులు కాదని అంటున్నారు. ** ★★ అటువంటి వారు మా ఎన్.టి. రామారావు గారి పేరును ఉచ్ఛరించడానికి వీలు లేదు.

** Expunged as ordered by the Chair.

శ్రీ నోముల నర్సింహయ్య :- అధ్యక్షా, ఇళ్ల నిర్మాణంలో జాప్యం ఉంది. దానితోబాటు అవకతవకలు ఉన్నాయి. ఒక ఉదాహరణ చెబుతాను. ఇళ్లు ఎప్పుడో మంజూరు అయినాయి. మంజూరయినా కట్టని ఇళ్లకు తాళం వేశారు. అందువల్ల ప్రభుత్వం దీని మీద సమగ్రమైన విచారణ జరుపవలసి ఉంది. అందుకు ఎందుకు వెనుకకుపోతున్నారు? మీరు ప్రతిదీ పారదర్శకం అంటున్నారు. తమరి ద్వారా మంత్రి గారిని మీరు మంజూరు ఇచ్చిన ఇళ్లు కట్టడం లేదు, మన పనిని మనం సరి చేసుకోవడంలో తప్పు లేదు. విచారణచేయడానికి మీరు భయపడుతున్నందుకు నేను నిరసిస్తూ కూర్చుంటున్నాను.

శ్రీ తుమ్మల నాగేశ్వర రావు :- అధ్యక్షా, ఎన్.టి.రామారావు గారిగురించి అన్న మాట రికార్డుల నుంచి తొలగించాలి.

MADAM SPEAKER: I will verify the records and then expunge the same.

శ్రీ కె. చంద్రశేఖర్ రావు :- అధ్యక్షా, గతంలో ఎన్నికల మానిఫెస్టోలో గానీ, తర్వాత బడ్జెట్‌లో గానీ కేటాయించిన నిధులను విడుదల చేయకుండా పేదలకు వర్తింపచేసే ఈ కార్యక్రమాన్ని తగ్గించినందుకు నేను ప్రొటెస్ట్ చేస్తూ కూర్చుంటున్నాను.

## వ్యవసాయ పరిశ్రమల అభివృద్ధి

ప్రశ్న నెం. 78(4542-ఆర్)

సర్వశ్రీ ఆర్. ప్రకాష్ రెడ్డి(నర్సంపేట్), కొండ బాల కోటేశ్వర రావు(మధిర), డా.డి. శివరాం(కందుకూరు), డి. ఉమా మహేశ్వర రావు (నందిగామ)- గౌ. వ్యవసాయ శాఖా మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ) ప్రభుత్వం వ్యవసాయ పరిశ్రమ అభివృద్ధి ద్వారా రైతుల స్థితిగతులను మెరుగుపరచడానికై బ్యాక్ వర్డ్, ఫార్వర్డు లింకేజీల ఆవశ్యకతలను పరిశీలించిందా?

ఆ) అయితే , ఇవాటి వివరాలేమిటి?
ఇ) ఈ విషయంలో ప్రభుత్వం తీసుకోదలస్తున్న చర్య లేమిటి?

**వ్యవసాయ శాఖా మంత్రి ( శ్రీ వడ్డే శోభనాద్రీశ్వర రావు ):-**

అ) అవునండీ.
ఆ,ఇ.) ఈ కింది బ్యాక్ వర్డ్, ఫార్వర్డ్ లింకేజీలను సంకల్పించడమవుతున్నది.

<u>బ్యాక్ వర్డ్ లింకేజీలు :</u>

1) పనిముట్ల తయారీ పరిశ్రమలు, యూజర్ ఇండస్ట్రీస్, ఎన్.జి.ఓలకు ప్రమేయం కల్పించడం, అగ్రీ క్లినిక్స్‌ను ప్రోత్సహించడం ద్వారా మద్దతు సేవలు, విస్తరణను పటిష్టపరచడం . ఇన్ఫర్మేషను కియోస్క్‌లను నెలకొల్పాలని కూడా, ప్రణాళికను రూపొందించడమైంది.

2) సంస్థాగత పరపతి మరింత అందుబాటులో ఉండేలా చూసేందుకు ఏర్పాట్లు చేయడం .

3) విస్తారంగా పంటలకు బీమా వర్తింపును కల్పించడం .

4) విత్తనాలు, ఎరువులు, నాణ్యమైన చీడల మందులు, క్షేత్ర పరికరాలు సకాలంలో సరఫరా అయ్యేలా పర్యవేక్షించడం .

5) రైతుల అవసరాలకు పరిశోధన కార్యకలాపాల పునశ్చరణ.

ఫార్వర్డు లింకేజీలు:

1) మొక్కజొన్న , టాపియోకా, మిరప, ప్రత్తి, వేరుసెనగ, ఆముదం వంటి పంటలలోను, ఉద్యాన ఫలసాయంలోనూ ఉత్పత్తిదారు, ప్రాసెసరు మధ్య లికేజీని కల్పించడం .

2) వ్యవసాయ ఎగుమతి జోన్లను నెలకొల్పడం, ఆగ్రో ప్రాసెసింగు యూనిట్లను ప్రోత్సహించడం .

3) సబ్సిడీ ప్రాతిపదికపై కోల్డ్ స్టోరేజీలు, గ్రామీణ గిడ్డంగులను నెలకొల్పడం .

4) వ్యవసాయ మార్కెటు కమిటీ, రైతు బంధు పథకాల ద్వారా మార్కెటు మద్దతును సమకూర్చడం .

డా. డి. శివరాం :- మేడమ్ స్పీకర్, మన రాష్ట్రంలో రమారమి 60 శాతం మంది రైతులు ఉన్నారు. ఈ అక్వా బేస్డ్ బ్రతికే వారు 60 శాతం మంది ఉన్నారు. అది బాగా పండినా దానిని ఎలా మార్కెట్ చేసుకోవాలన్న బాధ, పండక పోతే పంటలు పండలేదని బాధ . అంటువంటి రైతులను కాపాడటం కోసం కొన్ని స్కీమ్స్ తీసుకు వచ్చినా, అవి సరైన పద్ధతిలో ప్రజలకు అందుబాటులో లేవు, వాటి గురించి రైతులకు అవగాహన లేదు. ప్రజలకు, రైతులకు ఇందువల్ల ఆదాయం దొరికే అవకాశం లేదు. అందుచేత మీ ద్వారా మంత్రి గారిని నేను కోరేది, అక్వా బేస్డ్ ఇండస్ట్రీస్, ఆక్వా బిజినెస్, అగ్రీ క్లినిక్ ఇవన్నీ కూడా మనం పెట్టుకుంటున్నాము. వాటిని రైతులకు అందుబాటులోకి వచ్చే విధంగా , వారికి ఈ విషయాలలో పూర్తి అవగాహన కల్పించే విధంగా ముందుకు పోవాలి.

మీరు పంటల బీమా పథకం తీసుకు వచ్చారు. అది అన్ని క్రాప్స్‌కు వర్తించేలా కవర్ కావడం లేదు. కవర్ అవుతున్న చోట కూడా సామాన్యునికి అందుబాటులో లేని పరిస్థితులలో , పూర్తి స్థాయిలో రైతులు దానిని వినియోగించుకోవడం లేదు. అందులో అసంబద్ధమైన రూల్స్ ఉన్నాయి. అవి సామాన్యునికి అందుబాటులో లేని రూల్స్. అందువల్ల పూర్తి స్థాయిలో రైతులు దానిని వినియోగించుకోవడం లేదు.

ఉ.11.10

దానిని కంటిన్యూ చేస్తారా? అట్లాగే బ్యాంకుల ద్వారా అప్పులు తీసుకోని వారిని ఇన్స్యూరెన్స్ క్రింద కవర్ చేయడం లేదు. దాని వల్ల రైతులు వెనకాడుతున్నారు. అప్పు తీసుకొన్న వాళ్లనే కాకుండా, అప్పు తీసుకోని వారిని కూడ క్రాప్ ఇన్స్యూరెన్స్ క్రింద కవరేజ్ చేసేందుకు చర్యలు తీసుకొంటారా? అట్లాగే పొగాకు పంట పండించే రైతులకు 91 కోట్ల రూపాయాలను మంజూరు చేస్తున్నట్లుగా స్వయంగా ప్రధానమంత్రి వాజ్‌పేయిగారు హామీ ఇచ్చినప్పటికీ, కేంద్రంలోని కొంత మంది మంత్రులు మన దేశంలోని కొన్ని బహుళ జాతి సంస్థల దగ్గర నుండి లంచాలు తీసుకొని రైతులకు అన్యాయం చేసినట్లుగా పేపర్లలో వార్త వచ్చింది.

ఇటువంటి మంత్రుల నుండి రైతులను కాపాడటం కోసం ప్రభుత్వం ఏమైన చర్యలు తీసుకొంటున్నదా? ఆగ్రి ఎక్స్‌పోర్టు జోన్స్ తీసుకొని వస్తున్నారు. వాటిని అన్ని ప్రాంతాల్లోనూ ఏర్పాటు చేసి, అందరికీ అవకాశం వచ్చేటట్లు చేయాలి. అదే విధంగా సీడ్స్ అవేలబిలిటీ ఎక్కువగా ఉండేటట్లు ఏమైన చర్యలు తీసుకొంటున్నారా? అదే విధంగా అగ్రికల్చర్ ్ మార్కెట్ కమిటీల ద్వారా ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఫెసిలిటీస్, కోల్డ్ స్టోరేజ్, లింక్ రోడ్లు--ఇప్పుడు కొంత వరకు తెలుగుదేశం ప్రభుత్వం క్రియేట్ చేసింది -- ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకొంటున్నారా? అగ్రికల్చర్ మార్కెట్ కమిటీల ద్వారా వచ్చే ప్రతి నయా పైసాను అగ్రికల్చర్ ప్రాంతంలోనే ఖర్చుపెట్టే విధంగా ఈ ప్రభుత్వం ఏమైనా చర్యలు తీసుకొంటున్నదా? ఎందుకంటే ఈ తెలుగుదేశం ప్రభుత్వం హయాంలోనే రైతులకు కొంత మేలు జరిగింది. అట్లాగే పొగాకు రైతులకు 8 కోట్ల రూ.లు ఇచ్చే ఏర్పాటు చేయడం జరిగింది. దానిని ఇంకా ఎక్కువ చేసే ఏర్పాట్లు ఏమైన చేస్తారా?

శ్రీ వడ్డే శోభనాద్రీశ్వరరావు :- మేడమ్, గౌరవ సభ్యులు చెప్పిన విధంగా మన రాష్ట్రంలో కూడ దాదాపు 65 శాతం ప్రజలు వ్యవసాయం మీద ఆధారపడి జీవిస్తున్నారు. ముఖ్యంగా రైతులు పండించే పంటలకు సరైన గిట్టుబాటు ధరలు రావాలన్నా, గ్రామీణ ప్రాంతాల్లో ఉన్నటువంటి సన్నకారు, చిన్నకారు రైతుల ఆదాయం పెరగాలన్నా, గ్రామీణ వ్యవసాయ కార్మికుల యొక్క జీవన పరిస్థితులు మెరుగుపడాలన్నా గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయాధారిత పరిశ్రమలు హెచ్చుగా అభివృద్ధి కావలసిన అవసరం ఉంది. అందులో కూడ ముఖ్యంగా తక్కువ పెట్టుబడితో ఎక్కువ ఇండస్ట్రీస్, ఎక్కువ యూనిట్లు పెట్టి ఎక్కువ ప్రాంతాల్లో డిసెంట్రలైజ్డ్‌గా ప్రాసెసింగ్ యూనిట్లు రావలసిన అవసరం ఎంతైనా ఉంది. అందుకోసమే ఇక్కడి స్వామి రామానందతీర్థ గ్రామీణ అభివృద్ధి సంస్థ వారు కొన్ని టెక్నాలజీస్‌ను రూపొందించారు. అట్లాగే మైసూరులో సెంట్రల్ ఫుడ్ టెక్నలాజికల్ రీసెర్చ్ లేబరేటరీస్, అడ్వాన్స్‌డ్ ఫుడ్ రీసెర్చ్ లేబరేటరీస్ వారు కొన్ని టెక్నాలజీస్‌ను డెవలప్ చేశారు. ఇవన్నీ కూడ వ్యవసాయ, హార్టికల్చర్ రంగాల్లో కాని, ఆహారోత్పత్తుల్లో కాని, చాల అవకాశాలున్నాయి. మన రాష్ట్రంలో వెలుగు కార్యక్రమం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు మెరుగుపరచి, దారిద్ర్యాన్ని తొలగించే కార్యక్రమం చేసేటటువంటి దాంట్లో ఎక్కువ సెంటర్లను పెట్టేందుకు ప్రభుత్వం తగు చర్యలు తీసుకొంటున్నది. అట్లాగే గౌరవ సభ్యులు ఆగ్రి క్లినిక్స్ గురించి ప్రస్థావించారు. ఒక వ్యవసాయ గ్రాడ్యూయేట్‌కి ఆగ్రి క్లినిక్‌ను పెట్టుకొనేందుకు 10 లక్షల రూ.ల వరకు ఆర్థిక సదుపాయం కల్పించడానికి బ్యాంకులు గాని, సహకార బ్యాంకులు కాని ఇచ్చేటట్లయితే, నాబార్డు బ్యాంకు కూడ రీ-ఫైనాన్స్ చేస్తుంది. అట్లాగే అయిదుగురు వరకు కలిపి పెట్టుకున్నట్లయితే , 50 లక్షల రూ.ల వరకు కూడ అగ్రి బిజినెస్ సెంటర్లు పెట్టుకోవడానికి అవకాశం ఉంది. వాటి ద్వారా వ్యవసాయ విస్తరణ, అట్లాగే వారికి ఉన్నటువంటి సాంకేతిక పరిజ్ఞానాన్ని రైతులకు అందించే దానికి అట్లాగే రైతులకు కావలసిన ట్రాక్టర్లు, పవర్ టిల్లర్స్, స్ప్రేయర్స్, , స్ప్రేయర్లు కాని ఇటువంటి వ్యవసాయ పనిముట్లను పెట్టుకొనేందుకు కస్టమర్ బేసిస్ మీద ఋణ సహాయం అందించేందుకు తద్వారా వాళ్లను అభివృద్ధి చేసేందుకు అవకాశం ఉంటుంది. ఆ విధంగా ప్రభుత్వం ఎంకరేజ్ చేస్తున్నది.

ముఖ్యంగా గౌరవ సభ్యులు పంటల బీమా పథకం గురించి చెప్పారు. లోన్ తీసుకొన్నటువంటి రైతులందరూ బీమా పథకంలో చేరవచ్చు. వారు ప్రీమియం ను కట్టడం ద్వారా ఈ స్కీమ్‌లో వాళ్లు భాగస్వాములు కావచ్చు. దాంట్లో ఇప్పటికి మండలం యూనిట్‌గానే ఉంటుంది. గౌరవ సభ్యుల మనస్సులో బహుశా గ్రామాన్ని యూనిట్‌గా తీసుకొంటే మంచిది అనే భావం ఉన్నట్లుగా కనపడుతున్నది. దానికి మేము కూడ అంగీకరిస్తున్నాం . రాబోయే రోజుల్లో ఆ విధంగా జరగడానికి అవకాశం ఉంటుంది.

అదే విధంగా ఈ సందర్భంగా గౌరవ సభ్యుల దృష్టికి తీసుకొని వచ్చేది ఏమిటంటే, చాల సందర్భాల్లో చూస్తున్నాం -- రైతు తాను వేసిన పంటను కాకుండా ఏ పంటను చూపిస్తే బ్యాంకులో ఎక్కువగా లోన్ వస్తుందో, ఆ పంటను వ్రాయించుకొనే పరిస్థితులు కొన్ని చోట్ల జరుగుతున్నాయి. అట్లా జరిగినపుడు, ఏదైన ప్రకృతి వైపరీత్యాల వల్ల తాను వాస్తవంగా వేసుకొన్న పంట కసుక పోతే, దానికి బీమా పథకం క్రింద నష్టపరిహారం రానటువంటి పరిస్థితి జరుగుతున్నది. ఆ విధంగా కాకుండా రైతు తాను

ఏ పంట అయితే వేసుకొంటాడో, అదే పంటను క్రాప్ ఇన్స్యూరెన్స్‌లో చూపించాలి. ముఖ్యంగా నేచరల్ కెలామిటీస్ సంభవించినపుడు , చీడ పీడల వల్ల జరిగే నష్టం విషయంలో మామూలుగా అయితే మనం ఇచ్చే రిలీఫ్ ఏ మాత్రం వారికి చేరదు. కేవలం సరైన క్రాప్ ఇన్స్యూరెన్స్ చేసినట్లయితేనే రైతులకు సరైనటువంటి మేలు చేయగల్గుతాం . ఆ విధంగా ఇన్స్యూరెన్స్ పథకాన్ని వినియోగించుకోవలసిన అవసరం ఉంది. నిన్న కూడ కేంద్రంలో అని రాష్ట్రాల వ్యవసాయ శాఖ మంత్రుల సమావేశం ఏర్పాటు చేయడమయింది. అందులో కూడ మేము చెప్పాం-- తప్పనిసరిగా భారతదేశంలో సన్నకారు, చిన్నకారు రైతులు నూటికి ఎనభై శాతం మంది ఉన్నారు, ఇన్స్యూరెన్స్ ప్రీమియం చాల ఎక్కువగా ఉంది, దాని వల్ల వీరు లోన్స్ తీసుకోకుండా పోతున్నారు అని చెప్పాం . డబ్ల్యూ.టి.ఓ. నిబంధనల ప్రకారం క్రాప్ ఇన్స్యూరెన్స్ మీద పెట్టేటటువంటి ఖర్చు విషయంలో మనకు గ్రీన్ బాక్స్‌లో ఎగ్జంప్షన్ ఉంది. కాబట్టి తప్పనిసరిగా ప్రీమియం తక్కువగా ఉండే విధంగా ఇన్స్యూరెన్స్ స్కీమ్‌ను కొనసాగించమని చెపితే, తప్పకుండా పరిశీలిస్తామన్నారు. అట్లాగే అగ్రి ఎక్స్‌పోర్టు జోన్స్ గురించి కూడ గౌ.సభ్యులు చెప్పారు. ఆల్‌రెడీ చిత్తురు జిల్లాలో ఆగ్రి ఎక్స్‌పోర్టు జోన్ 53 కోట్ల 68 లక్షల రూ.లతో శాంక్షన్ అయింది. ఇందులో ప్రభుత్వం యొక్క సహాయం వచ్చి 29 కోట్ల 60 లక్షల రూ.లు, ప్రయివేట్ ఇన్‌వెస్ట్‌మెంట్ వచ్చి రూ. 10 .27 లక్షలు, బ్యాంకుల ద్వారా 13.91 లక్షల రూ.లు మొత్తం 53.68 కోట్ల రూ.లతో చిత్తూరు జిల్లాలో మామిడి పంటలు, మామిడి పంటల ఉత్పత్తులు, అట్లాగే, కూరగాయల ఎగుమతుల కోసం కూడ అక్కడ ఒక ఆగ్రి ఎక్స్‌పోర్టు జోన్ శాంక్షన్ అయింది. అట్లాగే విజయవాడ కేంద్రంగా మామిడి పళ్లు, మామిడి పళ్ల ఉత్పత్తులు, అట్లాగే మిర్చి ఎక్స్‌పోర్ట్సు కొరకు అక్కడ ఆగ్రి ఎక్స్‌పోర్టు జోన్స్ పెట్టాలని ప్రభుత్వం ప్రతిపాదనలు పంపించింది. విశాఖపట్టణం కేంద్రంగా మెరైన్ ప్రాడక్ట్సు, ఫిషరీస్ ప్రాడక్ట్సు కొరకు ఆగ్రి ఎక్స్‌పోర్టు జోన్ ఏర్పాటుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. అట్లాగే హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల్లో ద్రాక్ష పళ్లు, ద్రాక్ష పళ్ల ఉత్పత్తులు, అట్లాగే, కూరగాయల ఎగుమతుల కోసం ఆగ్రి ఎక్స్‌పోర్టు జోన్స్ ప్రతిపాదించాం . త్వరలో వాటికి మంజూరు వస్తుందని ఆశిస్తున్నాం . అట్లాగే ఈ ఆగ్రి ఎక్స్‌పోర్టు జోన్స్ ద్వారా మనం పండించే కూరగాయలు కాని , పళ్లు కాని, వాటి యొక్క ఉత్పత్తులను పంపించడం ద్వారా ఆ యొక్క ఉత్పత్తుల యొక్క డిమాండ్ సస్టేన్ అయి, రైతులకు బాగా గిట్టుబాటు ధరలు వచ్చేదానికి అవకాశం ఉంటుంది. అట్లాగే, అగ్రికల్చర్ మార్కెట్స్ ద్వారా కోల్డ్ స్టోరేజ్స్‌ను పెద్ద ఎత్తున ప్రోత్సహిస్తున్నాం . రూరల్ గోడౌన్స్‌ను ప్రోత్సహిస్తున్నాం . గత మూడేళ్లలో దాదాపు 15 లక్షల టన్నుల నిలువ సామర్థ్యాన్ని అదనంగా కల్పించడం జరిగింది. మరొక 5 లక్షల టన్నుల సామర్థ్యం గల గోడౌన్ నిర్మాణంలో ఉంది. అట్లాగే లింక్ రోడ్స్‌ను అభివృద్ధి చేస్తున్నాం . ఆ విధంగా గ్రామీణ ప్రాంతాల్లో ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అభివృద్ధికి గాను రైతు బంధు పథకం ద్వారా రైతులకు తమ యొక్క ఉత్పత్తులను స్టోరేజ్ చేసుకోవడానికి 100 రూ.ల విలువలో 75 శాతం అడ్వాన్స్‌గా ఇచ్చి రైతుల యొక్క తాత్కాలిక ఇబ్బందులను తీర్చి, మంచి ధర వచ్చినపుడు అమ్ముకొనే అవకాశం కల్పిస్తున్నాం . ఆ విధంగా రైతుల యొక్క ప్రయోజనాలను పరిరక్షించడానికి గాను అన్ని విధాల ప్రభుత్వం తగు చర్యలు తీసుకొంటున్నది.

## పురపాలక సంఘాలచే నిధుల మళ్లింపు

ప్రశ్న నెం. 79(4554-జడ్)

సర్వశ్రీ డి. శ్రీనివాస్(నిజామాబాద్), ఎ.వివేకానందరెడ్డి , బసవరాజు సారయ్య(వరంగల్), కె. వెంకటరెడ్డి( నల్గొండ), జలీల్ ఖాన్(విజయవాడ-పడమర) , పి. సుదర్శన్ రెడ్డి (బోధన్), జక్కంపూడి రామ్మోహన్‌రావు, చల్లా రామకృష్ణారెడ్డి (కోయిలకుంట్ల)- గౌ. మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా?

అ) రాష్ట్రంలో మున్సిపాలిటీలకు మంజూరు చేసిన గ్రాంట్లను, మున్సిపాలిటీల విద్యుత్ బకాయిలను చెల్లించడానికి మళ్లిస్తున్నందున అభివృద్ధి కార్యక్రమాలకు నిధులు లేనిమాట వాస్తవమేనా?

ఆ) ఆంధ్రప్రదేశ్ ట్రాన్స్‌కోకు ఇచ్చిన భూములకు సంబంధించి వివిధ మున్సిపాల్టీలకు ఎ.పి. ట్రాన్స్‌కో బకాయిలను చెల్లించవలసిన విషయం కూడ వాస్తవమేనా?
ఇ) ఆంధ్రప్రదేశ్ ట్రాన్స్‌కో ఏర్పాటుకు ముందు దీర్ఘకాలికంగా పేరుకొని పోయిన బకాయిలను రద్దు చేసే ప్రతిపాదన ఏదైనా ఉందా?

**మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి (శ్రీ ఎస్.ఎం.డి. ఫరూఖ్):-**

అ) లేదండీ. 2001-2002 సం .లో పట్టణ స్థానిక సంస్థలకు ప్రణాళికేతర గ్రాంట్లుగా రూ. 456.71 కోట్ల మొత్తాన్ని విడుదల చేయగా, ఆంధ్రప్రదేశ్ ట్రాన్స్‌కోకు పట్టణ స్థానిక సంస్థలు చెల్లించాల్సిన బకాయిలకు గాను రూ. 98.10 కోట్లను మినహాయించడమయింది.
ఆ) అవునండీ. ఆంధ్రప్రదేశ్ ట్రాన్స్‌కోకు ఆరు మున్సిపాల్టిలు, మున్సిపల్ ఆస్థులను స్వాధీనం చేయడమయింది. ఆంధ్రప్రదేశ్ ట్రాన్స్‌కో నుండి రూ. 34,71,873 ల మొత్తం బకాయి ఉంది.
ఇ) లేదండీ.

శ్రీ డి. శ్రీనివాస్ :- అధ్యక్షా, మున్సిపాల్టీలను రిప్రజెంట్ చేసే శాసనసభ్యులందరూ నాతో ఏకీభవిస్తారనుకొంటున్నాను. ఈ రోజున యాజ్ ఇట్ ఈజ్ అన్ని మున్సిపాల్టీలు చాల బలహీన పరిస్థితుల్లో ఉన్నాయి. ఆ పరిస్థితిలో, ట్రాన్స్‌కో ఏరియర్స్ అన్న పేరుతో మంత్రిగారు రూ. 456.71 కోట్ల రూపాయాల్లో రూ. 98.10 కోట్ల రూ.ల గ్రాంటును డైవర్ట్ చేసినట్లుగా ఒప్పుకొన్నారు.
మ.11.20

మిగతా రూ.358.61 బకాయిలు ఉన్నాయి. ట్రాన్స్‌కో ఫార్మేషన్‌కంటే ముందు ఉన్న బకాయిలు వేవ్ ఆఫ్ చేస్తారా అని అడిగితే దానికి 'నో' అని అంటున్నారు. ఇది ఎంత దారుణంగా జరుగుతోందంటే ఎలక్ట్రిసిటీవారు అడ్డగోలుగా వ్యవహరిస్తున్నారు. ఈ ట్రాన్స్‌కోకు ఎంత ప్రాధాన్యం ఇచ్చారంటే వారు ఏది అడిగినా ఒప్పుకునే పరిస్థితికి ప్రభుత్వం ఎం దుకు వచ్చిందో నాకు అర్థంకావటంలేదు. మీటర్స్ పెట్టటంలేదు, ఇష్టం వచ్చినట్లు ఛార్జెస్ వసూలుచేస్తున్నారు, బిల్స్ వేస్తున్నారు. తద్వారా మున్సిపాలిటీలకు చాలా ఇబ్బందికర పరిస్థితులు ఎదురవుతున్నాయి. ఇంకొకవైపు మున్సిపాలిటీల ప్రాపర్టీస్ వారి సబ్‌స్టేషన్ల నిర్మాణానికి, వివిధ అవసరాలకు తీసుకుంటున్నారు. వాటికి డబ్బులు ఇవ్వటంలేదు. మున్సిపాలిటీలను అన్యాయం చేస్తున్నారు. మంత్రిగారు 6 మునిసిపాలిటీలు రూ.34,71,873 విలువైన ఆస్తులను ట్రాన్స్‌కోకు స్వాధీనం చేయడం జరిగిందని చెప్పారు. అది absolutely wrong. అదేదో కొద్దోగొప్పో మీవద్ద అఫిషియెల్‌గా ఉన్న ఇన్ఫర్మేషన్ అయి ఉంటుంది. పొలిటికల్ ప్రెజర్స్, అడ్మినిస్ట్రేటివ్ ప్రెజర్స్‌పైన వందలాది, వేలాది ఎకరాల జాగా వారు తీసుకుంటున్నారు. దానికి ఏమీ పే చేయటంలేదు. దీనిని వేవ్ ఆఫ్ చేస్తారా, లేకుంటే కలెక్ట్ చేస్తారా? భవిష్యత్తులో గ్రాంట్స్ రాకుంటే మునిసిపాలిటీలు జీతాలు ఇచ్చే పరిస్థితిలో కూడా ఉండవు. దయచేసి ఈ విషయాలపై మీరేదైనా ఎంక్వయిరి కమిటి అపాయింట్ చేస్తారా? ప్రతి పట్టణంలో ట్రాన్స్‌కోవారు ఆక్యుపై చేసిన మునిసిపాలిటివారి ప్రాపర్టీస్‌కు వెలకట్టి ట్రాన్స్‌కో వారిచే పే చేయిస్తారా? రూరల్ ఏరియాస్‌లో మంచినీటి సరఫరా, స్ట్రీట్‌లైట్స్ కొరకు ఏదైతే ఎలక్ట్రిసిటి టారిఫ్ ఉన్నదో ఆ టారిఫ్ ఎడాప్ట్ చేసుకుంటారా? నిజామాబాద్ పట్టణంలో 10 రోజులపాటు స్ట్రీట్‌లైట్స్ లేవు, 5 రోజులపాటు మంచినీటికి కూడా కరెంట్ ఇవ్వలేదు. As on today, నల్గొండలో స్ట్రీట్ లైట్స్ లేవు. మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ మినిస్టర్‌గారు, ముఖ్యమంత్రిగారు మునిసిపాలిటీల రెస్క్యూకు రావాలి. మీటర్స్ త్వరగా ఫిక్స్ చేసి, టారిఫ్ తగ్గించినట్లయితే ఏదైనా ఉపయోగం జరుగుతుందిగాని లేనట్లయితే మునిసిపాలిటీలు ఎలక్ట్రిసిటి బిల్స్ కూడా పే చేసే పరిస్థితిలో లేవు. ఆ బిల్స్ కరెక్ట్ కావు. మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ డిపార్ట్‌మెంట్ ఎందుకు రియాక్ట్ కావటంలేదో, ప్రభుత్వం ట్రాన్స్‌కో ప్రెజర్‌కు

ఎందుకు లొంగుతుందో నాకు అర్థంకావటంలేదు. మునిసిపాలిటీలను ఈరకంగా హెరాస్ చేయటం బాగోలేదు. మిగిలిని రూ.358 కోట్లు వేవ్ ఆఫ్ చేస్తారా?

మేడమ్ స్పీకర్: త్వరగా పూర్తిచేయండి.

శ్రీ డి. శ్రీనివాస్: రూరల్ ఏరియాస్‌లో పబ్లిక్ యుటిలిటి సర్వీస్‌కు ఏ టారిఫ్ అయితే ఉన్నదో ఆ టారిఫ్‌తో సమానంగా కలెక్ట్ చేస్తారా? మునిసిపాలిటీల ల్యాండ్స్ ట్రాన్స్‌కోవారు అక్రమంగా తీసుకుని ఉన్నారు. వాటికి ఎస్టిమేట్ వేయించి, ఈరోజుతో ఉన్న మార్కెట్ వేల్యూతో ఎడ్జస్ట్ చేసుకుని ట్రాన్స్‌కోద్వారా కట్టిస్తారా?

శ్రీ ఎన్.ఎమ్.డి. ఫరూక్: మేడమ్ స్పీకర్, మునిసిపాలిటీలు ట్రాన్స్‌కోకు రూ.98.10 కోట్లు కట్టిన మాట వాస్తవం. ట్రాన్స్‌కు రూ.98.10 కోట్లు, హడ్కోకు రూ.144 కోట్లు చెల్లించగా మిగిలిన మొత్తాన్ని గత సంవత్సరం అన్ని మునిసిపాలిటీలకు ఇచ్చాము. ఈ సంవత్సరం కూడా రూ.68 కోట్లు ట్రాన్స్‌కు చెల్లించాలి. అదేవిధంగా హడ్కోకు కూడా చెల్లించవలసిన డ్యూస్ చెల్లించిన తరువాత మిగిలినది మునిసిపాలిటీలకు ఇవ్వటం జరుగుతుంది. ఎక్కడైతే ట్రాన్స్‌ఫార్మర్స్ పెడుతున్నామో, ఎక్కడైతే స్తంభాలు ఉన్నాయో దానికి కూడా మునిసిపాలిటీల తరపున పన్ను వేయాలని వారు అడిగారు. దానిగురించి నావద్ద సమాచారం లేదు.

శ్రీ డి. శ్రీనివాస్: మేడమ్, జవాబు పూర్తిగా చెప్పలేదు. Let him answer, ఆన్సర్ పూర్తిచేయలేదు.

మేడమ్ స్పీకర్: ఏమిటండీ ఇది? క్వశ్చన్స్ అన్నీ deemed to have been answered అని చెప్పాలా?

శ్రీ ఎన్.ఎమ్.డి. ఫరూక్: అదేవిధంగా గౌరవసభ్యులు డ్రింకింగ్ వాటర్ టారిఫ్ రేట్లగురించి అడిగారు. డ్రింకింగ్ వాటర్ టారిఫ్ రేటు రూరల్ ఏరియాస్‌కు, అర్బన్ ఏరియాస్‌కు తేడా ఉన్న మాట వాస్తవం. అయినప్పటికీ ఈనాడు మునిసిపాలిటివారు పే చేయటం జరుగుతోంది. ఈ విషయం మేము ముఖ్యమంత్రిగారికి విన్నవించాము. డ్రింకింగ్ వాటర్, స్ట్రీట్ లైట్స్ విషయం కన్సిడర్ చేయాలని, ఇది ప్రజా ఉపయోగకర కార్యక్రమని ముఖ్యమంత్రిగారికి తెలియచేయటం జరిగింది. ముఖ్యమంత్రిగారితో మాట్లాడిని తరువాత దీనిపై కూడా నిర్ణయం తీసుకుంటాము.

మేడమ్ స్పీకర్: క్వశ్చన్ నంబర్.4883.

శ్రీ డి. శ్రీనివాస్: అధ్యక్షా, పూర్తి సమాధానం రాలేదు.

మేడమ్ స్పీకర్: వారు చెప్పేది చెప్పారు. మీరు ప్రొటెస్ట్ చేయాలంటే చేయండి.

శ్రీ డి. శ్రీనివాస్: అధ్యక్షా, ఇది సరి కాదు. వారు సమాధానం ఇస్తున్నారు. ఇంతకుముందు హౌస్‌లో డిస్కషన్‌లో జరిగినప్పుడు గౌరవ ఆర్థికమంత్రిగారు ఇంటర్‌ఫీర్ అయ్యారు.

మేడమ్ స్పీకర్: ప్రొటెస్ట్ చేస్తే చేయండి. It is not proper. హౌస్‌లో ఒక పద్ధతనేది ఉండాలి. ఆల్‌రెడి 11.30 అవుతుంది. ఇంకా క్వశ్చన్ అవర్‌లోనే ఉన్నాము. ఒక్కదానితోనే కంప్లీట్ చేయాలంటే I don't have any objection.

శ్రీ డి. శ్రీనివాస్: ప్రొటెస్ట్ చేసేముందు పూర్వోత్తరాలు చెప్పాలి కదా? Please come to our rescue. గవర్నమెంట్ మునిసిపాలిటీలను చిన్నచూపు చూస్తున్నది. రూరల్ ఏరియాస్ వైపు చూసినట్లుగా కూడా చూడటంలేదు. సీనియర్ మంత్రులు దేవేందర్‌గౌడ్‌గారు ఇక్కడే కూర్చుని ఉన్నారు. ప్రతిదానికి వారు ఇంటర్‌ఫేర్ అవుతారు. వారివద్ద కూడా ఎన్నో మునిసిపాలిటీలు ఉన్నాయి. వారు మేనేజ్ చేసుకుంటూ ఉండి ఉండవచ్చు. ఫైనాన్స్ మినిష్టర్‌గారు లేరు. మునిసిపాలిటీలను ఈవిధమైన చిన్నచూపు చూడటం బాగోలేదు.

మేడమ్ స్పీకర్: ఫరూక్‌గారు సీనియర్ మినిష్టర్ కాదా?

శ్రీ డి. శ్రీనివాస్: ఫరూక్‌గారికి ఉన్న డిఫికల్టీస్, I can understand.

MADAM SPEAKER: What difficulties?

SRI D. SRINIVAS: The minister has to protect all the municipalities. I can understand his difficulties. The Hon'ble Chief Minister and Finance Minister have to come to our rescue. మంత్రులు వేరేవేరే విషయాలపైనైతే ఇంటర్‌ఫేర్ అవుతారు. వాస్తవాన్ని అర్థంచేసుకోండి. చాలా అన్యాయం జరుగుతోంది. దీనిపైన దేవేందర్‌గౌడ్‌గారు స్పందించాలి కోరుతున్నాను. వారివద్ద కూడా 5, 6 మునిసిపాలిటీలు ఉన్నాయి. కనుక వారు స్పందిస్తే బాగుంటుంది. మునిసిపాలిటీలకు ఏదో ఒక మేలు చేయాలి. మునిసిపాలిటీలకు సంబంధించి చాలా పక్షపాత వైఖరి అనుసరిస్తున్నారు, దీనిపై ప్రభుత్వం స్పందించాలి. నా మాటలతో అన్ని పార్టీల ఎమ్.ఎల్.ఎ.లు అందరూ ఏకీభవిస్తున్నారు. ఎవరైనా రెస్పాండ్ అవుతారేమో అనుకున్నాను. రెస్పాండ్ కాకపోవటంవల్ల ప్రొటెస్ట్ చేస్తున్నాను. అధ్యక్షా, మునిసిపాలిటీలపట్ల ఈ ప్రభుత్వంయొక్క వైఖరి సరిగాలేదు. మునిసిపాలిటీల ప్రయోజనాలకు వ్యతిరేకంగా వ్యవహరించటం, వాటిని చిన్నచూపు చూడటం, దురదృష్టవశాత్తు అసెంబ్లీలో కూడా మునిసిపాలిటీలకు న్యాయం జరగటంలేదు. హౌసింగ్‌కు సంబంధించిన ప్రశ్నకు డిస్కషన్‌కు అంత టైమ్ ఇచ్చారు. ఇటువంటి పరిస్థితుల్లో we strongly protest the attitude of the Government. Nobody is coming forward to respond. ఎవరైనా సీనియర్స్ రెస్పాండ్ అవుతారంటే రెస్పాండ్ కాలేదు.

మేడమ్ స్పీకర్: క్వశ్చన్ నంబర్.4883.

ఉ.11.30

## 24 గంటలు పనిచేసే ఆసుపత్రులను ఏర్పాటు చేయుట

ప్రశ్న నెం.80 (4883)

సర్వ శ్రీ దేవినేని ఉమామహేశ్వర రావు, గద్దె బాబూరావు, కొండబాల కోటేశ్వర రావు, పల్లె రఘునాథరెడ్డి–గౌరవనీయులైన వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింద సమాచారం తెలియజేస్తారాః

అ. సురక్షితమైన శిశు జననాల కోసం రాష్ట్రంలో 24 గంటలూ పనిచేసే 115 ఆసుపత్రులను ప్రభుత్వం అదనంగా మంజూరు చేసిన విషయం వాస్తవమేనా?

ఆ. అయితే, అట్టి ఆసుపత్రులను రాష్ట్రంలోని అన్ని జిల్లాలలో నెలకొల్పడం జరుగుతుందా?

**వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి (డా.ఎన్.జనార్ధన రెడ్డి) :**

అ. 2000-01 సంవత్సరంలో 285 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను 24 గంటలూ పనిచేసే పి.హెచ్.సి.లుగా మార్పు చేయడం జరిగింది. వాటి సంఖ్యను ఇప్పుడు 450కి పెంచడమయింది.

ఆ. ఈ కేంద్రాలను 23 జిల్లాలన్నింటిలోను నిర్వహణలోకి తీసుకురావడం జరిగింది.

శ్రీ డి. ఉమామహేశ్వర రావుఃఅధ్యక్షా, 24 గంటలూ పనిచేసే పి.హెచ్.సి.లను 450 కి పెంచడం జరిగిందని మంత్రి గారు సెలవిచ్చారు. ఇప్పుడు ఇవి 24 గంటలూ పని చేయడం వల్ల ప్రజలు వాటిని ఏమేరకు వినియోగించుకోగలిగారు? దాని వల్ల ఎంత మంది లబ్ది పొందారు? ఆదేవిధంగా ప్రభుత్వం సుఖీభవ, జనని పథకాలను కోట్లాది రూపాయల ఖర్చుతో అమలు చేస్తున్నది. దీని కోసం ఎన్ని కోట్ల రూపాయలు ఖర్చు చేయడం జరిగింది? వీటి వలన మాతా శిశు మరణాలను ఏమేరకు తగ్గించగలిగారు? ఇది జాతీయ స్థాయితో పోల్చుకుంటే మన రాష్ట్రం ఎన్నో స్థానంలో వుంది? ఆదేవిధంగా ప్రభుత్వ ఆసుపత్రుల సలహా సంఘాలకు శాసనసభ్యులను చైర్మన్లుగా నియమించడం జరిగింది. అయినప్పటికీ ఆసుపత్రులలో డాక్టర్ల యొక్క సిబ్బంది యొక్క పనితీరు ఏమాత్రం బాగా లేదు. కాబట్టి వాళ్ల పని తీరు మెరుగుపరచడానికి ఏ చర్యలు తీసుకుంటారు? మన శాసనసభలో ప్రతిపక్ష నాయకునితో సహా మొత్తం 23 మది శాసనసభ్యులు డాక్టర్లే. వారందరితో ఒక సమావేశం ఏర్పాటు చేసి మన రాష్ట్రంలో ఆరోగ్య పరిస్థితులు మెరుగుపడడానికి ఏమైనా చర్యలు తీసుకుంటారా?

డా.ఎన్.జనార్ధన రెడ్డిః అధ్యక్షా, రాష్ట్రంలో మాతా శిశు సంక్షేమం క్రింద ఇన్స్టిట్యూషనల్ డెలివరీస్‌ను ఎన్‌కరేజ్ చేయడానికి 450 పి.హెచ్.సి.లను 24 గంటలూ పని చేసే ఆసుపత్రులుగా తయారు చేసి వాటిలో టెలిఫోన్ మరియు వాహన సౌకర్యాలను సమకూర్చడం జరిగింది. అంతేకాకుండా అక్కడ డాక్టర్లను ఏ.ఎన్.ఎమ్.లనుకూడానియమించడం కూడా జరిగింది. పీడియాట్రిషన్లనుఅబ్‌స్ట్రేటీషన్ గైనకాలజిస్టులను నియమించి వారానికొకసారి యాంటీనేటల్ కేసులను చెకప్ చేయించడం జరుగుతున్నది. అదేవిధంగా ఇమ్యూనైజేషన్ ప్రోగ్రామ్ కూడా చాలా చక్కగా జరుగుతున్నది.24 గంటలూ పనిచేసే పి.హెచ్.సి.లను 1998-99లో 121, 2000-01లో 285, 2001-02లో 407, 2002-03లో 450 ఏర్పాటు చేయడం జరిగింది. వీటి ద్వారా 2000-01లో 10, 817 డెలివరీస్, 2001-02లో 39,067 డెలివరీస్, 2002-03లో ఇప్పటివరకు 13,025 డెలివరీలను చేయడం జరిగింది. అదేవిధంగా ఏ.పి.వి.వి.పి. ఆసుపత్రులలో కూడా వీటి కోసం ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం జరుగుతున్నది.అంతేకాకుండా స్టేట్ పాపులేషన్ ప్రాజెక్ట్ క్రింద సుఖీభవ, ఆరోగ్య రక్ష అనే కార్యక్రమాలను ప్రవేశపెట్టి ప్రభుత్వ ఆసుపత్రులలో డెలివరీ చేయించుకున్న వారికి సుఖీభవ క్రింద రు.300లు చొప్పున చెల్లించే ఏర్పాటు చేయడం జరిగింది. ఆరోగ్య రక్షణ క్రింద ఒకరు లేదా ఇద్దరు పిల్లల తరువాత ప్రభుత్వ ఆసుపత్రులలో అడ్మిట్ అయి ఆపరేషన్ చేయించుకున్న వారికి సంవంత్సరానికి రు.4000 చొప్పున ఐదేళ్ల కాలానికి ఇన్సూరెన్స్ ఏర్పాటు చేయడం జరిగింది. గౌ.శాసనసభ్యులను ఆసుపత్రుల అడ్వైజరీ కమిటీ చైర్మన్లుగా ఉన్నారు కాబట్టి మాతా శిశు మరణాల సంఖ్యను తగ్గించడంలో వారి సహకారాన్ని అందించాలని కోరుతున్నాను. ప్రస్తుతంఇన్స్టిట్యూషనల్ డెలివరీస్ శాతం 59 మాత్రమే వుంది. దీనిని 2005 నాటికి 80 నుండి వంద శాతానికి తీసుకువచ్చేందుకు వీలుగా కృషి చేయడం జరుగుతున్నది.దీనికి అందరూ సహకరించాలని కోరుతున్నాను. ఇక గౌ.సభ్యులు కోరినట్లుగా డాక్టర్లయిన శాసనసభ్యుల సలహాలు, సూచనలు తీసుకుని మరిన్ని మెరుగైన సేవలు అందించడానికి చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

## తెనాలి లోని రజక చెరువును శుద్ధి చేయుట

స్వల్పవ్యవధి ప్రశ్న నెం. 80-ఎ(5207-వి)

శ్రీమతి జి.ఉమ(తెనాలి) – పురపాలక శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

అ. తెనాలిలోని రజక చెరువు రోజు రోజుకు కలుషితమవుతున్న విషయం వాస్తవమేనా?

ఆ. అయినచో, ఆ చెరువును మెరుగుపరచుటకు భవిష్యత్తులో అది కలుషితమనకుండా నివారించుటకు ఏదైనా ప్రతిపాదన కలదా?

శ్రీ ఎన్.ఎం .డి. ఫరూక్:

అ. అవునండీ.

ఆ. రజక చెరువులోకి వచ్చి చేరుతున్న మురుగు నీటిని మళ్లించడానికి వీలుగా సి.సి.డ్రైన్లను నిర్మించడానికి రజకచెరువు కలుషితాన్ని అరికట్టేందుకు ఆ చెరువు వారి నియంత్రణ కింద ఉన్నందున గుంటూరు జిల్లా పరిషత్తు చీఫ్ ఎగ్జిక్యూటివ్ అధికారి చర్య తీసుకుంటున్నారు.

డా. జి.ఉమ: అ ధ్యక్షా, పట్టణ మధ్యలో ఈ మురుగునీటి చెరువు వుండడం వల్ల అక్కడ అంతా కలుషిత వాతావరణమేర్పడి ఆ పరిసర ప్రాంతాలలోనినాలుగు వార్డుల ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నారు. కాబట్టి ఆ కలుషిత నీరువెళ్లిపోవడానికి గాను గాను కాలువలు నిర్మించి పరిశుభ్రమైన నీరు ప్రవహించడానికి వీలుగా అక్కడ ఔట్‌లెట్, ఇన్‌లెట్ ఏర్పాటు చేయడానికి తగు చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను. దానికి పక్కా డ్రెన్లు నిర్మించడానికి జిల్లా పరిషత్ అధికారులు చర్య తీసుకుంటున్నారని మంత్రి గారు చెప్పారు. అది మునిసిపాలిటీకి సంబంధించిన చెరువు కాబట్టి మునిసిపాలిటీ వద్ద తగిన ఫండ్స్ లేకపోతే కనీసం అర్బన్ డెవలప్‌మెంట్ ఆథారిటీతోనైనా ఆ పనులు చేయించాలని మంత్రి గారికి విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ ఎన్.ఎం .డి. ఫరూక్: మేడమ్ స్పీకర్, గౌ.సభ్యురాలు చెప్పినట్లు తెనాలి పట్టణంలో రజక చెరువుతో పాటు చిన్నారావు చెరువు, ఐతా చెరువు అని మూడు చెరువులున్నాయి. చిన్నారావు చెరువును 35 లక్షల రూపాయల ఖర్చుతో బోర్‌వెల్స్ మరియు పిల్లల కోసం కొన్ని ఎక్విప్‌మెంట్స్ వేయించి డెవలప్ చేయడం జరిగింది. గౌ.సభ్యురాలు చెప్పినట్లు రజక చెరువులోని మురుగు నీటివల్ల వల్ల పరిసర ప్రాంతాలు కలుషితమై ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. అది జిల్లా పరిషత్ వారి ఆధ్వర్యంలో వున్నందున దానిని తొలగించడానికి జిల్లా పరిషత్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ అధికారి చర్యలు తీసుకుంటున్నారని చెప్పాను. అది మునిసిపాలిటీకి సంబంధించినది కాబట్టి మునిసిపాలిటీ వద్ద నిధులు లేకపోతే దానిని అర్బన్ డెవలప్‌మెంట్ ఆథారిటీ ద్వారా చేపట్టమని గౌ.సభ్యురాలు చెప్పిన విషయాన్ని పరిశీలించడం జరుగుతుందని తెలియజేస్తున్నాను.

## తెలంగాణా జిల్లాలలో ఉపాధ్యాయ పదవులలో స్థానికేతర్లకు ప్రత్యేకింపు

స్వల్పవ్యవధి ప్రశ్న నెం.80-బి(5207-ఎస్.)

శ్రీ కె.చంద్రశేఖర రావు – పాఠశాల విద్యా శాఖ మంత్రి దయచేసి ఈ క్రింద విషయములు తెలిపెదరా:

అ.	తెలంగాణా 10 జిల్లాలలో 1995 నుండి 2002 వరకు ఉపాధ్యాయ పదవులకు చేసిన ఉద్యోగ నియామకాలలో 30 శాతం పదవులను స్థానికేతరులకు ప్రత్యేకించిన విషయం వాస్తవమేనా?

ఆ.	దానిని ఇటీవల 20 శాతానికి తగ్గించారా?

ఇ.	అయినచో గతంలో 30 శాతం ప్రత్యేకింపు కల్పించుట వలన తెలంగాణా అభ్యర్థులకు జరిగన నష్టాన్ని పూడ్చుటకు తీసుకుంటున్న చర్యలెవ్విః

**పాఠశాల విద్యా శాఖ మంత్రి తరఫున భారీ మధ్య తరహా నీటి పారుదల శాఖ మంత్రి (శ్రీ కడియం శ్రీహరి)ః**

అ.	లేదండీ. 2000 సంవత్సరం వరకు టీచర్ రిక్రూట్‌మెంట్‌లో 30 శాతం పదవులను ఓపెన్‌గా వుంచి, 70 శాతం పదవులను స్థానికుల కోసం రిజర్వు చేయడమైనది.

ఆ.	జిల్లా ఎంపిక సంఘం, 2001 ద్వారా టీచర్ల రిక్రూట్‌మెంట్‌లో 20 శాతం పదవులను ఓపెన్‌గా వుంచి 80 శాతం పదవులను స్థానికుల కోసం రిజర్వు చేయడమైనది.

ఇ.	ఈ ప్రశ్నకు తావు లేదు.

శ్రీ కె.చంద్రశేఖర రావుః అధ్యక్షా, మంత్రి గారు తమ సమాధానంలోనే స్పష్టంగా చెప్పారు. నేనడిగింది లోకల్ నాన్ లోకల్ అయితే వారు దానిని సాంకేతికంగా ఓపెన్ కోటా అని చెప్పే ప్రయత్నం చేస్తున్నారు. 1995 నుండి 2002 వరకు డిఎస్సీల ద్వారా దాదాపు లక్ష పైచిలుకు టీచర్స్‌ను రిక్రూట్‌మెంట్ చేయడం జరిగింది.అందులో 2000 డిఎస్సీ వరకు 30 శాతం ఓపెన్ కోటా క్రింద నియమించారంటే where the non-locals get a chance to compete? తరువాతి డిఎస్సీకి తప్పు తెలుసుకొని దానిని 20 శాతానికి సవరించడం జరిగిందని మంత్రి గారు అంతర్గతంగా ఒప్పుకున్నారు. అంటే పది తెలంగాణా జిల్లాలకు అన్యాయం జరిగిందని ఇన్‌డైరెక్ట్‌గా ఒప్పుకున్నారు. మరి తెలంగాణా వారికి ఇంతవరకుదాదాపు లక్ష పైచిలుకు టీచర్ పోస్టులకు డిఎస్సీల ద్వారా జరిగిన అన్యాయాన్ని రాబోయే డిఎస్సీలలో నైనా భర్తీ చేయడానికి గాను నూరు శాతం వారినే నియమించడానికి చర్యలు తీసుకుంటారా?

ఉ.11.40

శ్రీ కడియం శ్రీహరిః అధ్యక్షా, 2001 డిఎస్‌సి నుంచి లోకల్, నాన్‌లోకల్ రిజర్వేషన్ కోటాను ప్రెసిడెన్షియల్ ఆర్డర్ ప్రకారం 80ః20 రేషియోలో చేస్తూ ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది. ఆమేరకు డిఎస్‌సి 2001లో లోకల్, నాన్‌లోకల్స్‌ను 80ః20 రేషియోలో రిక్రూట్ చేశాం . అదే ఆదేశాలు వర్తింపజేస్తూ డిఎస్‌సి 2002 రిక్రూట్‌మెంటును కూడా చేయబోతున్నాం. అయితే వారు అడిగిందేమంటే 1995 నుంచి 2000 డిఎస్‌సి రిక్రూట్‌మెంటు వరకు 30శాతంను నాన్‌లోకల్ కేటగిరీకి వదలిపెట్టారు, లోకల్ క్యాండిడేట్స్ అన్యాయం జరిగింది, దీన్ని రెక్టిఫై చేస్తారా? అని అడిగారు. 610 జీ.ఓ. పై ప్రత్యేకంగా గిర్‌గ్లానీ ఆధ్వర్యంలో వన్‌మేన్ కమీషన్‌ను వేశాం . అదే విషయంపై ఇదే హౌస్‌లో డిస్‌కస్ చేయడం, తర్వాత హౌస్ కమిటీ కూడా వేశాం . వన్‌మేన్ కమిషన్ ప్రిలిమినరీ రిపోర్టు కూడా ఇచ్చింది. గవర్నమెంటు పరంగా ఎంప్లాయిస్ సెన్సెస్‌ను తెప్పించాం . వన్‌మేన్ కమిషన్ ఫైనల్ రిపోర్టు, ఎంప్లాయిస్ సెన్సెస్ ఫైనల్ రిపోర్టు, అదే విధంగా హౌస్ కమిటి రిపోర్టు వచ్చిన తర్వాత, వాస్తవంగా తెలంగాణాలోని ఈ పది జిల్లాలకు ఉద్యోగాల ఖాళీల భర్తీ విషయంలో అన్యాయం జరిగినట్లు వెల్లడి అయితే, తప్పకుండా వాటిని రెక్టిఫై చేయడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ కె. చంద్రశేఖర్ రావుః అధ్యక్షా, బాధాకరమైన అంశం ఏమంటే, చేసిన తప్పును సరిదిద్దకుండా ఏదోవిధంగా తప్పించుకోవాలని ప్రభుత్వం చూస్తోంది. అధ్యక్షా, తమ సమక్షంలోనే, ఈ శాసనసభ సాక్షిగా, ఇదే శాసనసభలో గౌరవ దేవేందర్‌గౌడు గారు చాలా ఆవేశపూరితమైన ప్రసంగాలు చేశారు. అదే విధంగా శ్రీహరిగారు కూడా మాట్లాడుతూ, అసలు సిసలైన తెలంగాణా బిడ్డలం తామేననే ప్రకటనలు చేశారు. చేసిన తప్పులను చాలా స్పష్టంగా అంగీకరిస్తున్నారు. 1995 నుంచి 2000 వరకు వున్నది మీ ప్రభుత్వమే . మీరే ఎంతో స్పష్టంగా చెప్పారు, ఎక్కడైనా పొరపాట్లు జరిగితే వాటిని సరిదిద్దుతామన్నారు. దేవేందర్‌గౌడు గారైతే తలకాయ పోయిన ఫర్వాలేదు, తలకాయ కోసిస్తామన్నారు. ఇదేనా తలకాయ కోసిచ్చే పద్ధతి? ఒకవైపు వన్‌మేన్ కమిషన్ రిపోర్టు, హౌస్ కమిటి రిపోర్టు రావాలని అంటున్నారు. మరొకవైపు డిఎస్‌సి నియామకాలు జరుగుతూ పోతూనే వుంటాయి. రంగారెడ్డి జిల్లాలో ఈరోజు కూడా 30 నుంచి 35 శాతం వరకు నాన్ లోకల్స్ వున్నారు. ఏవిధంగా ఈ నష్టాన్ని భర్తీ చేస్తారు? ఎప్పటిలోగా దీన్ని రెక్టిఫై చేస్తారు? ఈ తప్పిదం రెక్టిఫై అయ్యేంత వరకు డిఎస్‌సి నియామకాలను ఆపుజేస్తారా? ప్రభుత్వానికి చిత్తశుద్ధి వుంటే వెంటనే చర్యలు తీసుకోవడానికి అవకాశం లేదా? దీని మీద తప్పించుకోవడానికి ప్రయత్నం చేస్తున్నారు. జరగబోయే డిఎస్‌సిలో ఈనష్టాన్ని భర్తీ చేయడానికి అవకాశం లేదా? is there no scope for the Government to rectify even after the mistake is clearly identified? 30శాతం నాన్‌లోకల్ రిజర్వేషన్ వుందని మీరు అంగీకరిస్తూనే, ఇంకా ఎందుకు మీరు ఆత్మవంచ చేసుకుంటారు? ప్రజలను ఎందుకు వంచిస్తారు? ఇది సరైనది కాదని మనవి చేస్తున్నాను.

శ్రీ కడియం శ్రీహరిః అధ్యక్షా, 1995 నుంచి 2000 వరకు మా ప్రభుత్వమే రాష్ట్రంలో వున్నది. మాతోబాటు చంద్రశేఖర్ రావుగారు కూడా ప్రభుత్వంలో వున్నారు. ఈ విషయాన్ని చంద్రశేఖర్ రావు గారు గుర్తించక ముందే, నేను స్కూల్ ఎడ్యుకేషన్ మినిస్టర్‌గా వున్నపుడు, దీన్ని ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకొచ్చి, దీనికి సంబంధించి ప్రెసిడెన్షియల్ ఆర్డర్‌ను అమెండ్‌మెంటుకు పంపించి, ప్రెసిడెంటు కాన్‌సెంటు తీసుకుని డిఎస్‌సి 2001 ను 80ః20 రేషియలో రిక్రూట్‌మెంటు చేయడం జరిగింది. డిఎస్‌సి–2002లో కూడా అదే విధంగా చేస్తున్నాం . గతంలో జరిగిన పొరపాట్లను రెక్టిఫై చేయడానికి, చాలా మంది గౌరవ శాసనసభ్యుల అభ్యర్థన మేరకు సిక్స్ పాయింట్ ఫార్ములా వాయిలేషన్‌కు సంబంధించి, 610 జీ.ఓ. వాయిలేషన్‌కు సంబంధించి, వాటిని రెక్టిఫై చేయడానికి వన్‌మేన్ కమీషన్‌ను వేసుకున్నాం . ఈ కమీషన్ యొక్క ఫైనల్ రిపోర్టు రావలసి వుంది. హౌస్ కమిటీ రిపోర్టు కూడా రావలసి వుంది. గవర్నమెంటుపరంగా ఉద్యోగుల సెన్సెస్‌ను తెప్పిస్తున్నాం . అన్ని వివరాలు సేకరించిన తర్వాత వాస్తవంగా ఈ పది జిల్లాలకు అన్యాయం జరిగివున్నట్లు ఆ డేటాలో బహిర్గతం అయితే ఎవ్వరూ చెప్పకముందే ఈ ప్రభుత్వం దాన్ని రెక్టిఫై చేయడానికి సిద్ధంగా వుందని ఈ సందర్భంగా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. తెలంగాణా ప్రాంతంలోని యువకులకు, నిరుద్యోగులకు అన్యాయం చేయాలని మాకు లేదు. ఒకవేళ వారికి అన్యాయం జరిగినట్లయితే రిపోర్టులు వచ్చిన తర్వాత దాన్ని రెక్టిఫై చేయడానికి అన్ని చర్యలు తప్పకుండా తీసుకుంటామని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ జి. చిన్నారెడ్డిః మేడమ్, సిక్స్ పాయింట్ ఫార్ములాలో ప్రెసిడెన్షియల్ ఆర్డర్ ప్రకారంగా మూడు కేటగిరీలున్నాయి. లోయర్ కేటగిరీ జాబ్స్‌లో 80ః20 అని , గజిటెడ్ పోస్టులో 70ః30 అని, అదే విధంగా క్లాస్–1 పోస్టుకు సంబంధించి 60ః40 రేషియాల చొప్పున కేటగిరీలున్నాయి. ఆమాదిరిగా ఈ టీచర్ పోస్టులన్నీ కూడా లోయర్ కేటగిరీ క్రిందకు అంటే 80ః20లో రావాలి. ఈ 20 శాతానికి సంబంధించి కూడా నాన్ లోకల్ అనే మాట వాడుతున్నారు, అది పూర్తిగా తప్పు. ఇది నాన్‌లోకల్ కాదు, ఓపెన్ కేటగిరీ . ఇక్కడ లోకల్స్ కంపీట్ చేయవచ్చు, నాన్‌లోకల్స్ కూడా కంపీట్ చేయవచ్చు. ఈవిషయంపై గతంలో మనం డిఎస్‌సి జరగడానికి ముందు మాట్లాడుకోవడం జరిగింది. గత డిఎస్‌సిలో అదే అనుసరించారు. మీరు మెరిట్ వుండే క్యాండిడేట్స్‌ను ఓపెన్ కేటగిరీలో మొదట కన్సిడర్ చేసి, ఆ ఓపెన్ కేటగిరీలో మిగతా వాళ్లతో తర్వాత కంపీట్ చేయమని చెప్పండి, అది అయిపోయిన తర్వాత మిగిలిన లిస్టును 80శాతానికి ఎడ్జస్ట్ చేయమని చెబితే, ఆ ప్రతిపాదనకు ఒప్పుకుని ఆమాదిరిగా చేయడం జరిగింది. ఇప్పుడు మేము, చంద్రశేఖర్‌రావు అడిగేదేమంటే 1995 నుంచి 2000 వరకు ఏవైతే పోస్టులున్నాయో, వాటిల్లో ఎక్కువగా నాన్‌లోకల్స్‌కు ఇచ్చారు. లోకల్ అభ్యర్థులకు అన్యాయం చేశారు. ఆ అన్యాయాన్ని సరిచేయడానికి రేపు

జరగబోయే డిఎస్‌సి-2002లో ఈ లోకల్స్‌కు ఎక్కువ పోస్టులు ఇవ్వడానికి అవకాశం వుంది కాబట్టి, నష్టపోయిన కోటాను భర్తీ చేయడానికి ప్రభుత్వం ఏమైనా ఆలోచన చేస్తుందా?

శ్రీ నోముల నరసింహయ్య:- అధ్యక్షా, పొరపాటు జరిగింది, 30 నుంచి 20కు చేయించామని అంటున్నారు. దీన్ని కాంపెన్సేట్ చేయడానికి రేపు జరగబోయే డిఎస్‌సి-2002లో లోకల్స్‌ను ఎక్కువ మందిని రిక్రూట్ చేయడానికి ఇబ్బంది ఏమిటి? కమీషన్ వేస్తున్నాం, రిపోర్టు వచ్చిన తర్వాత ఎవ్వరూ అడగకముందే చేస్తామని అంటున్నారు. మీ తప్పును మీరు రెక్టిఫై చేసుకోవడానికి సిద్ధపడితే మంచిదే. కాని కమీషన్ అంటూ ఇదంటూ కాలయాపన చేయకండి. ముంజేతికి కంకణం కట్టుకుని అద్దంలో చూసుకుంటాననటే ఇక అంతకంటె అజ్ఞానం ఏముంటుంది? మీరు తప్పును ఒప్పుకున్నారు, దాన్ని కాంపెన్సేట్ చేయండి, అందులో తప్పేముంది?

శ్రీ కె. చంద్రశేఖర్ రావు:- అధ్యక్షా, మంత్రిగారు చేస్తున్న వాదన ఏమాత్రం కన్విన్సింగ్‌గా లేదు. వన్‌మేన్ కమీషన్ రిపోర్టు,హౌస్ కమిటి రిపోర్టు ఇవన్నీ ఎప్పుడు అవసరం అవుతాయి? విషయం తెలియనపుడు, ఒకవేళ గవర్నమెంటుకు సరైన సమాచారం రానపుడు. 1995 నుంచి 2000 వరకు 30 శాతం నాన్‌లోకల్స్‌ను రిక్రూట్ చేశామనే విషయం వాస్తవమని చాలా స్పష్టంగా రైటింగ్‌లోనే మీరు ఒప్పుకున్నారు. తెలియకపోతే రిపోర్టు కావాలి గాని తెలిసిన తర్వాత దాన్ని సవరించడానికి ఏమి ఇబ్బంది? చేయడానికి మేము సిద్ధంగా లేము అని చెప్పకుండా ఈవిధంగా గోల్‌మాల్ చేయడం కరెక్ట్ కాదు.

శ్రీ కడియం శ్రీహరి:- గౌరవ సభ్యులు చిన్నారెడ్డిగారు మాట్లాడుతూ, నాన్‌లోకల్ కాదు ఓపెన్ కేటగిరీ, ఓపెన్ కాంపిటిషన్ అని చెప్పారు, అది వాస్తవం . ఆ రకంగా జీ.ఓ. నెం . 8, జీ.ఓ. నెం . 124లో చాలా స్పష్టంగా ఆదేశాలు అన్ని డిపార్టుమెంట్లకు ఇచ్చాం . 80:20, 70:30 , అదే విధంగా 60:40 లలో ఏదైతే నాన్ లోకల్ అనుకుంటున్నామో అది నాన్ లోకల్ కాదు, అది ఓపెన్ కాంపిటిషన్. కంబైన్డ్ మెరిట్ లిస్ట్‌లో ఫస్ట్ 20 ను ఓపెన్ కాంపిటిషన్‌కు తీసుకెళ్లండి, కంబైన్డ్ మెరిట్ లిస్ట్‌లో ఫస్ట్ 30 ను ఓపెన్ కాంపిటిషన్‌కు తీసుకెళ్లండి, కంబైన్డ్ మెరిట్ లిస్ట్‌లో ఫస్ట్ 40 ను ఓపెన్ కాంపిటిషన్‌కు తీసుకెళ్లండని చాలా స్పష్టంగా ఆదేశాలు ఇస్తూ పై జీ.ఓలను జారీ చేయడం జరిగింది. ఈ జీఓ కాపీలను గౌరవ సభ్యుల ముందు పెట్టడానికి నేను సిద్ధంగా వున్నాను. నరసింహయ్యగారు మాట్లాడుతూ వన్‌మేన్ కమిషన్‌ను వేస్తున్నారని అన్నారు, ఆల్‌రెడీ వేశాం . ఆ కమీషన్ ప్రిలిమినరీ రిపోర్టు కూడా ఇచ్చింది. ఫైనల్ రిపోర్టు రావాలి. ఆల్‌రెడీ తప్పును గుర్తించారు కదా, దాన్ని రెక్టిఫై చేయడానికి ప్రభుత్వం ఎందుకు వెనకంజ వేస్తున్నదని అడిగారు. ఏమేరకు పొరపాటు జరిగింది, ఏమేరకు వేకన్సీలు ఇతరులకు వెళ్లాయి అనే విషయాన్ని ఐడెంటిఫై చేయవలసిన అవసరం వుంది. గవర్నమెంటు తరపున ఆయా డిపార్టుమెంట్లలో జరిగిన నియామకాల సమాచారం, ఉద్యోగుల సెన్సెస్ సమాచారం తెప్పిస్తున్నాం . ఆసమాచారానికి సంబంధించిన డేటా అంతా కూడా పూర్తిగా లభ్యమైన తర్వాత ఏఏ కేటగిరీలలో ఎంతెంత నష్టం జరిగిందో గుర్తించి వాటిని తప్పకుండా రెక్టిఫై చేస్తామని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ కె. చంద్రశేఖర్ రావు:- అధ్యక్షా, దీంట్లో ఎటువంటి వివాదం లేదు. ఎంప్లాయిస్ సెన్సెస్, మొత్తం 13లక్షల మంది విషయం ఇవన్నీ వేరు. అక్కడ డిపార్ట్‌మెంట్లలో రిక్రూట్‌మెంటు జరగడం లేదు, కాని ఇక్కడి డిఎస్‌సి నోటిఫై చేశారు. నోటిఫై చేయకుండా వుంటే అది వేరే సంగతి. 1995 నుంచి 2000 వరకు తెలంగాణాలో జరిగిన టీచర్ల రిక్రూట్‌మెంటులో జరిగిన పొరపాటును సరిచేయాలంటే ఎంతో యంత్రాగం వున్న ప్రభుత్వం పది రోజుల్లో చేయలేదా? 1995-2000 సెన్సెస్ లేటెస్ట్‌దే కదా. ఇందులో ఇబ్బందేమిటి? గవర్నమెంటుకు చిత్తశుద్ధి వుంటే చేయడం కష్టమేమీ కాదు. మేము చేయడానికి సిద్ధంగా లేము అని చెప్పకుండా ఈవిధంగా కప్పదాటు వైఖరి అవలంబిస్తూ, ఇది కాలయాపన చేసే ప్రయత్నం కాదా? అని అడుగుతున్నాను.

శ్రీ టి. దేవేందర్ గౌడ్: అధ్యక్షా, ఇంతకుముందు వారు నాపేరు కూడా తీశారు. రంగారెడ్డి జిల్లాకు సంబంధించిన విషయం వారు ఇక్కడే కాకుండా బయట కూడా చాలా రిపేటెడ్‌గా చెబుతున్నారు. అధ్యక్షా, 1988లో నేను రంగారెడ్డి జిల్లాపరిషత్ ఛైర్మన్‌గా వున్నాను. జిల్లాపరిషత్ ఛైర్మనే డిఎస్‌సి కు ఛైర్మన్‌గా వుండే వారు. నాన్ లోకల్ పర్సెంటేజ్ చాలా హైయస్ట్‌గా వుంది దీన్ని ఆపుజేయాలని నేను అప్పుడే చెప్పాను. మహానుభావులు చాలా మంది రాజకీయాలలో వున్నారు గాని ఎవ్వరూ కూడా లోకల్స్ గురించి పట్టించుకోలేదు. అప్పట్లో ఎన్.టి.ఆర్. గారు ముఖ్యమంత్రిగా వున్నారు. ఈ నాన్‌లోకల్ శాతాన్ని వెంటనే తగ్గించాలి, ఇక్కడ ఉద్యోగాలు దొరకడం లేదని చెబుతూ నేను ఈ విషయాన్ని ఎన్.టి. రామారావుగారి దృష్టికి తీసుకెళితే, ఆయన వెంటనే స్పందించి అవును, ఇది కరెక్టు కాదని గవర్నమెంటు ద్వారా ఆర్డర్ జారీ చేశారు. దాన్ని పర్మనెంటుగా క్లోజ్ చేయించాం . ఆ టైములో శాసనసభలో ఇది డిబేట్ కు కూడా వచ్చింది. అప్పుడు డిఎస్‌సి నోటిఫికేషన్ వస్తే, దాన్ని కండక్ట్ చేశాం .

ఉ.11.50

బ్యాక్‌లాగ్ ఎలా నింపాలనే దాని మీద కూడా వచ్చింది. లీగల్‌గా ఒపీనియన్ తీసుకున్నాము. ఇక్కడ సిమిలర్ సిట్యుయేషన్‌లో డిపిసి కంప్లీట్ అయింది. ఆ రిజల్ట్సు కూడా వచ్చాయి. ప్రిసిడెన్షియల్ ఆర్డర్ కన్‌ఫ్యూజన్‌గా ఉందని, బాగా స్టడీ చేసిన తరువాత కన్‌విన్సింగ్‌గా చెప్పాము. ఆయొక్క టూ స్పిరిట్ ఆఫ్ ది సిక్స్ పాయింట్ ఫార్ములాలో ఆ రోజు పోస్టులను క్యాటగిరైజ్ చే శారు తప్ప స్కేల్సును క్యాటగిరైజ్ చేయలేదు. ఆ విధంగా 30 శాతం స్కేల్ పెరిగిందో ఆటోమాటిక్‌గా అతని క్యాటగిరీ చేంజ్ అయిందనే ఆర్గ్యుమెంట్ కరెక్ట్ కాదు. అతని స్కేల్ 30 సంవత్సరాలలో ఎంత పెరుగుతుందో ఎవరమూ చెప్పలేము. టీచర్ క్యాటగిరీ 20 శాతంలో వచ్చింది. We have convinced and the Government of India also agreed. ఆ విధంగా సిక్స్ పాయింట్ ఫార్ములాకు గైడ్‌లైన్స్ ఇచ్చాము. దాని ప్రకారం చేయడం జరిగింది. గౌరవ సభ్యులు అడిగిన దానికి సమాధానంగా ఐదారు సంవత్సరాలలో జరిగిన రిక్రూట్‌మెంట్ 30 నుండి 20 శాతం చేశారు. అప్పుడు 80 శాతం చేశారు. 70లో చేశారు. What happens to this ten per cent? అంటే మా మినిస్టరుగారు కరెక్టుగా చెబుతున్నారు. ఇటీజ్ ఓపెన్ క్యాటగిరీ వ్యక్తుల రిక్రూట్‌మెంట్ ఈ రోజు రెవ్యూ చేయవలసి ఉంది. దానిలో ఎంతమంది లోకల్స్? ఎంతమంది నాన్ లోకల్స్? అనేది చేయకుండా ఇప్పుడు డిఎస్‌సి మీద ఏ మాత్రం యాక్షన్ తీసుకున్నా , డిపిసి కంప్లీట్‌గా ఆగిపోయే ప్రమాదం ఉంది. Definitely Courts will interfere. Let some technical people do the exercise and we will definitely take action on this--అని చెప్పి మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియ చేస్తున్నాను.

శ్రీ కె. చంద్ర శేఖర్ రావు: అధ్యక్షా, దేవేందర్ గౌడ్‌గారు ఉన్నది ఉన్నట్టుగా నిజం అంగీకరించారు. I am thanking Mr. Devender Goud garu for the fact he has accepted. ఈ రోజు శాసనసభ జరుగుతుంది కాబట్టి ఇక్కడ ప్రస్తావన వచ్చింది. Even outside the House also.. డిఎస్‌సి నొటిఫికేషన్ చేసే తరుణంలో అనేక ప్రజాసంఘాలు, ఉద్యమ సంఘాలు డిమాండ్ చేశాయి. వీదిన పడ్డారు. డిమానిస్ట్రేషన్ చేశారు. ధర్నా చేశారు. అయినా ప్రభుత్వం కదల లేదు. కనికరించలేదు. ఇప్పుడు డిఎస్‌సి వచ్చింది. అది అంతా అయిపోయిందని చెబుతున్నారు. ఎన్ని రకాలుగా అవుట్ సైడ్ ది హౌస్, ఇన్‌సైడ్ ది హౌస్ డిమాండ్ చేసినా ఏదో ఒక నెపం పెట్టి తెలంగాణా ప్రాంతానికి నిరంతరం ప్రభుత్వం అన్యాయం చేస్తున్నది. అందుకు నిరసన తెలియచేస్తూ వాకౌట్ చేస్తున్నాము.

(శ్రీ కె. చంద్రశేఖర్ రావు సభ నుండి వాకౌట్ చేశారు)

శ్రీ ఎన్.ఇంద్రసేనా రెడ్డి: అధ్యక్షా, 610 జిఒ ఇంప్లిమెంటేషన్ గురించి లాస్ట్‌టైమ్ హౌస్ కమిటీ వేశాము. ఆ కమిటీ ఎప్పటికప్పుడు మూడు నెలలు ఎక్స్‌టెండ్ చేస్తూ పోతుంది. అందువల్ల ఈ రోజు రెయిజ్ చేసిన ఇష్యూస్ దానిలో కన్సిడర్ చేసి

ఇంప్లిమెంటేషన్ రిపోర్టు త్వరగా ఇస్తారా? దానికి ఫిక్స్‌డ్ టైమ్ పెట్టమని చెప్పండి. ఛైర్మన్‌గారు త్వరగా చేయాలి. ఆఫీసర్స్ త్వరగా కూర్చోవాలి. ఎప్పటి లోగా పూర్తి చేస్తారు? కోపరేషన్ లేదు. కాబట్టి ఈ కమిటీ నత్తనడక నడుస్తుంది.

మేడమ్ స్పీకర్ః గవర్నమెంట్ ఏమి చెబుతుంది? ఆల్ పార్టీ మెంబర్సు ఉన్నారు. రిపోర్టు ఇవ్వాలి.

డా. జి. చిన్నారెడ్డిఃఅధ్యక్షా, 1995 నుండి 2000 వరకు జరిగిన డిఎస్‌సిలో 30 శాతం కోటా పూర్తిగా నాన్ లోకల్స్‌గా ట్రీట్ చేసి భర్తీ చేయడం జరిగిందని అన్నారు. ఇది నాన్ లోకల్ కోటా కాదు. ఇది ఓపెన్ క్యాటగిరి .

శ్రీ టి. దేవేందర్ గౌడ్ః నేను చాలా క్లియర్‌గా చెప్పాను. It is totally open category. We made it very clear in the G.O. also. It is not reserved for any category. It is totally open category. నాన్‌లోకల్, లోకల్ కాకుండా ఎంటైర్ రిజర్వేషన్‌లో కూడా అదే పద్ధతి వర్తిస్తుంది. హైకోర్టు అండ్ సుప్రీంకోర్టు కూడా ఒప్పుకుంది. High Court and Supreme Court also agreed for it. It is open category. Nothing is called reservation category. రిజర్వ్డ్ క్యాటగిరి అనేది క్లియర్‌కట్‌గా ఉంది. ఇది ఓపెన్ క్యాటగిరీ తప్ప రిజర్వ్డ్ క్యాటగిరీ అని అనలేదు. ఓపెన్ క్యాటగిరీలో ఎంతమంది లోకల్స్ సెలెక్ట్ అయ్యారనేది చూడాలని చెప్పాను. తప్పు ఇంకొకటి కాదు.

డా.జి. చిన్నారెడ్డిః అధ్యక్షా, ఓపెన్ క్యాటగిరీగా ట్రీట్ చేసి మూడు ప్రాంతాల వారు కంపీట్ చేసే విధంగా పోయిన డిఎస్‌సిలో మాత్రమే జరిగింది. గతంలో జరిగిన డిఎస్‌సిలో మాత్రం 20 శాతం కాని 30 శాతం కోటా మాత్రం పూర్తిగా నాన్ లోకల్స్‌తో నింపడం జరిగింది. హోమ్ శాఖామంత్రిగారు చెప్పినట్లుగా దీనిని క్షుణ్ణంగా పరిశీలిస్తాము. ఎంతమంది లోకల్స్, ఎంతమంది నాన్‌లోకల్స్ అనే మాట చెబుతున్నారు. ఇక్కడ జరిగిన అన్యాయాలు రేపు జరగబోయే డిఎస్‌సి సెలెక్షన్‌లో ఏది అయినా జరిగితే కొంతమంది కోర్టుకు వెళ్లి స్టే తెచ్చే అవకాశం ఉందని వారు అంటున్నారు. దానిని ఏ విధంగా సరిచేస్తారు? ఎప్పుడు సరిచేస్తారు?

శ్రీ కడియం శ్రీహరిః చాలా స్పష్టంగా చెప్పడం జరిగింది. ఏదైతే 70ః30లో రిక్రూట్‌మెంట్ జరిగిందో దాని గురించి చెప్పాము. 80ః20లో జరగవలసిన రిక్రూట్‌మెంట్ 70ః30లో జరిగిందని చెప్పాము. దానిలో లోకల్స్‌కు ఏ మేరకు అన్యాయం జరిగిందో డేటా తీసుకొని , డేటా వచ్చిన తరువాత రెక్టిఫై చేస్తామని చెబుతున్నాము. దానిలో వెనకడుగు వేసేది లేదు. హౌస్ కమిటీ రిపోర్టు త్వరగా ఇవ్వడానికి ప్రభుత్వం సహకరిస్తుంది. అది తమ అధీనంలో ఉంటుంది. తమరు డైరెక్షన్ ఇవ్వండి. తెలంగాణా విషయం వచ్చేసరికి తెలంగాణాకు అన్యాయం జరిగిందని మాట్లాడడం జరుగుతుంది. ఇది చాలా అన్యాయం . తెలంగాణా గురించి రాజకీయాలు చేయాలని చూస్తున్నారు. తెలంగాణా అభివృద్ధి పట్ల, ప్రజల పట్ల ఏ మాత్రం చిత్తశుద్ధి లేదు. ఆ యొక్క సెంటిమెంట్ మీద రాజకీయాలు చేయాలని చూస్తున్నారు. తెలంగాణా ప్రజలు గమనిస్తున్నారు. వారికి ఎలా మద్దతు ఇవ్వాలో ప్రజలు ఆలోచిస్తూనే ఉన్నారు. దానిని గౌరవ సభ్యులు ఆలోచించవలసిందిగా కోరుతున్నాను.

## జీరో అవర్

శ్రీమతి ఎన్.రాజ్యలక్ష్మి(వెంకటగిరి)ః అధ్యక్షా, ఇది హ్యాండ్‌లూమ్స్ అండ్ టెక్స్‌టైల్స్ మినిస్టరుగారికి సంబంధించిన సమస్య. తే.1.8.91లో ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్‌ల్యూమ్స్ అండ్ టెక్స్‌టైల్స్, వెంకటగిరిలో శ్రీ ఎన్.జనార్ధన్‌రెడ్డిగారితో ప్రారంభించబడింది. ఇది మన భారత దేశంలో ఆరవది. దక్షిణ భారత దేశంలో రెండవది. ఇందులో ఆంధ్రప్రదేశ్ నుండి 27 మందిని, ప్రక్క రాష్ట్రాల నుండి 13 మందిని మొత్తం 40 మందిని తీసుకొని శిక్షణ ఇవ్వడానికి ఎంపిక చేయడం జరుగుతుంది.

ఇంతటి ప్రాముఖ్యత గల ఇన్‌స్టిట్యూట్‌లో సిబ్బంది కొరత వల్ల , అవసరమైన పరికరాల లేమితో నిర్వహించబడుతుంది. గతంలో రు.155 లక్షల వ్యయంతో నిర్మించిన భవనాల మెయింటెనెన్సుకు ఇప్పటి వరకు నిధులు మంజూరు కాలేదు. ప్రహరిగోడ నిర్మాణం రు.28.50 లక్షలు అవసరం అయితే రు.10 లక్షలు మాత్రమే మంజూరు చేస్తే పని పూర్తి కాలేదు. లేబరేటరీ పరికరాలు మొదలగునవి సమగ్రంగా నెలకొల్పాలి. భవనంలో వసతి లేనందున అడ్మినిస్ట్రేషన్ భవనం పైన ఒక అంతస్తు నిర్మాణం చేపట్టే ఏర్పాటు చేయవలసిన అవసరం ఉన్నది. స్టాఫ్ పాటర్న్ ప్రకారం వివిధ క్యాటగిరీలకు సంబంధించి 33 పోస్టులుండగా వాటిలో 15 పోస్టులు ఇంతవరకు భర్తీ చేయబడలేదు. ఇవి రద్దు చేయబడినట్లుగా తెలుస్తుంది. దీని గురించి మంత్రిగారు సమాధానం ఇవ్వాలి. డిప్యుటేషన్ మీద గెస్ట్ టీచింగ్ పోస్టులకుగాను చాలా వరకు గెస్ట్ లెక్చరర్స్ సేవలను వినియోగించుకుంటూ ఇన్‌స్టిట్యూట్ నడుపబడుతున్నది. ఇది ఆల్ ఇండియా లెవెల్‌లో ఇన్‌స్టిట్యూట్. కాబట్టి ఎఐసిటి యాక్ట్ 1987 ప్రకారం రిజిస్టర్డ్ చేయబడింది. ఆ నిబంధనల మేరకు తగు సదుపాయాలతో, సిబ్బంది కొరత లేకుండా నిర్వహించ వలసి ఉంది. ఎంతో ప్రతిష్టాకరమైన ఇన్‌స్టిట్యూట్ కాబట్టి వారికి కావలసిన సదుపాయాల నిర్వహణకు, సిబ్బందిని, కావలసిన నిధులను ప్రభుత్వం వెంటనే కల్పించవలసిందిగా మీ ద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ పడాల భూమన్న: అధ్యక్షా, గౌరవ శాసనసభ్యులు చెప్పిన దానిని నోట్ చేసుకోవడం జరిగింది. అది పరిశీలించి తదుపరి చర్యలు చేపట్టడం జరుగుతుంది.

మ. 12.00

శ్రీ యం . ధర్మారావు : అధ్యక్షా, నేను చెప్పే అంశం హయ్యర్ ఎడ్యుకేషన్ మినిస్టర్‌గారికి సంబంధించింది. ఈ విషయాన్ని గురించి అనేక పర్యాయాలు ఈ సభలో చర్చించడం కూడా జరిగింది. ఇది ఎయిడెడ్ కాలేజీల టీచింగ్ స్టాఫ్‌కు సేలరీస్ పేమెంటుకు సంబంధించిన అంశం . వారికి మూడు నెలలకు ఒకసారి, నాలుగు నెలలకు ఒకసారి సేలరీస్ పేమెంట్ చేయడం జరుగుతోంది, రెగ్యులర్‌గా పేమెంట్ చేయడంలేదు. ప్రభుత్వ లెక్చరర్స్‌కు ఏరకంగా పేమెంట్ చేస్తున్నారో అదేరకంగా వీరికి కూడా రెగ్యులర్‌గా సేలరీస్ పే చేస్తామని చెప్పడం జరిగింది. బడ్జెట్ కంట్రోలును కూడా ఎత్తివేస్తామని చెప్పడం జరిగింది. ప్రభుత్వం హామీ ఇచ్చినా నిలుపుకోకపోవడంవల్ల వారు అనేక ఇబ్బందులు పడుతున్నారు. 1990 నుంచి 1996 వరకు లెక్చరర్లకు యు.జి.సి. బకాయిలు చెల్లిస్తామని ప్రభుత్వం ఒప్పుకొని గవర్నమెంట్ లెక్చరర్లకు నూటికి నూరు శాతం ఎమౌంట్స్‌ను పే చేయడం జరిగింది. కాని మిగతా ఎయిడెడ్ కాలేజీల లెక్చరర్స్ ఎవరైతే ఉన్నారో వారికి ఈరోజుకూ 38 పర్సెంట్ డ్యూస్ ఉన్నాయి. కాబట్టి డ్యూస్ పేమెంట్ చేసే ఏర్పాటు చేయవలసిందిగా కోరుతున్నాను. అదేవిధంగా ఓరియంటల్ కాలేజీలకు సబంధించిన సేలరీస్ కూడా దీనిలోనే ఉన్నాయి. సుమారు కోటి రూపాయల మేరకు సేలరీస్ పేమెంట్ ఇంతవరకు చేయలేకపోవడం దురదృష్టకరం . కాబట్టి ప్రభుత్వం ఈ అంశాన్ని పరిశీలించి వెంటనే చర్య తీసుకోవాలి. అదేవిధంగా కేరీర్ అడ్వాన్స్‌మెంట్ స్కీమ్ అందరికీ వర్తించేవిధంగా చర్యలు తీసుకోవాలి. ఇంతకుముందు అనేకసార్లు హామీ ఇచ్చారు. ఎయిడెడ్ కళాశాలల లెక్చరర్లు చాలా ఆర్థికపరమైన ఇబ్బందులకు లోనౌతున్నారు కాబట్టి, గతంలో రెండు సార్లు ఈ సభలో చర్చించినప్పుడు హామీ ఇచ్చినప్పటికీ అది అమలుజరగలేదు కాబట్టి ఇప్పటికైనా వెంటనే సమస్యను పరిష్కరించడానికి మంత్రిగారు చర్య తీసుకోవలసిందిగా మీద్వారా కోరుతున్నాను.

శ్రీ ఎం . దామోదర్ రెడ్డి : అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పింది నోట్ చేసుకొన్నాము, తగిన చర్య తీసుకొంటాము.

جناب سید سجاد۔ میں ہوم منسٹر صاحب کی توجہ مبذول کروانا چاہتا ہوں کہ کل سنتوش نگر پولیس اسٹیشن میں پولیس نے ایک غریب آدمی کو 5دن تک غیر قانونی طور پر حراست میں رکھکر اسے مارا پیٹا گیا اور اس پر ظلم کیا گیا۔ ہمارے کونسلرس مسٹر سلیم بیگ، جمیل احمد اور یوسف نقشبندی پولیس سے نمائندگی کر کے اس کو رہا کروا یا ۔ وہ غریب آدمی پولیس ظلم کی وجہ سے باؤلی میں چھلانگ لگا کر خود کشی کرلی ۔ ڈی سی پی ساؤتھ زون نے فوری سنتوش نگر کے انسپکٹر کا تبادلہ کر دیا۔ تبادلہ کرنا کوئی سزا نہیں ہے ۔ میں حکومت سے مطالبہ کرتا ہوں کہ اس مقدمہ کی انکوائری سٹنگ جج کے ذریعہ کروائی جائے تا کہ عوام کو بھی تمام حقائق معلوم ہو سکیں۔ آئندہ پولیس آفیسرس بھی ایسا ظلم کرنے سے گریز کر سکتے ہیں۔ میں حکومت سے مطالبہ کرتا ہوں کہ اس غریب کے بچوں کو ایکسگریشیاء دیا جائے اور اس کیس کی سٹنگ جج کے ذریعہ انکوائری کروائی جائے ۔

جناب ٹی دیویندر گوڑ۔ سید سجاد صاحب نے جو کہا ہے میں اس تعلق سے ضروری معلومات حاصل کرونگا اور انکے خلاف کاروائی کرونگا۔

శ్రీ సున్నం రాజయ్య ః అధ్యక్షా, ఇది ఉన్నత విద్యా శాఖా మంత్రిగారికి సబంధించిన అంశం . అనంతపురంలో ఉన్నటువంటి శ్రీకృష్ణదేవరాయ యూనివర్సిటీలో ఎస్.సి., ఎస్.టి. బ్యాక్‌లాగ్ పోస్టులలో నియామకాలు జరపడానికి పూర్తిగా వైఫల్యం చెందుతున్నారు. ఇతర యూనివర్సిటీలలో కూడా ఎస్.సి., ఎస్.టి. బ్యాక్‌లాగ్ పోస్టులు ఉన్నాయి. ముఖ్యంగా శ్రీకృష్ణదేవరాయ యూనివర్సిటీలో పోస్టులను ఫిలప్ చేయాలని 31.1.2002న నోటిఫికేషన్ జారీ చేసినా పోస్టులను భర్తీ చేయడంలో యూనివర్సిటీ అధికారులు పూర్తిగా జాప్యం చేస్తున్నారు. ముఖ్యంగా అక్కడ ఉన్న ఎసోసియేటెడ్ ప్రొఫెసర్స్, రీడర్స్ పోస్టులు 6, అసిస్టెంట్ ప్రొఫెసర్స్, లెక్చరర్స్ పోస్టులు 8 – మొత్తం 14 పోస్టులు వేకెంట్‌గా ఉన్నాయి. అక్కడ ఉన్న ఎస్.సి/ఎస్.టి. అధ్యాపకులు తమను నియమించమని విన్నవించుకొన్నా యూనివర్సిటీ అధికారులు పెడ చెవిన పెట్టే పరిస్థితి ఉంది. రాష్ట్ర ప్రభుత్వానికి, ముఖ్యమంత్రిగారికి కూడా అక్కడ ఉన్న అధ్యాపకులు విన్నవించినా , ముఖ్యమంత్రిగారు చేయాలని చెప్పినా కూడా వారిని నియమించని పరిస్థితి ఉంది. ఇది గిరిజనులకు, దళితులకు సంబంధించిన విషయం . నోటిఫికేషన్ కాలపరిమితి దాటిపోయే పరిస్థితి ఉంది. ఇది గిరిజన అధ్యాపకులు, మేధావులు ఆందోళన. దీని పరిణామాలకు రాష్ట్ర ప్రభుత్వం మూల్యం చెల్లించవలసి ఉంటుంది. వెంటనే వారిని బేషరతుగా నియమించాలని కోరుతున్నాను.

శ్రీ యం . దామోదర్‌రెడ్డి ః గౌరవ సభ్యులు చెప్పింది నోట్ చేసుకొన్నాము, తగిన చర్యలు తీసుకొంటాము

శ్రీ కె. చంద్రశేఖరరావు ః అధ్యక్షా, ఇది కూడా దళిత, గిరిజన వర్గాలకు సంబంధించిన అంశం . ప్రభుత్వం –అనేక విధాలుగా చెపుతున్నా, దళిత జన్మభూమి అని చెప్పినప్పటికీ వాస్తవంగా వారి అభివృద్ధి కోసం చర్యలు తీసుకోవడంలో విఫలం అవుతోంది. దాదాపు 6,7 నెలల క్రితం 85వ రాజ్యాంగ సవరణ జరిగి నియామకాలలోనే కాకుండా ప్రమోషన్లలో కూడా దళితులకు, గిరిజనులకు రూల్ ఆఫ్ రిజర్వేషన్‌ను పాటించాలని కేంద్ర ప్రభుత్వం స్పష్టంగా ఆదేశాలు జారీ చేసింది. మన రాష్ట్రంలో ఇప్పుడున్న పర్సెంటేజ్ చూస్తే గెజిటెడ్ ఉద్యోగాలలో 15 పర్సెంట్ ఉండవలసిన దళితులు కేవలం 9.11 పర్సెంట్ ఉన్నారు, గిరిజనులు 6 శాతం వుండవలసివుంటే కేవలం 1.58 పర్సెంట్ ఉన్నారు. నాన్–గెజిటెడ్ పోస్టులలో దళితులు 14.11 పర్సెంట్ ఉన్నారు, గిరిజనులు కేవలం 2.97 శాతం ఉన్నారు. కాబట్టి ఉద్యోగాలలో ఇచ్చే ప్రమోషన్లలో దళితులకు 15 శాతం రిజర్వేషన్‌ను పాటించి వెంటనే 85వ రాజ్యాంగ సవరణను మన రాష్ట్రంలో అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నాను.

శ్రీ ఎస్. చంద్రమోహన్‌రెడ్డి ః గౌరవ సభ్యులు చెప్పింది నోట్ చేసుకొన్నాము. సంబంధిత మంత్రిగారికి చెప్పి చర్యలు తీసుకొంటాము.

డా. ఎస్. అరుణ ః అధ్యక్షా, ఇది మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ మినిస్టరుగారికి సంబంధించింది. గుంటూరు–2 నియోజకవర్గంలోని కంకరగుంట దగ్గరనుంచి గుజ్జనగూళ్లవరకు వుడా వేసిన రోడ్డు వెడల్పు వుండేది పూర్వం . అయితే తరువాత దాని మధ్యలో డివైడర్‌ను ఏర్పాటుచేయడంవల్ల రోడ్డు ఇరుకుగా ఉండి రాత్రి 7.00 గంటల తరువాత అక్కడ వెళ్లడానికి ఇబ్బందిగా ఉంది. అక్కడ జూట్‌మిల్లు, కాలేజీలు, సినిమాహాలు ఉంది, అటునుంచి వెళ్లడానికి ప్రజలకు చాలా ఇబ్బందిగా ఉంది. యాక్సిడెంట్స్ అవుతున్నాయి. కాబట్టి మంత్రిగారు వెంటనే చర్య తీసుకొని డివైడర్‌పై సెంట్రల్ లైటింగ్‌ను ఏర్పాటుచేయవలసిందిగా అభ్యర్థిస్తున్నాను.

శ్రీ ఎస్. చంద్రమోహన్‌రెడ్డి ః గౌరవ సభ్యురాలు చెప్పింది నోట్ చేసుకొన్నాను, సంబంధిత మంత్రిగారికి చెప్పి చర్య తీసుకొంటాము.

మ. 12.10

శ్రీ జి. జైపాల్ యాదవ్(కల్వకుర్తి)ః అధ్యక్షా, ఇది భారీ నీటిపారుదల శాఖామంత్రి వర్యులకు సంబంధించినది. మహబూబ్‌నగర్ జిల్లా దుర్భిక్షంతో, కరువుకాటకాలతో సతమతమవుతోంది. ఈ కరువుకాటకాలను, దుర్భిక్షాన్ని పారద్రోలాలంటే ఈ జిల్లాకు కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్‌ను చేపట్టవలసిన బాధ్యత వున్నది. ఎన్.టి. రామారావుగారు ముఖ్యమంత్రిగా వున్నపుడు 1985లో కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ కొరకు ఆదేశించడం జరిగింది. కల్వకుర్తి, అచ్చంపేట, నాగర్‌కర్నూలు, కొల్లాపూర్ ఈ నాలుగు నియోజకవర్గాలకు ఇది అత్యంత ముఖ్యమైన ప్రాజెక్టు . 2.50 లక్షల ఎకరాలకు సాగునీరు అందించే పథకం . దీనికి పదిహేడు సంవత్సరాల నుంచి సర్వే చేస్తున్నారు. రూ. 2600 కోట్లతో ఈ పనులు పూర్తి అవుతాయని సర్వే రిపోర్టు ప్రభుత్వానికి ఇవ్వడం జరిగింది. ఇక్కడ ప్రస్తుతం లేటెస్ట్ టెక్నాలజీని మాధవరెడ్డి కాలువకు ఉపయోగించిన ప్రకారంగా రూ. 1250 కోట్లతో ఈ పథకాన్ని పూర్తి చేయాలని ఇంజినీర్లు రిపోర్టు ఇచ్చారు. అధ్యక్షా, 600 గ్రామాలకు సంబంధించిన సమస్య ఇది. 20 సంవత్సరాల నుంచి చూస్తున్నాం, ప్రతి సంవత్సరమూ సగటు వర్షపాతం కూడా లేదు. అందుచేత ఇక్కడ లేబర్ వలస పోతున్నారు. గవర్నర్ గారి ప్రసంగంలో గాని, బడ్జెటు ప్రసంగంలో గాని గత మూడు సంవత్సరాల నుంచి కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ పథకం గురించి చెప్పడం జరుగుతూనే వుంది. గౌరవ ముఖ్యమంత్రిగారు 1999 వ సంవత్సరంలో ఈ పథకానికి శంఖుస్థాపన చేశారు. 17 వ విడద జన్మభూమి కార్యక్రమం క్రింద ముఖ్యమంత్రిగారు మహబూబ్‌నగర్ జిల్లా, వెల్జాల గ్రామానికి వచ్చినపుడు కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ పథ కాన్ని చేపడతామని హామీ ఇవ్వడం జరిగింది. పుట్టంగడ్డి ఎస్ఎల్‌బిసి కి అధికారిక కమిటీ వేసి ఏవిధంగా ఆ ప్రాజెక్టు ను చేపట్టి పూర్తి చేశారో, అదే విధంగా ఈ ప్రాజెక్టుకు సంబంధించి కూడా అధికారిక కమిటీ వేసి, బడ్జెటును ఇచ్చి ప్రాజెక్టు పనులను వెంటనే చేపట్టాలని కోరుతున్నాను. గౌరవ మంత్రిగారు ఇక్కడే వున్నారు కాబట్టి ఈవిషయాన్ని వారి దృష్టికి తీసుకొస్తున్నాను.

శ్రీ కడియం శ్రీహరిః అధ్యక్షా, గౌరవ శాసనసభ్యులు తెలియజేసిన విషయాన్ని నోట్ చేసుకోవడం జరిగింది. దానిపై వెంటనే తగు రీతిలో చర్యలు తీసుకుంటాము.

శ్రీ గుమ్మడి నరసయ్య(ఎల్లందు)ః అధ్యక్షా, ఈ విషయం రెవెన్యూ మంత్రిగారికి, మున్సిపల్ మంత్రిగారికి సంబంధించినది. ప్రకాశం జిల్లా మార్కాపురం పట్టణంలో క్రైస్తవ మైనారిటీలకు సంబంధించిన 32 ఎకరాల చర్చి స్థలాన్ని రియల్ ఎస్టేట్ వ్యాపారి అయిన నాదెళ్ల సుబ్రమణ్యం అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకోవడం జరిగింది. ఈ రిజిస్ట్రేషన్ చెల్లదని, అక్రమమని

కోర్టులు తీర్పులిచ్చాయి. అదే సమయంలో మన ముఖ్యమంత్రిగారు జనవరి 16 వ తారీఖున ఈ జిల్లాకు వచ్చినపుడు క్రైస్తవులకు సంబంధించిన ఆస్తిని పరిరక్షిస్తానని హామీ ఇవ్వడం కూడా జరిగింది. ఆ తర్వాత జరిగిందేమంటే డిఎస్పి వెంకటేశ్వరరావు, ఎస్ఐ ఎస్.కె.మక్బూల్, ఎంఆర్ఓ ప్రకాశరావు ముఖ్యమంత్రిగారి హామీలను, కోర్టు తీర్పులను తుంగలో తొక్కి ఆ సుబ్రమణ్యం గారికి అండగా వుండి కన్‌స్ట్రక్షన్ మొదలు పెట్టారు. కన్‌స్ట్రక్షన్ మొదలు పెట్టేటపుడు కనీసం మున్సిపల్ పర్మిషన్ కూడా లేదు. మున్సిపల్ పర్మిషన్ లేకుండా కోర్టులు, కలెక్టర్ చెల్లదని తీర్పులు ఇచ్చినా, అక్రమంగా నిర్మాణం మొదలు పెట్టారు. అందుచేత ఈ నిర్మాణాన్ని కూల్చివేసి ఆ స్థలాన్ని క్రైస్తవ మైనారిటీలకు అప్పగించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ పి. అశోక్‌గజపతి రాజు: అధ్యక్షా, గౌరవ సభ్యులు ఒక డిస్ప్యూట్ గురించి చెప్పారు. We get the matter looked into.

## అర్జీల సమర్పణ

శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి(రాపూర్): అధ్యక్షా, ఆర్ అండ్ బి రూరల్ ఎస్.ఇ. ఆఫీస్, మహబూబ్‌నగర్‌లో పెట్టాలి.

(పిటిషన్‌ను గౌరవ సభాపతికి సమర్పించారు.)

శ్రీ పొన్నాల లక్ష్మయ్య: అధ్యక్షా, వరం గల్ జిల్లాలో గృహ నిర్మాణ సంస్థలో పని చేసే గోదాం వాచ్‌మెన్ సర్వీసులను రెగ్యులరైజ్ చేయాలి.

(పిటిషన్‌ను గౌరవ సభాపతికి సమర్పించారు.)

శ్రీ ఎన్. దివాకర్ రావు: ఆరు సంవత్సరాల క్రితం ఆమోదం పొందిన భవన నిర్మాణకార్మిక చట్టం అమలు చేయాలి.

(పిటిషన్‌ను గౌరవ సభాపతికి సమర్పించారు.)

శ్రీ పి. కిష్టారెడ్డి(నారాయత్‌ఖేడ్): గ్రామ సేవికులకు డి.ఏ. తగ్గింపు మరియు ప్రభుత్వం చేసిన వాగ్దానాలు అమలు చేయాలని విజ్ఞప్తి.

(పిటిషన్‌ను గౌరవ సభాపతికి సమర్పించారు.)

శ్రీ ఎం . మారెప్ప(ఆలూరు): అధ్యక్షా, కర్నూలు జిల్లా, దేవనకొండ మండలం, తెర్నెకల్ గ్రామంలోని ఎస్.సి. బాలికల వసతి గృహాన్ని కర్నూలు జిల్లా, తుగ్గలి మండలానికి మార్చుకుండా తెర్నెకల్‌లోనే వుంచాలి.

(పిటిషన్‌ను గౌరవ సభాపతికి సమర్పించారు.)

SRI B. SATYA RAO (Chodavaram): D.A. to the retired employees of the State Government from July 2001.

(పిటిషన్‌ను గౌరవ సభాపతికి సమర్పించారు.)

శ్రీ గద్దె బాబూరావు: విశాఖపట్నంలోని మైన్స్ మరియు జియాలజీలో పని చేసే జకరయ్య, డెప్యూటీ డైరెక్టర్ యొక్క అవినీతి గురించి.

(పిటిషన్‌ను గౌరవ సభాపతికి సమర్పించారు.)

Dr.G.CHINNA REDDY: 1) Shifting of B.Sc.(Horticulture) Degree Programme from Rajendranagar to Ashwarao Pet - Stopping of shift.
2) Solving of the Problems being faced by the Mudiraj community - Mahaboobnagar Dist. Mudiraj Sabha.

(పిటిషన్‌ను గౌరవ సభాపతికి సమర్పించారు.)

శ్రీ నోముల నరసింహయ్య: అధ్యక్షా, నాచారంలోని ఫుడ్స్ కంపెనీలో పని చేసున్న నాలుగు వందల మంది కార్మికులను తొలగించారు.

(పిటిషన్‌ను గౌరవ సభాపతికి సమర్పించారు.)

డా. ఎం . తిప్పేస్వామి పలమనేరు( పలమనేరు): 1) పలమనేరు నియోజకవర్గంలో ఎంపిపి ప్రెసిడెంట్ హెరాస్‌మెంట్ .

2) శ్రీకృష్ణ దేవరాయ విశ్వవిద్యాలంలోని బయోటెక్నాలజీ డిపార్టుమెంటులో రూల్ ఆఫ్ రిజర్వేషన్ పాటించకుండా నాన్ యూనివర్శిటీ లెక్చరర్స్ సర్వీసులను రెగ్యులరైజ్ చేసిన విషయానికి సంబంధించి .

(పిటిషన్‌ను గౌరవ సభాపతికి సమర్పించారు.)

MADAM SPEAKER: Now, Tea break for five minutes.

**(The House then adjourned at 12 .18 p.m. for tea break .)**

( టీ విరామం అనంతరం సభ తిరిగి మధ్యాహ్నం 12.25 గంటలకు ప్రారంభమైనది)
( శ్రీ యం . వి. కృష్ణారావు అధ్యక్ష స్థానంలో వున్నారు)

శ్రీ యన్. ఇంద్రసేనారెడ్డి: అధ్యక్షా, స్పెషల్ మెన్షన్‌కు అవకాశం యివ్వండి. నేను ఆనరబుల్ స్పీకర్ నుండి పర్మిషన్ తీసుకున్నాను.

CHAIRMAN : Hon'ble Speaker told me that she has not given permission for any Special Mention. Kindly allow the Minister to make the Statement.

SRI N. INDRASENA REDDY : Sir, just now I had taken permission.

CHAIRMAN : Inrasena Reddy Garu, just now I came to know that there is no permission given for making any Special Mention.

Let the Minister for Revenue make his Statement.

## రెవెన్యూ మంత్రి స్టేట్‌మెంట్

### భారత ఆహార సంస్థ గిడంగుల నుండి నమూనాల సేకరణ గురించి

SRI P. ASHOKA GAJAPATHI RAJU : Sir, from 15-7-2002 to 22-7-2-002, the officials of Vigilance and Enforcement Department, Hyderabad Rural, have visited the Food Corporation of India Complex, Cherlapally. They have also visited Nacharam along with staff on 18-7-2002. Samples of Rice from 153 loads in Cherlapally and 38 loads at Nacharam were taken and sent to the Chief Public

Analyst, Nacharam, for his opinion to confirm whether the detained Rice of 2,127 tonnes is freshly milled or was stored rice.

Based on the opinion of the Regional Vigilance Squad, Food Corporation of India, who had also conducted spot inspection of the loads along with the Vigilance and Enforcement Officials, 3 cases in Kushaiguda Police Station, vide Cr.Nos.322, 327 and 329/2002 relating to 61 millers whose stocks were checked at Cherlapally vide Cr.No.162/202 relating to 24 millers whose stocks were checked at Nacharam have been got registered. These cases were registered on 17-7-202, 20-7-2002 and 22-7-2002 at Kushaiguda Police Station and on 20-7-2002 at Nacharam Police Station.

Detailed enquiry is under progress for verifying the facts of procurement along with the payment of Minimum Support Price. For this purpose, 12 teams were constituted. These teams headed by Dy. Collectors are visiting farmers and Rice Mills to verify the rice registers, electricity bills registers, paddy purchase registers, rice delivery registers, rice sold registers and other connected records.

The teams are instructed to complete their work at the earliest. Further action will be based on the reports of the teams and the opinion of the Chief Public Analyst, Nacharam.

డా. వై.యస్. రాజశేఖర రెడ్డి: అధ్యక్షా, నాచారం లోను, చర్లపల్లిలోను వెలుగులోనికి వచ్చిన ఈ సంఘటన .... I am absolutely sure, it is only a tip of an iceberg. యఫ్‌సిఐ నుండి నేరుగా సివిల్ సప్లయ్స్ డిపార్ట్‌మెంట్‌కు, అక్కడి నుండి డీలర్ దగ్గరకు ''పనికి ఆహార పథకం'' బియ్యం వెడుతోంది. ఇదే బియ్యం తిరిగి పనికి ఆహార పథకం కొరకు కంట్రాక్టర్స్ దగ్గరకు పోతోంది. యాక్చువల్‌గా పని మిషన్స్‌తో చేస్తున్నారు. మిషన్స్ ద్వారా పని జరుగుతోంది. లేబర్‌కు యిస్తున్నామని లేబర్ పేరు చెప్పి, రకరకాల యిబ్బందుల్లో వున్న రైతు కూలీల పేరు చెప్పి రు. 5.65 కి బియ్యం డ్రా చేసి , అదే బియ్యాన్ని రు. 6.00 కి, రు. 7.00 కి మిల్లర్స్‌కు, కాంట్రాక్టర్స్‌కు అమ్ముతూ వున్నారు. మిల్లర్స్ లాభాలు వేసుకొని తిరిగి యఫ్‌సిఐకి తిరిగి యిస్తున్నారు.
మ.12.30

It is a regular cycle that is going on throughout the length and breadth of the State. నిజంగా ఈ రాష్ట్రానికి వచ్చిన ముప్పది ఒకటిన్నర లక్షల టన్నుల బియ్యం సక్రమంగా పనికి ఆహార పథకం కోసం వాడబడి వుంటే , రెండు కోట్ల మంది కార్మికులకు, రైతు కూలీలకు 365 రోజులు, రోజుకు అరకిలో చొప్పున తింటాడనుకున్నా సరిపోతుంది. అన్నిరోజులు సరిపడేంత బియ్యం యిది. దయచేసి ఆలోచన చేయండని కోరుతున్నాను. ముప్పది ఒకటిన్నర లక్షల టన్నులు అంటే రెండు కోట్ల మందికి రోజుకు అరకిలో చొప్పున 365 రోజులు సరిపోయే బియ్యం . కానీ ఆ రకంగా జరగడం లేదు కాబట్టి, మిషన్స్ పని చేస్తున్నాయి కాబట్టి, బియ్యం రిసైకిల్ అవుతున్నది కాబట్టి చెబుతున్నాను. ఇందులో'' పుణ్యం లేదు, పురుషార్థం లేదు''. కేంద్ర ప్రభుత్వం ఉచితంగా యిస్తున్న బియ్యం ఇంత పెద్ద ఎత్తున దుర్వినియోగం అవుతూ వున్న విషయం కళ్లకు కట్టినట్లు కనబడుతూ వుంటే చూస్తూ వూరుకోవడం ఏమాత్రం న్యాయం కాదు. కరీంనగర్ జిల్లాలో, ప్రకాశం జిల్లాలో, ప్రతి జిల్లాలో యిదే పరిస్థితి వుంది అధ్యక్షా. అధ్యక్షా, ప్రకాశం జిల్లాలో ప్రొక్యూర్‌మెంట్ కూడా ప్రారంభం కాలేదు. ప్రకాశం జిల్లా లోని పనికి ఆహార పథకం బియ్యం విజయవాడలో, తాడేపల్లిగూడెంలో అమ్మిన విషయం చూశాము. కరీంనగర్ నుండి, జగిత్యాల నుండి కూడా సమాచారం వస్తోంది. స్టేట్ వేర్‌హౌసింగ్ కార్పొరేషన్ గోడౌన్స్ నుండి లారీలు కూడా బయటకు పోయి లోపలికి రాలేదు. సివిల్ సప్లయ్స్ కార్పొరేషన్ ద్వారా , ఫెయిర్ ప్రైస్ షాప్స్ ద్వారా , కాంట్రాక్టర్స్ దగ్గరకు రావడం, మిల్లర్స్ ద్వారా గోడౌన్స్‌కు వచ్చే పరిస్థితి కాదు. రెండు వేల లారీలకు సంబంధించిన పేపర్స్ మాత్రం మార్చారు. ప్రతి రోజు పుంఖానుపుంఖాలుగా వార్తలు వస్తున్నాయి అధ్యక్షా. ఈ విషయానికి సంబంధించి పూర్తిగా కూపీ లాగడం కోసం ప్రభుత్వానికి చిత్తశుద్ధి వుంటే చాలా సులభంగా చేయవచ్చు అధ్యక్షా. ఎలా అంటే ప్రతి రైస్ మిల్లర్ – ఫర్ ఆర్గ్యుమెంట్ సేక్ – వెయ్యి టన్స్ బియ్యం మిల్లింగ్ చేశాడనుకోండి. వెయ్యి టన్నుల మిల్లింగ్‌కు సంబంధించి

ఏమేరకు కరెంట్ ఖర్చయిందనే విషయం కూపీ లాగుతే, కరెంట్ కేవలం 100 టన్నులు మిల్లింగ్ చేసిన మేరకే ఖర్చయితే, మిగతా 900 టన్స్ బియ్యం యఫ్‌సిఐకో, బయట మరొకరికో అమ్మాడనే విషయం తేలుతుంది. ఆ 900 టన్నుల బియ్యం నూటికి నూరుపాళ్లు పనికి ఆహార పథకం బియ్యం అనే విషయం అర్థం అవుతుంది. ఈ బియ్యం మిల్లింగ్ చేసినప్పుడు వచ్చే తౌడును రైస్ బ్రాన్ ఆయిల్ ఫ్యాక్టరీలకు ప్రధానంగా అమ్ముతారు. ఈ బ్రాన్ ఏమేరకు ఎవరికి అమ్మారనేది కూడా తేలుతే వెంటనే తెలుస్తుంది. మహబూబ్‌నగర్ జిల్లా జాయింట్ కలెక్టర్ రైస్ మిల్స్ యిన్‌స్పెక్ట్ చేసి, రైస్ ప్రొక్యూర్‌మెంట్ గురించి మిల్లర్లను అడుగుతే, రైస్ మిల్లర్స్ " అయ్యా మమ్మల్ని యిన్‌స్పెక్ట్ చేయవద్దు. కావలసిన విధంగా ప్రొక్యూర్ చేస్తాము" అని చెప్పి ప్రొక్యూర్‌మెంట్ మొదలుపెట్టారు. మొదట ప్రొక్యూర్‌మెంట్ ఆపివేశారు. వారికి యిచ్చే ప్రొక్యూర్‌మెంట్ కోటా ఫుడ్ ఫర్ వర్క్ బియ్యంతోనే అయిపోయింది. అందువల్ల ప్రొక్యూర్‌మెంట్ ఆపారు. జాయింట్ కలెక్టర్ ఒత్తిడి తెస్తే ప్రొక్యూర్‌మెంట్ మొదలుపెట్టిన పరిస్థితి మహబూబ్‌నగర్ జిల్లా శాసనసభ్యులకు తెలుసు. ప్రభుత్వానికి పారదర్శకత వుంటే మాకు అభ్యంతరం లేదు. చాలా పెద్ద ఎత్తున మిస్‌యూజ్ జరిగిందంటే, కేంద్రం నుండి వచ్చే సహాయం ఆగుతుందని ప్రభుత్వానికి, మాకు భయం వుంది. నేను కాదనడం లేదు. ఈవిధంగా జరగకూడదు. వచ్చే బియ్యం ద్వారా గ్రామాలలో పర్మనెంట్ అస్సెట్స్ క్రియేట్ కావాలి. ప్రజలకు, రాష్ట్రానికి మేలు జరగాలి. అందులో అనుమానం లేదు. ఈ రకంగా జరుగుతున్న పరిస్థితిని ఇక ముందు కూడా కొనసాగిస్తే రైతాంగం విలవిల్లాడే పరిస్థితి వస్తుంది. రైతులు పండించే పంటను ప్రొక్యూర్ చేసే పరిస్థితి లేకుండా పోతున్నది. ఎట్టి పరిస్థితుల్లో కూడా రైతు పండించిన పంటను మిల్స్ ప్రొక్యూర్ చేయాలి. దీనికి సంబంధించి యిన్వెస్టిగేషన్ చేయించవలసిన అవసరం వుంది. అధికారం ప్రభుత్వం చేతుల్లో వుంది. ఇప్పటి నుండి 48 గంటల్లో ఈ రాష్ట్రంలోని ప్రతి రైస్ మిల్‌ను యిన్‌స్పెక్ట్ చేయించండి. ఈ రైస్ మిల్స్ వారు ఏమేరకు వ్యాపారం చేశారనేది, యఫ్‌సిఐకి ఎంత యిచ్చారనేది, బయట ఎంత బియ్యం అమ్మారనేది, ఎంత బియ్యం మిల్ చేసి వెనక్కు యిచ్చారనేది ఆరా తీయండి. ఎంత కరెంట్ ఖర్చయిందనేది చూడండి. తౌడు ఏమేరకు వచ్చింది? బియ్యాన్ని మిల్ చేసినప్పుడు వచ్చిన తౌడు అమ్మినట్లయితే ,బియ్యానికి సరిపడే రేషియోలో వుందా, లేదా అనేది చూడండి. తౌడు తక్కువ, బియ్యం ఎక్కువ వుందా అన్న విషయం కూపీ తీయండి. ఈ విషయాలను రాబట్టడానికి 48 గంటల సమయం చాలు. చిత్తశుద్ధి వుంటే వెంటనే ఈ కార్యక్రమం చేయండి. ఛీఫ్ సెక్రటరీ లెవెల్ ఆఫీసర్‌నో, ఆ లెవెల్‌కు తక్కువ లెవెల్ ఆఫీసర్‌నో ఎంక్వయిరీ కొరకు వేయండి. 48 గంటల్లో టోటల్ రిపోర్ట్ తీసుకురాండి. మేము హౌస్ కమిటీ అడగడం లేదు. మరొకటి, మరొకటి అడగడం లేదు. మీ అంతట మీరుగా మీ ప్రభుత్వానికి సంబంధించిన ఒక సీనియర్ ఆఫీసర్ పర్యవేక్షణలో యిన్వెస్టిగేషన్ చేయించండి. 48 గంటల్లో ఈ కార్యక్రమం పూర్తి చేసి, ఏమేరకు ఈ రైస్ దుర్వినియోగం అయిందో తేల్చి చెప్పగలిగిన అవకాశం మీకు వుంది. పారదర్శకత, పారదర్శకత అని మీరు అంటున్నారు. రాష్ట్రానికి సంబంధించిన పేద ప్రజానీకం మేలు కోరి, పారదర్శకతతో ఖచ్చితంగా ఈ కార్యక్రమం చేయవలసిందిగా కోరుతున్నాను. మీరు ఈ డిటెయిల్స్ యిస్తూ ఆల్ పార్టీ మీటింగ్ పెట్టండి. ఏమేరకు ఈ బియ్యం మిస్‌అప్రాప్రియేట్ అయినాయో చెప్పవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ నోముల నర్సింహయ్య: అధ్యక్షా, ఈ బియ్యానికి సంబంధించినంతవరకు పూర్తి విషయాలు బయటకు రావాలంటే రాజశేఖరరెడ్డిగారు చెప్పిన మేరకు మిల్ కంజూమ్ చేసిన ఎలక్ట్రిసిటీ, వారు వివిధ పద్ధతుల ద్వారా అమ్మిన మెటీరియల్ చూసినట్లయితే పూర్తి విషయాలు బయటకు వస్తాయి. యఫ్‌సిఐలోనే వుంచి, యఫ్‌సిఐ నుండి రిలీజ్ అయినట్లు, సివిల్ సప్లయ్స్ డిపార్ట్‌మెంట్‌కు వచ్చినట్లు, అక్కడ నుండి కంట్రాక్టర్లకో, మధ్య దళారీలకో వచ్చినట్లు, ఈవిధంగా ఈ ముగ్గురు కుమ్మక్కయి చేసిందే తప్ప వారికి తెలియకుండా జరిగింది మాత్రం కాదు. వీరికి తెలిసే జరుగుతున్నది. ఇంత పెద్ద ఎత్తున వచ్చిన బియ్యం ప్రజలకు అంది వుంటే వారు తినడానికి కొంతవరకు చౌకగా బియ్యం దొరికి వుండేది. కానీ బయట పేద వారికి రు.9కి బియ్యం దొరుకుతున్నాయి. ఈ బియ్యం బయట సర్క్యులేట్ అవుతే బాగుండేది. బయట సర్క్యులేట్ అవుతే ప్రజలు తింటారు. కాగితాల మీద మాత్రమే సర్క్యులేట్ అవుతూ ఆ బియ్యం సైక్లింగ్ అవుతున్నాయి. ఈ సైక్లింగ్ వల్ల కొందరు పెద్దలకు మాత్రమే లాభం చేకూరుతోంది. ఇందులో ఎవరూ భేషజాలకు పోవలసిన అవసరం లేదు. ఈ బియ్యం బయటకు వస్తే ప్రజలకు, లోపల

లోపల ఈ విధంగా జరుగుతే మిల్లర్లకు, కంట్రాక్టర్లకు లాభం చేకూరుతుంది. ఈ విషయంలో విచారణ జరిపించవలసిందిగా తమ ద్వారా కోరుతున్నాను.

శ్రీ పి. అశోక గజపతిరాజు: అధ్యక్షా, I think about three days back we had a fullfledge discussion on the implementation of Food for Work Programme. ఇక్కడ గమనించవలసిన విషయం ఒకటి వుంది. ఈనాడు ఎడ్జర్న్‌మెంట్ నోటీస్‌ను డిజ్‌విలౌ చేసిన తరువాత స్టేట్‌మెంట్ యివ్వడం జరిగింది. కొందరు గౌరవసభ్యులు దీని గురించి పట్టుపడితే from the Government side we came forward to give this statement. అధ్యక్షా, పత్రికల్లో వచ్చింది కాని, గౌరవ శాసనసభ్యులు మన దృష్టికి తీసుకువచ్చింది కాని ఒక్క కేసు కూడా it is not as if the Government do not know about this issue.

మ. 12.40

మొన్న విజిలెన్సు లో ఎన్ని కెసులు న్నాయి, ఇవన్ని డీటేల్సు కూడా ఇచ్చాము . I have clearly mentioned the dates and also the crime numbers that have been registered etc., in my statement. అధ్యక్షా, 31 .5 లక్షల మెట్రిక్ టన్నులు రైసు మన రాష్ట్రానికి రావడం అనేది అన్ ప్రిసిడెంటెడ్ . కేంద్రప్రభుత్వం విస్తృతంగా పని కల్పించడానికి విశాల హృదయంతో మాకు ఇవ్వడం, సద్వినియోగం చేయడం జరిగింది . 5 లక్షల 79 వేల పనులు శాంక్షన్ కావడం, కంప్లీట్ అయినవి సుమారు 4 లక్షలు వర్క్స్ వున్నాయి . If good work is done then the Government of the day gets name and other States are also looking at Andhra Pradesh. ఇది ప్రతిచోట జరుగుతున్న విషయం .

(ఇంటరప్షన్)

శ్రీ డి . నాగేందర్(ఆసిఫ్‌నగర్):- అధ్యక్షా, ... let the Minister tell the House as to what Union Agriculture Minister has stated yesterday.

శ్రీ పి . అశోకగజపతి రాజు:- మీకు ఓపిక వుంటె వింటారు . ఓపిక లేదు కాబట్టి రన్నింగు కామెంటరీ చేస్తుంటారు .. any way that is coming up for discussion tomorrow. We are for this programme. నాకు కూడా భయంగావుంది అధ్యక్షా, ఇక్కడ ఐక విచిత్రమైన డైరెక్షన్ తీసుకుంటునానరు . వి ఆర్ ఫర్ దిస్ ప్రోగ్రామ్ అని చెప్పుతూ , ఈ ప్రోగ్రామ్‌ను ఎంత చీల్చి చెండాడాలో అంత చీల్చి చెండాడుతున్నారు . అంతకన్నా ఏమి లేదు . They are politically afraid that since the Government is getting good name, since the Government is acting so much, since the Government is setting inspected the works with independent authorities, getting reports and on which the Government is also initiating action. పొలిటికలైజేషన్ చేయాలనే ఉద్దేశ్యంతో వున్నారు . నాకు అర్థం కావడం లేదు . If they have any information about the fresh cases, let them pass on the information and this Government will take action on those who are responsible and they will never be left off the hook. Please do not jeopardise the prospects of the State.

డా . వై.ఎస్ . రాజశేఖరరెడ్డి :- అధ్యక్షా, మేము అయితే హౌసు కమిటి ని అడగడం లేదు . జుడిషియల్ ఎంక్వయిరి అడుగలేదు . మరొకటి అడుగలేదు . కేవలం చీఫ్ సెక్రటరి అధ్వర్యంలో చీఫ్ సెక్రటరి హోదాగల ఉద్యోగి అధ్వర్యంలో 48 గంటల్లో రాష్ట్రానికి సంబంధించిన రైసు మిల్లర్లు అందరిని ఈ విధమైన పారామీటర్సు ప్రకారం చెక్ చేయించి , ఏర్పాటు చేయాలని అంటె, ప్రభుత్వం ముందుకు రాలేదు . ఈ ఒక్క కార్యక్రమం చేయించండి? మేము కూడా వుంటాము . ఇన్‌స్పెక్షన్ చేయించండి? వారు మిల్లింగ్ చేసిన కరెంటుకు పొంతన వుందా లేదా చూడండి? వారు అమ్మిన

రైసుకు, తౌడుకు పొంతన వుందా లేదాఅనే విషయాన్ని చూడండి? రాష్ట్రానికి సంబంధించిన రైసు మిల్లర్లు చేసే కార్యక్రమం 48 గంటలో ఎంక్వయిరి చేయాలని అడిగాను . చీఫ్ సెక్రటరిగారినిగాని, ఎవరిని అయినాబాధ్యతగా పెట్టండి? తప్పు లేదు .. నీరు గార్చె కార్యక్రమం కాదు . All that we want is that this programme should go on well. ఈ కార్యక్రమం చేయాలి ఏమి అభ్యంతరం?

SRI P. ASHOK GAJAPATHI RAJU: I would like to draw the attention of the Leader of the Opposition to the third paragraph mentioned in the statement. " For this purpose twelve teams were constituted. The teams headed by the Deputy Collectors are visiting farmers ఎం.ఎస్.పి వారికి వచ్చిందా లేదాయని తెలుసుకోవడానికి , rice millers to vify their rice registers, electricity bills registers, paddy purchase registers, rice delivery registers, rice sold registers and other connected records ". In the instant case, they have brought to our notice and this Government has initiated action on it.

డా . వై.ఎస్ . రాజశేఖరరెడ్డిః – ఇది చూశానండి – I read this report of yours. It is not that I am not aware about it. ఇందులో ఎక్కడ అయినా జిల్లాకు సంబంధించి అన్ని మిల్లులు అని లేదు . అన్ని జిల్లాలకు సంబంధించిన అన్ని మిల్లులకు కొఆర్డినేషన్ ఓవర్ ఆల్ ఎంక్వయిరి చేయడానికి సి .ఎస్ . లెవెల్ ఆఫీసరును పంపించవలసిన అవసరం వుంది . ఆ అధికారిని పూర్తిగా కొఆర్డినేట్ చేయాలని చెప్పండి?

శ్రీ డి . శ్రీనివాస్ – సార్, మంత్రిగారు మాట్లాడుతూ, కాంగ్రెసువారు కన్ఫర్మ్డ్ స్టాండు తీసుకున్నారు –ప్రొగ్రామ్‌ను అప్రిషియేట్ చేస్తున్నారు కాని, మళ్లి చీల్చి చెండాడుతున్నారని అంటున్నారు . మ లీడరుగారుకోరింది ఏమిటి అంటె – పైల్ కాంప్లిమెంటింగు ది గవర్నమెంటు – మంచి పని చేశారు . దీని వల్ల రైతుల కడుపులు కొట్టకుండా చూడాలి . వారి ఇంటరెస్టుకు బిన్నంగా నష్టం కలుగకుండా చూడాలి . దానపై మీకు ఇష్టం వున్న అధికారులతో ఎంక్వయిరి చెయించండి? ఇవన్ని మేనేజబుల్ రిజిష్టర్లు మాత్రమే. వాటిని ఏ రకంగా అంటె, ఆరకంగా మార్చివేయగల శక్తిసామర్థ్యాలు కలిగిన వారు ఆ రైసుమిల్లరు. మనకు తెలుసు . సివిల్‌సప్లయి మినిష్టరుకుబాగా తెలుసు . In the larger interest of the State and the farming community, kindly make a thorough enquiry into it. తప్పు ఏమి లేదు కదా .

శ్రీ పి . అశోకగజపతిరాజు – అధ్యక్షా, on the one side we are depending on the vigilance and enforcement and on the other side an independent institution is looking into this programme.

SRI D. NAGENDER: Kindly tell the name of the institution.

SRI P. ASHOK GAJAPATHI RAJU: We have named it three days back and for the benefit of Mr.Nagender I want to tell it once again that Engineering Staff College of India is looking into it.

శ్రీ డి . నాగేందర్ – నా పేరు మెన్షన్ చేశారు . ––

ఛైర్మన్– నొ ... కూర్చోండి – ఏమిటండి?

SRI D. NAGENDER: He has named me. You are not supposed to talk like that Raju Garu.

CHAIRMAN: You have put a very straight question and he has answered it.

SRI P. ASHOK GAJAPATHI RAJU: I have been dictated by the legislators who are capable like Nagender Garu. I am thankful and grateful for their dictation. How it will reflect democratically is a different matter.

It is the responsibility of the Government to see that the scheme runs properly and honestly. We have good and bad people in our society. We have to encourage good people and we have to totally discourage those who inclined to go towards bad side. That is exactly what the Government is doing. No stone will be left unturned for achieving this goal. We are getting information and press reports are also kept in mind while initiating action. If we look at percentage of figures, the vigilence has done reasonably well. In fact, they have done much, much better than any other Government wing. Some machinery is working and the Government is a continuous process. To my mind, this good work will continue and all the culprits will be brought to book. Please cooperate with the Government and give us information wherever you have.
మ. 12.50

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డిః ఇది మంత్రిగారు అనుకున్నంత స్మాల్ ప్రపోరషన్‌లో లేదు. చిన్న ఎగ్జాంపుల్ చెబుతాను. రంగారెడ్డి జిల్లాకు సంబంధించి రెండు మిల్లుల పేర్లు చెప్పగలను కానీ పేర్లు ఎందుకు కానీ నూటికి నూరు శాతం నాకు తెలిసి అనవసరం అని చెప్పడం లేదు. ఆ రెండు మిల్లుల ఎలక్ట్రిసిటీ సర్వీస్ నెంబర్లు చెబుతాను. ఒక దాని నెంబరు 60997, మరొక దాని నెంబరు 62311. రెండు మీటర్లకు సంబంధించి 2001లో ఎంత కరెంట్ వాడడం జరిగింది, 2002లో ఎంత కరెంట్ ఖర్చయింది అనే విషయం చెబుతాను. ఇది నూటికి నూరు శాతం ప్రూఫ్ అనడం లేదు. ఎందుకంటే, ఒక వేళ వారు బిజినెస్ తక్కువ చేసి ఉండవచ్చును. కానీ నాకు తెలిసి అదే బిజినెస్ జరిగింది. కరెంటు మాత్రం తక్కువ ఖర్చయింది. సర్వీస్ నెం. 60997కి సంబంధించి 2001 మార్చిలో 11,930 యూనిట్స్ అయింది. ఈ సంవత్సరం 2002 మార్చిలో 5541 యూనిట్స్ ఖర్చయింది. అంటే 50 శాతం కంటే తక్కువ. ఏప్రిల్ 2001లో 9405 యూనిట్స్ అయితే, 2002 ఏప్రిల్‌లో 2267 యూనిట్స్ మాత్రమే ఖర్చయింది. సర్వీస్ నెంబరు 62311కు సంబంధించి 2001 మార్చిలో 23641 యూనిట్స్ ఖర్చయితే, 2002 మార్చిలో 12,983 యూనిట్స్ ఖర్చయినాయి. అంటే 50 శాతం తగ్గింది. ఏప్రిల్ 2001లో 21,534 యూనిట్స్ ఖర్చయితే, 2002 ఏప్రిల్‌లో 8,760 యూనిట్స్ ఖర్చయినాయి. అంటే 40 శాతం ఉండవచ్చు. 2001 మే నెలలో 13,599 యూనిట్స్ ఖర్చయితే, 2002 మే నెలలో 6488 యూనిట్స్ ఖర్చయినాయి. ఈ ఫిగర్స్ ఎలక్ట్రిసిటీ డిపార్ట్‌మెంట్ నుండి వచ్చినవి. పేర్లు చెప్పడం లేదు. ఒక వేళ నిజంగానే తక్కువ వ్యాపారం చేశారేమోనని చెప్పడం లేదు. బయట జరుగుతున్న విషయాలు చూస్తే, ఇది అదేననిపిస్తోంది. ఫుడ్ ఫర్ వర్క్ బియ్యం అనిపిస్తోంది. ప్రైమాఫేసీ ఉంది. రాష్ట్రానికి సంబంధించిన అన్ని మిల్లులను, అన్ని జిల్లాలలోను చెక్ చేయించాలి. చేసిన వ్యాపారం, వాడిన కరెంటు, అమ్మిన తౌడు చెక్ చేయాలి. ఏదో స్టాఫ్ ట్రెయినింగ్ కాలేజ్ అంటున్నారు. చేయించండి. కానీ కోఆర్డినేట్ చెయ్యడానికి చీఫ్ సెక్రెటరీ స్థాయి అధికారితో చెక్ చేయించండి. అంతకంటే అడగడం లేదు. అదొకటి చెయ్యండి.

SRI P. ASHOKGAJAPATHI RAJU: I rwquest the Leader of Opposition to give this information. We will specifically get it looked into.

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డిః ఇంత అన్యాయం ఏమిటి? What does he mean by 'specifically get it looked into'. అంటే ఇన్ఫర్మేషన్ ఊరికే కావాలని చెప్పము. కొంతయినా అర్థం చేసుకోకపోతే ఎట్లా? మేము ఇచ్చిన సమాచారం ఇంకా చూసేదేమిటి? మొత్తం రాష్ట్రంలోఇదే పరిస్థితి ఉంది. రాష్ట్రానికి సంబంధించినవ అన్ని మిల్లులలో, అన్ని జిల్లాలలోచెక్ చెయ్యండి అంటే దానికి ముందుకు రాకపోవడం చాలా అన్యాయం. దయచేసి చెయ్యండి. 48 గంటలలో చెక్ చెయ్యవచ్చు. చీఫ్ సెక్రెటరీ స్థాయి అధికారిని వెయ్యండి.

శ్రీ టి. దేవేందర్‌గౌడ్ః ఉదయం అడ్జర్న్‌మెంట్ మోషన్ ఇచ్చారు. ఫుడ్ ఫర్ వర్క్ గురించి హోల్ డే డిస్కస్ చేశాము. స్పీకర్‌గారిని ఒకటే అడిగాము. దీనికే కన్ఫైన్ అయితే తప్పకుండా స్టేట్‌మెంట్ ఇస్తామని చెప్పాము. స్టేట్‌మెంట్ ఇచ్చాము. వెంటనే

12 టీమ్స్‌ను వెయ్యాలని నిన్ననే చెప్పాము. అన్ని డిపార్ట్‌మెంట్స్‌క ు వారు చెప్పిన దాని కంటే ముందే నిన్ననే చెప్పాము. పూర్తిగా చూసి, వెరిఫై చేసి, కంప్లీట్‌గా చెయ్యాలని చెప్పాము. విజిలెన్స్ కూడా చెయ్యడం జరుగుతోంది.టోటల్ ఎంటైర్ స్టేట్ 9 నెలల నుంచీ 1 సంవత్సరం నుంచీ జరుగుతున్న కార్యక్రమం అన్ని రైస్ మిల్లులకు సంబంధించి చెక్ చెయ్యమంటే ఎట్లా? ఈ రకంగా చెయ్యమని అనడం భావ్యం కాదు. ఏ ఇన్సిడెంట్ అయినా జరిగితే, దానిపై విజిలెన్స్ కానీ మిగతా శాఖలు కానీ ఎక్కడా కూడా వెనక్కి పోకుండా చర్యలు తీసుకుంటాము. ఆ విధంగా వెరిఫికేషన్స్ జరుగుతున్నాయి. ప్రతి దానిలో వెరిఫికేషన్ జరుగుతుంది. స్టేట్ అంతా వెరిఫై చెయ్యాలని అనడం సరైనది కాదు. ఈ డిబేట్ దానికే కన్‌ఫైన్ కావాలి. ఏ జిల్లాలో ఎక్కడయినా సరే ఇన్ఫర్మేషన్ వస్తే ఎంక్వయిరీ చెయ్యడం జరుగుతుంది. యాక్షన్ తీసుకోవడం జరుగుతుంది. మొదటి నుంచీ కూడా చాలా మంది అధికారులు, అనధికారుల మీద చర్య తీసుకోవడం జరుగుతూనే ఉంది. ఇన్ఫర్మేషన్ రాగానే ఆ విధంగా చేస్తున్నాము. ఇందులో కూడా అనుమానం రాగానే 12 టీమ్స్ పెట్టి వారికి గైడ్‌లైన్స్ ఇచ్చి, సమాచారం లాగడం జరుగుతోంది. అంతే కానీ దీనిని విస్తరించడం వద్దు. ఇప్పుడు కావాలని పొలిటికలైజ్ చెయ్యడం ధర్మం కాదు.

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డి: ఈ విషయంలో ప్రభుత్వం నూటికి నూరు పాళ్లూ వెనక్కి పోతోందనేది అర్థం అవుతోంది. అందులో అనుమానం లేదు. 48 గంటలు కాదు 24 గంటలలోనే సమాచారం తెప్పించవచ్చు. ప్రతి జిల్లాలో కలెక్టర్స్ ఉన్నారు, జిల్లా యంత్రాంగం ఉంది. 24 గంటలు చాలు. రైస్ మిల్స్ ఏ జిల్లాలోనయినా రెండు, మూడు చోట్ల లొకేట్ అయి ఉంటాయి. మొత్తం రాష్ట్రంలో ఎంక్వయిరీ చెయ్యడానికి అవకాశం ఉండగా మంత్రిగారు ' నో ' అంటూ, వెరిఫై చేయించడానికి ముందుకు రావడం లేదు అంటే దీనిలో వెస్టెడ్ ఇంట్రస్ట్ ఉందనేది నూటికి నూరు శాతం రుజువవుతోంది. అనుమానం లేదు. తేటతెల్లంగా అర్థం అవుతోంది. చక్కగా తెలుస్తోంది. పారదర్శకతతో చెయ్యడానికి ప్రభుత్వానికి అవకాశం ఉన్నా చెయ్యడం లేదంటే దొంగలను షీల్డ్ చేస్తున్నారనేది నూటికి నూరు శాతం అర్థం అవుతోంది. రాష్ట్ర ప్రభుత్వం ఈ విషయంలో వ్యవహరిస్తున్న తీరు చాలా దారుణం, దుర్మార్గం. కేవలం దొంగలను వెనకేసుకుని వచ్చే పరిస్థితికి పూర్తిగా నిరసన వ్యక్తం చేస్తూ మా కాంగ్రెస్ పార్టీ సభ్యులం వాకౌట్ చేస్తున్నాము.

(కాంగ్రెస్ పార్టీ సభ్యులు సభ నుండి వాకౌట్ చేయడం జరిగింది.)

శ్రీ పి. అశోక్ గజపతి రాజు: ఇది చాలా బాధాకరమైన విషయం. ఇంత యాక్షన్ ఏ ప్రభుత్వం కూడా తీసుకోవడం లేదు. అసలు ఈ కేసులు ఎవరు పట్టించుకున్నారు? This Government has acted. It is the responsiblity of the Government to act and this Government will definitely act whether or not information is given. నేను ఆనెస్ట్, మిగతా వారంతా దొంగలు అనే విధంగా మాట్లాడడం మంచిది కాదు. That speaks volumes. It speaks volumes of the attitude. We have to act against those who are breaking the law. We have to make a distinction between law abiding and law breaking. That is what the Government is precisely doing. All the Millers in the State are not dis-honest. All business-men are not dis-honest. All Congress Leaders are not dis-honest. We have to make a distinction between honest and dis-honest. That is precisely the Government is doing. We will take action on all the dis-honest. But we will not see that the honest person is harassed.

మ.1.00

శ్రీ నోముల నర్సింహయ్య :– అధ్యక్షా, ఈ సభలో ఉన్నటువంటి మంత్రిగారు ఒక్కరే తప్పు చేశారనడం లేదు. బియ్యం రీసైక్లింగ్ గురించి పేపర్లో వచ్చింది. దాని వల్ల ప్రజలకు నష్టం వస్తున్నది. మనం ఇచ్చే రైస్ పేదలకు కాకుండా సైక్లింగ్ పద్ధతిలో తిరిగి ఎఫ్.సి.ఐ.గోడన్లకు తరలిపోతున్నది దానిని రెక్టిఫై చేసుకోమని చెప్పవలసిన బాధ్యత అపోజిషన్ పార్టీల మీద ఉంటుంది. కాబట్టి రెక్టిఫై చేసుకోవలసిన బాధ్యత ఇప్పుడు ప్రభుత్వం మీద ఉంది. దీంట్లో భేషజాలకు పోవలసింది ఏముంది? అవినీతి

జరిగినట్లుగా మీ దృష్టికి తీసుకొని వచ్చాం . దానిని రిక్టిఫై చేసుకోండి. ఆ విధంగా చేయడానికి ప్రభుత్వం ముందుకు రానందుకు మా పార్టీ తరఫున నిరశన తెలియచేస్తూ కూర్చొంటున్నాను.

## సభా సమక్షంలో ఉంచిన పత్రములు

CHAIRMAN: All the papers are deemed to have been laid on the Table of the House.

1. A copy of 39th Annual Report and Accounts of the Andhra Pradesh Mineral Develoipment Corporation Limited for the year ended 31st March, 2000 in compliance with Section 619(3) of the Companies Act, 1956.

2. A copy of the Notification issued in G.O.Ms.No.186 Industries & Commerce (MI), dt. 30-04-2002 as required under Section 28(3) of the Mines & Minerals (Development and Regulation) Act, 1957.

## 304వ నియమము క్రింద ప్రస్తావించబడిన అంశము

## వైట్ కాలర్ నేరస్థుల నుండి అమాయక ప్రజలను రక్షించుట గురించి

.....

శ్రీ ఎన్. కిరణ్‌కుమార్ రెడ్డి(వాయల్పాడు) :- అధ్యక్షా, రాష్ట్రంలో అమాయక ప్రజల్ని మోసం చేసేదాంట్లో చిట్ ఫండ్స్, ఫైనాన్షియల్ కార్పొరేషన్స్, మనీ సర్క్యులేషన్‌లు అగ్రగామిగా ఉంటున్నాయి. వీటిని అరికట్టేందుకు ఎన్ని చట్టాలున్నా, వాటిని అమలు చేసే విధానంలో చాల లోపాలు కనపడుతున్నాయి. వేరే రాష్ట్రాలకు చెందిన లాటరీలు కాని, సింగిల్ లాటరీలకు సంబంధించి మన రాష్ట్రంలో బ్యాన్ విధించినప్పటికీ ప్రతి రోజూ వాటి రిజల్ట్సు పేపర్లో వస్తూనే ఉన్నాయి. చిట్ ఫండ్స్ , ఫైనాన్షియల్ కార్పొరేషన్లు ప్రజలను విపరీతమైన మోసాలకు గురి చేస్తున్నప్పటికీ, వాటిని మనం ఆపలేని పరిస్థితిలో ఉన్నాం . ఈ మధ్యనే మనం చూశాం, కృషి బ్యాంకు, చార్మినార్ బ్యాంక్ మోసాలు. ఇటువంటి బ్యాంకులపైన రాష్ట్ర ప్రభుత్వం సక్రమమైన చర్యలు తీసుకోకపోవడం వల్ల ప్రజలు చాల ఇబ్బందులు పాలవుతున్నారు. ప్రజలకు చాల అవస్థలు కల్గుతున్నాయి.

ముఖ్యంగా ఇటీవల సదరన్ గ్రూప్ ఆఫ్ కంపెనీస్ వారు సదరన్ వండర్ వరల్డ్ రిసార్ట్స్ అనే సిస్టర్ కన్సర్న్ సంస్థ పెట్టారు. అందులో మెంబర్‌షిప్ అయ్యేందుకు ప్రతి ఒక్కరు రూ. 25,000 లు లంప్సంగా గాని, లేదా రూ. 2500 ఒకసారి కట్టిన తరువాత, రూ. 500 లు చొప్పున 45 మాసాలు కట్టాలి. దీనికి ఒక ఫ్రీ కండిషన్ కూడ పెట్టారు. ఇందులో ఒకరు ఇద్దరు మెంబర్లను చేర్పించినట్లయితే వారికి గిఫ్ట్స్, కాంప్లిమెంట్స్ ఇస్తామని కూడ ప్రకటించారు. 32 మంది మెంబర్లను చేర్పించితే ఒక సెల్ ఫోన్, 128 మెంబర్లను చేర్పిస్తే ఒక హీరోహోండా, 1000 మెంబర్లను చేర్పించితే ఒక ఇండికా కారు, లాన్సర్ ఇట్లా గిఫ్ట్స్ ఇస్తామని ఈ మనీ సర్క్యులేషన్ స్కీమ్‌లో ప్రకటించారు. రాష్ట్ర బాండ్లకు అయినా ఇంత త్వరగా డబ్బు వస్తుందో లేదో తెలియదు కాని ఈ స్కీమ్‌కు మాత్రం కేవలం 10, 15 రోజుల్లోనే 41 వేల మంది చేరి, 11 కోట్ల రూ.లు కలెక్టు చేయడం జరిగింది. ఇంతేకాకుండా సదరన్ ఉద్యాన్ లిమిటెడ్‌ను 2001, ఆగస్టులో ప్రారంభించి, ఇప్పటికే 100 కోట్ల రూ.లను ప్రజల నుండి కలెక్టు చేసి, మోసం చేసింది. అది ఏ విధంగా జరుగుతున్నది ఆలోచన చేసుకోవాలి. అధ్యక్షా, వాళ్లు ఒక బ్రోచర్ ప్రింట్ చేశారు. అది ఎలా ఉందంటే తెలుగుదేశం పార్టీకి సంబంధించి **Who is Who** అనే విధంగా ముఖ్యమంత్రితో సహా అశోక్‌గజపతిరాజు, యనమల రామకృష్ణుడు వంటి 20 మంది మినిస్టర్స్ దాకా ఆ సంస్థకు అభినందనలు తెలుపుతూ సందేశాలిచ్చారు. ఈ సంస్థను

అప్పటి రెవెన్యూ మినిస్టర్, ఇప్పటి హోమ్ మినిస్టర్ అయిన దేవేందర్‌గౌడ్‌గారు ఇనాగరేట్ చేస్తున్నట్లుగా ఉన్న ఫోటోను కూడ ఆ బ్రోచర్‌లో ప్రింట్ చేశారు. ఈ విధంగా హోమ్ మినిస్టర్ ఇనాగరేట్ చేయడంతోబాటు, మిగతా మంత్రులు కూడ తమ సందేశాలు ఇవ్వడంతో ప్రజల్లో ఈ సంస్థ మీద నమ్మకం కల్గింది. తాము ఇందులో డబ్బును ఇన్‌వెస్ట్ చేస్తే ధోకా ఉండదు, లాభాలు వస్తాయనే విశ్వాసం కల్గింది. సందేశాలు పంపడంలో ప్రాబ్లమ్ లేదు. కాని వాటిని ఆసరాగా చేసుకొని ఇటువంటి సంస్థలు ప్రజల్ని మోసం చేస్తున్నాయి. కాబట్టి ఇటువంటి సంస్థలతోబాటు, కాలేజీల విషయంలో కూడ మంత్రులు తమ ఫోటోలు ప్రింట్ కాకుండా ఉండేటట్లు చేస్తే మంచిది.

అధ్యక్షా, మంత్రిగారి సమాధానంలో రెండు కేసులు మాత్రమే బుక్ చేసినట్లుగా చెప్పారు. 41 వేల మంది ఈ స్కీమ్ ద్వారా మోసపోగా, ఇంకా కొన్ని వేల మంది ఇతర స్కీమ్‌ల్లో మోసపోతే, కేవలం రెండు కేసుల్ని మాత్రమే ఎందుకు బుక్ చేశారని నేను అడుగుతున్నాను. సరైన టైమ్‌లో ఆ సంస్థల మీద ఎందుకు యాక్షన్ తీసుకోలేదు? వాళ్లను ఎందుకు అరెస్టు చేయలేదు? ప్రైజ్ చిట్స్ అండ్ మనీ సర్క్యులేషన్ బ్యానింగ్ యాక్ట్ ఉంది. దానికి వ్యతిరేకంగా పేపర్లో అడ్వర్టైజ్‌మెంట్ ఇచ్చి ఇదంతా చేస్తున్నప్పుడు పోలీసు వ్యవస్థ ఏమి చేస్తున్నది? కళ్లకు గంతలు కట్టుకుందా? పోలీసులు నిద్ర పోతున్నారా? ప్రజలకు ఎంతో నష్టం జరిగింది. బ్రోచర్‌లో మంత్రిగారి సందేశాలు ఉన్నందున దీనికి పూర్తిగా రాష్ట్ర ప్రభుతమే బాధ్యత వహించవలసిన అవసరం ఎంతైనా ఉంది. వారికి జరిగిన నష్టాన్ని పూడ్చవలసిన అవసరం ఉంది. వెంటనే సంబంధితులను అరెస్టు చేసి, వారి ప్రాపర్టీస్‌ను కాన్ఫిసికేట్ చేయాలి. ఆ విధంగా చేయకుండా ఒక సంవత్సరం నుండి ఎందుకు వారిని ప్రొటెక్టు చేయవలసిన పరిస్థితులున్నాయో ఆలోచించుకోలసిన అవసరం ఎంతైనా ఉంది.

మ.1.10

జపాన్ లైఫ్ ఇండియా. ఇది రెండవ కార్యక్రమం. ఇది మాగ్నెటిక్ బెడ్స్ తయారుచేసి, బాంబేలో కంపెనీ స్టార్టు చేసి, మన రాష్ట్రంలో హైదరాబాదులో 17 జనవరి, 2000లో స్టార్టు అయింది. దీని మోడెస్ ఆఫ్ ఆపరేషన్ ఏమిటంటే, పరుపు కొన్న వాళ్లు మరొకరిని పిలుచుకువెళ్లి వారికి ఒక వీడియోగ్రాఫ్ చూపించి, వారికి వాళ్ల ఎక్స్‌పీరియన్స్ చెప్పి, నయం అయిందని చెప్పడం. వారికి బిజినెస్ ఎడ్యుకేషను చేసి, వారిని కూడా దీనిలో బిజినెస్ పార్టనర్సుగా చేర్చుకుంటున్నారు.

దీనిలో ఎం. లక్ష్మారెడ్డి అనే అడ్వకేట్ పెరాలసిస్ వచ్చి 1981 నుంచి సఫర్ అవుతున్నాడు. వేరే వ్యక్తి ఒకరు వీరిని తీసుకుపోయి, ఒక వీడియో ఫిల్మ్ చూపించి, వేరే వాళ్లకు నయం అయిందని, మీరు కొనుక్కోండి అని, రూ.85 వేలు నుంచి రూ.లక్షా 48 వేలు వరకూ రేంజ్ ఉందని, రూ.85 వేలది కొనుక్కుంటే లేటవుతుందని, లక్షా 48 వేల రూపాయలది కొనుక్కుంటే ఒక్క మాసం రోజుల్లో నయం అయిపోతుందని, కాకపోతే డబ్బు రిటర్న్ ఇస్తామని లక్ష్మారెడ్డి గారి చేత కొనిపించారు. పాపం ఆయన పెరాలసిస్‌తో బాధ పడుతున్నారు. పది మాసాలు ఓపిగ్గా చూశారు. జబ్బు నయం కాలేదు సరికదా, హెడేక్, బాడీ పెయిన్సు, గిడ్డీనెస్ వంటి సైడ్ ఎఫెక్ట్సు వచ్చాయి. వేరే ఇబ్బందులతో అతడు, అతని భార్య డాక్టరు వద్దకు పోతే, డాక్టర్సు ఖచ్చితంగా చెప్పారు, ఇది వాడవద్దని, మంచిది కాదని. మళ్లీ వారు జపాన్ లైఫ్ ఇండియా వద్దకు పోయి ఈ విధంగా నాకు డాక్టర్సు చెప్పారు అంటే " దీనితో సరిపోదు, ఒక చిన్న పొరబాటు జరిగింది, ఏర్‌కండిషన్ ఉపయోగించండి " అని సలహా చెప్పి, మళ్లీ రూ.30 వేలతో అతని చేత దానిని కొనిపించారు. అంటే రూ. ఒక లక్షా 78 వేలు ఆ అడ్వకేట్ ఖర్చు పెట్టారు. అతను 10 మాసాల తర్వాత పంజాగుట్ట పోలీసు స్టేషనులో ఒక కంప్లయింటు ఫైల్ చేశారు తేదీ 23.11.01న ఎఫ్ఐఆర్ నెం.69/2001 చీటింగ్ కేస్ కింద 420 గా. దీనిలో 6 గురిని అరెస్టు చేశారు, మేనేజరుతో సహా. అధ్యక్షా, అతనిని మళ్లీ పిలిపించి ఈ ఫర్మ్ వారు అతనికి ఖర్చు అయిన డబ్బు వెనక్కి ఇచ్చేస్తామని, అయితే, పొరపాటు చేశానని రాసి ఇవ్వండి అన్నారు. డబ్బు ఇచ్చేస్తామన్నారు. అయితే ఆయన ఆనెస్ట్ అడ్వకేట్ కనుక నేను ఒప్పుకోనని, మీరు కాంపెన్సేషన్ ఇస్తే తీసుకుంటానని చెప్పి,

పొరబాటు అని మాత్రం రాసి ఇవ్వనని అన్నాడు. అలా కాంప్రమైజ్ కాలేదు కనకనే ఈ పరిస్థితి వచ్చింది ఈ రోజు. అతనిని బెదిరించారు. త్రెటెన్ చేశారు.

మరొకటి, తేది 1-2-2001న పంజాగుట్ట పోలీసు స్టేషనులో 101/201 నెంబరుతో 506 కింద బుక్ చేస్తే, దాని మీద యాక్షను తీసుకోలేదు. పోలీసు మొదట బాగానే యాక్టు చేశారు. లెటర్ ఆఫ్ ఎడ్వయిజ్ ద్వారా యాక్టు చేశారు. అసిస్టెంట్ కమిషనరు గారికి పంపించారు. ఫోరెన్సిక్ రీజినల్ లేబరేటరీ కి పంపించారు. అంతవరకూ ఇబ్బంది లేదు. ఆ లేబరేటరీ వాళ్లు కాంపిటెంట్ మెడికల్ ఎక్స్‌పర్టుకి దీనిని రిఫర్ చేశారు. డాక్టర్ సి.ఎల్. వెంకటరావు, మెంబర్, మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియాకు రిఫర్ చేశారు. ఇతను క్లియర్‌గా తన స్టేట్‌మెంటులో ప్రభుత్వానికి ఇచ్చారు.

The Japan Life Total Sleeping System is not an authorised, approved, recognised and accepted system for treatment of diseases like Paralysis and all the other diseases, symptoms as claimed by the accused. The Japan Life Total Sleeping System has got no scientific approval and no clinical trials were conducted so far on human beings and it is against the technical and Ethical Guidelines for Biomedical Research on Human Subjects of Indian Council of Medical Research, New Delhi, 2000 అని ఒక రిపోర్టు పంపించారు. And the accused have not followed any of the guidelines. As per the law prior approval of statutory body is required to administer any new drug, new appliance, new device or any new tool for treatment purposes. It is not legally accepted and it is mandatory to take the approval of ICMR, New Delhi. Till date Magnetotherapy is not recognised as a medical science and some of the people are claiming themselves that Magnetotherapy is going to heal the diseases which does not have any scientific basis. As the accused does not posses any qualification, he does not have any competence whatsoever to prescribe an appliance or device or the Japan Life Total Sleeping System thereby the accused is violating the many acts. 10 సెక్షన్సు కింద వీరిని బుక్ చేయమని పోలీసుకు ఇచ్చారు. కమిషనరుకు 13-3-01కి పంపించారు. కేసు మాత్రం బుక్ చేశారు గానీ, ఇంతవరకూ ఛార్జిషీటు వెయ్యలేదు. ఎందుకు వెయ్యలేదో హోం మినిష్టరు గారు చెప్పాలి. ఎఫ్ఐఆర్ రిజిష్టరు చెయ్యగానే సరిపోదు. ఇల్లలకగానే పండగైనట్టు అనుకుంటే పొరబాటు. ఇది చాలా ఇల్లీగల్ బిజినెస్సు.

తర్వాత ఆర్‌బిఐకి పంపారు. వారు క్లియర్‌గా రిపోర్టు ఇచ్చారు. ఈ బిజినెస్సులో ముగ్గుర్ని చేరిస్తే, ఆయనకు 10 పర్సంట్ కమిషను వస్తుంది. ఎడ్వయిజరు అవుతారు. తర్వాత 9 పర్సంట్ కమిషను వస్తుంది. మాస్టర్ డిస్ట్రిబ్యూటర్ అవుతారు. సరుకు అమ్మిన దానిలో 49.5 శాతం కమిషను రూపంలో వేరేవాళ్లని తీసుకువచ్చేదానికి పోతుంది. ఆర్‌బిఐ రిపోర్టు ఉంది. రెండు మూడు పేరాగ్రాఫ్సు చెబుతాను. The question is whether the scheme as stated above amounts to a "money circulation scheme" as defined under Section 2 (c) of the Prize Chits and Money Circulation SChemes (Banning) Act, 1978 ( the PCMS Act), which is banned under Section 3 and punishable under Section 4 of the said Act. అధ్యక్షా, క్లియర్‌గా స్పెసిఫిక్ కేసుగా కేవలం ఈ కేసు మీద ఆర్‌బిఐకి పంపిస్తే వారు రిపోర్టు ఇచ్చారు. దీనిలో లాస్టులో The independent representative's job is only to enrol more members so that he can get more commission. The business plan clearly indicates that the thrust of the plan is to make easy money rather than to sell any goods or services. It is clear that the plan induces a person to join the scheme and part with his money on a promise of the company that he will be getting huge amounts in return based upon a contingency of his enrolling new members into the scheme. Further, an individual purchasing the 'total sleeping system' from the firm is required to pay a huge sum. the only way that he can recover the amount is by promoting the product to others and imploring them to enrol more members. అని క్లియర్‌గా చెప్పి, ఆర్‌బిఐ ఒక రిపోర్టు ఇచ్చారు.

అధ్యక్షా, ఒకటిన్నర సంవత్సరం క్రితం ఎఫ్ఐఆర్ అయితే పోలీసు వారు నిద్రపోతున్నారు. నల్గొండ జిల్లాలో 5 ఎఫ్ఐఆర్‌లు రిజిస్టరు చేశారు. నల్గొండ, బీబీనగర్, మిర్యాలగూడా, సూర్యాపేటల్లో రిజిస్టరు చేశారు. సేమ్ ఇష్యూ పైన. యాంటిసిపేటరీ బెయిల్‌కి అప్లయి చేస్తే, కోర్టు రిజెక్టు చేసింది.

ఆరోజు పంజాగుట్ట పోలీసు స్టేషనులో సంవత్సరంన్నర క్రితం కేసు నమోదు అయినపుడే సక్రమంగా యాక్టు చేసి వుంటే కేవలం రూ.20 కోట్ల నుంచి 25 కోట్లు టర్నోవరు వుండేది. ఈ ఒకటిన్నర సంవత్సరంలో అది కాస్తా రూ.60 కోట్లకు చేరి, 5 వేల మంది ప్రజలను మోసం చేసే కార్యక్రమం చేసినందుకు ఈ రాష్ట్ర ప్రభుత్వం బాధ్యత వహించాలి. దీనిలో టోటల్‌గా ఇది ఇల్లీగల్ అని, మెడికల్ కౌన్సిల్ చెప్పింది. ఆర్‌బిఐ చెప్పింది. దీనిని ఎందుకు క్లోజ్ చేయలేదు? ఆరోజే క్లోజ్ చేసి వుంటే ఈరోజు ఈ ఇబ్బంది వచ్చేది కాదు. దీనికి మొన్న చెప్పారు, ఆఫీసర్సు గురించి అడిగితే సెంటరు నుంచి పర్మిషను కావాలన్నారు. దీనికి కూడా సెంటరు నుంచి పర్మిషను అవసరమా? ఎందుకు దీనిని క్లోజ్ చేయలేదు? ధనం మాట్లాడితే సత్యం మౌనం వహిస్తోంది. అదే పరిస్థితి కనిపిస్తోంది. ప్రెస్ పుంఖానుపుంఖాలుగా రాశారు. ప్రభుత్వం పైన, ప్రభుత్వం ఇంటెన్షన్సు పైన చెబుతూ ప్రెస్ వాళ్ల రాయడం జరిగింది.

మ . 1 . 20

నల్గొండ పోలీసులు బాంబే వెళ్లి డాక్యుమెంట్లు సీజ్ చేసినా ఆయనను అరెస్ట్ చేయకుండా వెనక్కు వచ్చారు . ఎందుకు వచ్చారు ? డాక్యుమెంట్స్ ఇవిడెన్స్ ఉన్న తరువాత ఇల్లీగల్ యాక్టివిటీ, మనీ సర్క్యులేషన్ యాక్టివిటీ చేస్తుంటే అరెస్ట్ చేయకుండా బాంబే నుండి వెనుకకు రావలసిన అవసరం ఎందుకు వచ్చింది ఖచ్చితంగా చెప్పాలి . ఇంకొక పేపర్లో రాశారు . ఒక సెంట్రల్ మినిస్టరు డైరెక్ట్‌గా ఎస్ పితో మాట్లాడారు . ఎందుకు వెనుకకు వచ్చింది పోలీసులు సి . ఎం గారితో చెప్పారు . హోంమంత్రిగారితో మాట్లాడారు . ఎందుకు అరెస్ట్ చేయకుండా వెనుకకు వచ్చారు అని ప్రెస్‌లో వచ్చింది . ఆయన పి ఏ కూడా వెళ్లి మాట్లాడారని ప్రెస్‌లో వచ్చింది . ఇది వాస్తవం . ఆ సెంట్రల్ మినిస్టరు ఎవరు ? ఆయన కు అమ్మకందారులతో గానీ , ఇల్లీగల్ యాక్టివిటీతో గానీ సెంట్రల్ మినిస్టరుకు బాధ్యత ఏమిటి అనేది చెప్పాలి . మనకు పోలీసులలో 25 శాతం మంచి పోలీసులు కూడా వున్నారు వాళ్లను కూడా సక్రమంగా పని చేయనివ్వకుండా ఉండే పరిస్థితి ఉంది . బాంబేకు వెళ్లివచ్చిన తరువాత మెటీరియల్ దొరికిన తరువాత స్టేట్ గవర్నమెంట్ ఒక నిర్ణయం తీసుకుంది . వారి నుండి కేసు విత్‌డ్రాచేసి సిబిసి ఐడి కి ఇచ్చింది . కేసు నీరుకార్చడానికే సిబిసి ఐడికి ఇచ్చారని పేపర్లో వచ్చింది . నల్గొండ పోలీసులు సక్రమంగా పని చేస్తుంటే వారి నుండి కేసు తీసుకుని సెంట్రల్ మినిస్టరును ప్రొటెక్ట్ చేసేదానికి ఈ రాష్ట్రప్రభుత్వం ఈ విధంగా చేసిందని పేపర్లలో వచ్చింది . ఒక కృషి బ్యాంకు చూశాము . అందులో వున్న పి . వెంకటేశ్వర రావు ఏమయ్యాడో ఇంతవరకు తెలియదు . ఇక్కడ వున మాకు తెలియదు, ప్రజలకు తెలియదు, వాళ్లకు తెలుసేమో తెలియదు . చార్మినార్ బ్యాంకు, బ్యూరో లాటరీ, రామకృష్ణ గౌడ్ ఫేక్ నోట్ల ఉదంతం , స్కాలర్‌షిప్స్ ముద్దాయి నాయక్ ఉంటే, మ్యాగ్నటిక్‌థెరపీ మాదిరిగా తెలుగుదేశం ప్రభుత్వానికి ఎందుకు లింక్ ఉంది ? మ్యాగ్నటిక్ బెడ్స్‌తో సంబంధం ఉందా చెప్పాల్సిన అవసరం ఉంది . మీ నుండి వాళ్లకు ఇనిస్పిరేషన్ వస్తుందో, వాళ్ల నుండి మీకు ఇనిస్పిరేషన్ వస్తుందో చెప్పాల్సిన అవసరం ఉంది . తక్షణమే ప్రతిరోజూ మన రాష్ట్రంలో మరి . 80 కోట్ల మేరకు వ్యాపారం చేశారు . ఇప్పటివరకు రు 1000 కోట్లపైన లక్షల మంది కొన్నారు . దీనిని మీరు ప్రిసిడెంట్‌గా పెట్టి ఇమీడియట్‌గా క్లోజ్ చేయాలని చెప్పండి . మన రాష్ట్రంలో ప్రతిరోజూ 8 నుండి 10 మంది కొంటున్నారు . అంటే ఒక లక్ష రూపాయలు ప్రతిరోజూ పోతుంది . మొట్టమొదట పంజగుట్ట పోలీసుస్టేషన్‌లో కేసు నమోదు అయినప్పుడు బ్యాన్‌చేసి ఉంటే రు 50 కోట్లు ఎకానమీ అయేది . మీరు చేయనిదానికి ఈ రోజయినా యాక్ట్‌చేసి త్వరగా బ్యాన్ చేయండి . వసంతరావు పండిట్‌ను అరెస్ట్ చేయాల్సిన అవసరం ఉంది . ఎవరయితే మోసపోయారో వారికి డబ్బు రికవరీ చేసి ఇవ్వాలిసన అవసరం ఎంతైనా ఉంది . సర్క్యులేషన్ యాక్ట్‌లో ఎవరయితే అమ్ముతున్నవారిని, కొనేవారిని కూడా అదేచట్టం క్రింద అరెస్ట్ చేసే పరిస్థితి ఉంది .

కొన్నివారు ముందుకు రావడంలేదు . స్యుమోటోగా రాష్ట్రప్రభుత్వం చిత్తశుద్ధి ఉంటే ఖచ్చితంగా యాక్ట్‌చేసి ప్రజలను రక్షించవలసిన అవసరం ఉంది . మంత్రులుగా ప్రమాణాలు చేసేప్పుడు అమాయక ప్రజలను రక్షిస్తామనీ, ఎటువంటి వొత్తిడులకు లొంగమని అంటారు . సెంట్రల్ గవర్నమెంట్ మినిస్టరు చెప్పారని మీరు చేస్తే ఏదయితే చేయాల్సిన కర్తవ్యం ఉందో, బాధ్యత ఉందో దానిని తప్పుకున్నవారవుతారు . ఈ రెండు కేసులలో కూడా రాష్ట్రప్రభుత్వం వారిని షీల్డ్ చేస్తుంది . వైట్‌కాలర్ అఫెన్స్ చేసే వారికి తెలుగుదేశం ప్రభుత్వం ప్రొటెక్షన్ ఇస్తున్నారు . సరైన టైంలో ప్రభుత్వం స్పందించలేదు . దీనిపై తప్పకుండా హౌస్‌కమిటీ వేసి బట్టబయలు చేయాల్సిన అవసరం ఉందనీ, సెంట్రల్ మినిస్టరు ఎవరు ? పోలీసు యాక్ట్ చేయవలసిన ఆవశ్యకత, ఇందులో దుర్వినియోగం అయిన డబ్బు వివరాలకు సంబంధించి హోంమంత్రిగారు సమాధానం చెప్పాలని కోరుకుంటూ సెలవు తీసుకుంటున్నాను .

శ్రీ టి దేవేందర్ గౌడ్ ః అధ్యక్షా, ఈ వైట్ కాలర్ క్రైంక్సు సంబంధించి గౌరవసభ్యులు నోటీసు ఇచ్చారు . నేను కూడా చాలా సమాచారం తెచ్చాను . రకరకాల సమస్యలు వస్తుంటాయి . The debate is confined only to two subjects. ఈ వైట్‌కాలర్ క్రైం ఒకసారి చూస్తే దేశవ్యాప్తంగా పెరుగుతోంది . రకరకాలుగా ఎకనామిక్ యాక్టివిటీ దేశంలో చాలా పద్ధతులలో వస్తున్నాయి . అదేవిధంగా ప్రభుత్వపరంగా ఎన్ని నిర్ణయాలు తీసుకుని కంట్రోల్ చేస్తున్నా కూడా చాలామంది చాలా రకాల పద్ధతులు అవలింబిస్తూ, మారుస్తూ ఉన్నారు . చాలా స్కీములు వస్తున్నాయి . చాలా రకాలుగా ప్రజలను మోసం చేస్తున్నారు . అదేవిధంగా అమాయకులు అనవచ్చు, అత్యాశపరులైన ప్రజలు ఉన్నారు . జపాన్ కేసులో చెబుతున్నాను . చాలా ఇంటరెస్టింగా ఉంటుంది . రకరకాల ప్రజలు, రకరకాల పద్ధతిలో ఈ స్కీములు చేస్తున్నారు . రాష్ట్రంలో జరుగుతున్న క్రైం ను కంట్రోల్ చేయాలనే ఉద్దేశ్యంతో యాక్షన్ తీసుకోవడం వలన చాలావరకు ఫైనాన్స్ కెంపెనీలు చాలా చిక్కుల్లో పడ్డాయి . ఈ మధ్యకాలంలో అటువంటి కంపెనీలు రావడానికి అవకాశం లేకుండా చేశామని తెలియజేస్తున్నాను . ప్రైవేటు ఫైనాన్స్ కంపెనీలపై ఇంతకుముందు చట్టం ఉండేది కాదు . ఎవరుబడితే వారు కంపెని యాక్ట్ రిజిస్టర్ చేసుకోవడం కాగానే దీనిపై ఎమెండ్‌మెంట్ తయారు చేసి వ్యాపారం ప్రారంభించి ఆ విధంగా ఇష్టానుసారంగా చేసేవారు . అది చేసిన తరువాత ప్రతిరోజూ ప్రెస్‌లో వచ్చేది . ఒక కంపెని మూతపడింది, దివాళా తీసింది అనే పరిస్థితిలో 1999 లో యాక్ట్ తేవడం ప్రొటెక్షన్ ఆఫ్ డిపాజిటర్స్ యాక్ట్ తెచ్చాము . డిపార్ట్‌మెంట్స్‌లో కూడా ఇదివరకు కన్‌ఫ్యూజన్ ఉండేది . ఎవరి పరిధిలోకి వస్తుందనే కన్‌ఫ్యూజన్ ఉన్నప్పుడు నేను రెవిన్యూ మినిస్టరుగా ఉన్నప్పుడు కంపల్సరీ యాక్ట్ లేకపోతే చెక్ చేయడం సాధ్యం కాదనె ఉద్దేశ్యంతో మేమే డ్రాఫ్ట్‌చేయించి, ఇంట్రడ్యూస్ చేసి యాక్ట్ తెచ్చాము . దాని తరువాత ఫైనాన్స్ కంపెనీల క్రైం పై చెక్ వచ్చింది . యాక్ట్‌లో ఉన్న ప్రొవిజన్స్ ప్రకారం ప్రాపర్టీస్ సీజ్ చేయడం మొదలుపెట్టిన తరువాత చాలావరకు తగ్గుముఖం పట్టింది . అయితే వీరు నేచర్ ఆఫ్ యాక్టివిటీ మారుస్తున్నారు . ఒక్కొక్క సందర్భంలో కొత్త కొత్త బిజినెస్‌లు తెచ్చి అనేక రకాల కార్యక్రమాలు చేస్తున్నారు కాబట్టి రకంకాల స్కీములు వస్తున్నాయి . ప్రజలు వీటిని అర్థం చేసుకోడానికి ముందే కొన్ని కోట్ల రూపాయల విలువైన డబ్బుతో మోసం చేస్తున్నారు . అందుకనే చట్టంలో ఇంకా రెండు మూడు మార్పులు తేవాలని అనుకున్నాము . ఎ . పి పొటెక్షన్ ఆఫ్ డిపాజిటర్స్ యాక్ట్ సెక్షన 3 లో మార్పు తెస్తున్నాము . బ్యాంకుల ద్వారా కూడా బారోయర్స్ అప్పు తీసుకునేప్పుడు వారు బినామీ పేరు మీద రకరకాల అప్పులు తీసుకుంటున్నారు . అటువంటి పరిస్థితిలో అవకతవకలు జరిగితే వారి ఆస్థులు సీజ్ చేయాలనే సెక్షన్ ఇందులో తెస్తున్నాము . అందులో వుండ బైరెక్టర్లు ఛైర్మన్ల ఆస్థులపై కూడా ఈ యాక్ట్ ద్వారా ప్రభుత్వానికి అధికారం ఉంటుంది . అటువంటి కంపెనీల ద్వారా మోసాలకు బాధ్యులైన వ్యక్తులపై ఖచ్చితంగా యాక్షన్ తీసుకునేందుకు వీలుగా ఈ యాక్ట్ తెస్తున్నాము .

మ.1.30

దాని మూలంగా చాలా మంచి ఫలితాలు వుంటాయని కూడా ఆలోచిస్తున్నాము. ఇప్పుడు అటాచ్‌మెంట్ ఆఫ్ ది ప్రాపర్టీస్ ఆఫ్ ది బారోవర్స్ కూడా ఇందులోకి తీసుకు రాబోతున్నాము. అదే విధంగా కోపరేటివ్ యాక్ట్‌కు కూడా అమెండ్‌మెంట్స్ తీసుకురావాలని అనుకుంటున్నాము. ఇప్పుడు వున్న పరిస్థితులలో, ఆ అమెండ్‌మెంట్‌లో డిపాజిటర్స్ గురించి ఎటువంటి 'సే' లేదు. కాబట్టి డిపాజిటర్లను కూడా ఇందులో పెడితే బాగుంటుందని అనుకుంటున్నాము. అదే విధంగా స్టాఫ్‌కు సంబంధించి, డైరక్టర్లు కాని, మిగతా వారు కాని, లోన్స్‌కు ప్రస్తుతం ఎలిజిబుల్‌గా వున్నారు, వారు లోన్స్ తీసుకోకుండా కూడా చర్యలు తీసుకుంటున్నాము.

అదే విధంగా బిజినెస్ మానిటర్ చేసుకోడానికి ప్రొఫెషనల్ కమిటీ ఒకటి పెట్టాలని అనుకుంటున్నాము. ఆ విధంగా ప్రొఫెషనల్ కమిటీస్ లేకపోవడంవల్ల కూడా కోపరేటివ్ బ్యాంక్స్ రకరకాలైన నేరాలకు ఎక్కువగా పాల్పడుతున్నాయి కాబట్టి, ఆ రకంగా చేయాలని అనుకుంటున్నాము. ఈ రకంగా యాక్ట్‌లో 3, 4 రకాలైన మార్పులు తీసుకురావాలని అనుకుంటున్నాము. అదే విధంగా గౌరవ శాసన సభ్యులు రెండు విషయాలపైన ప్రత్యేకంగా మెన్షన్ చేసారు. దానిపైన మీరు ఏమి యాక్షన్ తీసుకున్నారని అడగం జరిగింది. 'సదర్న్ వండర్ వరల్డ్ రిజార్ట్స్' గురించి ఒకసారి ఆలోచన చేసినట్లయితే, 1997-98 లో మేము, వారి వన్ ఆఫ్ ది ఆఫీసర్స్‌తో ఫొటో తీసుకున్నది వాస్తవమే. అప్పుడు మా జిల్లా పార్టీ అధ్యక్షులకు సంబంధించిన వ్యక్తులు అందులో వన్ ఆఫ్ ది పార్ట్‌నర్స్.

వారు డ్రిప్ ఇరిగేషన్, అగ్రికల్చర్ ఇంప్లిమెంట్స్ మొదలైన వాటికి సంబంధించి ఒక ఆఫీసు పెడుతున్నారంటే అక్కడకు వెళ్లాము. నేను అప్పటికే చాలా మందికి చెప్పాను, ఈ విధంగా ఫైనాన్స్ కంపెనీస్ దగ్గరకు కాని, మరెక్కడకీ కాని వెళ్లవద్దని చెప్పి స్టాప్ చేసాము.

ఇమ్మీడియట్‌గా మా వాళ్లు లాస్ట్ ఇయర్ దీని గురించి నా దృష్టికి తీసుకొచ్చి, కర్నూలు, కడప ఏరియాలలో ఈ రకంగా చేస్తున్నారని చెప్పగానే 'యు టేక్ యాక్షన్' అని చెప్పగా వాళ్లు యాక్షన్ తీసుకోవడం జరిగింది. మీరు ఎవరినీ అరెస్ట్ చేయలేదని చెబుతున్నారు కాని, దానికి సంబంధించిన వ్యక్తులపై కేసులు రిజిష్టర్ చేసి 41 మందిని అరెస్ట్ చేయడం జరిగింది. అందులో మేనేజింగ్ డైరక్టర్, ఇంకా ఇంపార్టెంట్ పర్సన్స్ కూడా వున్నారు. అదే విధంగా వారికి సంబంధించిన ప్రాపర్టీస్‌ను రు.18 కోట్ల మేరకు కాన్ఫిస్‌కేట్ చేయడానికై లిక్విడేటర్‌ను పెట్టడం జరిగింది. పోలీసులు కేసును పగడ్బందీగా ఇన్‌వెస్టిగేట్ చేస్తున్నారు.

ఇది ఏదో ఒక జిల్లాకు సంబంధించింది కాదు కనుకనే సి.ఐ.డి. కి హాండోవర్ చేయడం జరిగింది. ఇది ఆల్ ఓవర్ ది స్టేట్‌కు సంబంధించింది. ఆ విధంగా ఈ కేసులో చాలా మందిపై కేసులు రిజిష్టర్ చేసి, పగడ్బందీగా చర్యలను తీసుకోవడం జరిగింది. కేసుకు సంబంధించి ఎంతో మందిని అరెస్ట్ చేసాము, కావాలంటే మీకు లిస్ట్ కూడా ఇస్తాను. ప్రాపర్టీస్ కాన్ఫిస్కేషన్‌కు ఆర్డర్ ఇచ్చాము. ఇమ్మీడియట్‌గా వారి ప్రాపర్టీస్‌ను సీజ్ చేయమని కూడా ఆర్డర్ ఇవ్వడం జరిగింది.

శ్రీ జె.సి.దివాకర రెడ్డి : అధ్యక్షా, సదర్న్ వండర్ వరల్డ్ రిజార్ట్స్‌కు సంబంధించిన డైరక్టర్లను ఎవర్నీ మీరు ఇంతవరకూ అరెస్ట్ చేయలేదు. శేఖర రెడ్డిని అరెస్ట్ చేయలేదు. పల్లెలకు వెళ్లి, రు.500, రు.1000 కలెక్ట్ చేసే ఏజెంట్లను మాత్రం అరెస్ట్ చేసారు తప్ప ప్రెసిడెంట్‌ను కాని, డైరక్టర్లను కాని, ఎం.డి.ని కాని అరెస్ట్ చేసారా? ప్రాపర్టీస్ కాన్ఫిస్‌కేట్ చేసారా ? వారు ఈవాల్టికీ షాద్‌నగర్‌లోనూ, ఇంకా మిగతా ప్రాంతాలలోనూ ప్రాపర్టీస్ అమ్ముతున్నారు. మీరు అరెస్ట్ చేయకపోతే, ప్రభుత్వానికీ అతనికీ ఏమి సంబంధం వుంది, ఎందుకు అరెస్ట్ చేయలేదని అడుగుతున్నాను.

శ్రీ టి.దేవేందర్ గౌడ్ : అధ్యక్షా, వారికి సమాచారం వున్నదో లేదో తెలియదు కాని, అతనిని అరెస్ట్ చేయడం జరిగింది.

డా. వై.ఎస్.రాజశేఖర రెడ్డి : మీరు అరెస్ట్ చేసారు, అతను బెయిల్‌పై బయటకు వచ్చాడు.

శ్రీ టి.దేవేందర్ గౌడ్ : బెయిల్‌పై బయటకు వచ్చాడేమో నాకు తెలియదు కాని మిగతా అక్యూజ్డ్‌ని అరెస్ట్ చేయడం జరిగింది.

SRI J.C. DIWAKARA REDDY: There are so many cases. You told about one case. What about other cases? There is a case at Nalgonda. There is a case at Nandyal. There is a case at Karimnagar. In one case he might have got bail.

శ్రీ టి.దేవేందర్ గౌడ్ : అతని ప్రాపర్టీస్‌ని అటాచ్ చేయమని జి.ఒ.నెం.18 ద్వారా ఆర్డర్స్ ఇచ్చాము. మీరు చెప్పినట్లుగా ఇంకా డిఫరెంట్ కేసెస్ వుంటే, వాటి మీద కూడా చర్యలు తీసుకోవడం జరుగుతుంది. ఆ మేరకు నేను హామీ ఇస్తున్నాను. ఒక కేసులో బయటకు రావచ్చు కాని ఆల్ పుట్ టుగెదర్ ఎన్ని కేసులలో వున్నారో, అన్ని కేసులకు సంబంధించి చర్యలు తీసుకోవడం జరుగుతుంది. ఇదే కాకుండా, ఇంకా అతని పేరు మీద ప్రాపర్టీస్ వున్నా, బినామీ పేర్ల మీద వున్నా, వాటిని అటాచ్ చేయడానికి చర్యలు తీసుకుంటాము.

శ్రీ జె.సి.దివాకర రెడ్డి : ఇప్పటికీ అతనికి షాద్‌నగర్‌లో ప్రాపర్టీస్ వున్నాయి, నల్గొండ ఏరియాలో ప్రాపర్టీస్ వున్నాయి, గిద్దలూరులోనూ, హైదరాబాదు చుట్టు ప్రక్కలా ప్రాపర్టీస్ వున్నాయని చాలా మంది రిపోర్ట్ చేసారు. The Government has not confisicated the properties. You have not launched prosecution. Still registration is going on at Shadnagar. What is this?

శ్రీ టి.దేవేందర్ గౌడ్ : సర్, మా దగ్గర వున్న సమాచారం ప్రకారం, శేఖర్ రెడ్డికి సంబంధించిన ప్రాపర్టీస్‌ను కాన్ఫిస్‌కేట్ చేయడానికి చర్యలు తీసుకోవడం జరుగుతుంది. మీరు అన్నట్లుగా ఎక్కడెక్కడైతే అతనికి ప్రాపర్టీస్ వున్నాయో, వాటినన్నిటినీ ఖచ్చితంగా అటాచ్ చేయడం జరుగుతుంది. Right now, I am not having that information. ఖచ్చితంగా మిగతా ప్రాపర్టీస్‌ని అటాచ్ చేయడం జరుగుతుంది.

అదే విధంగా జపాన్ బెడ్స్‌కు సంబంధించి, లైఫ్ ఇండియా మ్యాట్రసెస్ గురించి మన గౌరవ శాసన సభ్యులు తెలియజేసారు. ఇందులో కూడా కేసెస్ పెట్టడం జరిగింది. ఇది ఒక విచిత్రమైన బిజినెస్. ఎవరికీ కూడా అర్థం కాదు. అది నిజంగా ఆలోచన చేసినట్లయితే, ఒక పరుపు అమ్మినపుడు కొన్న వారు కమీషన్ తీసుకుంటారు. అతను ఇంకొక ముగ్గురుని మెంబర్స్‌గా చేయాలి. ఆ ముగ్గుర్ని తీసుకొచ్చినందుకు మళ్లీ అతనికి కమీషన్ ఇస్తారు. ఆ ముగ్గురూ మళ్లీ మిగతా వారికి అమ్మి కమీషన్ తీసుకుంటారు. ఇది ఒక సైకిల్‌లాగ నడుస్తుంది. బిజినెస్ ప్రమోట్ చేసుకోడానికి ఇది ఒక కొత్త టెక్నిక్. ఆ విధంగా కమీషన్లు ఇచ్చుకుంటూ పోతున్నారు.

దీని మీద కొంత కన్‌ఫ్యూజన్ వుంది. వారు పరుపు గురించి ఏదైతే చెబుతున్నారో అది నిజంగా మెడికల్‌గా కరెక్టా, కాదా అనేది ఒక సబ్జెక్ట్. అదే విధంగా ఇతను చేస్తున్న బిజినెస్ యొక్క పద్ధతులు ఫ్రాడ్యులెంట్ యాక్టివిటీయేనా కాదా అనేదానిపైన రకరకాలైన ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. Even though our people have booked cases against him ఆ విధంగా కేసెస్ బుక్ చేయడం జరిగింది. ప్రాపర్ యాక్షన్ కూడా ఇందులో తీసుకోవడం జరుగుతోంది. ఇందులో మనం ఏ విధంగా చర్యలు తీసుకుంటున్నామో, మనకంటే కొనేవారు కూడా మరింత కేర్‌ఫుల్‌గా వుండాలి. మనం ఎకనామిక్ అఫెన్సెస్ చూస్తున్నాము. ఈ ఎకనామిక్ అఫెన్సెస్‌లో, చాలా కేసులలో వారు సైలెంట్‌గా తమ పనులను చేసుకుపోతున్నారు. ఎవరూ బయటకు రారు.

ఇచ్చేవాళ్లు పుచ్చుకునేవాళ్లు చక్కగానే వుంటారు. ఎప్పుడైనా చిన్న చిన్న వ్యత్యాసాలు వచ్చినపుడు, ఏదైనా కొంత ఫ్రాడ్ జరిగినపుడు మాత్రమే అందరూ పరుగెత్తుకుని వస్తున్నారు. దీనిపైన ఎప్పటినుంచో డిబేట్ జరుగుతోంది. ఈ పరుపులు కొనవద్దు, మంచివి కాదని రకరకాలైన వర్షన్స్ వస్తున్నాయి. కొనేవాడు ఇంకా కొనాలని, ముగ్గురుని తీసుకుని రావాలని చెబుతున్నారు. ఇవన్నీ తెలిసీ కూడా ఈ రకంగా తీసుకుంటున్నారు.

మన రాష్ట్రంలో మీరు నల్గొండ జిల్లాలో ఎఫెక్టివ్‌గా చేస్తున్నారని అన్నారు. కేవలం అక్కడే కాదు, రాష్ట్రంలోను, దేశమంతటా వారు బిజినెస్ చేస్తున్నారు. రాష్ట్రంలో ఇతర ప్రాంతాలలో కూడా ఈ యాక్టివిటీ జరుగుతోందనే ఉద్దేశ్యంతో సి.ఐ.డి. వారికి ఈ కేసును ఇచ్చామే తప్ప, నల్గొండలో పోలీసులను తప్పించి సి.ఐ.డి.కి ఇచ్చామని అనడం కరెక్ట్ కాదు. అదర్ ఏరియాలలో కూడా కేసెస్ బుక్ చేయడం జరిగింది. అదర్ ఏరియాలలో కూడా ఇవి జరుగుతున్నాయి. ఆ రకంగా కేసెస్ అడ్వాన్స్డ్ స్టేజ్‌లో వున్నాయి.

శ్రీ ఎన్.కిరణ్ కుమార్ రెడ్డి : సర్, పంజగుట్ట పోలీస్ స్టేషన్‌లో 31-3-2001 నాడు మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా మెంబర్ మీ పోలీస్‌కు రిపోర్ట్ సబ్మిట్ చేసాడు. ఇది ఫ్రాడ్ అని చెప్పి 10 పాయింట్ల మీద 12 సెక్షన్లు పెట్టి కేసు రిజిస్టర్ చేయమని చెప్పారు.

మ.1.40

అప్పటి నుండి ఇప్పటి వరకు రూ.50 కోట్లు మెబిలైజ్ చేశారు. మీరు నిద్ర పోతున్నారా ? బ్యాన్ చేసిన దాన్ని అమ్మకుండా చేయడానికి మీకు ఇబ్బందేమి ఉంది? ఇల్లీగల్ యాక్టివిటీలు జరుగుతున్నాయి. రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా కేసు స్టడీ చేసి ఇచ్చారు. మీరు సపోర్టు చేయకుండా ఉంటే, మీరు బ్యాన్ చేయకుండా ఉంటే, నేటికీ యాక్టివిటీ ఎందుకు జరుగుతోంది.

డా. ఎమ్.వి. మైసూరారెడ్డి :- అధ్యక్షా, తూర్పు గోదావరి జిల్లాలో వెంకటేశ్వరా మోటార్స్ ఫైనాన్స్ కార్పోరేషన్ ఎమ్.డి., మోసం చేస్తే అక్కడ ఉన్న ప్రజలు పోలీస్‌లకు, ముఖ్యమంత్రికి కూడా తెలియజేశారు. మీరు ఇటువంటి వ్యక్తిని ఎందుకు అరస్టు చేయలేదు. మాకు ఉన్న సమాచారం ప్రకారంగా, పత్రికల్లో వచ్చిన వార్తల ప్రకారంగా ఆ ఎమ్.డి. ఒక తెలుగుదేశం శాసనసభ్యుని ప్రొటెక్షన్‌లో ఉన్నారని తెలిసింది. మీరు ఇంతకు ముందు సమాధానం చెపుతూ, డిపాజిట్స్ పెట్టినవారు, లోన్స్ తీసుకొనే వారు, వారు చేసే యాక్టివిటిలు ప్రభుత్వానికి చెప్పరు, ఇటువంటివి జరిగినప్పుడు ప్రభుత్వం దృష్టికి పోలీసుల దృష్టికి వస్తాయని అన్నారు. మరి ఈ ఎం.డి. విషయం ప్రభుత్వం దృష్టికి వచ్చినప్పటికీ ఎందుకు ఆయన్ని అరెస్టు చేయలేదు. బాధితులను ఎందుకు ఆదుకోవడం లేదని అడుగుతున్నాను.

విజేత ఆగ్రోఫామ్స్ ఇండియా లిమిటెడ్ సంస్థ వారు దాదాపు 7,8 కోట్ల రూపాయల మేరకు డిపాజిటర్లను మోసం చేశారు. వీరికి విజేత అనే పత్రిక కూడా ఉంది. డిపాజిట్లు మెచ్యూర్ అయ్యాయి. వీరు ఈ సంస్థ విషయంలో ఏమి చర్యలు తీసుకొంటారు. గుంటూరు జిల్లా ఎస్.పి. గారికి డిపాజిటర్లు చెప్పినా ఎందుకు యాక్షన్ తీసుకోలేదు. కొంత మంది పోలీసు వారిని అడిగితే పై నుండి వత్తిళ్లు వస్తున్నాయని అంటున్నారు.

మంత్రి గారు మాట్లాడుతూ, ఎదో మేము ఎక్కడో నిలబడి ఉంటే, కొంత మంది వచ్చి మా ప్రక్కన నిలబడి ఫోటోలు తీయించుకొంటుంటారని అన్నారు. బాగానే ఉంది. మరి ఈ ఫోటోలు చూడండి. ముఖ్యమంత్రి గారి కార్యాలయంలో కృష్ణమూర్తి గుప్తా , ఛైర్మన్ అండ్ ఎం.డి. విజేతా అగ్రో ఫామ్స్ ఇండియా లిమిటెడ్ వారు ముఖ్యమంత్రి గారి ప్రక్కన నిలబడి చర్చిస్తున్నారు. ముఖ్యమంత్రి గారితో ఇటువంటి వ్యక్తులు రావడం, చర్చించడం జరుగుతోంది. మేము ఈ ఫోటోలు చూపిస్తే, మీరు మా ఎమ్.ఎల్.ఏ.లవి, ప్రతిపక్ష నాయకులతో కొంత మంది దిగిన ఫొటోలు చూపిస్తారు. మా దగ్గర ఏమి ఉంది. మా వారితో ఫొటోలు

తీయించుకొంటే పట్టించుకొనేది ఎవరని అడుగుతున్నాను. మీరు ఇంతకు ముందే చెప్పారు. ''నేను రెవెన్యూ మంత్రిగా ఉన్నప్పుడు ఏదో ఓపెనింగ్ చేయమన్నారు. నేను చేశానని'' చెప్పారు. 1997వ సంవత్సరంలో గుర్తుకి వస్తే, అరస్టు చేయించమని వారికి చెప్పానని మీరు చెప్పారు. మరి ఈ బ్రోచర్స్ చూడండి. సదరన్ వరల్డ్ వైడ్ వారు '' కార్గిల్ యాత్ర''కి అని ముఖ్యమంత్రి గార్కి, ఒక లక్ష రూపాయల చెక్కుని ఇచ్చారు. పేద ప్రజల సొమ్ము ఎంతైనా దానం చేస్తారు. చాలా మంది మంత్రులు ఆయనకు మంచి సర్టిఫికెట్లు ఇచ్చారు. మంత్రులే కాదు, మాజీ లోక్‌సభ స్పీకర్ గారు కూడా సర్టిఫికెట్ ఇచ్చారు. క్యాబినెట్ మంత్రులు శ్రీ చంద్రమోహన్ రెడ్డి, శ్రీమతి పడాల అరుణ, ఖలీల్ భాషా, కృష్ణయాదవ్, మాండవ వెంకటేశ్వరరావు, కె.ఇ. ప్రభాకర్, వరుసపెట్టి 22 మంది చాలా మెసేజస్ ఇచ్చారు. ఇటువంటి వ్యక్తిని అరెస్టు చేశారా అంటే లేదు. కానీ ఏజంట్‌లను మాత్రం అరెస్ట్ చేస్తున్నారు. 1997వ సంవత్సరంలో అరెస్టు చేశారు. మరి 1999వసంవత్సరంలో వారికే ఈ సర్టిఫికెట్లు ఎందుకు ఇచ్చారు. మరి వారితో ఫోటోలు ఎందుకు దిగారు. లక్ష రూపాయలు విరాళంగా ఇవ్వడానికి ఆయనేమైనా షావుకారా? ఊరికే డబ్బు ఇస్తుంటారా? మీరు ఊరికే సర్టిఫికెట్స్ ఇవ్వడమేనా? కృషి బ్యాంకు, చార్మినార్ బ్యాంక్ లాంటి పెద్ద బ్యాంకులు దివాళా తీసిన ఉదంతాలు మీ దృష్టికి వచ్చాయి. మీ ఆధీనంలో సి.ఐ.డి. శాఖ ఉంది. ఏ వైతే చిట్‌ఫండ్ కంపెనీలు డిపాజిటర్స్ నుండి డబ్బులు వసూలు చేసి స్కీమ్స్ రన్ చేస్తున్నాయో, వాటికి సంబంధించిన చిరునామాలు, వాటి వయబిలిటీ, తదితరాలు సరిగా ఉన్నాయో లేవో లాంటి సమగ్ర సమాచారం మీరు తీసుకొని పెట్టుకోడానికి గాను ఒక సెల్ ని ఏర్పాటు చేసుకొని పనచేయాలి. కృషి బ్యాంకు వ్యవహారం బయట పడి సంవత్సరం పైగా అయింది. మీరేమి చేస్తున్నారు.

నాగార్జునా ఫైనాన్స్‌లో, ఆంధ్ర రాష్ట్రములో ఉన్న ఉద్యోగులు, మధ్యతరగతి వారు, వారు అతికష్టం మీద చేసుకొన్న సేవింగ్స్‌ని తీసుకు వచ్చి, వారిస్తున్న ఆకర్షణీయమైన వడ్డీకి ఆశపడి వారి వద్ద డిపాజిట్ చేశారు. ఆ సంస్థ వారు మీ తెలుగు దేశం నాయకుల దగ్గరకు వచ్చి ఇష్టం వచ్చినట్లు తిరగడం, మీ నాయకులను కార్లలో తిప్పడం చేస్తే, ఇటువంటి బ్రోచర్లలో పెద్ద పెద్ద వారితో పరిచయమున్నట్లు ఫోటోలు వేయించుకోవడం జరుగుతోంది. ఈ విధంగా వారు ప్రజలను మోసము చేస్తూ ఉంటే చిత్తశుద్ధి లేకుండా, ఆలోచన చేయకుండా మీ వారు మాట్లాడుతున్నారు. మీరు వీరిపైన ఏమి చర్యలు తీసుకొంటున్నారు. ఈ ఫోటోలు వేసుకొన్న దాని విషయమై ఏమి ప్రాయశ్చితం విధించుకొంటారు. దీని వల్ల ప్రజలు మోసపోతున్నారు. మీరు ఇప్పటికైనా ఏ ఏ సంస్థలు సక్రమంగా పనిచేస్తున్నాయి, ఏవేవి ఒడుదుడుకులను ఎదుర్కొంటున్నాయి సంబంధిత సమాచారాన్ని సేకరించడానికి ఒక సెల్‌ని ఏర్పాటు చేసి, ఆయా సంస్థల వివరాలను శాసనసభలో ప్రకటిస్తే ప్రజలు మోసపోకుండా ఉంటారని తెలియజేస్తున్నాను. మీరు ఒక చట్టాని తెస్తామని అంటున్నారు. అది ఎప్పుడు వస్తుందో, ఆ లోపు కొంపలు అంటుకు పోతాయని తెలియజేస్తున్నాను. సదరన్ వరల్డ్ వైడ్ కి సంబంధించిన వ్యక్తిని వదిలిపెట్టి మిగతా వారిని అరెస్టు చేస్తున్నారు. ఎన్నో కేసులు ఆయన బైయిల్ పొందారు. బెయిల్ లభించకపోతే అరెస్టు చేస్తారా ? చెప్పండి.

శ్రీ జి. రామకృష్ణారెడ్డి (పెదపల్లి):- అధ్యక్షా, సామాన్య ప్రజలు కష్టపడి సంపాదించుకొన్న సొమ్ములో కొంత భాగాన్ని ఆదా చేసుకొని బ్యాం కుల్లోన్లో చిట్‌ఫండ్స్ లోనో పెట్టుకొంటున్నారు. ముఖ్యంగా ఆయా సంస్థలు ప్రకటించే ఆకర్షణీయమైన కార్యక్రమాలకు లోనై వారు డబ్బుని ఆయా సంస్థలో పెట్టుకోవడం జరుగుతోంది. ఇప్పుడిప్పుడే తెలంగాణాలో అభివృద్ధి చెందుతున్న మా కరీంనగర్ జిల్లా పేద ప్రజానీకం డబ్బుని పోగుచేసుకొని రూ. 1500 కోట్లను డిపాజిట్ చేయగా కొంత మంది కాజేశారు. ఆ సొమ్ము హైదరాబాద్‌కి చేర్చిన పిమ్మట వారు వేరే వారి వద్ద లోన్స్ తీసుకొని అక్కడ ఉన్న భూములను చూపించి, సినిమాలు తీసి మోసము చేశారు. నైస్ ఇండియా ఫైనాన్స్ కంపెనీ ఉంది. ఆయన ' నైస్ రాజ' అనే సినిమా తీశారు. ఆయన నాలుగు సంవత్సరాల నుండి జైల్లో ఉంటున్నారు. ఆయనకు అన్ని రకాలుగా బెయిల్స్ వచ్చాయి. అయినప్పటికీ ఆయన జైల్లోనే ఉంటున్నారు. ఆయన బయటకు వస్తే అప్పులు తీర్చమని ప్రజలు వెంటపడతారని ఆయన బెయిల్ వచ్చినా జైల్లోనే ఉన్నారు. మన జైళ్లు వారికి ప్రభుత్వ అతిథి గృహాల్లా ఉన్నాయి. బెయిల్ వచ్చినప్పటికీ వారిని జైళ్లలో ఎలా ఉండనిస్తున్నారని అడుగుతున్నాను. కోరుట్ల ఫైనాన్స్ కంపెనీ వారు ఉన్నారు. డబ్బు వాపస్ ఇవ్వలేని పరిస్థితికి వచ్చారు. ఆ డబ్బులు ఎక్కడ

ఉన్నాయంటే, సేఫెస్ట్ ప్లేస్ అయిన జైలులో ఉన్న ఆయన దగ్గర ఉన్నాయి. ఈ జైళ్లు ఫైనాన్స్ కంపెనీ వారికి అథిది గృహాలుగా ఉన్నాయని తెలియజేస్తున్నాను. బెయిలు వచ్చిన తరువాత కూడా జైళ్లలో ఉండడానికి కారణమేమిటి? అని ప్రశ్నిస్తున్నాను.

సదానందం అనే ఒక ఫైనాన్షియర్ హైదరాబాద్‌లో ఉన్నారు. హైదరాబాద్‌లో ఉన్న శర్మ, రమేష్ అనే వారికి రూ.50 లక్షలు అప్పులు ఇచ్చారు. ఇక్కడ ఉన్న తెలుగుదేశం ప్రభుత్వం నాయకులను వారు అప్రోచ్ అయితే, వారు సహాయం చేస్తామన్నారు. హైదరాబాద్ పట్టణంలో ఉన్న ఒక టాస్క్‌ఫోర్సు డి.సి.పి. అడ్డుపడి వారిని బెదిరించి, వారి పైనే కేసు పెట్టి జైలుకి పంపించారు. ఈ విధంగా పోలీసులు అనేక రకాలుగా ఇన్వాల్వై భూములను కబ్జ చేయించడం, ఫైనాన్స్ డబ్బులను ఎగ్గొట్టించేలా చేయించడం తదితర యాక్టివిటీలను ప్రోత్సహిస్తున్నారు. గ్రామాల్లో చిన్న కోడి దొంగతం చేస్తే పెద్ద పెద్ద బాధలను పోలీసులు పెడుతుంటారు. పోలీసులు, పెద్ద పెద్ద వారు లక్షలు, కోట్ల రూపాయలు ఎగ్గొడితే, వారిపై చర్యలుతీసుకోకుండా, వారిని జైల్లో పెడితే వారికి అన్ని రకాల వసతులు అక్కడ కల్పిస్తున్నారు. వారికి ఇళ్ల నుంచి భోజనాలు వచ్చేట్లు చేస్తున్నారు. వీరిపైన చర్యలు తీసుకోవడానికి ఎందుకు వెనుకాడుతున్నారో అర్థం కావడం లేదు. కరీంనగర్ జిల్లాలో రూ.1500 కోట్లు మోసం చేశారు. దీంట్లో దాదాపు రూ.700 కోట్లు హైదరాబాద్‌లో ఉన్న వైట్ కాలర్ అఫెన్సెస్ చేసే వారు తీసుకొన్నారు. వీరి వల్ల మోసపోయిన వారిని ప్రభుత్వం ఆదుకోవాలని కోరుతున్నాను.
మ. 1.50

వాళ్లకు న్యాయం చేయమని, డబ్బులు ఇప్పించమని కోరుతున్నాను. మరో విషయం బోయిన్‌పల్లిలో పేద ప్రజల యొక్క భూమిని కొందరు ఆక్రమించుకోవడం గురించి హోమ్ మంత్రి గారికి, ముఖ్యమంత్రి గారికి, ప్రతిపక్ష నాయకులు రాజశేఖర్ రెడ్డి గారికి నేను దరఖాస్తులు ఇవ్వడం జరిగింది. అయితే ఈ విషయమై హోమ్ మినిష్టర్ గారు విజిలెన్స్‌కు రాసి, ఇంటెలిజెన్స్ వారితో ఎంక్వయిరీ చేయించారు. విజిలెన్స్ వారు రిపోర్ట్ కూడా ఇవ్వడం జరిగింది. ఐనప్పటికీ ఇంతవరకూ వారిని అరెస్ట్ చేయలేదు. అంతేకాకుండా వారు ప్రతి పక్ష నాయకుల యొక్క లెటర్స్ చూపి, అధికార పక్షం వారి లెటర్స్ చూపి పోలీసులు పేదలను బెదిరిస్తున్నారు. పోలీసు అధికారులు కూడా ఇందులో కుమ్మక్కైనారు.

నగరంలో ఈ విధమైన అఫెన్సెస్ జరగడానికి, వైట్ కాలర్ అఫెన్స్‌లు జరగడానికి , ఫైనాన్స్ కంపెనీలన్నీ దివాలా తీయడానికి పెద్ద పెద్ద కుంభ కోణాలు జరగడానికి అందులో పెద్దల హస్తాలు ఉన్నాయి. పోలీసుల, అధికారుల అండదండలతో జరుగుతున్నాయని మీ దృష్టికి తెస్తున్నాను. మరి ఇటువంటి అధికారులను ప్రత్యేకంగా నిఘా విభాగంలో పెడితే వారి ద్వారా సమాజానికి నష్టం జరుగుతుంది. కాబట్టి వారి మీద మీరు చర్యలు తీసుకోవలసిన అవసరం ఉంది. ఆ విధమైన ప్రయత్నం చేయాలి. లేనట్లయితే పేద ప్రజలు ఇంకా దోపిడీలకు గురయ్యే ప్రమాదం ఉంది. ప్రభుత్వం పేదలను ఆదుకోవలసి ఉంది. అలాంటిది వారు దరఖాస్తులు ఇచ్చినప్పటికీ పట్టించుకోకపోవడం విచారకరం . పేదలను రక్షించవలసిన ప్రభుత్వం ఈ విధంగా చేయడం , పేదలను బెదిరించడం మంచి పద్ధతి కాదు.

హైదరాబాదులో టాస్క్ ఫోర్స్ అనీ, మరోటనీ ఎన్నో రకాల పోలీసు ఉన్నారు. వారంతా కూడా పేదలను బాగా బెదిరించే పరిస్థితులలో ఉన్నారు. కరీంనగర్‌లో నేను హోమ్ మినిష్టరు గారి దృష్టికి స్పెసిఫిక్‌గా కొన్ని విషయాలను తీసుకు రావడానికి నేను సిద్ధంగా ఉన్నాను. ఆ సందర్భంలో నేను మంత్రి గారిని పేదలకు న్యాయం చేయవలసిందిగా కోరుతున్నాను.

SRI ASADUDDIN OWAISI: Mr. Chairman, Sir, would the Hon'ble Home Minister be kind enough to enlighten the whole House as to the definition of White Collar Offence? There is no definition of white collar offence in the Indian Penal Code. The first step the Home Minister should take is making a schedule. This Government should, first of all, make schedule as to what is the white collar offence and you cannot just say. In the Western countries if you take the example of World Com disaster or

Anderson disaster, that is white collar offence. If the Government officials indulge in fraud then it can be called white collar fraud. That is right definition. In our State we do not have the definition. They are all economic offences. We have to have a schedule to define white collar offence.

Before all these bank disasters have surfaced non-banking financial companies disasters took place, for eg., Al -Falah, Magic Sites, Asran Jubi and Pardesi. I would like to know what is the stage of enquiry in respect of these. I do not expect the Home Minister to stand up and say - we have arrested so and so and we have done this and that. I want specific answer from him. Further, I would like to know what steps have been taken to recover that money. During the seven long years of our Hon'ble Chief Minister's tenure how many cases have come up. What is the amount of money that has been looted from the people? You give us the cumulative figures.

In the Charminar Co-operative Urban Bank disaster 1.38 lakh depositors are there and they lost an amount of Rs. 130 crores. Is the Government interested in reviving this Bank ? In the Madhapur Co-operative Bank disaster in Gujarat where Rs. 1,000 crores were lost the Central Government had given Rs. 400 crore interest free loan and an amount of Rs. 100 crores had been given by the Gujarat State Government. I would like to know whether the same kind of measure be extended in the case of Charminar Co-operative Bank? Sir, this Government is very powerful. They made the President of India. Despite wanting Mr. Krishna Kant they made Abdul Kalam as the President of India. Are you sincere in reviving the Charminar Co-operative Bank? Rs. 400 crores is given for Madhapur Co-operative Bank from the Insurance Corporation. One more bank in Lucknow, the Hon'ble Prime Minister's Constituency, the City Co-operative Bank is also merged. In the UTI scam the Central Government bailed out UTI. These are many examples. For eg., Sikkim Bank in Hyderabad has become Union Bank of India. All these banks are revived with the help of the Central Government. I request this Government through you to revive the Charminar Bank because you can play a very important role because a majority of these depositors - 95% depositors of Charminar Bank belong to Muslim minority community. More than Rs. 85 crores is from NRIs and the Muslim youth have gone to Gulf countries and deposited their hard earnings in the Charminar Co-operative Bank. Hence there is urgent need to ensure that the Charminar Co-operative Bank is revived. I would like the Hon'ble Minister to tell as to why you have not booked even a single RCS official. Not even a single case is booked on them. Vicarious liability is there on them. But, so far, not even a single case has been booked on them. Why have you not taken action against the Registrar of Co-operative Societies? Sir, I would like to bring to the notice of the Home Minister through you that the Registrar of Co-operative Societies has done so many special enquiries and you got report from the C.B., C.I.D. I would like to know as to how many special enquiries have been done. Whenever a special enquiry is done they were given money to keep quiet. You please ask the RCs. It is a fact that once some officials from the State Audit Department are sent to audit next time the same officials should not be sent. This happened in the case of Charminar Co-operative Bank. The Reserve Bank of India also is responsible. Those officials should, also, be booked. There is a whole nexus involved in the Charminar Co-operative Bank disaster. Let the Registrar of Co-operative Societies please tell the people of Andhra Pradesh why was the Charminar Co-operative Bank given full fledged money exchange? On what basis it was given? On what basis one NRI is coming and claiming that he has deposited Rs. 1200 crores in the Charminar Co-operative Bank? From where this money has come? How this money has been brought here Will this Government go for giving the deposited insurance money back to the poor people? We have got only thousand rupees. The Krishi Bank depositors have got all their money under deposit insurance. If the Government is not interested in the revival of Charminar Co-operative Bank the same step can be taken and money given back to the people under deposit insurance.

Sir, what is the audit report? The audit report - if it shows that Rs. 100 crores is the loss then the Charminar Co-operative Bank can be revived. Rs. 100 crores is a big loss. Okay. But, still the Charminar Co-operative Bank can be revived. What we require is seriousness on the part of the Hon'ble Home Minister, the Hon'ble Chief Minister and this Government. I am reiterating that if the audit report says that Rs. 100 crores or Rs. 150 crores loss is there then you please try to exhaust all your avenues to ensure that the Charminar Co-operative Bank is revived.

(Interruptions)

(Looking at the Treasury Benches) Sir, if you are brave enough you stand up and tell. Do not shout. You learn some manners from Mr. P. Ashok Gajapathi Raju. I think they should have classes with Mr. P. Ashok Gajapathi Raju for imparting manners and ethics to the TDP Members, especially, the Hon'ble Government Whip. The point is an advertisement has come in the Newspapers criticising the Co-operative banks. The Co-operative banks have helped the poor people a lot in the villages. Unnecessarily, a bad name is given to the co-operative sector. The co-operative sector has freed the people from the clutches of the money lenders. Despite this, I am surprised at an advertisement coming in the Newspapers stating that 'Krishi Bank, Charminar Bank and now Co-operative Banks'. This advertisement is given by the Commissioner, Small Savings Scheme. This Government should reinstate faith in the co-operative sector.

Lastly, I request the Home Minister to clarify us on the specific issues which I have posed to him.

శ్రీ నోముల నర్సింహయ్య :- అధ్యక్షా, తమరి ద్వారా మంత్రి గారిని స్పెసిఫిక్‌గా నేను అడుగుతున్నాను. ఈ సుందరమైన బ్రోచర్స్, మాగజైన్స్ రిలీజ్ చేస్తున్నారు. ఇవన్నీ ఎక్కడైనా అండర్ గ్రౌండ్‌లో సర్క్యులేట్ చేస్తున్నారా? పోనీ అండర్ గ్రౌండ్‌లో సర్క్యులేట్ చేస్తే దానికి ఎట్రాక్ట్ అయి వాళ్లు దానిలో చేరుతున్నారా? పబ్లిక్‌గా, ఓపెన్‌గా ఈ విధంగా , ఇంత సుందరమైన బ్రోచర్స్ వేస్తున్నారు. ఇందులో చాలా క్లియర్‌కట్‌గా ఉంది. ఇంత అమౌంట్ ఇస్తున్నాం అని ఉంది. ఇది ప్రభుత్వం వైఫల్యంగా వారు ఒకసారి ఆలోచించాలి.

సదరన్ వండర్ వరల్డ్ రిజార్ట్స్ లోని ప్రధాన అంశం ఫస్ట్ 25 టైమ్స్ అని, తర్వాత 50 టైమ్స్ అనీ, ఆ తర్వాత 75 టైమ్స్, ఆ పైన 100 సార్లు అంటూ ఉంది. ఈ బ్రోచర్స్ అన్నీ ఎక్కడ వేస్తున్నారు? మన దగ్గర వేస్తున్నారా? మన ప్రభుత్వ యంత్రాంగం మనం ఉన్న దగ్గర వేస్తున్నాం . మరి దీనిని ఎవరు చూడాలి?
మ.2.00

ఇది ఎవరు చూడాలి, మేము అపోజిషన్‌లో ఉన్న వాళ్లం చూడలేము కదా? మంత్రిగారు కాదు, ఎంఎల్‌ఏలు కాదు, చూడవలసింది ఎవరు? ప్రభుత్వ యంత్రాంగంలో ఉన్న మన ఎగ్జిక్యూటివ్స్ చూడాలి. అసలు ఈ 5 సంవత్సరాలు దాకా గ్యారెంటీ ఏమిటో వాళ్లు చూడాలా ? వద్దా? దాని కోసం ఏమైన ప్రయత్నం చేశారా? కోట్లరూపాయలు డబ్బులు కలక్టు చేస్తున్నావు నీ గ్యారెంటీ ఏమిటి? అసలు నీకు ఏమైనా గుడిసె ఉన్నదా? ఏమైనా డబ్బు ఉన్నదా? ఆటో బయోగ్రఫీ తేల్చాల్సిన బాధ్యత వాళ్ల మీద ఉన్నది. ఆ కౌంటర్ గ్యారెంటీ తీసుకోవలసిన బాధ్యత ప్రభుత్వ యంత్రాంగం మీద ఉన్నది. అక్కడ ఫైయిల్ అయినారు. పెసలు చేను మొత్తం వదిలివేసి ఇంటిలోకి వచ్చి పప్పు లేదని భార్యను దెబ్బతీసినట్లు వుంది మీది. ఇంత దయనీయమైన పరిస్థితి. బ్రోచర్సులో మాత్రం హోం మంత్రిగారు రిబ్బన్ కట్ చేస్తునట్లు ఫొటో వున్నది. రిబ్బన్‌కట్ చేయడం అనేది రోజు వచ్చేదే. ఇప్పుడు రాజకీయాలతో మనకు సంబంధం లేదు కాబట్టి అనుకోవడం లేదు. ఈ బ్రోచర్లో చంద్రబాబునాయుడుగారి మెసేజ్, ఎన్.జనార్దనరెడ్డిగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు మెసేజి. వారు హోం మంత్రిగారి దగ్గరకు ముఖ్యమంత్రిగారి దగ్గరకు ఎందుకు వస్తున్నారండీ, బెల్లం ఎక్కడ వుంటే ఈగలు అన్నీ అక్కడికి వస్తాయి. మీరు గమనించవలసిన బాధ్యత వుంది, మీరు అంతా గమనించండి, ఎవరు ఉన్నా ఆ రకంగా వస్తునే ఉంటారు. గ్యారెంటీ, కౌంటర్ గ్యారెంటీ అన్నీ విషయాలు ప్రభుత్వం రోజు మానిటర్ చేస్తున్నామని చెప్పి అన్నారు. ఊరూరా తిరుగుతున్నామని అన్నారు, మీరు వూళ్లు తిరిగితే సేవింగ్సు అన్నీ ఏమి లేకుండా పోతున్నాయి. సేవింగ్సు నాశనం అయ్యే దానికి కారణం ఈ రకమైన దగుల్‌బాజీ ఫైనాన్సు సంస్థలు. ఫైనాన్సు మంత్రిగారికి బాగా మెలుకువలు తెలుసు ఎట్లా చేస్తే కర్బు అవుతుందో మీరు ఒకసారి అడగండి చెబుతారు. ఏ రకంగాచేస్తే మనం దీనిని కర్బు చేయగలము. మా ˇ నకిరెకల్లులో చీటీఫండ్ వాడు ఒకడు దివాల తీస్తే బ్యాంక్‌లో విపరీతమైన డిపాజిట్సు పెరిగాయి. ఇంకొక ప్రక్కకు ఎవ్వడు పోడు అంటే దీని అర్థం ఏమిటి? మనం ప్రయివేటు వాళ్లను ప్రోత్సహించడం ఉన్నది, మీరు

చైనా గురించి చెబుతున్నారు, చైనా పోయివచ్చామని అంటున్నారు. చైనాలో ఎన్ని బ్యాంకులు ఉన్నాయో హో మంత్రిగారు చెప్పాలి. లిమిటెడ్ బ్యాంక్స్ ఉన్నాయి, సఫిషియంట్ ఎమౌంటు వుంది, ప్రజలు మోస పోవడం లేదు, వాని సేవింగ్సు వానికి దక్కుతున్నాయి. మీరు చైనా పోయి వచ్చినందుకు అది చేయమని నేను అర్థిస్తా, అది మాత్రం చేయరు. వైట్ కాలర్ అఫెన్సు అనే ఒక మంచి పదం పెట్టి ఏమిటి అండీ ఇది . వైట్ కాలర్ వారి అఫెన్సు ఇది ఇట్ ఈజ్ నాట్ ఎట్ ఆల్ స్పెసిఫైడ్ ఇన్ యనీవేర్. దానిని ఒక చట్ట బద్ధత రూపంలో తీసుకురండి. మంత్రిగారు మాట్లాడితే బాగా దిట్టగా సమాధానం చెప్పగలరు నేను కాదనను. మీకు లెటరు వ్రాశాను మీతో ఎండార్సు చేయించినది ఉన్నది. అంతకు ముందు ముఖ్యమంత్రిగారికి ఆశ్రా ఎస్టేట్ ప్రయివేటు లిమిటెడ్ 2001లో లెటరు వ్రాశాను, ఇంతవరకు దీని జాడ లేదు, పత్తాలేదు, మీకు తెలియదా ఇది. నల్గొండలో ప్రజల దగ్గర నుంచి చిటీఫండ్ వాళ్లు ఏ రకంగా డబ్బులు వసూలు చేశారు, వారు ఎక్కడకు పోవడం లేదు, మళ్లీ వాళ్లు దగ్గరనే ఉంటున్నారు. ఒక బాధ్యత కల్గిన శాసన సభ్యుడిగా మేము ఇచ్చి ఎండార్సు చేయించినది
కనీసం ప్రభుత్వం యాక్షన్ తీసుకొంటే అవుతుంది, ఏమైనా తీసుకున్నారా? వైట్ కాలర్ అఫెండర్సు పోలీసు సపోర్టర్సు, నాయకుల సపోర్టర్సు వీళ్లు కాకుండా లేనే లేరు. ఐ విల్ చాలెంజ్ ఇట్. కాకపోతే అందరా? కొందరు. ఆ కొందరు ప్రభుత్వానికి తెలియకుండా ఉన్నారా? మీకు తెలుసు అయిన పట్టుకోరు, వాడి గురించి మీకు ఉన్న ఇబ్బంది ఏమి? ఇప్పుడు నేను ఫ్లైట్ మీద ఏ దేశానికైనా పోవాలంటే నాకు పాస్‌పోర్టు కావాలి, మరొకటి, మరొకటి కావాలి, ఈ పెద్దలు అందరు తప్పించుకొని పోయారు వాళ్లకి ఏమి ఉన్నాయి అండీ. మీ వాళ్లు ఎక్కడ విజిలెన్సు చేస్తున్నారండీ, మీ ఇంటల్‌జెన్సీ ఉన్నది. మీ ఇంటల్‌జన్స్ ఫైల్యూర్ అని అర్ధం చేసుకోవాలి కదా? ప్రభుత్వ ఇంటల్‌జన్స్ మొత్తం ఆగిపోయింది, ఏమన్నా మబ్బు బాగా ఎత్తిందా దానికి, ఎట్లా పోతారండీ? మీరు చెబుతున్నటువంటి అనేక రకాలు ఆంతరంగిక, బహిర్గతంగా చేయాలన్నా ప్రభుత్వ గూడాచారి వ్యవస్థ మొత్తం విఫలం అయినది. విఫలం అయినా తెలుసుకొంటే మాత్రం వసూలు చేసుకుంటూ చప్పుడు కాకుండా ఉంటుంది. ఇల్లు కాలుతుంటే పేలాలు ఏరుకొనితినే కార్యక్రమం వుంది అండీ. అందుకనే ఈ అఫెన్సు పెరిగిపోతున్నాయి. దయచేసి మీరు ఆవేశంగా కాకుండా చేయండి ఎన్నో సార్లు చర్చిస్తాము ఏమి లాభం అండి, నిన్న ఒక వ్యాఖ్యాత చెబుతున్నారు. ఏమన్నా ప్రతిపక్షాలు అంటునే ఉంటాయి, పాలకపక్షం చేసుకుంటాపోతావుంది, వాటీజ్ సొల్యూషన్? పబ్లిక్ మనీ మొత్తం కొంతమంది కొట్టెసుకుంటూ పోతావుంటే మేము ఏదో అనడం, మీరేదో అనడం లేకపోతే మీరు ఏదో కౌంటర్ చేయడమో ఈజ్ ఇటీ ఈజ్ సొల్యూషన్, ప్రభుత్వ యంత్రాంగం ఫైల్యూర్ అయితే ప్రభుత్వం ఫైల్ అయినట్టే, మీరు ఫైలు అయినట్టు కాకపోతే మాది హైటక్ అని చెప్పడానికి అర్హత లేకుండా అయినట్టు అవుతుందని చెప్పి మీ ద్వారా తెలియచేస్తూ, మీకు ధన్యవాదాలు తెలియచేస్తున్నాను.

డా. ఆర్. రవీంద్రనాథ్‌రెడ్డి: అధ్యక్షా, జపాన్ లైఫ్ కంపెనీ యాక్టివిటీస్ సంవత్సరం, సంవత్సరంన్నర నుంచి బయట పడ్డాయి. బయటపడ్డ తరువాత వాళ్లు జిల్లాలకు కూడా వ్యాపింప చేశారు. ఈ మధ్య కాలంలో ఒక సెంట్రల్ మినిష్టర్, ఎంఎల్‌ఏలు, మంత్రులు దీనిలో ఇన్‌వాల్వు అయినట్టు వచ్చింది . హోం మంత్రిగారు చెబుతూ అన్నీ జిల్లాలకు వ్యాపించింది అటు కరీంమ్‌నగర్ ఇటు నల్గొండ, హైద్రాబాదులో ఉన్న పోలీసులేకాకుండా నల్గొండ పోలీసులు చేశారు. అందుకని అన్నీ జిల్లాలను కలుపుతూ సిబిసిఐడికి ఇస్తే వాళ్లు పర్ఫెక్టుగా చేస్తారు అని అప్పచెప్పినాము అని చెప్పడం జరిగింది. ఇంకొక మాట కూడా చెప్పారు. రాష్ట్రంలో అయితే సిబిసిఐడి, దేశం అంతా వ్యాపించింది జపాన్‌లైఫ్ యాక్టివిటిస్ పర్మినెంటు యాక్టివిటిస్ ఉన్నాయి. దేశం మొత్తం ఇది ఉన్నది కనుక సిబిసిఐడి రాష్ట్రానికి పరిమితం కనుక సిబిఐకి అప్పచెబుతారు ఈకేసు. క్రైంమ్ డిపార్టుమెంటు దీంట్లో జాప్యం చేసుకోకుండా మొత్తం దేశం అంతా ఎంక్వైరీ చేసి సమగ్రమైన రిపోర్టు ఇవ్వడానికి ఉంటుంది. కాబట్టి సిబిసిఐడి కాకుండా సిబిఐకి అప్పచెబుతారా? సదరన్ విషయంలో మంత్రులతోటి మెసేజ్‌లు తీసుకున్నారు, వాళ్లతోటి ఫొటోలు వేసుకున్నారు, బ్యూటిఫుల్ బ్రోచర్సు తీశారు. ఆ బ్రోచర్సు వాడుకొని బ్రహ్మాండంగా వాళ్ల వ్యాపారాన్ని అభివృద్ధి చేసుకున్నారు.
ప్రజలకు ఏమైపోతుంది అంటే మినిష్టర్సు వీళ్లు అందరు ఫొటోలు దిగారు కనుక వీళ్లకి క్రిడిబుల్టీ ఇచ్చారు. ప్రజలు కూడా చాలా విరివిగా ఏమి అనుమానం లేకుండా వాళ్లకి డబ్బులు కట్టడం జరిగింది. ఈ విధంగా కొన్ని కోట్ల రూపాయలు వ్యాపారం జరిపినప్పుడు దీనికి ప్రభుత్వం భాద్యత వహించవలసి వస్తుంది. కనుక భవిష్యత్తులో ఈ మెసేజ్‌లు, ఫొటోలు దిగడం కాని,

ఇన్‌ఆగరేషన్ కాని మంత్రులు ఎవ్వరు కూడా పార్టిసిపేట్ చేయకుండా మొత్తం వీటి దరిదాపుల్లోకి పోకుండా ప్రభుత్వం ఏమి యాక్షన్ తీసుకుంటున్నారు? ఈ రెండింటికి సమాధానం చెప్పించండి.

ను.2.10

శ్రీ డి. నాగేందర్: సర్, మనం ఇండియన్ లైఫ్ వదిలేసి జపాన్ లైఫ్‌లోకి పోయినప్పుడు ..................

CHAIRMAN: No introduction please.

శ్రీ డి. నాగేందర్: అలాగే సర్. ఇప్పటివరకు మనం వైట్ కాలర్ అఫెన్సెస్‌గురించి చాలా వివరంగా చర్చించుకున్నాము. కృషి బ్యాంక్ ఇష్యూ వచ్చినప్పుడు ఇంతకుముందు కూడా మనం మాట్లాడుకున్నాము. చార్మినార్‌బ్యాంక్‌గురించి, వివిధ సంస్థలగురించి కూడా మాట్లాడుకున్నాము. కృషిబ్యాంక్‌వంటి రిజిష్టర్డ్ సంస్థలను ఒక ప్రక్కనపెడితే అన్‌రిజిష్టర్డ్ ఫైనాన్స్ కంపెనీస్ చాలా రన్ అవుతున్నాయి. హైదరాబాద్ సిటిలో నాగార్జున ఫైనాన్స్ కార్పొరేషన్ ఒకటి ఉన్నది. దీని అధినేత ప్రభుత్వంలో ఉన్నటువంటి ముఖ్యమైన వ్యక్తికి దగ్గర బంధువు. నేను ఎలిగేషన్స్ చేయటంలేదు, చాలా స్పెసిఫిక్‌గా చెప్పగలను. With authentic information వచ్చాను. నాగార్జున ఫైనాన్స్ కార్పొరేషన్‌వారు మెచ్యూర్ అయిన డిపాజిట్లకు డబ్బు చెల్లించటంలేదు. డిపాజిటర్లు పంజగుట్ట పోలీస్ స్టేషన్లో నంబరాఫ్ కంప్లైంట్స్ ఇచ్చారు. As far as my knowledge is concerned, not even a single case was registered against Nagarjuna Finance Corporation. ఎందుకు కేసులు రిజిష్టర్ చేయలేదో హోంమినిష్టర్‌గారు సమాధానం చెప్పాల్సిన అవసరం ఉన్నది. మెచ్యూర్ అయిన ఇద్దరు డిపాజిటర్ల పేపర్లు నేను తమరిద్వారా హోంమినిష్టర్‌గారికి పంపిస్తున్నాను. సుమారు 65 సంవత్సరాలు ఉన్నటువంటి రాజ్యలక్ష్మి అనే ఆమె ఎంతో విశ్వాసంతో నాగార్జున ఫైనాన్స్ కార్పొరేషన్‌లో డిపాజిట్ చేసింది. మెచ్యూర్ అయిపోయింది. జూన్ 22, 2002 నాడు మెచ్యూరిటి వచ్చింది. కాని దురదృష్టం ఏమంటే ఆమె డబ్బులు అడగటానికి వెళితే త్రెటెన్ చేస్తున్నారు. ఈ పేపర్స్ నేను మీకు పంపిస్తున్నాను.

ఛైర్మన్: అది కరెక్టే, నేను కూడా విన్నాను. నాకు కాగితాలు పంపించండి.

శ్రీ డి. నాగేందర్: పెద్దవారికి ఒక న్యాయం, చిన్నవారికి ఒక న్యాయం ఉండకూడదు. నాగార్జున ఫైనాన్స్ కార్పొరేషన్ ఎవరిది? వారిపైన ఏమి చర్యలు తీసుకున్నారు? పంజగుట్ట పోలీస్‌స్టేషన్‌లో నేను రికమండ్ చేసిన కేసులు చాలా ఉన్నాయి. అయినప్పటికీ ఏ ఒక్క కేసు రిజిష్టర్‌చేయకపోవటానికి కారణం ఏమిటి? వందలాదిమంది నాగార్జున ఫైనాన్స్ కార్పొరేషన్ ముందు నిరీక్షణ చేస్తున్నారు. ఇంకొక కేసు కూడా మంత్రిగారి దృష్టికి తీసుకురాదలచాను. రామ తులసమ్మ అనే ఆమె కష్టపడి ఆమె కూతురు మ్యారేజ్ కోసం కొంత డబ్బును నాగార్జున ఫైనాన్స్ కార్పొరేషన్‌లో దాచుకున్నది. ఆమె కూతురు మ్యారేజ్ ఈ వారంలోనే ఉన్నది. ఆమె డబ్బులు ఇవ్వమని అడిగితే లిటరల్‌గా ఆఫీసునుండి బయటకు తోసేశారు. ఆమెను కొడతామని, చంపుతామని బెదిరిస్తున్నారు. నాగార్జున ఫైనాన్స్ కార్పొరేషన్ వారితో మాట్లాడటానికి ప్రయత్నం చేస్తే ఎవరూ ఫోన్‌లో దొరకటంలేదు. వారు 10 మంది జి.ఎమ్.లను పెట్టుకున్నారు. ఎవరితో మాట్లాడినా I am not looking after this subject Sir అంటున్నారు. ఈవిధంగా రాబరీ చేస్తున్నవారిపై చర్య తీసుకోవాలని మంత్రిగారికి విజ్ఞప్తి చేస్తున్నా ను. ఇప్పుడే అసదుద్దీన్ ఓవైసి చెప్పినట్లు కోఆపరేటివ్ డిపార్ట్‌మెంట్‌వారు కొంతమందిని బ్లాక్‌మెయిల్ చేస్తున్నారు. సభలో అధికారుల పేర్లు ప్రస్తావించకూడదని మీరు చెప్పారు. If you permit me, I will name those persons. కోఆపరేటివ్ డిపార్ట్‌మెంట్‌లో కొంతమంది ఎలా ఉన్నారంటే, జూబ్లీహిల్స్ సొసైటీతో కుమ్మక్కై చాలారకాలుగా బ్లాక్‌మెయిల్ చేసి ఆస్తులు సంపాదించుకుంటున్నారు. ఇలాంటివారిపైన చర్యలు తీసుకోండి. నావద్ద మెచ్యూర్ అయినప్పటికీ డబ్బు చెల్లించని డిపాజిటర్స్ కేసులు 200 పైన ఉన్నాయి. ప్రస్తుతం 2 కేసులు మాత్రమే హోంమంత్రిగారి దృష్టికి తీసుకువస్తున్నాను. వీటిపైన చర్య తీసుకుంటే మిగిలిన 198 కేసులు కూడా తరువాత ఇస్తాను.

శ్రీ కె. రేవతీపతి(టెక్కలి): రెస్పెక్టెడ్ ఛైర్మన్ సర్, ఈనాడు ఫైనాన్షియల్ ఇన్‌స్టిట్యూషన్స్‌లో జరుగుతున్న ఇర్రెగ్యులారిటీస్‌పైన చర్చ జరుగుతున్నది. ఫైనాన్షియల్ రిఫామ్స్ వచ్చిన తరువాత, లిబరలైజేషన్ జరిగిన తరువాత ఈనాడు ఎకనమికల్ యాక్టివిటి బాగా పెరిగి కుక్కగొడుగుల్లాగా ఫైనాన్షియల్ ఇన్‌స్టిట్యూషన్స్ పుట్టుకువచ్చాయి. వారు మానవునిలోగల మనో దౌర్భల్యాన్ని , మానసికమైన వీక్‌నెస్‌ను ఆసరాగా తీసుకుని ఆకర్షణీయమైన స్కీమ్స్ ప్రవేశపెట్టి ఒకటి, రెండు సంవత్సరాల్లో రెండింతలు అవుతుందనే ఆశ చూపుతున్నారు. ఇది ఈరోజు వచ్చింది కాదు. గత దశాబ్దాలుగా వస్తున్న ఈ పరిస్థితిపై గతంలో ఉన్నటువంటి ప్రభుత్వాలు స్ట్రింజెంట్‌గా యాక్షన్ తీసుకుని ఉంటే ఈరోజు ఈ పరిస్థితి వచ్చేది కాదు. గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుగారు దీనిపైన ప్రత్యేకమైన దృష్టిని సారించారు. 1999 నవంబర్ నెలలో Protection of the Depositors Finance Act అనేది ఒకటి తీసుకురావటం జరిగింది. దానిద్వారా ప్రభుత్వం స్ట్రింజెంట్‌గా యాక్ట్ చేసింది కాబట్టి, సి.ఐ.డి. డిపార్ట్‌మెంట్ కరెక్ట్‌గా పనిచేసింది కాబట్టి ఈనాడు ఇన్ని క్రైమ్స్ డిటెక్ట్ చేయగలిగాము. ఈనాడు ఈ యాక్ట్ వచ్చింది కాబట్టే అరెస్ట్‌చేసి 10 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష విధించటానికిగాని, స్పెషల్ కోర్టు కాన్‌స్టిట్యూట్ చేయటానికిగాని అవకాశం వచ్చింది. ఆర్.బి.ఐ.కు ఫైనాన్షియల్ ఇన్‌స్టిట్యూషన్స్‌కు మధ్యన సి.ఐ.డి. సంధానకర్తగా వ్యవహరిస్తూ చాలావరకు క్రైమ్స్ తగ్గించే స్థితికి ఈనాడు ప్రభుత్వం వచ్చింది. బోగస్ ఇన్‌స్టిట్యూషన్స్‌పై ప్రభుత్వం చర్య తీసుకునేప్పుడు వారి ప్రాపర్టీస్ ఎటాచ్ చేసే అవకాశమున్నది. ఈ విషయాలపై ప్రజల్లో కొంత ఎవేర్‌నెస్ క్రియేట్‌చేయాలి. ఈ విషయంలో పోలీస్ డిపార్ట్‌మెంట్, లేదంటే ప్రభుత్వం యాక్ట్ చేస్తే సరిపోదు. ప్రజలలో, ప్రజాప్రతినిధులలో, ప్రభుత్వంలోని ప్రతిఒక్కరిలో అవగాహన కల్పించాలి. ఆ అవసరం ఉన్నదని చాలామంది చెబుతున్నారు. హోంమంత్రిగారి ఫోటో ఉందని, ఇంకొకమంత్రి తాలూకూ ఫోటో ఉందని, సి.ఎమ్.గారి తాలూకూ సందేశం ఉందని కొంతమంది గౌరవసభ్యులు మాట్లాడుతున్నారు. ప్రజాప్రతినిధులుగా ఉన్నవారి వద్దకు చాలారకాలైనా జనం వస్తూంటారు. వచ్చిన వారితో అందరితో సంబంధాలు ఉన్నాయంటూ సభలో ప్రస్తావించటం అంత సత్యమైన విషయం కాదు. ఈవిధంగా చూస్తే చాలా అఫెన్సెస్ ఉన్నాయి. సాక్షాత్తు మాజీ ముఖ్యమంత్రిగారు నేదురుమల్లి జనార్ధనరెడ్డిగారికి, అప్పుడు ఉన్నటువంటి పోలీస్ కమిషనర్‌గారికి సంబంధాలు ఉన్నాయంటూ అప్పుడు పేపర్లలో సాక్ష్యాలతో సహా కన్పిస్తున్నాయి. కాబట్టి ఒకరిపైన విమర్శలు చేసుకుంటూపోవటం, ముఖ్యమంత్రిగారు, హోంమంత్రిగారు ఫోటోలలో ఉన్నారు కాబట్టి వారికి దీనితో సంబంధాలు ఉన్నాయని వారిని అభాసుపాలుచేసే ప్రయత్నం మంచిది కాదు. 1969-94 మధ్య కాలంలో పరిపాలించిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇటువంటివి 1700 కేసులు నమోదుచేయటం జరిగింది. సుమారు రూ.1000 కోట్ల కుంభకోణాలు జరిగాయి. ఆరోజు ఎందుకు యాక్షన్ తీసుకోలేదు? ఎందుకు ఆరోజు డిపాజిటర్స్ ప్రొటెక్షన్ యాక్ట్ తీసుకురాలేకపోయారని అడుగుతున్నాను. ఈనాడు ప్రతి ఒక్క పౌరుడు బాధ్యతాయుతంగా వ్యవహరించి బోగస్ ఇన్‌స్టిట్యూషన్స్ రూపుమాపటానికి రాజకీయాలకు అతీతంగా సూచనలు ఇవ్వవలసిన అవసరమున్నది.

మ.2.20

అదేవిధంగా నేను మంత్రి గారికి రెండు మూడు క్లారిఫికేషన్లకు సమాధానం చెప్పవలసిందిగా కోరుతున్నాను.ఈ రోజు ప్రయివేట్ ఫైనాన్షియల్ ఇన్‌స్టిట్యూట్స్‌కు సంబంధించి వున్నటువంటి ఆర్.బి.ఐ. నిబంధనలను పునః పరిశీలన చేయవలసిన అవసరముంది కాబట్టి వాటిని చేస్తారా? అంతేకాకుండా ఈనాడు బ్యాంకులకు ఇస్తున్న గ్రేడింగ్ విషయంలో కూడా ప్రత్యేక దృష్టి సారించవలసిన అవసరముందని మనవి చేస్తున్నాను. ఎందుకంటే ఈ మధ్య వీటికి సంబంధించి అవాంఛనీయ సంఘటనలు జరిగిన బ్యాంకులన్నీ కూడా ఏ-గ్రేడ్‌కు సంబంధించినవే వుండడం మూలాన వాటి గ్రేడింగ్ విషయంలో ప్రతేక దృష్టి సారిస్తారా అని అడుగుతున్నాను. అంతే కాకుండా ఈ రోజు ప్రయివేట్ ఫైనాన్షియల్ ఇన్‌స్టిట్యూట్స్ అన్నింటిపై కూడా క్లోజ్ మానిటరింగ్ పెట్టి ప్రతి ఏడాది వాటిని హయ్యర్ అథారిటీలతో ఆడిటింగ్ చేయించవలసిన అవసరముంది కాబట్టి ఆ విషయాన్ని పరిశీలిస్తారా?ఈరోజు ఈ ప్రయివేట్ ఫైనాన్షియల్ ఇన్‌స్టిట్యూట్స్ లో జరుగుతున్న మోసాలనుఅదేవిధంగా 1996లో వచ్చిన మ్యాక్స్ (మ్యూచువల్లీ ఎయిడెడ్ కోఆపరేటివ్ సొసైటీస్ యాక్ట్)ను దుర్వినియోగం చేస్తున్న సంఘటనలను కూడా ప్రస్తుతం రోజు రోజుకూ మారుతున్న శాస్త్ర సాంకేతిక రంగాలలో వచ్చిన పరిజ్ఞానంతో రూపుమాపడానికి చర్యలు తీసుకుంటారా? మన దేశంలో జరుగుతున్న ఈ వైట్ కాలర్

నేరాలను శాస్త్ర, సాంకేతిక రంగాలలో వచ్చిన పరిజ్ఞానం సహాయంతో సులభంగా డిటెక్ట్ చేసి వాటిని అరికట్టడంలో ఈనాడు మన రాష్ట్రం ముందంజలో వుందంటే దానికి కారణమైన ప్రభుత్వాన్ని నేను మనస్ఫూర్తిగా అభినందిస్తూ నాకు ఈ అవకాశం కల్పించినందుకు ధన్యవాదాలు తెలుపుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

డా.ఎమ్.వి.మైసూరా రెడ్డిః అధ్యక్షా, పాయింటాఫ్ ఆర్డర్? సభలో లేని వారిపై అభియోగాలు చేయకూడదని నిబంధనల్లో వుంది. ఇంతకు ముందు మాట్లాడిన సభ్యులు ఫలానా ముఖ్య మంత్రి గారికి సదర్న్ వర్ల్డ్ లో వున్న వ్యక్తికి సంబంధాలున్నట్లు పేపర్లలో వచ్చిందని, వారుదానికి సంబంధించి ఒక సందేశమిచ్చారని అన్నారు. ఆ విషయం పేపర్లో వచ్చిన తేదీ చెప్పగలరా? I am seeking clarification through you. Let him say the date.

(అంతరాయం)

మీ ముఖ్యమంత్రులతో కూడా ఫోటోలున్నాయి. 22 మంది క్యాబినెట్ మంత్రులతోనూ, రెవిన్యూ మంత్రి తోనూ ఫోటోలున్నాయి. మరి ఎందుకు యాక్షన్ తీసుకోలేదు? మరి ఆ రోజు ముఖ్యమంత్రి గారు సుందేశమిచ్చారని అన్నారు కదా? ఎందుకు యాక్షన్ తీసుకోలేదు? ఆ పేపర్ కటింగ్‌లు మాకు ఇస్తారా?

(INTERRUPTIONS)

అలా సందేశమిచ్చినప్పుడు ప్రభుత్వంలో వున్న మీరు యాక్షన్ తీసుకోవలసివుండినది. ఎందుకు తీసుకోలేదు? ప్రభుత్వంలో వున్న వారు అలా చేసినప్పుడు వాళ్ల మీద కూడా యాక్షన్ తీసుకోవాలి కదా? సభలో లేనివారి గురించి అభియోగాలు మోపకూడదు కదా?

CHAIRMAN: I am not going to allow. If you want any information, they will give.

డా.ఎమ్.వి.మైసూరా రెడ్డిః మంత్రి గారినైనా క్లారిఫై చేయమనండి సర్. వారు ఏ తేదీన సందేశమిచ్చారు? ఆ సందేశం ఇచ్చిన తరువాత మీరు కూడా సందేశమిచ్చారా? ఆ సందేశం ఇచ్చిన తరువాత ఎన్ని రోజులకు మీరు యాక్షన్ తీసుకున్నారు? ఇవన్నీ చెప్పమని మంత్రి గారిని కోరుతున్నాను.

చైర్మన్ః ఆ పేపర్ కటింగ్స్ వారికి పంపించండి.

శ్రీ టి.దేవేందర్ గౌడ్ః అధ్యక్షా, గౌ.సభ్యులు మైసూరా రెడ్డి గారు కొన్ని క్లారిఫికేషన్స్ అడిగారు. అధ్యక్షా, ఇక్కడ ఒక విషయం జ్ఞప్తి పెట్టుకోవాలి. క్రిమినల్స్‌కు పార్టీలుండవు. Whenever anybody is in power, they take their shelter. ఆవిధంగా వాళ్లు డిఫరెంట్‌మెథడాలజీతో వస్తారు. I am not finding fault with any one. Criminals are criminals. వాళ్లు ఈ విధంగారకరకాల మెథడాలజీతో, రకరకాల స్వరూపాలతో తమ వ్యాపారాలను ప్రమోట్ చేసుకోవడానికి విచిత్రమైన పబ్లిసిటీల ద్వారా ప్రజలను మభ్య పెట్టి మోసాలు చేస్తున్నారు.ఇండివిడ్యువల్స్‌ను, ఇండివిడ్యువల్ విషయాలను ఇలాంటి వాటిలోకి లాగకూడదని మనవి చేస్తున్నాను. దేశవ్యాప్తంగా ఈ వైట్ కాలర్ క్రైమ్స్ పెరిగిపోతున్నాయి. ఇవి రకరకాల స్వరూపాలలో వివిధ పద్ధతుల్లో వివిధ రకాలుగా జరుగుతున్నాయి. ఎవరైనా తమ డబ్బును సంరక్షించుకోవడానికిగాని తమ డబ్బును ఏమి చేసుకోవాలన్నది నిర్ణయించుకోవడానికి గాని తామే గొప్ప జడ్జీలని చెప్పవచ్చు. తమ డబ్బును భద్రంగా దాచుకోవాలంటే ఎక్కడ దాచుకోవాలి లేదా ఎక్కడ పొదుపు చేసుకోవాలి, ఎక్కడ దాచుకుంటే లేక ఎక్కడ పొదుపు చేసుకుంటే తమ డబ్బు భద్రంగా వుంటుంది, ఇలాంటి విషయాలను ఎవరికి వారే అన్ని కోణాలలోనూ ఆలోచించుకొని నిర్ణయం తీసుకోవాలి. ఎవరైనా తమ దగ్గర

డబ్బు పొదుపు చేసినట్లయితే రెండింతల వడ్డీ చెల్లిస్తామనో లేక అందరికంటే ఎక్కువ వడ్డీ ఇస్తామనో చెప్పినంత మాత్రాన ప్రజలు నమ్మకుండా అది ఏవిధంగా సాధ్యమవుతుందన్న ఆలోచనతో ఒకటికి నాలుగు సార్లు ఆలోచించుకొని తమ సొమ్మును సురక్షితంగా వుంచుకునే మార్గాలు ఆలోచించుకోవలసిన అవసరముంది. ఈ విషయాలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్న ఉద్దేశంతో, వారిలో అవేర్‌నెస్ తీసుకురావడంలో భాగంగా వివిధరకాలుగా అడ్వర్‌టైజ్‌మెంట్లు కూడా ఇవ్వడం జరిగింది. ఈ విషయం గురించి డయల్ యువర్ సీ.ఎమ్. ద్వారా కూడా ప్రజలలో అవగాహన కల్పించడం జరిగింది. కాబట్టి ప్రజలు ఇలాంటి వాటిలో అప్రమత్తులై తమ డబ్బును పొదుపు చేసుకోవడంలో వారిలో అవేర్‌నెస్ తీసుకురావడం జరిగింది. అయినప్పటికీ ప్రజలు తాము పొదుపు చేసిన సొమ్ము ఆయా సంస్థల్లో సవ్యంగా వున్నంత కాలం కామ్‌గా వుంటారు. ఆ సంస్థ పరిస్థితి ఏదైనా కాస్త అటూ ఇటూ అయ్యిందంటే మాత్రం కంగారు పడి అప్పుడు పోలీసుల దృష్టికి తీసుకువస్తారు. అందుకోసమనే ఇలాంటి మోసాలను అరికట్టడానికి రకరకాల యాక్ట్స్‌ను కూడా తీసుకువచ్చాము. ఇలాంటి కేసుల విషయంలో రకాల వెరిఫికేషన్లు చేయించడం జరుగుతున్నది. వీటిని అరికట్టడానికి తీసుకోవలసిన చర్యలన్నీ తీసుకోవడం జరిగింది. అయినప్పటికీ వీటిని నూటికి నూరు శాతం తగ్గించామని నేను చెప్పడం లేదు. ఇలాంటి చర్యలు ఎన్ని తీసుకున్నప్పటికీ అవి పూర్తిగా తగ్గిపోయాయని చెప్పేఅవకాశం కూడా లేదు. ఎందుకంటే వాళ్లు మళ్లీ రకరకాల స్వరూపాలతో ఇలాంటి వాటిని కొనసాగించడానికి ప్రయత్నాలు చేస్తూనేవున్నారు. అందుకనే మనం కూడా మన విధానాలను, ప్రయత్నాలను ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేసుకుంటూ వీటిని అరికట్టడానికి చర్యలు తీసుకోవడం జరుగుతున్నదని గౌ. సభ్యులకు మనవి చేస్తున్నాను. ఇక గౌ.సభ్యులు వీటికి సంబంధించి ఎన్ని కేసులు పెట్టారని అడిగారు. ఆంధ్రప్రదేశ్ డిపాజిటర్స్ ప్రొటెక్షన్ యాక్ట్ క్రింద 126 కేసులు పెట్టడం జరిగింది. ఎమ్.బి.ఎఫ్.సి. యాక్ట్ క్రింద 195 కేసులు, లాటరీల చట్టం క్రింద 65 కేసులు, మనీ సర్క్యులేషన్ స్కీమ్స్ యాక్ట్ క్రింద 42 కేసులు పెట్టడం జరిగింది. ఇకపోతే సభ్యులు చాలా విషయాల గురించి క్లారిఫికేషన్స్ అడిగారు. చాలవరకు అన్ని రిపిటీషన్స్ వున్నాయి. ఇప్పటికే చాలా టైమ్ అయిపోయింది. కొంతమంది వెంకటేశ్వరా ఫైనాన్స్ గురించి అడిగారు ప్రస్తుతం దానికి సంబంధించిన సమాచారం నా దగ్గర కాని, అధికారుల దగ్గర కాని లేదు. అయినా వాటిపై యాక్షన్ తీసుకోవడం జరుగుతుంది. గౌ.సభ్యులు రామకృష్ణా రెడ్డి గారు నైస్ ఇండియా గురించి చెప్పారు. దోషులు బెయిల్ దొరికినప్పటికి బయటికి వస్తే ప్రజలు తంతారన్న భయంతో జైళ్లలోనే వుంటున్నారని అన్నారు. మరికొంతమంది అరెస్టయి జైళ్లలో వుండవలసినప్పటికీ దర్జాగా బయట తిరుగుతున్నారని కూడా చెప్పారు. అలాంటి వాళ్లు ఏ రకమైన స్యూరిటీతో, టెక్నికాలిటీస్‌తో బయట తిరుగుతున్నారో వెరిఫై చేయించడం జరుగుతుంది. ఇక ఒవైసి గారు వైట్ కాలర్ నేరాల గురించి ఒకసారి క్లియర్‌గా డిఫైన్ చేయవలసిన అవసరముందన్నారు. అది ఒక మంచి సజెషన్. వైట్ కాలర్ నేరాల గురించి క్లియర్‌కట్‌గా డెఫినిషన్స్ ఇవ్వవలసిన అవసరముంది. Even though it is a regular situation, ఇక ఎన్ని కేసులు పెట్టారన్న విషయం గురించి ఇంతకుముందే చెప్పడం జరిగింది. చార్మినార్ బ్యాంకును లిక్విడేషన్ చేస్తారా లేక రెవైవల్ చేస్తారా అని కూడా అడిగారు. దానిని వివిధ అధికారులను సంప్రదించి వివిధ కోణాలలో వివిధ అవకాశాల గురించి పరిశీలించి నిర్ణయం తీసుకుంటాము. అదేవిధంగా రికవరీస్ గురించి కొంతమంది అడిగారు. రికవరీస్ బాగా చేస్తున్నాము. ఆడిటర్ల మీద యాక్షన్‌తీసుకునే విషయం గురించి కూడా అడిగారు. ఇప్పటికి కృషి బ్యాంకు కేసుకు సంబంధించి నలుగురు ఆడిటర్స్‌ను, చార్మినార్ బ్యాంకు కేసుకు సంబంధించి నలుగురు ఆడిటర్స్‌ను అరెస్ట్ చేయడం జరిగింది.

మ 2.30

అదే విధంగా ఆర్‌బిఐ కు సంబంధించినటువంటి కోఆర్డినేషన్ గురించి కూడా చెప్పారు. ఈ మధ్య కాలంలో ఆర్‌బిఐ తో రెగ్యులర్‌గా కోఆర్డినేట్ చేస్తున్నాం . ఈ సంస్థలను పెట్టేవాళ్లు రకరకాల పద్దతలను అవలంబిస్తున్నారు. ఒక పద్ధతిని మనం డెటెక్ట్ చేయగానే వాళ్లు మరొక రూటులో వస్తున్నారు. There is regular coordination between RBI and our State Cooperative Department. ఒక కోఆర్డినేషన్ కమిటీని కూడా వేసుకున్నాం . ఎప్పటికపుడు ఇటువంటి వాటిని డెటెక్ట్ చేయడం జరుగుతోందని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. నరసింహయ్యగారు మాట్లాడుతూ, గూఢాచారి వ్యవస్థ గురించి, చైనా గురించి చెప్పారు. లాస్ట్ టైము నేను చైనా వెళ్లినపుడు అక్కడ నేను అడిగాను. చాలా వరకు అభివృద్ధి చెందిన దేశాలలో

అక్కడి ప్రజలకు పొదుపు చేసే అలవాటు ఎక్కువగా వుంది. చైనాలో సేవింగ్ 38శాతం వుంది . ప్రజల్లో సేవింగ్ అలవాటు ఎక్కువ వుంటే, ఆ సేవింగ్ డబ్బును డెవలప్‌మెంటుకు ఛానలైజ్ చేయడానికి అవకాశం వుంటుంది. ఆ డబ్బుతో రకరకాల ప్రాజక్టులను తీసుకోవచ్చు, ఇండస్ట్రీస్‌ను స్థాపించవచ్చు. దురదృష్టవశాత్తు సేవింగ్ మన దేశంలో గాని, రాష్ట్రంలో గాని కేవలం 23శాతం మాత్రమే వుంది. అయితే మధ్య తరగతి వాళ్లు కొంతవరకు సేవింగ్ చేస్తున్నారు కాని సరైన సంస్థలు లేని కారణాన ఎక్కడపడితే అక్కడ పెడుతూ, కొంత అత్యాశకు పోయి మోసపోతున్నారు. ఇబ్బందులు కొని తెచ్చుకుంటున్నారు. సేవింగ్ అలవాటును ప్రజల్లో ఎక్కువ తీసుకరావాలి. సేవింగ్ హేబిట్ ఎంతవరకు రాదో, సేవింగ్ ఎంతవరకు పెరగదో అప్పుడు డెవలప్‌మెంటుకు కావలసిన పెట్టుబడులు రావు, పెట్టుబడులకు ఇబ్బందులు ఏర్పడతాయి. కనుక ప్రజల్లో సేవింగ్ హేబిట్‌ను పెంచవలసిన అవసరం ఎంతైనా వుంది. ప్రజలను ఈవిషయంలో ఎడ్యుకేట్ చేసి, సేవింగ్స్‌ను పెంచడానికి మనం ప్రయత్నం చేయవలసిన అవసరం వుంది. వ్యవస్థలో ఇన్ఫర్మేషన్ ఇచ్చిన దగ్గర ఇమ్మీడియేట్‌గా యాక్షన్ తీసుకుంటున్నాం . రవీంద్రనాథ్‌రెడ్డిగారు మాట్లాడుతూ జపాన్ లైఫ్ గురించి అడిగారు. అదే విధంగా కిరణ్‌కుమార్‌రెడ్డిగారు స్పెసిఫిక్ ఇన్ఫర్మేషన్ ఇస్తూ కొన్ని కేసులను మెన్షన్ చేయడం జరిగింది. అన్ని కేసులను బుక్ చేశాం, కేసులు ఇన్వెస్టిగేషన్‌లో వున్నాయి. ఒక ఇండివిడ్యువల్ కేసులో మెడికల్ కౌన్సిల్‌కు వెళ్లారని చెప్పారు. సిఐడి నుంచి, కౌన్సిల్ నుంచి రిపోర్టు తెప్పించడం జరుగుతుంది. It is not only confined to our State, countrywide గా వుంది. మన దగ్గరే తక్కువగా వుంది, మిగతా పార్ట్స్‌లో చాలా పెద్ద ఎత్తున జరుగుతోంది. నాగేందర్‌గారు నాగార్జున ఫైనాన్స్ గురించి అడిగారు. దీంట్లో 19కేసులు బుక్ చేయడం జరిగింది. కేసులు ఎవరి మీద పెట్టలేదనడం పొరపాటు. అయితే వారు డైరెక్టర్లను, మేనేజింగు డైరెక్టర్‌ను అరెస్ట్ చేయకూడదని హైకోర్టు నుంచి డైరెక్షన్స్ తెచ్చుకున్నారు. అయినా సరే మేము ఒక అడ్మినిస్ట్రేటర్‌ను ఎపాయింట్ చేయడం జరిగింది. డిపాజిటర్స్ తగిన విధంగా డిపాజిట్లు పేమెంట్ చేయడానికి, ఇన్‌స్టాల్‌మెంట్లలో ఇచ్చేలా చర్యలు తీసుకుంటున్నాం . మీరు కేసులన్నింటినీ కూడా సంబంధిత అధికారులకు ఇచ్చానని మనవి చేసుకుంటున్నాను. రేవతీపతి గారు మాట్లాడుతూ ఆర్‌బిఐ ఎ,బి,సి,డి కేటగిరీ గురించి, అదే విధంగా కొన్ని సలహాలు ఇచ్చారు. ఏవి గుడ్ బ్యాంక్స్, ఏవి బ్యాడ్ బ్యాంక్స్ అనే విషయంపై ఎప్పటికపుడు చర్యలు తీసుకుంటున్నాం . వైట్ కాలర్ అఫెన్సెస్‌కు సంబంధించి పబ్లిక్‌లో అవేర్‌నెస్ తీసుకరావాలి. పొలిటీషియన్స్‌గా మనం కూడా చెబుతున్నాం . నాలుగైదు సంవత్సరాల నుంచి రకరకాల పేర్లతో ఈ ఫైనాన్స్ కంపెనీలు పుట్టుకొస్తున్నాయి. వీటి ఇనాగురేషన్‌కు వెళ్లేటపుడు ఒకటికి పది సార్లు ఆలోచించవలసిన అవసరం వుంది. వీటిని అవాయిడ్ చేయడానికి ప్రయత్నం చేయాలి. కేసులు నోటీసు రాగానే వెంటనే చర్యలు తీసుకుంటున్నారు. వీటికి సంబంధించి ఒక స్పెషల్ బ్రాంచ్ పెట్టాం . కేసు నోటీసుకు రాగానే వాళ్లు వెంటనే ఇనీషియేషన్ తీసుకుంటున్నారు. ఈ విధంగా వైట్ కాలర్ అఫెన్సెస్‌ను కంట్రోల్ చేయడానికి చర్యలు తీసుకుంటున్నామని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

Chairman: Now, the House is adjourned to meet again tomorrow at 8.30 a.m.

(The House then adjourned at 2.35 p.m to meet on Friday the 26th July, 2002 at 8.30 a.m.)